CATALOGUE No. 1.

THE

ANUPANAMANJARI

Of 120 Varieties of celebrated

AYURVEDIC MEDICINES.

PREPARED AT THE

AYURVEDIC MEDICAL HALL,

CORINGA, Godavari District,

MADRAS PRESIDENCY.

(ESTABLISHED IN 1890.)



11th Edition 5000 Copies.



అనుపానమంజరి.

ఇది చెన్నపురిరాజధాని, గోదావరిజిల్లా, కోరంగి, యందు

ఈ 1890వ సంవత్సరమున స్థాపించిన

ఈ ఆయుర్వేద వైద్యశాలయొక్క నేటీవ్ డాక్టరు, తాడి రామ

స్వామిగారి వద్ద, 30 సంవత్సరములనుండి తరిఫియ్యాతు పొందిన



ఈవైద్యశాల ప్రొప్రయిటరు,

పొన్నమండ లక్ష్మణస్వామిచే

విధ్యుక్తముగ తయారుచేయబడి, విక్రయమునకుసిద్ధముగనున్న జగత్ప్రసిద్ధిపొందిన

120 రకముల ఆయుర్వేద ఔషధములయొక్క వెలలు,

గుణానుపానాదు లతివివరముగ దెలుపును.

 1922 (Price 0-1-0)

11వ కూర్పు 5000 ప్రతులు

ప్రకటన.

[illegible] మా ఔషధములను తెప్పకకొనువారు, 2 రెండు అణాల పోస్టు లేబిల్సు పంపితే మా అనుపానమంజరి ఒకప్రతి పంపెదము. ఇప్పుడు పోస్టేజి హెచ్చినది

(1) మా ఔషధములను పోస్టాఫీసువారు సొమ్ము పుచ్చుకొని బంగీనిచ్చు "వాల్యూపేయబిల్" పార్సల్ పద్ధతిని పంపెదము.

(2) ఔషధము పంపుమని వ్రాసినవారు వెంటనే సొమ్ము చెల్లించి బంగీపుచ్చుకొనవలెను. అలాపుచ్చుకొనకపోతే ఆబంగీ విలువ మొత్తమును వారి వలన రాబట్టుకొనబడును.

(3) వి. పి. బంగీకి సొమ్ము చెల్లించక బంగీత్రిప్పివేసినవారు, రెండవసారి మా ఔషధముల కొరకు వ్రాయునప్పుడు, సగంసొమ్ము అడ్వాన్సు పంపిన గాని ఔషధములు పంపబడవు.

(4) ఔషధములు రప్పించుకొనువారే ప్యాకింగు, పోస్టేజి, వగైరా ఖర్చులు భరించవలెను.

(5) మాకు, ఔషధముల కొరకుగాని, జవాబు కొరకుగాని, పుస్తకము [illegible], వారి అడ్రసు (విలాసము) ను తెలుగు భాషలో గాని, తెలుగు తెలియనివారు ఇంగ్లీషు భాషలో గాని, విపులాక్షరములతో ప్రత్యుత్తరములలో [illegible] తప్పక వ్రాయుచుండవలెను.

(6) [illegible] సంగతులను గురించి [illegible] కోరిన గాని, ఔషధములు పంపమని కోరినప్పుడు గాని, మీరు [illegible] ఉత్తర ముల, నంబరు, తారీఖు తప్పక వ్రాయవలెను. అలావ్రాయకపోతే జవాబు వ్రాయుటకు ఆలస్యమగును.

(7) [illegible] నివారణ చేసికొనవలెనన్నవారు [illegible] ఔషధములు, [illegible] అణా లేబిలు పంపితే [illegible] పంపెదము. వారి రోగలక్షణములను వివరముగ వ్రాసి పంపితే, ఆరోగ్యమును [illegible] తగిన ఔషధములు నిర్ణయించి వ్రాసెదము. మేము నిర్ణయించి వ్రాసిన ఔషధముల కొరకు వ్రాస్తే, ఆ ఔషధములను, అనుపానపథ్యములను వ్రాసి పంపెదము. ఆయా ఔషధములను [illegible] సేవించి [illegible].

(అడ్రసు) [illegible]

ప్రొప్రయిటర్,

1 మార్చి [illegible] [illegible], [illegible],

[illegible] [illegible], [illegible] రాజమండ్రి.

CATALOGUE No. 1.

THE

ANUPANAMANJARI

Of 120 Varieties of celebrated AYURVEDIC MEDICINES.

PREPARED AT THE

AYURVEDIC MEDICAL HALL,

CORINGA, Godavari District,
MADRAS PRESIDENCY.
(ESTABLISHED IN 1890.)

11th Edition 5000 Copies.

శ్రీ.

అనుపానమంజరి.

చెన్నపురిరాజధాని, గోదావరిజిల్లా, కోరంగి, యందు
ఆ 1890_వ, సంవత్సరమున స్థాపించిన
ఆయుర్వేద వైద్యశాలయొక్క నేటివ్ డాక్టరు, తాడి రామ
స్వామిగారి వద్ద, 30 సంవత్సరములనుండి తరిఫియ్యతుపొందిన
ఈవైద్యశాల ప్రొప్రయిటరు,
పొన్నమండ లక్ష్మణస్వామిచే
విశ్వస్తముగ తయారుచేయబడి, విక్రయమునకు
సిద్ధముగనున్న ప్రసిద్ధినొందిన 120 రకముల
ఆయుర్వేద ఔషధములయొక్క వెలలు
గుణానుపానాదు లతివివరముగ తెలుపుచు.

 1922 (Price 0 4-0.)

11వ కూర్పు 5000 ప్రతులు.

శ్రీ కోరంగి ఆయుర్వేదీయ ముద్రాక్షరశాల, జగన్నాథపురం, కాకినాడ.

B

PROCLAMATION.

ఆయుర్వేద వైద్యశాల,

కోరంగి, గోదావరిజిల్లా.

ఢిల్లీ దర్బారు శాశ్వత బహుమానము.

ఇందువలన, ఎల్లరకును దెలియపరచు విజ్ఞాపనమేమనిన:—

శ్రీ కింగు సప్తమ ఎడ్వర్డు ఇండియా చక్రవర్తి వారి

ఆ 1903-వ, సంవత్సరము జనవరి నెల 1-వ తేదీని, ఢిల్లీనగరమున జరిగిన ఇండియాదేశపట్టాభిషేక మహోత్సవ సందర్భమున, వారి గౌరవార్థము ప్రభుభక్తి పూర్వకముగ, సదరు జనవరి 1-వ, తేదీని మాయొక్క “ అగ్నికుల క్షత్రియ ఉప సంఘము ” తరపున కోరంగిలో మాస్వగృహమున సభనలంకరించి యతి విభవముగ, యనేకులతో గూడియున్న సభా సమయమున



సర్వజన శ్రేయోభివృద్ధ్యర్థమై ఈ, శ్రీ కింగు ఎడ్వర్డు ప్రభువు, శ్రీ అలెగ్జాండ్రా ప్రభ్వి వారి ఇండియా పట్టాభిషేక ఢిల్లీ ప్రొక్లమేషన్ దర్బారు,

Delhi Proclamation Durbar

జ్ఞాపకార్థముగ,

సర్వజనోపయోగార్థము, మేము ప్రచురించుచున్న ఈ ఆయుర్వేద వైద్యశాల యందలి ఔషధముల యనుపానాదుల దెలుపు, ఈ 11-వ, కూర్పు “ అనుపానమంజరి ” యందేర్పరచిన వెలలకు;

ఆ 1903-వ, సం॥ జనవరి నెల 1-వ తేదీ మొదలు, ఈ అనుపానమంజరి యందలి 1 పేజీలో వివరించిన ప్రకారము శాశ్వతముగ సర్వజనోపయోగార్థముగ కమీషను మినహాయించి ఇచ్చుట కేర్పరచితిమి.

1 నే-15

మా ఔషధములఁ గొన్నవారికి యిచ్చెడు

కమిషన్ పద్ధతులు.

(1) ఒక్కసారి సరిగా, **500**. అయిదువందల రూపాయీల ఔషధములకు ఆర్డరిచ్చినవారికి, నూటికి, **30** ముప్పది రూపాయీలు కమిషన్ యిచ్చెదము.

(2) ఒక్కసారి సరిగా **50**. ఏబదిరూపాయీల విలువగల ఔషధములఁ గొన్నవారికి, రూపాయీకి, **4**. నాలుగుఅణాలచొప్పున కమిషన్ యిచ్చెదము.

(3) 50 రూపాయీలకంటె తక్కువ ఆర్డర్లకు ఒక రూపాయకు **2** అణాలు చొప్పున కమీషన్ యిచ్చెదము. ఒకరూపాయీకంటెతక్కువ వెలగల ఆర్డర్లకుగాని, రూపాయీల పైచిల్లర అణాలకుగాని కమిషన్ తగ్గించబడదు.

(4) మా ఔషధములను పంపుమని మాకు వ్రాసినవారికి వచ్చుకమిషన్ను, వాల్యూపేయబిల్ బంగీవిలువ సొమ్ములో మినహాయించి పంపుమని వ్రాసిన, మినహాయించిగాని, ఆకమిషన్ విలువకు ఔషధముల నంపుమని వ్రాసిన, ఔషధములను గానిపంపెదము.

(5) ఎవరైనను ఒకరు, మరియొకరికి ఔషధముల నంపుమని మాకు ఆర్డరిచ్చునప్పుడే, ఆబంగీవిలువకువచ్చుకమిషన్ మినహాయించిపంపవలెనో, లేక, కమిషన్ మినహాయించకుండా ఫలానావారు మీకు పంపమని వ్రాసినప్రకారం పంపితిమని వారికివ్రాసి, పంపివేయవలెనో?, స్పష్టముగా ప్రతిఆర్డరు వుత్తరములోనూ తప్పక వ్రాయుచుండవలెను.

☞ అలావివరముగ వ్రాయకపోతే కమిషన్ మినహాయించివేసే, వి. పి. బంగీ పంపివేయుదుము.

☞ కమిషన్ పంపుటకుఅయ్యే పోష్టుఖర్చు కమిషన్ పొందువారే భరింపవలెను.

ఇట్లు

సర్వజనశ్రేయోభిలాషి
పొన్నమండ లక్ష్మణస్వామి,
ప్రొప్రయిటర్.

జనవరి నెల
ఆ 1922 సం॥



ప్రకటన.

ఈదిగువ వ్రాసినసంగతులను
హిందూజనోత్తము లెల్లరును సాకల్యముగ
చదివిచూడ గోరుచున్నాడను.

ఆ1890-వ సంవత్సరమున స్థాపింప
బడి, దినదినాభివృద్ధి నొందుచు జగత్ప్రసిద్ధి
నొందియున్న, మాయొక్క

గోదావరిజిల్లా, కోరంగి, ఆయుర్వేదవైద్యశాల కున్నూ

పేరిమిలాను బయలుదేరిన, పొన్నాడ పేరయ్య అనుసన్ను, గోదావరి
జిల్లా, తాళ్లరేవు, భుజంగరాడ్వైద్యశాలకున్నూ.

ఏవిధమగు సంబంధమున్నూ లేదు.

ఇప్పుడు దూరదేశీయులు కొందరు దిగువవ్రాసిన భేదములను పరిశీలనగా
గనిపి చూడకపోవుటచేత, యీరెండు వైద్యశాలలున్నూ ఒకటేయనుకొను
చున్నామని చెప్పుటయు, మాకు వ్రాయు వుత్తరముల అడ్రసులు పొ
రపాటుగా దిగువ వ్రాసినవిధమున

(1) పొన్నమండ లక్ష్మణస్వామిగారు, ప్రొప్రియిటర్, భుజంగ
రాడ్వైద్యశాల, కోరంగి, అనియు,

(2) పొన్నాడ లక్ష్మణస్వామిగారు, ఆయుర్వేద వైద్యశాల,
తాళ్లరేవు, అనియును,

(3) మరికొందరు, మరికొన్నివిధములుగా అడ్రసులు పొరబాట్లుగా
వ్రాయుచుండుటచే, తాళ్లరేవువెళ్లి కొన్నివుత్తరములు తిరిగివచ్చుటయును,
కొన్నివుత్తరములు మాకందకపోవుటయు, తటస్థించుచున్నది.

 కావున, యీదిగువ వ్రాసిన సంగతులను బాగుగ చదివి చూడవలయును.

1. మాఇంటిపేరు, పొన్నమండ,

2. మాఔషధముల అనుపానాదుల వ్రాసిన, మా 1-వ నెంబరు కేటలాగుపేరు:-అనుపానమంజరి.

3. మేము ఔషధముల గుణములను మాత్రమే వ్రాశిన మా చిన్న కేటలాగు పేరు:-(2-వ నెంబరు, కేటలాగు)

4. మా అనుపానమంజరి. మా 2-వ నెంబరు కేటలాగున్నూ క్రౌవునుసైజులో అచ్చు వేయించుచున్నాము.

5. సదరు మా రెండుకేటలాగులలో కొన్నిభాగములలో, ఫొటోలను, కొన్నిచోట్ల రంగుల శిరాలతోను, అచ్చువేయించుచున్నాము

1. పొన్నాడ పేరయ్య అండు సన్సు, ఇంటిపేరు:- పొన్నాడ.

2. పొన్నాడ పేరయ్య అండు సన్సు కేటలాగుకు:- అనుపాన దర్పణము అని పేరు బెట్టుట చేతను,

3. పొన్నాడ పేరయ్య అండు సన్సు చిన్నకేటలాగుకుకూడ (2-వ నెంబరుకేటలాగు) అనిపేరు పెట్టుటచేతనున్నూ

4. పొన్నాడ పేరయ్య అండు సన్సుకూడ పైనవ్రాసిన రెండుకేటలాగులున్నూ మా కేటలాగుల సైజులోనే అచ్చు వేయించుచుండుట చేతనున్నూ.

5. పొన్నాడ పేరయ్య అండు సన్సు కేటలాగులలోకూడ, మా కేటలాగులలో ఫొటోలను, రంగుల శిరాలతోను వేసినట్లే, ఆయాభాగములలో మేము వేసిన రంగుల శిరాలతోనే అచ్చువేయించుచుండుట చేతనున్నూ.

6. మఱియు, మేము మా వైద్యశాలకు వుపయోగించు బంగీలపై నంటించు ముక్కలు వగైరాలను పోలియుండునటుల నే, పొన్నాడ పేరయ్య అండు సన్సు కూడ అచ్చువేయించి వుపయోగించుచుండుటచేతనున్నూ, సదరు భేదములను నిదానముగ చదివిచూచి గ్రహించక, సదరు రెండు వైద్యశాలలున్నూ ఒకటేయని తలచుచున్నామనుకొనుచున్నవారు, అట్టిపొరబాటు అభిప్రాయములను విడిచిపెట్టి,

మేము చిరకాలానుభవమున నిష్కళంకముగ తయారుచేయు ఔషధముల పరిశుభ్రతను, నాణ్యమునున్నూ క్రొత్తగబయలుదేరిన పొన్నాడ పేరయ్య అండు సన్సు మొదలగు వైద్యశాలలయందలి ఔషధముల మంచిచెడ్డల నున్నూ, "నీరంబులవేరుపరచి క్షీరంబులద్రావు రాజహంసశ్రేష్ఠంబులకరణి," గ్రహించి, మాయౌషధములకొరకు వ్రాయువారు, దిగువవ్రాసిన మా అడ్రసును బాగుగచదివిచూచి వ్రాయుచుండ గోరుచున్నాము.

పొన్నాడ పేరయ్యా అండు సన్సు, మాకు నష్టము కలుగునను దురుద్దేశముతో, మేము కనిపెట్టిన నారసింహలేహ్యము, లోహభస్మసిందూరమును, గురించి వ్రాసినవ్రాతలయందలి యసందర్భములను నిదానముగ చదివిన వారలు, అవి అసూయతో వ్రాసిన యబద్ధపువ్రాతలని గ్రహింపగలరు.

ఇట్లు

(మా అడ్రసు) . పొన్నమంద లక్ష్మణస్వామి,

ఆ 1922 సం॥ జనవరి } ప్రొప్రయిటర్, ఆయుర్వేదవైద్యశాల, కోరంగి, గోదావరిజిల్లా, చెన్నపురి రాజధాని

Ayurvedic Medical Hall,

CORINGA, Godavary Dt.,

Madras Presidency,



P. LAKSHMANASWAMY,

PROPRIETOR.

పిన్నమంచి లక్ష్మణస్వామి,

ప్రొప్రయిటర్,

ఆయుర్వేదవైద్యశాల,

కోరంగి, గోదావరిజిల్లా,

చెన్నపురిరాజధాని.

4B

12 2 12
2 2 (1)
12 2 12

7 2 7
2 2 (2)
7 2 7

ప్రకటన, నెం 1.



మా ఆయుర్వేద వైద్యశాలను స్థాపించిన కోరంగి గ్రామము, కాకినాడ పట్టణమునకు 10 మైళ్ళదూరముననుండుటచే, కాకినాడవాస్తవ్యులకు మాయౌషధము లవసరము కలిగినతత్క్షణము దొరుకకపోవుటచేతను, ఇతర దేశస్థులు అనేకులు కాకినాడపట్టణమునకు అనేక వ్యాపారాది పనులచే సులభముగవచ్చి వెంటనే వెళ్ళుట కనుకూలముగ రైల్వేస్టేషన్ వగైరాలన్ని మార్గము లనుకూలముగ నుండుటచే మాఔషధములు కొనుక్కొనివెళ్ళుట కనుకూలముగ నుండుటకున్ను, గోదావరిజిల్లా, కాకినాడలోచేరిన, జగన్నాథపురం, ఫాస్టరుపేటలో, ముత్తన్నచెరువునకు దక్షిణమున నున్న, మాస్వంత బంగ్లాలో, బ్రాంచి ఆఫీసు నుంచితిమి. ఇచటకూడ మా 120 రకముల ఔషధములున్ను విక్రియమునకు సిద్ధముగ నుండును.

కోరినవారికి, బహుప్రశస్తమగు, కుంకుమపువ్వు బహుసువాసన గలది తులం రు 1-12-0; పచ్చకర్పూరము తులం రు 1-0-0; గోరోజనము చిన్నం రు 0-4 0; కస్తూరి చిన్నం రు 1-8-0, బేదయెత్తు రు 5-8-0 పావుతులం రు 11-0-0; స్త్రీ పురుష గాజుపిచకారీలున్ను 1 పిచకారీ రు 0-6-0; నీటినికొల్చుటకు కొలత్తగ్లాసులు రు 0 6-0; సప్లయి చేసెదము. వీనివెలలు మారుచున్నవి. మేము తెప్పించిన వెలలను బట్టి పంపెదము. కస్తూరి నిలవుంచితే తరపోయి తరుగుటచేస్టాకువుంచుచున్నందున అమ్మడము లేదు.

ప్రకటన, నెం 2.

హిజ్ హైనెస్ ది నైజాం రాజ్యమందున్నవారు, బ్రిటీషురాజ్యము నుండి వాల్యూపేయబిల్ బంగీద్వారా ఔషధములు రప్పించుకొనుటకు గాని, సొమ్ము మనిఆర్డరుద్వారా పంపించి రప్పించుకొనుటకుగాని వీల్లేదు. కనుక నైజాంరాజ్యమందలి మాయౌషధసేవకుల రప్పించుకొనెడువారు

నైజాం దేశములో మాకు, కమీషన్ యేజంటుగు వరంగల్ పట్టణములో గొప్ప సాహుకార్లగు, మహారాజశ్రీ గరిమెళ్ళ జగ్గయ్యగారి ఆగయ్య సూరిగారివద్దకు సొమ్మును నైజాం మనిఆర్డరుగా నైజాం రూపాయీలు ఇంగ్లీషు రూపాయీలకు సరిపుచ్చి పంపించి ఆసొమ్ముమాకు పంపుమని వారికివ్రాసి పంపించి, వారివల్ల క్రమముగు రశీదునుపొంది ఆరశీదును మాకుపంపుచూ వారికి కావలసిన ఔషధములు, వివరముగా వ్రాస్తూ వారికిఉత్తరం ఎలాగు వ్రాస్తే అందునో ఆవిలాసమును, ఇంగ్లీషు, లేక తెలుగు, భాషలలో విడిఅక్షరములుగా వ్రాసిన పక్షమున పోస్టు పార్సలుగా వారుకాపురమున్న గ్రామమునకే ఔషధముల నంపెదము.

కనుక, ఆలాగు పంపుటకు వారివిలాసమును వివరముగా విడిఅక్షరములు వ్రాయకపోతే బంగీలు సరిగా చేరవు.

☞ గోదావరి జిల్లా కాకినాడ పట్టణములోనున్న సాహుకార్లకు "హుండి" పంపినను, కరెన్సీనోట్లు రిజష్టర్ వుత్తరముతో పంపినను అవుషధముల నంపెదము.

☞ నైజాం దేశమువారు వ్రాయుతెలుగువ్రాత, స్పష్టముగ తెలియదు. కనుక మాకు వుత్తరములు వ్రాయువారు, వారివిలాసమును బహువిడి అక్షరములుగా వ్రాయుచుండవలయును. వీలైనవారు వారిఅడ్రసును ఇంగ్లీషు భాషతో వ్రాసినయెడల బంగీలు, ఉత్తరములు, అనుకూలముగచేరును.

ప్రకటన, నెం 3.

(1) రోగులు [illegible]నను, వారున్నతాలూకాయందలి, మహారాజశ్రీ డిప్యూటీ కలెక్టర్లు, డిస్ట్రిక్టు మునసబులు, డిప్యూటీ తహశ్శీలుదార్లు, తహశ్శీలుదార్లు, అంతకుపైరివిన్యూ మొదలగు డిపార్టుమెంట్లలో ఉద్యోగస్థులవద్దనుండిగాని; లేక ప్రసిద్ధినొందిన గొప్పవారివద్దనుండిగాని, "పేదలు లేక, నిరుపేదలు" అని రోగుల యదార్థస్థితిని నిశ్చయముగ వారు కనుగొని "వారిచ్చుపత్రిక" ను తీసుకొనిగాని, లేక మాకునమ్మ

కము కలుగునట్టి దృష్టాంత సహితముగగాని, ఈకోరంగి గ్రామమునకు వచ్చియుండి, ఔషధములు పుచ్చుకొనువారికిగాని, దూరదేశమందున్న వారికిగాని, నిరుపేదలకు ఉచితముగ ధర్మార్థముగను, పేదలకు సగము వెలలకును, రోగనివారణకు తగిన మావద్దనున్న ఔషధములీయబడును. వారు, మేము విధించిన పద్ధతిననుసరించి పథ్యాదుల క్రమముగ వారిస్వంత ఖర్చున జరుపుకొనవలయును. నైజాం ఒగైరా దేశములనుండి రోగులువచ్చి ఇచ్చటనుండి ఔషధము సేవించుచుందురు.

☞ (2) ఇచ్చటఅసాధ్యకుష్టువు, మూలశంఖ, శ్లీపదము అనగా ఏనుగకాలు రోగములకు, ఔషధములు ప్రత్యేకం తయారైనవిలేవు.

ప్రకటన, నెం 4.

వెర్రిపట్టినకుక్క, నక్క, ఎలుక, పిల్లి, మొదలగు జంతువులు కరచుటవలన గలుగువిషములకు, ధర్మార్థముగ చిరకాలమునుండి, మావంశపరంపరా, ఇచ్చట చికిత్సచేయబడుచున్నది. ఈజంతువులు కరచినతోడనే, కోరంగివచ్చి, మావద్ద ఔషధములు సేవించువారికి ఎన్నడును ప్రాణాపాయము కలుగుటలేదు. మావద్దచికిత్సచేయించుకొన్న అనేకులకు అనుభవసిద్ధమైయున్నది. కఱచినవెంటనే ఇచ్చటనువచ్చువారు 5 దినములుండవలయును. ప్రతి ఉదయము సాయంకాలములయందు నాలుగు దినములు మంత్రించి ఔషధమివ్వబడును. ఔషధసేవకాలములో ఆవుమజ్జిగఅన్నముతో చప్పిడిపథ్యము చేయవలయును. ఔషధము ఇతరచోట్లకు పంపుటకుగాని మేమువచ్చి చికిత్సచేయుటకుగాని వల్లకాదు.

☞ ఇది సర్వజనోపకారమగు విషయమగుటచే ఇందు ప్రచురించితిమి.

జనవరి నెల,
ఆ 1922 సం॥రం } పొన్నమండ లక్ష్మణస్వామి,
ప్రొప్రయిటర్, ఆయుర్వేదవైద్యశాల,
కోరంగి. గోదావరిజిల్లా. చెన్నపురిరాజధాని.

మా యౌషధములని తెలిసికొనుటకు దిగువ వ్రాసిన విషయములను తప్పక చదివి తెలిసికొనవలెను.

మా వైద్యశాలయందు తయారుచేయబడు ప్రతిఔషధపు కుప్పెమీద నున్న ఇంగ్లీషు అచ్చుఅక్షరములతో **P. Lakshmanaswamy, Proprietor, A, M. Hall, Coringa, Godavari Dt.** అనెడి పేరున్ను, తెలుగుఅక్షరములతో ఆయాయౌషధముల పేర్లయొక్క గురుతులున్ను, కుప్పెలు కట్టునప్పుడే వేయబడును. (1919 సంవత్సరము కు పూర్వము తయారైన కుప్పెలమీద **T. Ramaswamy, Native Doctor, Coringa, Agent or Proprietor, P. L.** అనెడు గుర్తులుండును.) కావున అట్టిగురుతులున్న ఔషధము లున్ను, అట్టిగుర్తులు వేయవీలులేని లేహ్యములు, భస్మములు వగైరాలు మావైద్యశాలనుండి రప్పించుకొనినవి దిగువ వ్రాసిన బంగీలపైనుండు గుర్తు లు గలవి, మావలన తయారుచేయబడినవని తలచవలయును.

(2) మేము పోస్టులోపంపు బంగీలోపల, పెట్టెమీదను, లేహ్యముల డబ్బీలమీగను, మావైద్యశాలపేరు, నాఫొటోగ్రాఫుతో అచ్చువేయబడిన, నాయింగ్లీషు సంతకముతోనున్నముక్క అంటించబడును.

(3) మేముపంపెడుబంగీలపైన, ఔషధముకోరినవారివిలాసమును, మావైద్య శాలపేరు, నాఫొటోతోఅచ్చువేయబడినముక్కమీదవ్రాసిఅంటించబడును.

(4) ఇంగ్లీషు అక్షరములతో మావైద్యశాల పేరుగలశీలును, బంగీలపైవేయు లక్కశీల్లపైన వేయబడును. లేక నాఫోటోగల అచ్చుకాగితమును సీలుగా అంటించెదము.

(5) ఆయుర్వేద ఔషధములు గ్రామముల వెంబడిని విక్రయమునకు తీసు కువెళ్ళువారు కొందరు, మేముప్రచురించిన ఈ“ అనుపానమంజరి” బుక్కు

న్నూ. నోటీసులను, సంపాదనచేసికొని, అవిచూపించుచు, మాయేజంట్లమని యు మే మే ఆయవుషధములు విక్రయించుటకుబంపితిమనియు, మాతో భాగము నకు అవుషధములుతయారు చేసితిమనే మొదలగు మాయమాట లనేకములుగ నమ్మకముబుట్టునటుల జెప్పుచువిక్రయించుచున్నటుల, మాకనేకులు చెప్పుచుం డిరి. కావున, మాఅవుషధములు గ్రామముల వెంబడిని విక్రయమునకుబంప బడవనియు మాఅవుషధములతో ఇతరులకు లేశమును సంబంధము లేదనియు, ఇందుమూలమున ఎల్లరును దెలిసికొనవలయును.

6. మాఔషధములతో సంబంధముకలదనే మొదలగు పైసంగతులు చెప్పు చు, ఎవరయినను, విక్రయమునకుతీసికొనివచ్చినయెడల, అట్టిఅవుషధములు తెచ్చినవారిపేరు, వారి నివాసస్థలమగు గ్రామముపేరు, మొదలగు గుర్తు లతో తగినసాక్ష్యముతో దయచేసి వెంటనే తెలియజేయగోరుచున్నాడను.

జనవరి
ఆ 1922 సం॥ }

పొన్నమండ లక్ష్మణస్వామి,
ప్రొప్రయిటర్,
ఆయుర్వేద వైద్యశాల, కోరంగి, గోదావరిజిల్లా.

ఈయాయుర్వేదవైద్యశాలయందలి ఔషధములను గొనువారును, సేవించువారును, దిగువవ్రాసినరూల్సు (పద్ధతులను.) తప్పక చదువవలయును.

1. ఈ 11-వ, కూర్పు "అనుపానమంజరి" యందు అవుషధములకు నిర్ణ యించిన వెలలనే పుచ్చుకొనెదము.

2. మాఅవుషధములను తప్పక గొనువారు 2. రెండుఅణాలవెలగలపోస్టు లేబిల్ సు నంపిన ఒకప్రతి "అనుపానమంజరి"ని పంపెదము.

3. 5 రూపాయిల వెలగల మా అవుషధముల, రప్పించుకొన్నవారికి ఈ "అనుపానమంజరి" ఒకప్రతిని ఉచితముగ బంపబడును.

4. ☞ ఇందలి అవుషధములకు అనుపానములుగ నేర్పరచిన "చాతుర్జాతకచూర్ణము" మొదలగు చూర్ణములజేయువిధులను, అనుపానముగ జెప్పిన, కషాయములు, రసములు దీయువిధమును; మరియు నితరవస్తునామాదిసాంకేతికములవివరమున్నూ, వేరుగ చిన్నపుస్తకరూపముగ "భిషగ్వస్త్వాదిసాంకేతికనామసంగ్రహము" అను పేరుతో అచ్చువేయించబడియున్నది. అద్దానిని మావైద్యశాలనుండి పదిరూపాయిల వెలగల అవుషధముల రప్పించుకొనినవారికి, ఒకప్రతిని పంపెదము. (దీనివెల **2** అణాలు.)

5. లెక్కింపనశక్యంబులగు పెక్కువైద్యశాస్త్రింబులందొక్కొక్కగ్రంథమునం దొక్కొక్కవిధమున ఒక్కపేరుగల అవుషధయోగములనే వేరువేరు రోగములకు మిశ్రమవస్తుభేదముగను, గుణభేదముగను, వక్కాణించి యుండిరి.

కావున, ఈవైద్యశాలయందలి అవుషధములకు, శాస్త్రోక్తయుక్తియుక్తముగ చాలభాగము మేము నడపిచూచిన మాయనుభవముమీదను, మా అవుషధములనురప్పించి రోగులకిచ్చిచూచినఘనవైద్యులయనుభవమునననుసరించియు అనుపానగుణాదుల వ్రాయబడియున్నవి. కావున, ఇందు వివరించిన అనుపానాదులు, మావలన తయారుచేయబడిన అవుషధముల కుపయోగించునేగాని వేఱఅవుషధములకుసరిపడవు. కనుక, ఈయనుపానములను, ఇతర అవుషధములయం దుపయోగించిన మోసపోయెదరని మేము వక్కాణింపనక్కరలేదు.

ఈయనుపానములను సాధ్యమైనంతవరకు బహువిశదముగ వ్రాసితిని. ఇంతకంటె యధికముగ వ్రాయుటకు గ్రంథవిస్తరభీతిచే ముగించితిని.

ఇందువ్రాసినఅనుపానాదులవిషయములు, బోధకానివారు, వారికికలిగెడు సందియములను మాకుతెలియపరచినయెడల వెంటనే తగుజవాబు నిచ్చెదము.

☞ రోగనివారణకు ఔషధములను కోరువారు 1 అర్ధణాలేబిలును పంపి, కోరినయెడల "రోగలక్షణప్రశ్నలకాగితము" నంపెదము. అందుజవాబులువ్రాసి మాకుపంపితే ఆరోగనివారణకు తగిన ఔషధమును నిర్ణయించి

వ్రాసెదము. అప్పుడు ఔషధములను రప్పించుకొని సేవించినవారికి అనుకూలముగ గుణముకలుగును.

6. ☞ ఎంతదూరమందున్నవారైనను, మాయవుషధములను సేవించుచుండుకాలమున, రోగిశరీరస్థితి వివరముగ 4, 3, నాలుగు, మూడుదినముల కొకసారి తెలియపరచుచుండినయెడల, అవుషధము చక్కగ గుణమునిచ్చుటకు తగిన సలహాలను వెంటనే యిచ్చుచుండెదము. అందువలన అవుషధము సేవించువారికి విశేషమేలు గలదు. మాయవుషధములకును మంచిపేరు వచ్చును. కావున, అటుల తెలియపరచుచుండుటకు మిగుల కోరుచున్నాము.

7. ఎవరైనను, అవసరమునుబట్టి, ఔషధములసంపుటకు టెలిగ్రాండ్వారా ఆర్డరిచ్చినవారికి వెంటనే, అవుషధములను వి. పి. బంగిద్వారా పంపెదము.

8. రోగస్థితిని తెలియపరచి ఆరోగనివృత్తికి తగిన అవుషధము ఎంతవెలగలది, ఎన్నిరోజులకుసరిపడునది, పంపవలయునో ముందుగ తెలియజేసినయెడల, వారువ్రాసినసొమ్ము మొత్తమునకు, స్వల్పహెచ్చుతగ్గులలో, ఆరోగము కుదురుటకుతగినంతఅవుషధముఅవెలకుకుదిరినయెడల, వి. పి. గానంపెదము.

9. అటుల వెల కుదరనియెడల, ఎంతవెలగల అవుషధ మెన్నిదినములు సేవించవలయునో తెలిపెదము.

☞ 10. రోగలక్షణములను తెలియపరచి, ఆరోగము కుదురుటకు తగినయౌషధములను పంపుమని కోరినగాని, ఆయాయౌషధములను పంపుమని కోరినగాని, వెంటనే సొమ్ముచెల్లించి వి. పి. బంగీ పుచ్చుకొనవలయును. ఆలా సొమ్ముయిచ్చి పుచ్చుకొనక, బంగీ త్రిప్పివేసినయెడల తిరుగా ఆయౌషధములను వారికివ్వకనే, పంపిన ఔషధములయొక్క విలువమొత్తమును, ఖర్చులను, మాకిచ్చుటకు బద్ధులైయుందురని ముఖ్యముగ తెలిసికొనవలెను. ☞ ఈవిషయము గమనించి ఆర్డరివ్వవలెను.

11. మమ్ములను సంజాయిషీకోరువారు ½ అర్ధణా లేబిల్‌ను గాని, ¼ కాలు అణా (కాని) లేబిల్‌నుగాని, రిప్లయికార్డునుగాని, పంపవలయును అటుల పంపనివారికి జేకింగుగా జవాబివ్వబడును.

12. ముందు సొమ్మును పంపినగాని, పోష్టాఫీసువారికి సొమ్ముచెల్లించి బంగీపుచ్చుకొను, "వాల్యూపేయబిల్" పద్ధతినిగాని, ఔషధముల నంపెదము.

13. ప్యాకింగు పోస్టుఖర్చులను, ఔషధములు రప్పించుకొనువారే భరింపవలయును.

14. ☞ ఔషధములను కోరువారు కాపురమున్న గ్రామముపేరు, ఆగ్రామమునకు ఉత్తరములు ఏపోస్టాఫీసునుండి తెచ్చియిచ్చెదరో అ పోష్టాఫీసుయున్న గ్రామముపేరు, ఆజిల్లాపేరున్నూ విడి అక్షరములతో మాకు వ్రాయు ప్రతిపుత్తరములోనున్నూ వ్రాయవలెను. అటుల తెలియు నటుల వ్రాయనియెడల జవాబిచ్చుటకు వీలు కలుగదు.

N. B. మాకువ్రాయు వుత్తరములుగాని, రోగలక్షణ ప్రశ్నలకు జవాబులు గాని, ఇంగ్లీషు లేక తెలుగు, భాషలో బాగుగ తెలియునటుల వ్రాయవల యును. తెలుగు తెలియనివారు మాత్రము, ఇంగ్లీషు భాషలో స్పష్టముగ వ్రాయవలయును. ఈజిల్లాలో తెలుగు, ఇంగ్లీషు భాషలుతప్ప, ఇతర భాషలు ఎవరికిని తెలియావు. అందువల్ల ఇతరభాషల ఉత్తరములు మాకు వ్రాస్తే జవాబులిచ్చుటకు వీలులేదు. కన్నడభాష తెలుగువలె నుండునను వూహతో మాకు చాలా ఉత్తరములు, కోలారు, మైసూరు, బెంగుళూరు, మొదలగు జిల్లాలనుండి వ్రాయుచున్నారుగాని భాషతెలియక జవాబు లిచ్చుటకుగాని, ఔషధములు పంపుటకుగాని వీలులేక ఆవుత్తరములు నిలవ యుండిపోవుచున్నవి. కనుక, కన్నడదేశీయులను నిజమగు తెలుగు భాష తో విడి అక్షరములుగానే వ్రాయవలెనని కోరుచున్నారము.

☞ ఈదిగువ వ్రాసినచిరునామాకు ఔషధములకుఆర్డర్లు పంపవలయును.

జనవరి
ఆ 1922 సం॥ } పొన్నమండ లక్ష్మణస్వామి,
ప్రొప్రయిటర్
ఆయుర్వేద వైద్యశాల, కోరంగి, గోదావరిజిల్లా.

పీఠిక.
PREFACE.

భరతఖండవాసులును, సద్వస్తుగుణగ్రహణ పారీణులునగు సజ్జనోత్తములెల్లరకును దెలియపరచు విజ్ఞాపనమేమనిన:-

ఈ ఆయుర్వేదవైద్యశాలను ఆ 1890-వ, సంవత్సరమున స్థాపించి, సర్వేశ్వరునికృపచే శ్రీమద్ధన్వంత్రిసహాయంబున సర్వజనశ్రేయోభివృద్ధ్యర్థమై తొలుత జగత్సృష్టిస్థితిలయకారణ భూతుండగు హిరణ్యగర్భునిచే వచింపబడిన, ఆయుర్వేదశాఖలై విలసిల్లిన,

శ్లో॥ కృతేతుచరకఃప్రోక్తః । త్రేతాయాంతరసార్ణవః
ద్వాపరే శిద్ధవిద్యాభూః । కలౌచింతామణిస్మృతః॥

అనియు, పాఠాంతరమున ఇటులనే “ కలౌబసవకస్మృతః ” అనియును, వచింపబడిన ప్రమాణవచనముల ననుసరించి, కలియుగోపయుక్తంబులగు, “ వైద్యచింతామణి ” “ బసవరాజీయాది ” ముద్రిత ఆయుర్వేద వైద్యగ్రంధసమ్మతముగను, ప్రాచీనతాళపత్రాది భిషక్శాస్త్రానుసారముగను, పరమహంస క్రియలవలనను, ఈ వైద్యశాల యొక్క నేటివ్ డాక్టర్ తాడి రామస్వామిగారి వద్ద 30 సంవత్సరములు తరిఫియ్యతుపొందిన ఈవైద్యశాల ప్రొప్రయిటర్ పొన్నమండ లక్ష్మణస్వామివలన, స్వచ్ఛముగ శుద్ధిచేయబడిన వస్తువులను, విధ్యుక్తముగసిద్ధపరచినభస్మములను జేర్చి నిలవయున్నకొలదియు గుణమధికమిచ్చునట్టి ఇందు “ పూర్ణచంద్రోదయము ” మొదలగు (30) రకములువంటఔషధములను, శాస్త్రోక్తముగ మిగులవ్రయప్రయాసలపై తయారుచేసిన “ శతపుట ఖడ్గలోహభస్మము ” మొదలగు (21)రకములభస్మములను, చిరకాలము నిలవయున్నను గుణలోపము కలుగని “ శ్రీవిష్ణుచక్రరసము ” మొదలగు (31) రకముల ఖుజలీ ఔషధములును,

మాచే కనిపెట్టబడిన చిరకాలమునుండి సిద్ధపరచి విక్రయించుచున్న బర్మా మొదలగు అన్యదేశములలోగూడ ప్రసిద్ధినొందిన “నారసింహలేహ్య

ము" మొదలగు (6) రకముల లేహ్యములు, చూర్ణములు, మాత్రలు, తైలములు మొదలగు (120) రకముల ఔషధములను బహుద్రవ్యప్రయాసలతో సిద్ధపరచి బర్మా, సెంట్రల్ ప్రావిన్సెస్, నైజాం, మైసూరు, తిరువాన్కూరు, స్ట్రెయిట్సు సెటిల్‌మెంట్సు, సిలోను, ఒరిస్సా,

☞ ఆఫ్రికా మొదలగు బహుదూరమందున్న అన్యరాజ్యములలో నివసించుపండిత, పామర, సామాన్యజనులందరును, "వైద్యుని యపేక్ష నొందనక్కరలేకనే" నిస్సంశయముగ ఈవైద్యశాలయందలి ఔషధముల భుజించి శరీరారోగ్యలాభమును పొందుట కుపయుక్తమవునటుల తేటతెల్లమగు మాటలతో, ఏయేరోగముల, కేయేయనుపానములతోడ, నెటులసేవించవలసినదియును, మోతాదుల విధియును, అనుపాన చూర్ణాదులవివరమును, అవుషధము సేవించువారమియు, వైద్యవిషయ మెరుగనివారైనను, అనుపాన చూర్ణాదుల స్వయముగ సిద్ధపరచి, అవుషధములతో జేర్చుకొని సేవించునటుల నతివిసరముగ "అనుపానమంజరి" మొదటి, రెండవకూర్పులకంటె ఆ 1897-వ సంవత్సరమున అచ్చొత్తించిన (3) మూడవకూర్పునందునుక్రమక్రమముగ ఆయుర్వేద వైద్యాభిమానులగు హిందూమహాజనసంఘముయొక్క ప్రోత్సాహమధికమవుటచే సర్వభూత సమానకృపాపరిపూర్ణుడగు జగద్రక్షకుని కరుణా కటాక్షంబునను, వైద్యవిద్యాప్రావీణ్యశిరోభూషణంబగు శ్రీమద్ధన్వంతరికృత గ్రంథసహాయంబునను, సర్వ జనోపయుక్తముగ ఆ 1896-వ సం॥ వరకూ (65) రకముల ఔషధములుమాత్రమే సిద్ధపరచి విక్రయించుచు నాల్గవకూర్పునందు గొప్పఔషధమగు "శ్రీవిష్ణుచక్రరసము" మొదలగు (55) రకముల అవుషధము లధనముగ సిద్ధపరచి ఆయౌషధములకు అనేక క్రొత్తయనుపానాదుల జేర్చి వ్రాసితిని. నాలుగవకూర్పునందును గొన్నిచోట్ల సవరించి వ్రాసితిని. అయిదవకూర్పునందును, ఆరవకూర్పునందుగూడ గొన్నివిషయము లధనముగ జేర్చితిని. 7-8-9-10-11 వ కూర్పులయందు స్వల్పమార్పులుమాత్రము చేసితిని.

1. ఈవైద్యశాలను స్థాపించి హిందూదేశమునందంతటను సర్వజనోపయోగముగ ఎల్లరకు తెలియజేయవలయుననెడు సదుద్దేశముతో మొదట ఆ 1890-వ సంవత్సరమున చెన్నపట్టణమున వారపత్రికగా వెలువడుచున్న

"ఆంధ్రప్రకాశిక" యను వార్తాపత్రికాకర్తృత్వమందును, పిదప "ఇతిహాస మంజరి" యను మాసపత్రికయందును ప్రచురింపించి అటుపిమ్మట పత్రికలచ్చొత్తించి చెన్నరాజధానియందనేకచోట్ల ప్రచురపడుచుండెడు తెలుగు వార్తాపత్రికలయందును, ఇంగ్లీషుభాషతో నచ్చొత్తించిన పత్రికలు ఇంగ్లీషున్యూసు పేపర్లతోడను, అరవభాషలో అచ్చువేయించి ద్రావిడపత్రికలతోడను, ప్రచురింపించితిని. వాట్లపందుకొని వీక్షించి మాయౌషధముల రప్పించివాటిఫలగ్రహణపారీణులగు వారంపిన యోగ్యతాపత్రికలతోడను గొప్పనోటీసు నచ్చొత్తించి వికారిసంవత్సరము (ఆ 1890 సం॥) లో తెలుగు పంచాంగములతో సుమారు ఒకటిన్నరలక్షల పత్రికలు ప్రచురించిన విషయమెల్లరకును దెలిసియేయున్నది. ఇప్పటివరకును ప్రతిసంవత్సరము పంచాంగములలో సుమారు 2 లక్షల పత్రికలను ప్రచురింపించుచుంటిని.

3. ఆయుర్వేద వైద్యమందసమాన ప్రజ్ఞావంతులీ భరతఖండమందనేకు లున్నను, సామాన్యముగ మనుజుల నేకాలమున పీడించు సర్వరోగములకును ఆయుర్వేదానుసారముగ పలువిధములగు యౌషధముల సిద్ధపరచుట యధిక ప్రయత్నప్రయాసలతో నెరవేర్చగూడిన పనియవుటవలన అట్టియధికశ్రమకును ధనవ్యయమునకును ఓర్చి తయారుచేయకను,

(ఎ) వైద్యవిద్యావిశారదులని పేర్కొనబడినవారు సహితము వైద్యమునకుపచరించు స్వల్పసంఖ్యగల యౌషధములమాత్రమే సిద్ధపరచుకొని అవియైనను వెలకమ్మక స్వయముగ వైద్యము చేయుచుండుటయే గాని సర్వజనశ్రేయోభిలాషితులై పలువిధములగు ఔషధముల సిద్ధపరచి ఎల్లవారును ఎంతదూరమందున్న వారైనను వారంతటవారు ఔషధముల నుపయోగపరచుకొనుటకు వానియొక్క గుణానుపానాదుల నెల్లరకును తేటతెల్లముగ తెలియునటుల వార్తాపత్రికలమూలమునను మరియు పలువిధములుగ అంగ్లేయులవలె దేశమందంతటను వెల్లడిపరచి ఔషధముల విక్రయించుటవలన ఈభిషక్శాస్త్రమందలి మర్మములు బహిరంగమవుటచే వైద్యమందలి గణ్యతచెడునను పూర్వవైద్యోద్దేశమును విడువక వెల్లడిపరుపకయుండుటవలనను,

(బి) ఇక్కాలమున నెక్కుడజూచిన పెక్కువైద్యులుచ్ఛవిల్లి తగినయౌషధములు జేసికొనక, అనేకులిక్కాలమున ఔషధముల నమ్ముకొని జీవించు

వృత్తినవలంబించి కేవలమశాస్త్రీయ యౌషధములను, విధ్యుక్తముగ సిద్ధపరచని యౌషధరూపములను మిక్కిలి రంగులుండునటుల భూటకముగ సిద్ధపరచి, వానికి నామధేయంబులిడి అతిస్వల్పవెలలకు నమ్మ ఔషధములంగొని వానితో వైద్యముజేయుటవలన ప్రయోజనము లేకపోవుటయేగాక, పైగా దుర్గుణము లుద్భవిల్లుచుండుటచేతను,

(సి) ఇటుల యశాస్త్రీయ ఔషధములను చేయువాని, గ్రామముల వెంబడి దిరుగుచు జమీందార్లు, ప్రసిద్ధికెక్కిన వైద్యులు, ప్రాచీనకాలమున గొప్పధనికులగువారి పేర్లుజెప్పి, యచ్చట చిరకాలము క్రిందట తయారైన అపూర్వౌషధములనియు, అట్టివారియింట స్త్రీలు లేక యింటనుండు మరియొకరు, వారినాఖరుకు రహస్యముగ నమ్ముటకిచ్చిరనియు మొదలుగాగల సమయోచితములగు ననేక నమ్మికలను జెప్పుచు, నతిస్వల్పవెలలకు నమ్ముచున్నట్టివానిని (ఉదరపోషణార్థమై సామాన్యులమ్ముచుండుటయందు లోపములేదు. కాని) యుక్తాయుక్తవిచక్షణజేయక స్వల్పవెలలకు దొరికినవని, గొని, కార్యకారులుగాక మోసపోవుచుండుటచేతను,

(డి) ఈ తెనుగుదేశమందు మావలె సర్వజనోపయుక్తముగ ప్రయత్నప్రయాసలనొంది పలువిధములగు ఔషధముల విధ్యుక్తముగ సిద్ధపరచి, సర్వరోగములకును మహారాజులు మొదలు సామాన్యులవరకు వారివారి శక్త్యానుసారము గొని స్వయముగ ఉపయోగపరచుకొనుట కనుకూలించునటుల గొప్పవెలలు మొదలు అతిస్వల్పవెలలవరకును ధరలేర్పరచి, అనుపానాదుల వెల్లడిపరచి యధికధనవ్యయమున ప్రచురపత్రికలవలన బహిరంగముగ యెల్లవారికిని దెలియజేసి, వ్యవహరించుచుండువారియందు అట్టివిధ్యుక్తముగ సిద్ధపరచిన మాఔషధములసేవించి ఆరోగ్యమందిన ఆయుర్వేదవైద్యాభిమానులగు మహారాజశ్రీ డిప్యూటికలెక్టర్లు, తహశ్శీలుదార్లు, డిస్ట్రిక్టు మునసబులు మొదలగు ఉద్యోగస్థులు, జమీందార్లు, పండితులు, ప్లీడర్లు, వైద్యులు, వర్తకులు, భూస్వాములు, మొదలగు ఘనులనేకులు కనుపరచు ప్రేమాతిశయాదరణాలనుజూచి, యట్టివారి యుద్యమమును భంగపరుపవలెనను దురుద్దేశముతో కొందరు మొదట యేర్పడిన వైద్యశాలలయందలి సర్వౌషధనామములలంకృతపరచి యందలి వెలలకు దక్కువవెలలమర్చి, ఔషధగాదు

ము [illegible] ంచిన బత్రికల ప్రచురించుట కాం[illegible], [illegible] యందు ప్రజలకు నమ్మికచెడుట [illegible] బనల అట్టిప్రస్తావనలను మొద [illegible]), అటుల వెల్లడించువారి లో [illegible] ను, ప్రజలంగరిరెయుషలను నమ్మిక లేనివారివులు తెటుష్టించి, [illegible] యాప్రయాసలనొంది ఔషధముల విఖ్యాతముగసిద్ధపరచి ప్రచురించి విక్రయించు ఎల్ల స్వదేశౌషధములయందును గూడ యణుమాత్రమును మనవారు లక్ష్యముంచక,

ఆయుర్వేద ఔషధములయందలి అభూతోపమానమగు సుహిమను దెలిసికొనుటయందశ్రద్ధాపరులై,

ఆంగ్లేయుల నేకవిధములంగజేయు ప్రకటనల హూణవిద్యాప్రావీణ్యులగు మనవారలిసనమ్మికతో ఆంగ్లేయ ఔషధములనేగైకొని ఇద్దేశమునయవికార్య కారిగాక బేలపోవుచుండిరని యనేకులవలన వినుచున్నారము.

కావున ఆయాదేశములయందలి శీతోష్ణస్థితినిబట్టి యచ్చటచ్చటి మూలికలుగూడ వేఱువేఱుగుణములుగలవిగనుండుటచేతను, ఇంగ్లండుదేశ శీతోష్ణస్థితి ననుసరించిన గుణములుగలిగిన యచ్చటి వస్తుమిశ్రమమున తద్దేశీయులనుపచరించువిధమున ఆంగ్లేయులు బుద్ధికుశలతతో సిద్ధపరచుచుండిన ఔషధములవుటచే, తదనుకూలముగ ఏతద్దేశీయులు భుజించు మాంసాది భోజనపదార్థముల ననుసరించి, ఆంగ్లేయులకుపయుక్తపడునేగాని, వారిఔషధములను విధించుపలువిధమాంసాది పథ్యపానాదులు, ఆచారపరులగు బ్రాహ్మణాది సరసభుంజనాదుల కెంతమాత్రమును సరిపడనందుచేతను. తద్దేశ శీతోష్ణస్థితికిని, యీదేశ శీతోష్ణస్థితికినిగల భేదము ననుసరించినఆయాదేశములలో నుత్పత్తియగు వస్తుగుణభేదానుసారముగను, వారిఔషధము లీదేశవాసులకణుమాత్రముపయుక్తపడవని యెవ్వరును నొక్కివక్కాణింపగలరు.

ఇద్దేశీయులు ఆయుర్వేదవైద్యాభిమానులగు కొందరు హాస్పటల్ అసిస్టెంట్లును, తెలుగుతెలిసిన కొందరాంగ్లేయులు (దొరలు) ను, (ఒరిస్సా) ఓఢ్రదేశమగు బాలేశ్వరం మొదలగు బంగాళారాజధానియందలి ఓఢ్రభాషీయు

లగు యావచ్ఛక్తిగొంచెము జనోపకారార్థము మొదలుపెట్టినాను మాఅవుషధములను పయోగపరచి యారోగ్యతాపత్రికలనంపుచుండిరి.

భరతఖండమందలి అనేక జిల్లాలనుండియు, ఇతరరాజ్యములనుండియు, వచ్చిన ఇంకని యనేక యారోగ్యతాపత్రికలను జూచిన, ఈభరతఖండవాసులగు ఆయుర్వేద వైద్యాభిమానులందరకు మేమింత విశేషప్రఖ్యాతి గలిగించుటకై 2-3 ఫారములుగల గొప్పనోటీసులు, పేదకొలదియెప్పుడు వేయించి ప్రతిసంవత్సరము ప్రకటించుటకును, ఈనూటయిరువదియేండ్లుగా ఔషధములలో చాల భాగముసున్నాముల జేయు గొప్పకార్యములైనట్టి కజౌషధములన్నిటిని విస్తారముగ సిద్ధపరచి సిద్ధముచేసి ఇతరదేశములవార నేకులవలన యారోగ్యతాపత్రికలు సంపాదించియుండెను, మాకు గలుగు ప్రముఖప్రయాసలెంతయధికముగ నుండినను, మాకౌషధముల యదార్థస్థితియు, "శరీరంబు మాధ్యమంఖలు ధర్మసాధనము" "ప్రమాణము, హింసాజనసాధ్యములైనను మాకౌషధములంగొనుము, ఈఆయుర్వేదవైద్యశాలను దినదినప్రవర్ధమానముగా నభివృద్ధిచేసి హిందూజన మహాసంఘముయొక్క దయయు మాత్రము నుండగా, నేడి మాయుష్యమునంతయు దోడ్పడి, మాకు యనేక ఉత్సాహములు గలిగించుటకును, శ్రీమదఖిలాండకోటి బ్రహ్మాండనాయకుండగు సర్వేశ్వరుని సదా గొనియాడుచున్నాను.

ఇట్లు,
సర్వజనశ్రేయోభిలాషి,
పొన్నపల్లి లక్ష్మణస్వామి,
ప్రొప్రయిటర్,
ఆయుర్వేద వైద్యశాల,
కోరంగి, గోదావరిజిల్లా, దక్షిణహిందూస్థానము.

జనవరినెల
౧ 1922 సంవత్సరం.



[illegible]

[illegible]

1	[illegible]	4	0
2	[illegible]	4	0
3	[illegible]	[illegible]	0
4	[illegible]	4	0
5	[illegible]	2	[illegible]
6	[illegible]	[illegible]	[illegible]
7	[illegible]	1	[illegible]
8	[illegible]	1	0
9	[illegible]	[illegible]	0
10	[illegible]	[illegible]	[illegible]
11	[illegible]	1	[illegible]
12	[illegible]	1	[illegible]
13	[illegible]	[illegible]	[illegible]
14	[illegible]	2	0
15	[illegible]	4	0
16	[illegible]	0	8
17	[illegible]	0	8

[illegible]

[illegible]	[illegible]
[illegible]	[illegible]
[illegible]	18
[illegible]	18
[illegible]	[illegible]

81 [illegible]		0	[illegible]
82 [illegible]		1	8

[illegible]

83 [illegible]	[illegible], రు.	12	0
84 [illegible]		14	0
85 [illegible]		10	0
86 [illegible]		8	0
87 [illegible]		8	0

[illegible]

88 [illegible] ([illegible]		1	0
"	[illegible]	[illegible]	0
89 [illegible]	[illegible]	0	2
"	[illegible]		[illegible]
90 [illegible]	[illegible]	[illegible]	2
"	[illegible]	[illegible]	10
91 [illegible]	[illegible]	0	8
"	[illegible]	2	8
92 [illegible]		0	8
"		2	8
93 [illegible]	[illegible]	[illegible]	[illegible]
"	[illegible]		[illegible]

[illegible]

R.	2.	3.	M.	U.	S.
20.	10.	13.	30.	20.	0.
37.	45.	49.	68.	22.	52.
41.	63.	80.	~~72~~	23.	53.
66.	63.	92.	~~92~~	23.	56
68.	90.	62.	97.	32.	59.
70.	90.	67.	98.	35.	~~86~~
81.	93.	~~80~~	99.	52.	~~99~~
88.	94.	99	99	58.	99
91.	91	91.	[illegible]	59	99
92	92.	92.	[illegible]	[illegible]	[illegible]

115 [illegible]
116 [illegible]
117 [illegible] 12 [illegible]
118 [illegible]
[illegible] ([illegible])
119. [illegible] ([illegible])
120 [illegible]

[illegible]

[illegible]

1. [illegible]


[illegible]

[illegible]

[illegible]


[illegible]

[illegible]



The Exhibition of the different Kinds of MIXTURES (Anupanams) with their qualifications Produced When mingled with Our Celebrated,

AYURVEDIC BHASMAMS.



ఓం

శ్రీమద్ధన్వంతరయే నమః



శ్లో॥ శ్రీనాథం పార్వతీనాథం వాణీనాథం సరస్వతీమ్।
హేరంబం వటుకం విద్యాం సతతం తం నమామ్యహమ్॥

భస్మములు.

(1) శతపుట, ఖడ్గలోహభస్మము, తులం రు 4-0-0

(1) ఇంగువ, నెయ్యి, వీటిని అనుపానముగ జేర్చి భక్షించిన, శూలరోగము; (2) పిప్పళ్ళచూర్ణము, తేనె చేర్చి సేవించిన పురాణజ్వరము; (3) వెల్లుల్లి, నెయ్యి చేర్చి పుచ్చుకొనిన వాతము; (4) త్రికటుకముల చూర్ణము; తేనెతో సేవించిన, శ్వాస అనగా ఎగరపు; (5) తమలపాకులు మిరియాలుతో భుజించిన శీతలము; (6) త్రిఫలముల చూర్ణము, ఖండశర్కరయును చేర్చి సేవించిన శుక్లనష్టము, రక్తక్షయము, మేహము; (7)

☞ మా 83 నెంబరు నారసింహలేహ్యము (2) లోహభస్మసిందూరము ఇవి చిరకాలము క్రిందట మేము కనిపెట్టి, మాచే చిరకాలమునుండి విక్రయింపబడుచు అత్యుత్కృష్టిని పొంది అనేకయోగ్యతాపత్రికలను, బంగారు పతకములను, యగ్జిబిషనులలో ఫస్టుక్లాసు సర్టిఫికెట్లును పొందియున్న విషయము మీరు గనిపెట్టవలసిన లేదు.

అల్లపురసము తేనె. వీటితో సేవించిన కఫ, పిత్తజ్వరములు; (8) వావిలాకురసముతో పుచ్చుకొనిన, అన్నివిధములగు వాతములు; (9) శొంఠి చూర్ణముతో పుచ్చుకొనిన వాతము; (10) చక్కెరతో పుచ్చుకొనిన పిత్తము; (11) పిప్పలి చూర్ణముతో పుచ్చుకొనిన కఫము; (12) త్రిఫలానుపానముతో సేవించిన ప్రమేహము; పలితపలితములు అనగా వెంట్రుకలు నెఱయుట; చాతుర్జాతకచూర్ణము; కలకండతో పుచ్చుకొనిన రక్తపిత్తము; (14) తెల్లగలిజేరు వేరుచూర్ణము; ఆవుపాలు, అనుపానమిడి సేవించిన బలము; (15) తెల్లగలిజేరు వేరురసముతో సేవించినపాండురోగములు; (16) పసుపుచూర్ణముతో సేవించిన అతిమూత్రము; వింశతి మేహములు; (17) శిలాజిత్తుచూర్ణము జేర్చి పల్లేరువేళ్ళరసముతో నిచ్చిన మూత్రకృచ్ఛ్రములు; (18) ప్రతిరోజు వేసికొనెడు తాంబూలముతో సేవించిన, ఆకలి, సంభోగేచ్ఛ, దేహకాంతియును; (19) త్రిఫలాచూర్ణానుపానముతో నిచ్చిన, ఉబ్బుజాడ్యమును; (20) పసుపు, మానిపసుపు, కరక్కాయ, తానికాయ, ఉసిరికాయ, కటుకరోహిణి, యివి సమభాగములుగ జేర్చి చేసిన చూర్ణమును చేర్చి తేనె, లేక నెయ్యితో నిచ్చిన శరీరఉబ్బుతోగూడిన కామిల నివర్తించును.

☞ (21) దీనికిసమముగ 31-వ నెంబరు "నవలోహరసాయనము,, లేక ,,పంచలోహరసాయనము" జేర్చి, త్రిఫలాచూర్ణానుపానముతోడ, తేనెతో గలిపి సేవించినయెడల "కీళ్ళనొప్పులుగల ఉబ్బు" జాడ్యములనెడు ఏనుగులను, సింహమునలె వారించి, రక్తమునుపుట్టించును. బలమును గలుగజేయును.

☞ లోహము, అభ్రకము, అయస్కాంతము, కాంతలోహము, మండూరము, లోహాభ్రకసిందూరము, అను ఔషధములు సేవించినప్పు

☞ మా 83 నంబరు (1) నారసింహలేహ్యము (2) లోహాభ్రకసిందూరము మొ॥ మేమే ని పెట్టి [illegible] నామములనుంచితిమి. ఈపేరుగల యోగములు ఆయుర్వేదమందే గ్రంథమున లేకపోయిన [illegible]

డు శోఫ, పాండువు, మొదలగు రోగానుసారముగ పెరుగు, మజ్జిగ వర్జింపవలయును. లేహ్యములయందు వీటిని మిశ్రమముచేసినప్పుడు పుచ్చుకొనవచ్చును.

2. శతపుట, కృష్ణాభ్రకభస్మము, తులం రు 4-0-0

(1) పసుపుచూర్ణముగాని, చల్లపిల్లిగడ్డలచూర్ణముగాని, అనుపానంబిడి, తేనెతోగలిపి సేవించిన, మధుమేహము సర్వమేహములు; (2) ఈభస్మమునకు సమముగ, అయస్కాంత భస్మమును జేర్చి, వెన్నతో పుచ్చుకొనిన వీర్యబలము; (3) సైంధవలవణము, దాక్షిపండు, మిరియములు, ఉష్ణోదకము, తేనె, అనుపానిలో దేనితోనయిన సేవించిన స్వల్ప అజీర్ణములు; (4) అభ్రకభస్మములో, రసభస్మముకలిపి, తేనెతో సేవించిన, అత్యగ్నిసన్నిపాతములు, మూర్ఛ; (5) ఈభస్మమునకు సమముగ పిప్పలిచూర్ణముగాని, తానికాయచూర్ణముగాని చేర్చి; వెన్న, తేనె, పంచదార, వీటితోదేనినైనను శరీరతత్వమును గ్రహించి యిచ్చిన శ్లేష్మరోగములు; (6) అభ్రకభస్మమునకు సమముగ, కరక్కాయలచూర్ణముజేర్చిగాని, మాదీఫలరసముతోగాని యిచ్చిన సర్వశూలలు; (7) ఈభస్మమునకు రెండింతలు శొంఠిచూర్ణమునుగాని, తుంగముస్తలచూర్ణమునుగాని చేర్చి సేవించిన సర్వాతిసారములు; (8) నెయ్యితో పుచ్చుకొనిన, వాత, పిత్తజ్వరములు; (9) నెయ్యి కరుధూపముతో నిచ్చిన చిప్పికాకాసములు; (10)అడ్డసరపాకురసముతో నిచ్చిన అసాధ్యమగు కాసశ్వాసలు; (11) నెమలి ఈకెల భస్మముతో నిచ్చిన చర్ది అనగా వాంతి; (12) అభ్రకభస్మమునకు సమముగ సువర్ణభస్మమునుగాని, రజితభస్మమునుగాని చేర్చి సేవించిన అమితమగు ఇంద్రియవృద్ధి; (13) ఆవుపాలు, చక్కెర, వీనిని

☞ మా 83 నెంబరు (1) నారసింహలేహ్యము (2) లోహాభ్రకసిందూరమున్నూ జీర్ణించిన సుఖవ్యాధుల వలనపోయిన రక్తమును ఇంద్రియమును శుద్ధిపరచి వృద్ధినొందించుటయందు గల సమర్థతను సుకీర్తించియున్నవి.

చేర్చి పుచ్చుకొనిన వీర్యబలము; (14) అభ్రకభస్మమునకు రెండింతలు త్రికటుకములచూర్ణమును చేర్చి నెయ్యితో కలిపి సేవించిన, క్షయ; పాండురోగము; (15) తేనెతో సేవించిన దుష్టమగు దగ్గు, అరుచి, అనగా అన్నము నందిచ్ఛలేకుండుట, కుక్షిశూల నివర్తించును. (16) దీనికి సమముగ తిప్పసత్తును చేర్చి, పంచదార, వెన్నతో కలిపి సేవించిన నిస్త్రాణలు, కడుపులో మంటలు, కండ్లమంటలు, కాళ్ళులాగుట, పొడిదగ్గు, శరీరవేడి నివర్తించును.

3. అయస్కాంతభస్మము, తులం రు 6-0-0

శరీరకాంతి కలుగజేయుటయేగాక, తిమ్మిర, వాతరోగము, అరుచి రాజయక్ష్మ, కఫరోగము, త్రిదోషములు, కఫ, పిత్తములవలన కలిగిన కృశత్వము, శుక్లదోషము, అస్థిస్రావము, వాంతి, రొమ్మునొప్పి, మూర్ఛ తల తిరుగుట, పాండువు, ఇరువది మేహములవలన కలిగిన వికారము, యోనిరోగము, గుల్మము, కాస, శ్వాసలు, అగ్నిమాంద్యము, శూల, అతిసారము, బహువిధములైన నేత్రరోగములు, శరీరతాపము, శోష, గ్రహణి, హరించును. దంతములకు, వెంట్రుకలకు దృఢత్వము కలుగజేయును. (1) శొంఠిచూర్ణముతో నిచ్చిన అజీర్ణము; (2) చాతుర్జాతకచూర్ణము లేక జటామాంశి లేక కర్కాటకశృంగి లేక కంఠిగరాష్ట్రము చూర్ణము రెట్టింపుచేర్చి తేనెతో కలిపి ఇచ్చినయెడల దుస్సహమగు కాస; (3) గంటుభారంగిచూర్ణము లేక అడ్డసరపాకురసము, లేక రేగాకురసము, లేక రేగుగింజలలోని పప్పుచూర్ణముతో నిచ్చిన మూడువిధములగు కాసలును; (4) పెన్నేరు, కన్యకోమలి, నేలగుమ్మిడి, తుంగముస్తలు, నేలతాడి చూర్ణము సమభాగములుగ కలిపినచూర్ణము రెట్టింపుచేర్చి రాత్రిపరుండబోవునప్పుడు వాతశరీరులు మేకపాలు, పైత్యశరీరులు ఆవుపాలలోను

☞ మా 83 నెంబరు (1) వాతవింశాలేహ్యము (2) లోహభస్మసిందూరమున్నూ చిరకాలమునుండి మాచే ప్రకటించి విక్రయించబడు అనేకులు వీటి మంచిగుణములను గ్రహించి యోగ్యతాపత్రికలను పంపియున్నారు,

మున్నూ కలిపిపుచ్చుకొనినయెడల మిక్కిలి వీర్యవృద్ధి, రక్తపుష్టి, అగ్నిదీపనము కలుగును. (5) పొంగించిన తిలకల్కరసముతో సూర్యోదయమునకు ముందు సదాసేవించువారికి రోగములు దరిజేరనేరవు. (6) దీనికి సమముగ ప్రవాళభస్మమును జేర్చి రాత్రులయందు తాంబూలముతో సేవించిన శుక్లదోషములను బోకడచి, ఇంద్రియమును చిక్కపరచి వీర్యవృద్ధిని జేయును. తేనెతో పుచ్చుకొనిన శ్వేతపాండువు హరించును; (7) రెట్టింపు ఉత్తరేణుక్షారమును చేర్చి తేనెలో కలిపి ఆరుగంటలకొకసారి సేవించిన పక్షమున నిలిచిపోయియుండెడు (సంజా) ఉబ్బుజాడ్యము నివారణమగును. (8) వేచిన దాలచినిచెక్క రసముతో నిచ్చిన గ్రహణి; (9) దీనికి సమముగ బిల్వశొంఠి, జాజికాయ, దాలచినిచెక్క, వీనిచూర్ణములను చేర్చి గసగసాల రసముతో నిచ్చినపక్షమున గ్రహణికట్టి, నీరసమును నివారించును. (10) పొంగించినమిరియాలరసముతో నిచ్చిన కరపాదశ్వేదములు (అరికాళ్ళు, అరిచేతులు, చెమటపట్టుట) నివర్తించును. (11) దీనికి సమముగ కుంకుమపువ్వు- పచ్చకర్పూరమును, వాల్గనంతు కస్తూరియును, వీటి అన్నిటియెత్తు ముత్యభస్మమును జేర్చి కొంచెముపట్టు తేనెతో ఒకజామునూరి కందిగింజలవలె మాత్రలు చేసి తాంబూలముతో దివారాత్రములయందు సేవించు నరుడు, ఇంద్రియబలము, రక్తవృద్ధి, శరీరపుష్టి, కాంతిగలిగి నిరోగియైయుండును; (12) దీనికి సమముగ పసుపుచూర్ణమునుచేర్చి చాయ పసుపునీళ్ళతో పుచ్చుకొనినయెడల శరీరమునకు రక్తమును బుట్టించును అతిమూత్రమును నివారణజేయును.

4. కాంతలోహభస్మము, తులం రు 4-0-0

కడుశ్రేష్టంబైనదిగను, దీర్ఘాయువును గలుగజేయునదిగను, మేహపిటిక, త్రిదోష, శూల, క్షయ, పాండువు, ఉదరముల హరింపజేయున

☞ నం 83 నెంబరు (1) నారసింహలేహ్యము (2) లోహాద్రిసిందూరమున్నూ మూలవ్యాధులకు, పురాతన దవాయి, గొరుకు మొదలగు సుఖవ్యాధులను బోకడచుటకు, పేరుపొందియున్నవి.

దిగ నుండుటయేగాక, శీతప్రశమనకారిగ, శరీరకాంతికారిగ, ఇంద్రియ వృద్ధిని జేయునదిగ, ప్రమేహముల హరింపజేయునదిగ నుండును. (1) దీనికి రెట్టింపు శొంఠిచూర్ణమును జేర్చి తేనెలోనిచ్చిన గర్భవాతము పైత్యవాతముమీదపుట్టిన తిమ్మిరులు, నాభిశీతలము, నాభియందుగుండెదడు అదటు, ఆరంభపాండువు, స్వల్పకామిల, నివర్తియగును; (2) లోహభస్మము రెండుపాళ్ళు, రేవల్‌చిన్నిచూర్ణము రెండుపాళ్ళు, దోసవిత్తులచూర్ణము ఒకపాలు, పిల్లేరువేళ్ళచూర్ణము అరపాలు, లవంగముల చూర్ణముఅరపాలు, ఇవిఅన్నియు కలియనూరినది రెండుచిన్నముల మోతాదును ఆరుగంటల కొకసారి తేనెతోగలిపి యిచ్చినయెడల శరీరబలమును నిలుపుచు మూత్రము ద్వారా గడ్డకట్టిన మేహాంజ (ఉబ్బుజాడ్యము) ను కూడతీయును: (3) చాతుర్జాతకచూర్ణము రెట్టింపుచేర్చి తేనెలోకలిపి ఇచ్చినయెడల చిరకాలమునుండి ఆశ్రయించియుండు జ్వరము, పాండువు, క్షయ, నివర్తియగును. (ఇదిఅయస్కాంతభస్మమునకు చెప్పినగుణముల నిన్వతగియుండును.)

5. శతపుట, చిట్టిమాండూరభస్మము, తులం 2-0-0

స్థాళీచూర్ణానుపానంబిడి తేనెతోగలిపి ఇచ్చిన,పాండువు, శోఫ ఉబ్బు, నివర్తియగును. (2) దీనికి సమముగ "శతపుట ఖడ్గలోహభస్మము" కలిపి, వీనికి రెట్టింపు చాతుర్జాతకచూర్ణముజేర్చి పొంగించినఅల్లపురసముతో నిచ్చినయెడల దినమునను ఒకవిరోచనముఅవుతూ మూత్రము జారీగాపోతూ ఉబ్బుతీసి రక్తమును బుట్టించును.

6. లోహభస్మసింధూరము, తులం 6-0-0.

(1) లవంగములచూర్ణమును లోహభస్మమునకు రెండింతలు అనుపానముగజేర్చి తేనెతోగలిపి సేవించిన పురుషుడు వీర్యవృద్ధిగలవాడై అనేక

☞ మా 83 నంబరు నాసికాచూర్ణము (2) లో గంధకసిందూరమున్నూ సుఖవ్యాధులుజీర్ణించుటచే గలుగునేత్రముల ఎరుపు, నీళ్ళుకారుట, పోట్లు, ఎండనుచూడనీయకుండుట మొదలగు బాధల నివారించును

మంది స్త్రీలతో రమించుటకు దగినశక్తిగలవాడుగనగును. (ఇది 40 న లువదిదినములు సేవించవలెను); (2) నాగకేసరముల చూర్ణమునుజేర్చి తేనెతోనిచ్చిన కఠినమగు పైత్యరోగములు; (3) పొంగించిన జీలకర్ర రసముతో నిచ్చిన (రసముతీసి పొంగించవలెను) పైత్యరోగసముదాయము, కడుపులోమంట, జిహ్వాదోషము, నాలుకయిగురు; (4) చంగల్వకోష్టు చూర్ణము రెట్టింపుజేర్చి కలకండ చూర్ణముతోనిచ్చిన మహామేహములు, శుక్లనష్టము, మూత్రజబ్బులు, పొత్తికడుపుయొక్క నరములు బిగపట్టుట, ఆసనముమంట, (5) షహాజీరాచూర్ణము రెండువంతులు, ఇదిఒకవంతు, ఈ రెంటియెత్తున్నూ పటికిబెల్లము చూర్ణముజేర్చి భోజనపూర్వమునందు పగలుపుచ్చుకొనిన అన్నహితవు, అగ్నిదీపనము, ధాతుశాంతి; (6) శొంఠి, పిప్పళ్ళు వీటిచూర్ణము రెట్టింపుచేర్చి తేనెతో భోజనానంతరమందు పుచ్చుకొనిన అజీర్ణము; (7) ఈభస్మము 36 భాగములు పచ్చకప్పూరం 1 భాగం జాజికాయలు 2 భాగములు, జాపత్రి 3 భాగములు, లవంగములు 4 భాగములు, మంచిగంధపుచెక్కపొట్టు 5 భాగములు, వట్టివేళ్ళు 6 భాగములు, తుంగముస్తెలు 7 భాగములు, మిరియాలు 8 భాగములు, ఇవి వేరువేరుగ చూర్ణములుచేసి కలియనూరి, గాలిపోనిగాజుగార్లుగల సీసాయందుంచి చిన్నంయెత్తుచొప్పున జామునకొకసారి అడ్డసరపాకు రసముతో నిచ్చిన రక్తపైత్యము; (a) జామునకొకసారి తెల్లవాకుడు వేళ్ళరసముతోనిచ్చిన ఉబ్బసము; (b) భోజనపూర్వపరములందు వట్టిచూర్ణము పుచ్చుకొనిన అన్నహితవు; (c) పొంగించిన జీలకర్రరసముతో నిచ్చిన గుండెదడ; (d) శొంఠి, లవంగాలు, సమభాగములు కలిపిపెట్టిన కషాయముతో నిచ్చిన చర్ది; (e) పొంగించిన మిరియాలరసముతో నిచ్చిన కాళ్ళులాగుట; (f) గసగసాలు లేక దాచినిచెక్క లేక ఓల్వశొంఠి కషా

☞ మా 83 నంబరు (1) నారసింహలేహ్యము (2) లోహాభ్రసింధూరముమన్నూ సవాయి మేహముచే గలుగు నడుము, కీళ్ళు, నరములు, కటినొప్పులు నలుపులను నివారణచేయును.

యముతో నిచ్చిన గ్రహణి; (g) పల్లేరు వేళ్ళు, దోసగింజలు, సమభాగములుగ చేర్చి పెట్టిన కషాయముతో నిచ్చిన మూత్రకృచ్ఛ్రము; (h) ఈ మార్గమునకు సమము సాలామిశ్రిచూర్ణం కలిపి రాత్రిపరుండబోవునప్పుడు పంచదారచేర్చి కాచవలసిన ఆవుపాలలో వేసి పుచ్చుకొనిన ఇంద్రియ పలచన నివర్తించును, మిక్కిలి ఇంద్రియవృద్ధి కలుగును; (i) ఓమము రసముతో పుచ్చుకొనిన సాధారణకడుపునొప్పి; (j) వేడినీళ్ళతో పుచ్చుకొనిన ధాతుశాంతి, (k) ఉదయము, సాయంత్రము, చప్పరించి మ్రింగిన బుద్ధిమాంద్యము నివర్తించును; (8) ఈభస్మము 1 భాగం, కస్తూరి ¼ పావుభాగం, పచ్చకర్పూరం ¼ భాగం, లవంగములు 1 భాగం, జాజికాయ 1 భాగం, ఖర్జూరపుకాయ 1 భాగం, కొబ్బరికురిడీ 1 భాగం, ఇవి అన్నియు లవంగములకషాయముతో నూరి కందిగింజలంతేసి మాత్రలు చేసి ఉదయము, సాయంకాలము, తాంబూలముతో పుచ్చుకొనిన, శరీరమందున్న స్వల్పరుగ్మతలు నివారణమై దీనిసేవకాలమున రుగ్మతను చేరనీయక శరీరమునకు కాంతి, బలముగలిగి అమితముగ ఇంద్రియవృద్ధిని గలిగించును; (9) మరియు, పెన్నేరు, కన్యకోమలి, సాలామిశ్రి, లవంగాలు, జాజికాయ, వీటిచూర్ణములు సమభాగములు, వీటియెత్తుకు సమము పంచదారచేర్చి వీటికన్నింటికి 4 రెట్లు ఆవుపాలలో మెల్లని మంటతో వండి లేహ్యపక్వమునకు వచ్చినపిమ్మట దించి పూటకు అర్ధరూపాయియెత్తు సదరు లేహ్యములో అరచిన్నము "లోహాభ్రకసిందూరము" కలిపి 40 దినములు పుచ్చుకొనిన, ఇంద్రియమందలి దోషమును పోగొట్టి మిక్కిలి ఇంద్రియవృద్ధిని గలిగించి శరీరమునకు బలము, కాంతిని, గలిగించును.

7. శ్వేతాభ్రకభస్మము, తులం రు 1-0-0

(1) ఒకచిన్నము భస్మములో కొద్దిగనల్లమందు కలిపియిస్తే జిగట

☞ మా 83 నెంబరు (1) నారసింహలేహ్యము (2) లోహాభ్రకసిందూరమున్నూ దుర్వ్యాధులచే గలుగుచుండు దురదలు కురుపులు, మేహసంబంధముగు లిమ్మరలను, నివారణచేయును.

రక్తవిరేచనములు కట్టును; (2) అరటిపండులో ఒకచిన్నం ఉంచి పంచదారను కొంచెము చేర్చి గాని నేతిలో కలిపి గాని యిచ్చినయెడల రక్తగ్రహణి (3) వేయించిన ధనియాలచూర్ణముతో ఉదయము, సాయంకాలము, పుచ్చుకొనిన కడుపులో మంటలు, విశేషకాక, నీరసము, కాళ్లు చేతులు మంటలు, నివారణమవును-

8. ముత్యపుచూరుభస్మము, తులం రు16-0-0

(1) తాంబూలమునందు సున్నమునకు బదులుగా ఉపయోగించిన యెడల, క్షయరోగము నివారణమవును. ఈ భస్మమును సదా సేవించుచుండిన, ఎట్టికఠిన క్షయరోగమైనను నివారణమై తిరుగ కనుపించదు. (2) నాగకేశరములు, లవంగములు, వీటిచూర్ణము కల్పించి పుచ్చుకొనిన దుస్తరమగువాంతి నివర్తియగును. (3) శొంఠి, [illegible]ంగములు, సమముగ చేర్చి తయారుచేసిన కషాయముతో పాతికచిన్నం యెత్తు మౌక్తిక భస్మమును జాము కొకపర్యాయమిచ్చినయెడల ద్వాదశ వర్ష ములనుండి ఆశ్రయించియున్న వాంతియైనను కట్టును. శీతలమును స్వరభంగమును శోకజచునదిగను అగ్నిదీపనకారిగను వస్తిశూల నణచునదిగనుండును.

☞ "ముత్యపుచూరు" ధరనుబట్టి భస్మమునకు ఖరీదు యేర్పరచి పంపించబడును. ఇప్పుడు దొరుకుటయే కష్టతరముగనున్నది.

9. తామ్రభస్మము, తులం రు 2-0-0

కాస, శ్వాస, జ్వరము, వాతము, గ్రహణులు, ప్లీహము, వాపు, తంద్రి, శూల, అతిసారము, క్రిములు, మూర్ఛ- గుల్మము, పాండువు.

☞ మాచేతయారు చేయబడిన నెం 22 వసంత కుసుమాకరము మా నెం 56 Prescreption (అనుపానం) ప్రకారము పుచ్చుకొనిన [illegible] రక్తము ముక్కులనుండి [illegible], మాంసం కడిగిననీటివలె మూత్రింతో పడుతూ అంగసంబంధమగునరములు [illegible] ముష్కములు వస్తిరాబాధలు నివర్తించును.

మూత్రరోగము, ప్రమేహాదిరోగములు, నశించుటయేగాక అగ్నిదీపనము
గా కలుగును. పిప్పళ్ళచూర్ణమునుజేర్చి తేనెతో నిచ్చిన, సర్వరోగము
లును నివర్తియగును.

☞ పావువిస్సముకంటె యధికముకాకుండ మోతాదును విధింపవల
యును. దీనిని ప్రత్యేకము వాడునప్పుడు జాగ్రతగా నపుటముంచిది.

10. నాగభస్మము, (సిందూరము), తులం 2-0-0

(1) త్రిజాతకచూర్ణము, లేక ఖండశర్కరజేర్చి నేతితో సేవించిన శైత్యము, అరుచి; (2) దీనికి సమము త్రిప్పసత్తు. ఈరెంటికి సమము శిలాజిత్తుభస్మముచేర్చి పంచదార వెన్నతో పుచ్చుకొనిన, తాపము, నిశ్వాసలు, పరిమేహము; (3) త్రిఫలములచూర్ణము లేక పసపుచూర్ణమునుజేర్చి పంచదార వెన్నతో పుచ్చుకొనిన శ్వాస, పరిమేహము (4) కరకపువ్వు, దాల్చినిచెక్క, లవంగాలు, వీటిచూర్ణమునుజేర్చి, తేనెతో పుచ్చుకొనిన, కాసశ్వాసలు; (5) త్రికటుకచూర్ణముతో పుచ్చుకొనిన పాండువు; అగ్నిమాంద్యము; (6) ఉశిరికపప్పుకషాయముతో జాముకొకసారి యిచ్చినయెడల, మహాతిసారములు; (7) పసపుచూర్ణము చేరయొత్తు, ఏకభాగపు తినుడు జేసియొత్తు, యీభస్మము చిన్నము చూర్ణ పుచ్చుకొనిన అతిమూత్రము; (8) జాజికాయ, జాపత్రి, కుంకుంజీరా వీటిచూర్ణమును కొట్టించుజేర్చి, పటికబెల్లపుచూర్ణము వెన్నతో పుచ్చుకొనిన, ఇంద్రియము గట్టిపడి, ఇంద్రియస్కలితి మిక్కిలి శరీరబలము కలుగును. మరియు, శాస్త్రోక్తముగ తయారు చేయబడిన యీభస్మము సేవించుటవలన మంచిఫలము కలుగునని, శాస్త్రమందు చెప్పబడియున్నది (మోతాదుపావువిస్సము.)

☞ మేము తయారుచేయు నం 22 "వంగభస్మము" నం 108 Prescreption (అనుపానం) ప్రకారం పుచ్చుకొనిన, వ్యాధులు, తెలుగు వ్యాధులు నశించును

☞ ఇది బహుప్రయాసమీదను సింధూరింపజేసి, సిద్ధపరుపబడినది. దీనినిపరీక్షించి గుణమునుకనిపెట్టతగ్గది. ఇది "నాగసింధూర" మనబడును.

11. వంగభస్మము, తులం రు 1-0-0

(1) తులసి రసముతో పుచ్చుకొనిన ప్రమేహము, (2) పొంగించిన వెలిగారముతో సేవించిన, గుల్మరోగము; (3) కలకండతో సేవించిన పైత్యరోగము; (4) తమలపాకులతో సేవించిన మలబద్ధము, పసుపుతో సేవించిన ఊర్ధ్వశ్వాసః (5) కస్తూరి లేక కరకచూర్ణముతో సేవించిన పీనస్తంభనము; (6) చిత్రామూలపు వేరుయొక్క చర్మమునునూరి అందు వంగభస్మమునుజేర్చి నుదుట పట్టువేసిన శిరోరోగము; (7) గాడిదపాలతో పుచ్చుకొనిన పుత్రోత్పత్తి; (8) పచ్చకర్పూరముతో పుచ్చుకొనిన నోటి దుర్గంధము; జాజికాయ, వెన్నతో సేవించిన, శరీరపుష్టి; (9) తేనెతో పుచ్చుకొనిన బలము; (10) పిప్పలిచూర్ణముతో సేవించిన అగ్నిమాంద్యము; నిమ్మపండ్లరసముతో సేవించిన శరీరతాపము; (11) నేతితో పుచ్చుకొనిన పాండురోగము; (12) సోకలతో సేవించిన అజీర్ణము నివారణమగును.

12. జసదభస్మము, తులం రు 1-0-0

(1) త్రిసుగంధ చూర్ణముతో సేవించిన, వాతాది త్రిదోషవికారములు; (2) తమలపాకుల రసము లేక గేదనెయ్యి లేక గేదవెన్నతో సేవించిన ప్రమేహము; (3) జీలకర్రచూర్ణము, చక్కెర, నీటితో నిచ్చిన రక్తాతిసారము, వాంతి; (4) పంచదారకలిపిన లవంగములు, ఓమము, జీలకర్ర, వీటి కషాయముతో సేవించిన భయంకరమగు శూలరోగము; (5) పిప్పలిచూర్ణము తేనెతో సేవించిన కాసరోగము నివారణమగును,

---

☞ నం 22 మం "వసంతకుసుమాకరము" ను నం 111 Prescreption (అనుపానం) ప్రకారం పుచ్చుకొనినయెడల, ప్రతినెలలోను బహిష్టు క్రమంగా అవక, వాయుశీఘ్ర వంశము 10-12 రోజులవరకు ఋతుకాలము ప్రాప్తించేజబ్బు నివారింపబడును.

13 రజితభస్మము, తులం రు 3-0-0.

(1) త్రికటుకచూర్ణము లేక అడ్డసరపు రసముతో పుచ్చుకొనిన, కఫము, క్షయ, (2) శొంఠి, గంటుభారంగి వీటిచూర్ణమును జేర్చి పుచ్చుకొనిన శ్వాసము; (3) శిలాజిత్తుభస్మమును జేర్చి సేవించిన క్షయ; (4) పంచదారతో పుచ్చుకొనిన తాపము; (5) త్రిసుగంధచూర్ణముతో సేవించిన మేహము; త్రిఫలచూర్ణముతో నిచ్చిన పైత్యము; (7) తెల్లగలిజేరువేరు రసముతో పుచ్చుకొనిన శోఫ; (8) దీనికి సమము శతపుత్రచిల్లమండూరభస్మమును జేర్చి తేనెతో పుచ్చుకొనిన పాండువు; (9) నేతితో సేవించిన తలనెరయుట; (10) చాతుర్జాతకచూర్ణము రెట్టింపుచేర్చి పుచ్చుకొనిన రక్తపుష్టి, ఇంద్రియవృద్ధి, శరీరకాంతి బలమును కలిగించి జఠరదీప్తి నిచ్చును.

14 వైక్రాంతభస్మము తులం రు 2-0-0

(1) తేనెలోకలిపి యిచ్చిన రొమ్మునొప్పి, రొమ్ముకుంట, శూల, గొంతుకమంట, అరుచి; (2) వేయించిన జీలకర్రపొట్టు చూర్ణముజేర్చి తేనెలోసేవించినయెడల అన్నహితవు; (3) ఏలకుల చూర్ణముజేర్చి తేనెతో నిచ్చినపైత్యజ్వరము మీద పుట్టిన విదాహము, తృష్ణారోగములు: (4) అడ్డసరపాకు రసములోనిచ్చిన రక్తపైత్యము, అతిసీరసముమీద పుట్టినఆయాసము; (5) దీనికి సమము మయూర భస్మమునుచేర్చి, శొంఠి, లవంగాలు, చేర్చిపెట్టిన కషాయములో కలిపి ఉదయం మొదలు సాయంకాలములోగా గంటకొకసారి యిచ్చినయెడల యెట్టికఠిన వాంతియైనను 1 గంటలో నివారణమవును. (6) మాచికాయ, వేచిన లవంగములు, రొండించిన వేపచిగుళ్ళు, పిప్పళ్లు, వీటిచూర్ణము, ఈభస్మమునకు నాలుగు

☞ నెం 22 మా "వసంతకుసుమాకరము" మా నెం 112 Prescription (అనుపానం) ప్రకారం వాడితే దగ్గమొదలగు ముఖవ్యాధులు కలిగి మూత్రంతో కుడపలవరిమాణం పడిసిన ఎరుపురిటిబాలి చిక్కగావడుచుండు వ్యాధి నివర్తించును.

రెట్లుచేర్చి తమలపాకుల రసముతో కలిపి రాసినయెడల నోటిపూత3పూటల లోనివర్తించును. (7) బాలింతలకుగాని, చంటిబిడ్డలకుగాని అజీర్ణముమీద పుట్టిన నోటిపూతకు నోటికి రాయుటయేగాక మ్రింగినయెడల ఒక్క దినములో నివర్తియగును.

15. శూలకుఠార భస్మము, తులం రు4-0-0

(1) 2 ఔన్సులు అనగా 5 రూపాయలయెత్తు ఉష్ణోదకముతో ఒక అణాయెత్తు యీభస్మమును, ఒకఅణాయెత్తు శొంఠిచూర్ణము, అర్ధ రూపాయియెత్తు పంచదారయును కలిపి యిచ్చినపక్షమున, అకస్మాత్తుగా వచ్చెడుదారుణమగు "శూలలు" తక్షణం నివర్తియగును. మిక్కిలివాతతత్వ ముగనున్నప్పుడుపంచదారనుమానవలెను, రోగముయొక్క తొందరనుబట్టి పావుగంటకొకమోతాదుకూడనివ్వవచ్చును. దీనిసేవవలన చిరకాలమునుండి ఆశ్రియించియుండెడు యెట్టి కఠినమగు శూలలైనను నివారణమగును.

16. తిప్పసత్తు తులం రు 0-8-0

(1) ఏలకులు, చలవమిరియములు, జీలకర్ర, వీటిచూర్ణములు సమముగజేర్చి, పంచదార వెన్నతోసేవించిన: నిక్కాకలు, కండ్లమంటలు, శరీరవేడి, పొడిదగ్గు, నివర్తించును; (2) దబ్బెత్తుపొంగిచిన మిరియాలరసముతో, ఉదయమున పుచ్చుకొనిన, ఆకలికలుగును. (3) బెల్లముతోసేవించిన- మలమూత్రనిరోధము. (4) పంచదారతో పుచ్చుకొనిన పైత్యము (5) తేనెలో సేవించిన పైత్యశ్లేష్మములు, నివర్తియగును.

17. శిలాజిత్తుభస్మము, తులం రు 0-8-0

(1) దీనికి సమము పల్లేరువేళ్ళచూర్ణమునకలిపి, ఉసిరికపప్పుకషాయముతోనిచ్చిన, కేవలముకాకమీదపుట్టిన మూత్రకృచ్ఛ్రము; (2) అయిదు

☞ నెం 22 మా "వసంతకుసుమాకరము" 141 Prescreption (అనుపానం) ప్రకారం యిచ్చినయెడల స్త్రీలకు అధికంగా తెల్లబట్ట అర్రుట, కాళ్ళులాగుట ఆదినీరసములగల జబ్బును నివర్తించును.

డబ్బులరొత్తు శొంఠపిండిచేర్చి కషాయముతో గాని, (3) ధనియాలకషాయ ముతో గానిపుచ్చుకొనిన, పరిమేహము, మూత్రకృచ్ఛమునివర్తించును: (4)ఏలకులు పిప్పలిచూర్ణమునుజేర్చి నెలదినములు సేవించిన మూత్రకృ చ్ఛ్రము, మూత్రనిరోధము, పరిమేహము, శూల, నివారణమవును.

18. హేమమాక్షిక భస్మము, తులం రు 0-3-0

(1)దీనికి సమము పిప్పలిచూర్ణమునుజేర్చి తేనెతోసేవించిన; కాస శ్వాసలు, దీనికి సమము తిప్పసత్తు, రెండింటికి సమము చలువమిరియాలు, చూర్ణమునుజేర్చి పంచదార, వెన్నతో పుచ్చుకొనిన, ప్రమేహము; పొత్తి కడుపునొప్పి, నివారణమవును.

19. పగడపుచూరు భస్మము, తులం రు 0-4-0

(1) దీనికి సమము పిప్పలిచూర్ణమును కలిపి తేనె లేక వెన్న లేక పటికబెల్లము చూర్ణము నెయ్యి కలిపి యిచ్చిన దగ్గు; (2) దీనికి రెట్టింపు జటామాంసి, లవంగములు, వీటిచూర్ణమునుజేర్చి తేనెతో నిచ్చిన, కఫయు క్తమగు క్షయ, నివారణమవును.

20. శంఖభస్మము, తులం రు 0-4-0

దీనికి సమము శొంఠిచూర్ణమునుజేర్చి వేడినీళ్లలో గాని, త్రిఫలకషా యములో గాని కలిపి యిచ్చినయెడల,సాధారణముశూలలు నివారణమగును.

21. కాసీసభస్మము, తులం రు 0-4-0

దీనికి రెట్టింపు, కాల్చిన శొంఠిచూర్ణముజేర్చి భోజనానంతరమున పెద్దవారు రెండుచిన్నములున్ను,పిల్లలు చిన్నమున్ను, తేనెతో కలిపి పు చ్చుకొనిన, అజీర్ణము నివారణమై, ఆకలి కలుగును. నాగకేసరములు క షాయముతో నిచ్చిన కడుపు, గుండెలో మంట నివారణమగును.

☞ నం 22 మా "వనంశపసుమంతమును" మా 143 నం Prescription (అనుపానం) ప్రకారం యిచ్చినయెడల స్త్రీలకు, రగవలన మానంలో మిక్కిలి పోటు, మంట బాధలు అధికంగా బట్టఅయ్యెడు వ్యాధి [illegible] చేయును.

The Exhibition of the different kinds of MIXTURES (Anupanams) with their qualifications Produced when mingled with Our Celebrated.

AYURVEDIC BOILED MEDICINES.

వంటౌషధములు.

22. వసంతకుసుమాకరము, తులం, రు 16-0-0

(1) ఈయౌషధమునకు సమము, "శొంఠి, పిప్పళి, మిరియములు" చూర్ణమున్ను, చూర్ణమునకు సమము శిలాజిత్తుసత్వమున్ను జేర్చి తేనెతో పుచ్చుకొనిన అన్నివిధములగు క్షయలు; (2) దీనికి రెట్టింపు మాసిపసపు చూర్ణము చేర్చి, పంచదార, తేనెతో కలిపి సేవించిన, ప్రమేహములు; (3) దీనికి సమము మంచిగంధపుచెక్క చూర్ణముచేర్చి పంచదార వెన్నతోగాని, ఒకడబ్బుయెత్తు పిల్లితేగడ్డసములో తేనె చక్కెరకలిపి దానితోగాని యిచ్చిన ప్రమేహము, మూత్రకృచ్ఛ్రము, అమ్లపైత్యాదిరోగములు; (4) చక్కెరకలిపిన చందనకషాయముతో సేవించిన, మిగుల ప్రకోపముగనుండు రక్తపిత్తము; (5) "త్రిజాతములు, గజపిప్పళ్ళు, చందనము" వీటిచూర్ణమును సమముగచేర్చి, శిశిరపిండ కషాయముతో పుచ్చుకొనిన, ఇంద్రియవృద్ధి, శరీరపుష్టి, కాంతి, కామవృద్ధి; (6) అక్కలకర్రసము

☞ నం 22 [illegible] 252 Prescription (అనుపానము) ప్రకారం ఇస్తే స్త్రీలకు మానంలో పోటు మంట బాధ, తెల్లబట్ట అవుట మొదలగు బాధలు నివర్తించును.

పొంగించినదానితో పుచ్చుకొనిన జ్ఞాపకశక్తి, నిర్మలమగుబుద్ధి; (7) "దేవదారిశొంఠి, లవంగాలు" వీటికషాయముతో రోజుకు మూడుసార్లు యిచ్చినయెడల దుస్తరమగు వాంతి; (8) నాగకేసరముల కషాయముతో సదాసేవించిన, శరీరబలము, ఇంద్రియబలము, కలుగును. రోగముదరిజేర నేరదు. (9) "దాల్చినచెక్క, గసగసాలు, బిల్వశొంఠి" వీటికషాయముతో సుకుమారులు పుచ్చుకొనిన, మూడుపూటలలో గ్రహణికట్టును. (10) ఒకలవంగము, కొంచెముకళింగరాష్ట్రిము, అరచి క్షమీయౌషధమున్ను. తేనెలో యరుగదీసి ఉదయము, సాయంకాలమున్ను రెండు మండలములు సేవించినపక్షమున, ద్వాదశవర్షముల (12 సంవత్సరముల) నుండి శరీరమునాశ్రయించియుండు క్షయరోగము నివారణయై శరీరబలము, బుద్ధిబలము, కలుగును. (11) చంగల్వకోష్టుకషాయముతో పుచ్చుకొనిన, శుక్లమేహము నివారణయై, శరీబలము, బుద్ధిబలము, ఇంద్రియబలము కలుగును. (12) "కరివేపాకు, శొంఠి వీటికషాయమును రెట్టింపుచేర్చి కరివేపాకు రసముతోనూరి శనగలవలె మాత్రలుచేసి భోజనముచేయుటకు అరగంటముందుగా ఉదయము, సాయంకాలమున్ను 40 దినములు సేవించిన, ఇతర రోగములవలన విడువక శరీరము నాశ్రయించియుండు రక్తక్షయము, బలహీన పరచు అజీర్ణము, నిస్సంశయముగ నివారణయై క్రమముగ శరీరమునకు, బుద్ధికి బలముకలుగును. (13) "పర్పాటకము, జటామాంశి, వేచినఅక్కలకర్ర" వీటిచూర్ణము మూడుగ్రేన్లుచేర్చి లవంగాలకషాయములో కలియనూరి శనగలవలెమాత్రలుచేసి 6 గంటలకొకసారి, సుమారుమూడుతులములచన్నీళ్లతో నిచ్చినయెడల, ప్రమేహము అనగా (శగ) రోగము జీర్ణించుటవలన కలిగెడు మేహజ్వరములు, నిక్కాకవలన శరీరము ఎల్లప్పుడు వేడిగానుం

☞ నెం 22 మా "వసంతకుసుమాకరమును" మా నెం 149 Presciption (అనుపానము) ప్రకారము వాడినచో శగతగ్గించి బట్టకాకుండా అనగా మొదలు మూత్రనాళం చివరవరకూమంట నొప్పి పోవును. వ్యాధి నివర్తించును.

డుట నివారణయై, ధాతుపుష్టికలిగి, శరీరమునకు బలమునిచ్చును. (14) ఎం
డిన గులాబీపువ్వులు, పచ్చకర్పూరము, ఏలకులు, షహాజీరా, మంచిగంధ
ముపొట్టు, వీనిచూర్ణము అయిదురెట్లుచేర్చి, కలబందరసముతోనూరి, శనగ
లవరె మాత్రలుచేసి, పచ్చిగానున్నప్పుడే ఇట్టివేళ్ళచూర్ణములో పొర్లించి,
మధ్యాహ్నము నాలుగుగంటలకు, రాత్రిపరుండబోవునప్పుడు చల్లనినీళ్ల
తో ఒక్కొక్కమాత్రచొప్పున పుచ్చుకొని "అరతులము పాలగుగంధి
చూర్ణము వెసరునీళ్లలోకలిపి, గిద్దెడు సన్నబియ్యముపోసి, అన్నము ఉడి
కిన తరువాతను గంజివార్చివేసి, వేడిగానుండగాకొద్దిగా ఆవునెయ్యి కలిపి
రాత్రి పరుండబోవునప్పుడు అన్నములో కండ్లపైన కాచి ఆదేకండ్లపై
వేసి కట్టుకట్టి, ఉదయమున తీసివేయవలెను". ఈలా జరుపుతూ ఔషధము
సేవించినయెడల, సవాయి మొదలగు సుఖ వ్యాధులవలనగాని, వాయుకా
కవలనగాని, కండ్లయెరుపు, పోటు, శిరస్సుపోటు, కలిగియుండి, ఎండచూ-
డనివ్వని నేత్రరోగములు నివారణమవును. (15) "ఏలకులు, పసుపు, తి
ప్పసత్తు, హేమసుందరసము" వీనిచూర్ణము రెట్టింపుచేర్చి, తిప్పతీగ ర
సము లేక పల్లేరురసములో, చక్కెరకలిపి దానితో ఉదయము, సాయం
కాలము పుచ్చుకొనిన, మూత్రనాళమందలిమంట, పోటు, నొప్పిగల ప్ర
మేహము అనగా (శగ) రోగము నివారణమవును. (16) "ఎండించిననే
లవుశిరిక సమూలము" అగరుశొంఠి, కొబ్బరిపువ్వు, దోసవిత్తులు, పల్లేరుకా
యలు, రెట్టింపుచేర్చి పంచదార, వెన్నతో, పుచ్చుకొనిన గాని,సదరు నా
లుగువస్తువులతో సిద్ధముచేసిన కషాయముతోగాని సేవించిన, వేదనాయు
క్తముగ మూత్రిముబొట్లుబొట్లుగ వెడలెడు ప్రమేహము, మూత్రకృఛ్రి

ప్రతూచా 83 నెంబరు (1) నారసింహాలేహ్యము(2)లోహాభ్రకసిందూరమున్నూ పుచ్చుకొనిన
యెరుపు, మచ్చలు సుఖవ్యాధులవలన కలిగినవి, నివర్తించును.

ము నివారించును. (17) ఈఅవుషధము ఒకభాగము, హేమమాక్షికభస్మము అరభాగము, శిలాజిత్తు భస్మం అరభాగం, పచ్చకర్పూరము పావుభాగం, " పసుపు, చంగల్వకోష్టు, మంచిగంధపుచెక్క, ఏలకులు, గులాబీమొగ్గలు, వీనిచూర్ణము రెండుంపావు భాగం" చేర్చి పటికపంచదార, వెన్నతో పుచ్చుకొనిన, తాపయుక్తమగు అతిమూత్రము, మధుమేహము, శుక్రమేహము నివర్తియై మిక్కిలి బలవీర్యాదులు కలుగును. (18) ఇదిఒకపాలు శతపుట కృష్ణాభ్రకభస్మము ఒకపాలు, శిలాజిత్తుభస్మము అరపాలు, తిప్పసత్తు అరపాలు, మంచిగంధపుచెక్క, చెంగల్వకోష్టు, వట్టివేళ్ళు, ఏలకులు పసుపు, గులాబీమొగ్గలు, వీనిచూర్ణము మూడుభాగములున్ను చేర్చి, పటికిబెల్లముచూర్ణము, ఆవువెన్నతోగాని, అల్లపురసముతోగాని, ఎర్రబియ్యపుకడుగునీళ్లతోగాని సేవించిన, నీరసపెట్టెడు దాహయుక్తమగు బహుమూత్రమునివారణయై, శరీరపుష్టి, బలము, కాంతి, కలుగును.

☞ అతిమూత్రమునకీయౌషధమును సేవించునప్పుడు ఉలవపప్పుగాని, పెసరపప్పుగాని చేర్చి బూడిదగుమ్మడికాయతో చేసిన పథ్యములు రెండుపూటలు పుచ్చుకొనవచ్చును. తరువాణిచారు పుచ్చుకొనవచ్చును. మైనపు గుడ్డగాని, సిల్కుగుడ్డగాని కాచి వుంచవలెను.

(19) అక్కలకర్రచూర్ణంనాలుగుపాళ్ళు, తుంగముస్తెచూర్ణం రెండుపాళ్ళు, ఏలకులచూర్ణం ఒకపాలు, ఈ చూర్ణములన్నిటికి సమము ఈ యౌషధమునుచేర్చి, కసివిందవేరుచెక్కరసముతో శనగలంతమాత్రలు చేసి, ఉదయం, సాయంకాలము, రాత్రిపరుండబోవునప్పుడున్ను, పొంగించిన మిరియాలరసముతో నిచ్చినయెడల, కఫసమరోగములు నివారణమవును. (20) దీనికి సమము మేడిచెక్క, కొబ్బరిపువ్వు, చండ్రచిగుళ్ళు, నేరేడుచెక్క, లక్క, అరటిదుంప, వరిబియ్యము, వీటిచూర్ణముచేర్చి, తే

☞ నెం 83 నంబరు (1) వాసింహాలేహ్యము (2 లోహాభ్రసిందూరము [illegible] సంబంధముగు రజస్సంబంధములయందలి పుష్టి దురదలు నివర్తించును.

నెతో నిచ్చినయెడల, ఎఱ్ఱకుసుమ, రక్తపిత్తము, తప్పకనివారణమై, శరీరదార్ఢ్యముకలుగును. (21) దీనికి సమం మామిడిచెక్క చూర్ణమునుజేర్చి, “ నేరేడుచెక్క, ఉసిరికపప్పు, నేలతాడి, చండ్రచెక్క, పిల్లితేగలు, పల్లేరుసమూలము ” వీనినికొద్దిగదంచి కాచిన కషాయముతోగాని, బియ్యపుకడుగు నీళ్ళతోగాని యిచ్చిన, తెల్లకుసుమ, రక్తపైత్యము, ప్రదరము నివారించును. (22) పల్లేరువేరు, మఱ్ఱిచెక్క, మేడిచెక్క, యష్టిమధుకము; వీనిచూర్ణము దీనికి సమముగజేర్చి, తగుమాత్రముగ పంచదారను కలిపి, ఆవుపాలతో నిచ్చిన, ఋతుశూల హరించి, గర్భమునిలచును. (23) “ జాజికాయ, సాలామిశ్రి, తిప్పసత్తు, తుంగగడ్డలు, ఏలకులు ” వీనిచూర్ణమును, దీనికి అయిదువంతులుజేర్చి తేనెతోనూరి కుంకుడుగింజలవలె మాత్రలుచేసి, రాత్రిపరుండబోవుటకు ఒకగంట ముందుగా ఒకమాత్రవేసికొని, వేడిగాన ౨ ఆవుపాలలోతులంన్నరశుద్ధిచేసిన పెన్నేరుగడ్డచూర్ణమున్న, తగుమాత్రము చక్కెరయును కలిపి, మూడుమాసములు పుచ్చుకొనిన, నపుంసకులకైనను పుంసత్వమునిచ్చును. మధ్యకాలమునందుకలిగిన నపుంసకత్వము నివారణయగుటకు సందియములేదు. గొడ్రాలికైనను సంతానము కలుగును. ప్రమేహాదిరోగములవలన కలిగిన సంతానలోపము నివారణయగుటకు సంశయములేదు. (24) దీనిని సహరాత్రిభోజనానంతరమున, జాజికాయ, జాపత్రి, ఉపయోగించక, తాంబూలముతో సేవించిన రక్తక్షయము, పాండువు, కాసము, దప్పి, ఉన్మాదము, శ్వాసము, ముదిమి, మేహములు, రక్తవిషదోషములు, శూలలు, మూత్రాఘాతమును మూత్రకృచ్ఛ్రము, గళరోగము, అమ్లపిత్తాదిరోగములు, నోటిపూత, గొంతునొప్పి, ఇంద్రియవేడి, తలనొప్పి, నిద్రాభంగము, అతిమూత్రము, నడకలవలనగాని, నిక్కకవలనగాని, కాళ్ళు చేతులులాగుట, కండ్లు,

సూచన: 83 నంబరు (1) నారసింహలేహ్యము (2) లోధ్రాదిచూర్ణము, సమయోగము జీర్ణించుటచేగలుగు శుక్లనష్టసంబంధమగు ధాతుమేహములకు అత్యద్భుతముగ నివారించును

కాళ్ళు, చేతులుమంట, కాళ్ళుచేతులు, శిరస్సు, వీటియందుగలిగెడు అధికచెమట, గుండెదడ, అజీర్ణము, నడుమునొప్పి, శరీరదుర్గంధము, పీనస, (అనగా ఎల్లప్పుడు ముక్కునుండి నీరుకారుట) నివారణమవును.

(25) జాజికాయ, జాపత్రి, ఖురాసానిఓమం, గంజాయిచెట్టుఆకు, (గంజాయికల్లికాదు) నల్లమందు అనగా అభిని (opium) ఇవిసమభాగములుగా చూర్ణంచేసి (అనగానల్లమందుతప్ప) తక్కినవి దేనికది చూర్ణముచేసి సమభాగములుగా కలుపవలెను. (నల్లమందు,మాత్రిలుచేయుటకునూరునప్పుడు వేయవలెను) ఆచూర్ణం ½ అరతులం, వసంతకుసుమాకరం ½ అరతులం, టెంకాయ (కొబ్బరికాయ) నీళ్ళుకొద్దిగవేసినూరి 50 ఏబదిమాత్రిలుచేసి, ఉదయం, రెండుమాత్రిలు సాయంత్రిం రెండుమాత్రిలు తేనలోముంచి పుచ్చుకొనిన బలహీనపరచిన దాహయుక్తమగు బహుమాత్రిము నివారణమై బలవీర్యాదులు కలుగును.

☞ కొబ్బరికాయనీళ్ళు అధికముపోస్తే మాత్రిచేయుటకు అరదు.

(26) కాసీసభస్మము, తంగేడుపువ్వులు, కొండపిండిచెట్టు సమూలం, (దీనిని పాషాణభేది అని తెలగపిండిచెట్టు అనికూడ చెప్పెదురు) దోసగింజలు, గలిజేరువేళ్ళు, నల్లమందు అనగా అభిని, ఇది దేనికది వేరువేరుగ చూర్ణముచేసి సమభాగములుగ వేసి కలియనూరి (నల్లమందు పైవవలెనే చేర్చవలయును) చేసినచూర్ణం ½ తులం, వసంతకుసుమాకరం ½ తులం, పెద్దపల్లేరువేళ్ళ రసముతోగాని, తెలగపిండిఆకు రసముతోగాని మర్దించి 50 ఏబదిమాత్రిలుచేసి ఉదయం, సాయంత్రిము. రెండేసిమాత్రిలుచొప్పున వేసికొని, ఒకడబ్బుయెత్తు బియ్యపుకడుగుగాని, చాయపసపు కషాయం ఒకడబ్బుయెత్తుగాని పుచ్చుకొనిన, అతిమూత్రిము, మధుమేహము, శర్కరమేహము, పరిమేహము (౨౮) మొదలగు మేహములు నివారించి రక్తవృద్ధి, బలము, కలుగును.

☞ సూ 83 పేజిలో (1) నారసింహాలేహ్యము (2) లోహభస్మసిందూరమునున్న ముఖ్యాంశ [illegible]

(27) ఎండించిన పెద్దపల్లేరుకాళ్ళు లేక కాయలు, గొబ్బిగింజలు, గోదసరపు సమూలం లేక సాలామిశ్రి, బూరుగబంక, ధనియాలు, ఇవి వేరువేరుగ చూర్ణములుచేసిన పొడి ½ అరతులం, వసంతకుసుమాకరం ¼ పావుతులం, కలియనూరి పదకొండు పొట్లములుకట్టి ఉదయం ఒకపొట్లము, సాయంకాలము ఒకపొట్లము, తేనెతో పుచ్చుకొనిన, మూత్రములో శుక్లముపోవుట, శుక్లము నీరవుట, స్ఖలనమవుట నివారణమై, ఇంద్రియపుష్టి, బలము, కలుగును.

(28) విష్ణుక్రాంతచెట్టు సమూలం నీడను యెండించి చూర్ణము చేసి, బర్రె (గేదె) పాలతో తడిపి నీడను ఆరబెట్టిన చూర్ణం ఒకతులం, వసంతకుసుమాకరం ½ అరతులం, కలియనూరి 15 పొట్లములుకట్టి, ఋతుకాలంఅనగా బహిష్టిఅయిన దినముమొదలు 15 దినములు ఉదయం ఒక పొట్లం, సాయంకాలము ఒకపొట్లమున్ను బర్రె (గేదె)వెన్నతో కలిపిసేవించిన, మొదట సంతానము కలిగినపిమ్మట గర్భముగలుగని స్త్రీలకు సంతానము కలుగును.

(29) గొడ్డుకాకరగడ్డను ఎండించి చేసినచూర్ణము, ఒకతులం, (లేక ఎండిన యెర్రకలువదుంప చూర్ణం) వసంతకుసుమాకరం ½ తులం, కలియనూరి 15 పొట్లములుకట్టి, నెలసరి అంటుఅయిన దినముమొదలు, ఉదయం ఒకపొట్లము, సాయంకాలము ఒకపొట్లమున్ను, రెండుడబ్బులయెత్తు ఆవుపాలలో కలిపి సేవించినయెడల, గర్భపాతము అనగా గర్భస్రావము కలుగుట నివారణయై గర్భము నిలుచును.

(30) ఎండించిన తామరగడ్డలచూర్ణం ఎర్రనువ్వులచూర్ణం, పాలసుగంధిచూర్ణం, పంచదార (చక్కెర) ఇవి సమభాగములు కలిపినచూర్ణ

☞ మా 83 నెంబరు (1 [illegible] 2 [illegible]

ము 1 తులం, వసంతకుసుమాకరం ½ అరతులం, ఇరువదియొక్క పొట్లములుకట్టి ఉదయం ఒకపొట్లం, సాయంకాలం ఒకపొట్లం, తేనెతోగాని వియ్యాపుకడుగుతోగాని పుచ్చుకొనిన, గర్భస్రావము అనగా గర్భముపోవుట నివారణమైయి గర్భము నిలచును. మరియు నిది ఇంద్రియనష్టమునుజేయు సర్వమేహరోగములను బోకడచును. పథ్యములేక యథేష్టముగ భుజించుచు నీయౌషధమును సదా సేవించుచుండిన, నూరుగురు స్త్రీలతో రమించుటకు దగినశక్తిగలవాడై, కడుకామాతురుడై సుఖకరసురతములవలన మదోన్మత్తుడై, మదించిన స్త్రీలమదము వణంచువాడునై యుండును. సంసారసౌఖ్యమనుభవించు వాని కీయౌషధము స్నేహితునివలె హితముచేయుచుండును.

(31) కరక్కాయ, కుంకుమపువ్వు. సుగంధి. జీలకర్ర, మిరియాలు, తిప్పసత్తు, వీనిని సమభాగములుగ చేసిన చూర్ణం కొట్టింపుచేర్చి తేనెతోపుచ్చుకొనిన, పురాణజ్వరములు, పైత్య, మేహ జ్వరములు, పాండువు హరించి, రక్తవృద్ధి, కాంతి, బలము కలుగును.

☞ (ఆయుర్వేదమందు చెప్పబడిన ఔషధము లన్నిటిలో నిది కడుశ్రేష్ఠతరమైనదిగా చెప్పబడియున్నది. ఇందు కస్తూరి, సువర్ణమాక్షికాదులచేర్చి బహువిధప్రక్రియాసంతో తయారుచేయబడియున్నది)

23 పూర్ణచంద్రోదయము, తులం రు 12_0_0

(1) పూర్ణచంద్రోదయము ఒకతులమునకు, కస్తూరి పావుచిన్నము, పచ్చకర్పూరము, బేడయెత్తు, జాజికాయచూర్ణము బేడయెత్తు పిప్పళ్ళచూర్ణము బేడయెత్తు లవంగముల చూర్ణము బేడయెత్తుచేర్చి, పొట్లములు కట్టి, తేనెతో సేవించిన; ఇంద్రియనష్టము, కాసశ్వాసలు, పాండువు, దుర్బలత్వము, అరుచి, గుండెదడ, నిక్కాక, పురాణజ్వరము, నివర్తియై,

1 చూడు 83 సంఖ్య (1) [illegible] (2 [illegible]) చెందియున్నూ సదా యౌవ్వన [illegible] స్త్రీలుగాని పురుషులుగాని, శీఘ్రస్ఖలనము [illegible]

ఇంద్రియవృద్ధిచేయును. గుండెకు బలమునిచ్చి, మానసంతోషమును గలుగజేయును. (2) పైన వ్రాసిన విధమున చూర్ణాదులు మిశ్రమముచేసి, కలబందరసముతోగాని, గుల్కాబీపుష్పముల రసముతోగాని, పన్నీరుతో గాని నూరి, కందులంతమాత్రలు చేసి, తాంబూలముతో మధ్యాహ్నమందును రాత్రులయందును, రెండేసిమాత్రలుచొప్పున, సేవించిన, ఇంద్రియనష్టము, ఇంద్రియపలచన, శీఘ్రస్ఖలనమును పోగడచి అమితముగ ఇంద్రియవృద్ధినిచ్చి, అధికసంభోగేచ్ఛను గలిగించును. (3) దీనికిసమము "ఏలకులు, వరిపేలాలపిండి, ప్రత్తిగింజలలోని పప్పు, వేచిన పిప్పళ్ళు" వీని చూర్ణమునుజేర్చి పంచదార, తేనెతో నిచ్చిన "పంచచర్దులు" అరుచి, గాబరాపెట్టు వమనము నివారణమగును. (4) దీనికి సమము "శతపుటకృష్ణాభ్రకభస్మమును" గలిపి, "ఏలకులు, తవాక్షీరి, తెల్లజీలకర్ర, నాగకేసరములు" వీనిచూర్ణమును సదరు అవుషధములకు సమముగజేర్చి, పటికపంచదారచూర్ణము, ఆవువెన్నతో పుచ్చుకొనిన, నిక్కాకలు, కళ్ళుపడని పాడిదగ్గు, కడుపులోమంట, కాళ్ళుచేతులు కండ్లుమంటలు, శరీరవేడి, ఇంద్రియపలచన, ఇంద్రియవేడి, పైత్యవికారములు, నిక్కాకవలన నేత్రదృష్టి తక్కువౌట నివారణమై, జఠరదీప్తికలిగి, శరీరకాంతి, బలము కలుగును. (5) పూర్ణచంద్రోదయమునకు సమము, శ్వేతాభ్రకభస్మమునుజేర్చి, యీ రెంటికి సమము నాగకేసరములచూర్ణముకలిపి, రావిచెక్క కషాయముతో 40 దినములు పుచ్చుకొనిన, చిరకాలమునుండి ఆశ్రయించియుండు శ్వేతరక్తకుసుమరోగములు నివారణమై, రక్తబలము, శరీరదార్ఢ్యము కలుగును. (6) ఈఅవుషధము పావుతులము, తప్పసత్తు 4 చిన్నములు, ఏలకులపొడి 2 చిన్నములు, తుంగముస్తలచూర్ణము 2 చిన్నములు, తవాక్షీరి (వెదురుపాలు) (2) చిన్నములు, పట్టివేళ్ళచూర్ణము 2 చిన్నములు, కొబ్బ హొల్లములుకట్టి, ఈ

☞ మా 83 నంబరు (1) హరసింహాలేహ్యము (2) లోహాభ్రకసిందూరమువలన సుఖవ్యాధులచే గలుగు మేహము, పెడలు, నాలుక, గొంతుక నోటిలో గలుగుపుండ్లు నివారణమగును,

దయం నేతితోగాని,వెన్నతోగాని, సాయంకాలము తేనెతోనున్నా యిచ్చినయెడల, నిక్కాకలు, కాళ్ళుచేతులు మంట, కడుపులోమంట, శిరస్సువేడి, ఇంద్రియవేడి మొదలగు అతివేడిమీదపుట్టిన రుగ్మతలు, అరుచి, శుక్లనష్టము, కరపాదశీతలము, (అనగా యెల్లప్పుడును కాళ్ళు, చేతులు, చెమటపట్టుట) అంగశూల, యోనిశూల, దడ, నిద్రపట్టకుండుట, నివర్తియై మిక్కిలి బలవీర్యాదులు కలుగును. (7) దీనికిసమము, " బిల్వశొంఠి, దాల్చినచెక్క, గసగసాలు, హారతికర్పూరము" వీనిచూర్ణమునుజేర్చి, విరేచనమయినవెంటనే యిచ్చినపక్షమున రక్తగ్రహణి, ఆంబగ్రహణి, అతివేడిమీదపుట్టినగ్రహణి నివర్తించును. (8) ఈఅవుషధం ¼ పావుతులం, కస్తూరి అరచిన్నం, పచ్చకర్పూరం అరచిన్నం, జాజికాయచూర్ణము 2 చిన్నములు, లవంగాలచూర్ణం 3చిన్నాలు, అక్కలకర్రచూర్ణము 4 చిన్నాలు శొంఠిచూర్ణం2చిన్నాలు; పిప్పలిచూర్ణ 1 చిన్నము, మిరియాలచూర్ణంచిన్నం, ఇవి మిరియాలరసం పొంగించిన దానితోనూరి, కంగులవలెమాత్రలుచేసి, వర్షకాలమునందు, జామునకొకమాత్రచొప్పున యిచ్చిన, నిస్త్రాణ,భోజనాంతరమందు ఒక్కొక్కమాత్రచొప్పున పుచ్చుకొనిన అజీర్ణము,ఉదయం 6 గంటలకు, సాయంకాలము 6 గంటలకు, ఒక్కొక్కమాత్రచొప్పున సేవించిన పాండువు, మధ్యాహ్నము ఒకమాత్ర, రాత్రి రెండుమాత్రలుచొప్పున తాంబూలముతో సేవించిన, ఇంద్రియవృద్ధి బలము కలుగును. (9) తుంగముస్తల కషాయముతో ఉదయం 9 గంటలకు, సాయంకాలము 4 గంటలకు, ఇచ్చినపక్షమున, శుక్లనష్టము నివర్తించును. (10) ఇది ¼ పావుతులం, కస్తూరి చిన్నము,పచ్చకర్పూరము అరచిన్నము,

[illegible] 83 నంబరు (1) నాసింపాకీవ్యాధి(2)లో గబ్బిళకపింపారమువలన సవామేహము జీర్ణించినందున గలిగెడు ముక్కుదిబ్బములు, చంకలు, మొదలగు ముఖ్యస్థానములలో కలుగు వ్రణ్ణము మానిపోవును.

అక్కలకఱ్ఱచూర్ణం 2 చిన్నములు, శొంఠిచూర్ణం 4 చిన్నములు, మిరియాల చూర్ణము 1 చిన్నము, వీనిని తేనెతోనూరికందులవలె మాత్రలుచేసిశీతకాలమునందు, "వర్షకాలము" నందేర్పరచిన అనుపానముతోడ నిచ్చినయెడల, అందుదహరించిన రోగములు నివారణమవును. (11) పూర్ణచంద్రోదయము పావుతులం, కస్తూరిఅరచిన్నం, పచ్చకర్పూరం 1చిన్నం, జాజికాయలచూర్ణంఅరచిన్నం, లవంగాలచూర్ణం 1చిన్నం, ఏలకులచూర్ణం 1చిన్నం, అక్కలకర్రచూర్ణం 1 చిన్నం, శొంఠి, పిప్పలి, మిరియాలచూర్ణములు ఒక్కొక్కచిన్నం, వీనినికలబందరసముతోనూరి, కందులవలెమాత్రలుచేసి, "వేసవికాలము"నందు, వర్షకాలమునందువిధించిన అనుపానములనేర్పరచి నడిపినయెడల, అందువ్రాసిన రుగ్మతలు నివారణమవును. (12) ఈయౌషధమును తాంబూలముతో సదాసేవించువారు అనేకస్త్రీలగర్వమడంచుటకుతగిన శక్తిగలవారుగనగుదురు. మరియు నిదిముదిమిని, సమస్తరోగములను బోకడచి, వయఃస్థంభనమును గలిగించుటయేగాక, బలిష్టమగు క్షయాదిరోగములనెడిఏనుగులకు సింహమువలెనుండు. దీనిని సదాసేవించువారు కామముచే గర్వితులైనస్త్రీలకు మిగుల సంతోషమును గలుగజేయుచుందురు. దీనినివిడువక ఒకసంవత్సరమువరకుసేవించువారికి కృత్రిమ, స్థావర, జంగమ విషములవలన యెట్టివిధ వికారమునుకలుగకుండును. ఈపూర్ణచంద్రోదయము గృహపతి గృహమును రక్షించుచుండు చందంబున శరీరమును రక్షించుచుండును. దీనినిసదాసేవచేయువారు ఆవునెయ్యి, ఆవుపాలు, మృదుకరమాంసములు, మీగడ, వరిపిండి లేక గోధుమపిండిచేర్చి, నేతితో తయారుచేయబడిన పిండివంటలు, మిఠాయీలు, తనకిష్టమగు పదార్థములు భుజించుట పథ్యకరము. (13) జీలకర్ర, మిరియాలు, వేయించిన గుంటగలకర సమూలం, పర్పాటకము, .ర

☞ మా 22 నెంబరు "వసంతకుసుమాకరము" ను మా 220 నెంబరు అనుపానముతో పుచ్చుకొనిన మంట, నొప్పి, స్రావముగల రక్తవ్యాధి గుణమగును.

కాచ్రాయ, వీనిచూర్ణమును ఘట్టింపుజేర్చి తేనెతో పుచ్చుకొనిన, శోఫ, పురాణజ్వరములు. అంతర్గతజ్వరములు, నిద్రింపని ఉపిరగ్యసలు కలుగును. రక్తము శుద్ధిపరచును; (ఇందువథకముగా సున్నము చేర్చబడియున్నది.)

24. రజతపంచోప్రయోగము, తులం రు 4_0_0.

(1) చాతుర్జాతకచూర్ణము ఘట్టింపుజేర్చి. తేనెతో పుచ్చుకొనిన పైత్యజ్వరము, జీర్ణజ్వరము, క్షయ, కాంశువు, అగ్నిమాంద్యము నివారణమగును. (2) తమలపాకులరసముతో నిచ్చిన అరుచి; (3) పిప్పళ్లచూర్ణమును ఘట్టింపుజేర్చి యిచ్చిన, దగ్గు; (4) దాల్చినచెక్క, నాగకేసరములు వీనిచూర్ణము ఘట్టింపుజేర్చి పిప్పళ్లకషాయముతోగాని, నేతితోగాని యిచ్చిన, రక్తగ్రహణి, జిగటవిరేచనములు; (5) 1 నెం మొదలు 5 సం: లోగున్న వయస్సుగల చంటిబిడ్డలకు, పావుగింజ మొదలు అరగింజవరకు చనుబాలతో కలిపి యిచ్చినయెడల అంబలివమనములు, అజీర్ణవిరేచనములు, పైత్య సంబంధమగు వాంతులు కట్టును. (6) కుంకుమపువ్వు, ఏలకులు, లవంగాలు, వీనిచూర్ణమును ఘట్టింపుజేర్చి, ఉదయం, సాయంకాలము తేనెతో పుచ్చుకొనినయెడల, రక్తమును శుద్ధిపరచి, బుద్ధిశుద్ధి, ఇంద్రియపుష్టి, బలమును కలిగించి, క్షయను నిర్మూలంజేసి, నపుంసకత్వము, పీనసము పోగొట్టును. (7) "లవంగాలు, శొంఠి" కషాయముతోగాని, "ధనియాలు, దాల్చినచెక్క, జీలకర్ర" కషాయముతోగాని యిచ్చిన, వాంతులు, పైత్యసంబంధమగు శరీరతాపము, గుండెలోమంటలు; (8) చనుబాలతో నిచ్చిన శిరస్తాపము నివారణమగును. (9) "అగ్గిపత్రి, నాగకేసరములు, పసుపు, మామిడిటెంక, కంకోలినుప్పు, కుంకుమపువ్వు," వీనిచూర్ణమును ఘట్టింపుజేర్చి తేనెతో నిచ్చిన కుసుమజాడ్యము; (10) ప్రాతఃకాలమున చిన్నమిరియపుగింజంత, ఒకటి

క్రిందనూ 22 నంబరు ఏకాంతమదనమోహనము నెం 230 ఋతుసాధనము గ్రంథము లిస్టునూ గర్భిణీస్త్రీలకుగా, కడుపులో ఉండే పాపడునా రక్తంచూచుటగాను నూరుదినములవరకు ఉండవలెను. పోటు మంటగలవ్యాధి నివారణ పుటు.

న్నము పటిక బెల్లము చూర్ణమున్ను జేర్చి- పావుసేరు మొదలు అర్ధసేరువరకు పుచ్చుకొనగలిగినన్ని ఆవుపాలలో పంచదార కలిపి, రాత్రి పరుండబోవునప్పుడు (పథ్యము లేకయే) 3 మాసములు సేవించిన, ఇంద్రియపుష్టి, రక్తపుష్టి కలిగి శరీరమునకు బుద్ధికి బలమునిచ్చి, మనస్సంతోషమును కలిగించును.

(24 A.) రజితరసాయనము, తులం రు 6-0-0

(1) గొబ్బిగింజలు, చింతగింజలలోని పప్పు, పిస్తకల్లేరుకాయలు, సాలామిశ్రి, వీనిచూర్ణము రెట్టింపుజేర్చి యిచ్చినయెడల, శుక్లనష్టము నివర్తించి, శుక్లమునందలి దోషమును పోగొట్టి, శుక్లమును చిక్కపరచి, బలమును కలిగించును. (2) చాతుర్జాతచూర్ణమును రెట్టింపజేర్చి, అల్లపురసము, తేనె సమముగ కలిపి యిచ్చినయెడల, పాండువు, శ్లేష్మము, జీర్ణజ్వరము, శ్లేష్మకాసము, నివారణమగును. (3) దీనిసమము పరిపెలాలపిండిని జేర్చి పంచదార, తేనెతో సేవించినయెడల, అన్నహితవులేక భోజనముజేయుకష్టము గలుగు వాంతి, పైత్యవికారములను హరించును. (4) చనుబాలలో కలిపి వృద్ధవలె చంటిపిల్లలకు పట్టించినయెడల, దోషము, కడుపులో పురుగు పాలుగ్రక్కుటను కట్టును. (5) దీనికి రెట్టింపు జీలకర్రచూర్ణము చేర్చి ధనియాలు, జీలకర్ర, దాల్చినచెక్క, వీనిని సమముగ కలిపి కళ్లుపోసి పెట్టిన రసములో పుచ్చుకొనినయెడల, వాంతి, కడుపులోనొప్పి, పైత్యవడి, కడుపులో మంట, జీర్ణజ్వరము, పైత్యజ్వరము; (6) శొంఠిపిప్పళ్ళకు, ఏలకులు, లవంగాలు, గొబ్బిగింజల పిండిచూర్ణము రెట్టింపు జేర్చి తేనెగాని హిమసిరసములోగాని కలిపి, ఉదయం, సాయంత్రం పుచ్చుకొనిన, రక్తమును వృద్ధిపరచి, రక్తపుష్టి, ఇంద్రియపుష్టి, బలమును కలిగించి, మూత్రదోషమును నివర్తింపజేసి, శరీరకాంతియును కలుగజేయును. (7) పనసపండుతో నిచ్చి

నెం॥ 22 నుండి [illegible] పుట 253 [illegible] యిచ్చిన [illegible] మున్నగు [illegible] వలెనే.

న, శరీరతాపము, కడుపులోమంట; (8) అరటిపువ్వు, నాగకేసరములు, పసుపు, మామిడిటెంకలోనిపప్పు, తుంగముస్తెలు, వీనిచూర్ణమును రెట్టింపుజేర్చి, తేనెతోనిచ్చిన, తెలుపు, యెరుపు, కుసుమజాడ్యములు; (9) వీనికి సమము తిప్పసత్తు, ఈరెంటిసమము నెయ్యిజేసి వేపిన తెల్లజీలకర్ర చూర్ణమునుజేర్చి యిచ్చిన, పాడిదగ్గు, కడుపులోమంట, నిక్కాకమీదగలుగుశరీరవేడి, శ్లేష్మపుదుకు, మేహజ్వరమును నివారణమై, రక్తమునుశుద్ధిజేసి,బలము, శరీరపుష్టి, కాంతిని గలిగించును.

☞ ఈయౌషధము యీపుస్తకములో (24-ఎ) నెంబరుగాజేర్చినాము.

25. త్రిపాదచంద్రోదయము, తులం రు 2_0_0

(1) త్రిఫలచూర్ణమును రెట్టింపుజేర్చి, తేనెతోసేవించిన, శరీరపుష్టి, పచ్చకర్పూరమునుజేర్చి తేనెలో పుచ్చుకొనిన, అతికాక, శరీరత్రిప్ప మొదలగు పైత్యరోగములు; (3) "త్రికటుకములు, గంటుభారంగి" వీనిచూర్ణమును సమముగాజేర్చి తేనెతోసేవించిన, కాసశ్వాసలు, శూల, (4) "త్రిఫలములు, త్రికటుకములు" వీనిచూర్ణమును సమముగాజేర్చి తేనెతో సేవించిన, కామిల, పాండువు అగ్నిమాంద్యము; (5) "లవంగములచూర్ణము, కుంకుమపువ్వు" వీనిచూర్ణమును సమముగాజేర్చి, తాంబూలముతో సేవించిన, ఇంద్రియవృద్ధి; (6) దీనికి సమము తిప్పసత్తును జేర్చి యిచ్చిన,పాడిదగ్గు నివర్తియై శరీరపుష్టి కలుగును. (7) "త్రికటుకములు, చిత్రమూలము" వీనిచూర్ణమును సమముగాజేర్చి, తేనెతోనిచ్చిన దారుణమగు కఫరోగములు; (8) దీనికి సమము వరిపేలాలపిండినికలిపి పంచదార తేనెతో సేవించిన సర్వపైత్యములు, వాంతులు నివారించును. (9) దీనికి సమము "శతపుర కృష్ణాభ్రకభస్మము" రెంటికి సమము చాతు

☞ మా 23 నంబరు వసంతకుసుమాకరమును,మా 25 నెంబరు అనుపానముతో సేవించిన, విశేషదాహము, ఆకలి, విశేషముగా మూత్రముపోవుటగల బలహీనమునుగలిగించు బహుమూత్రము, మధుమేహము నివారణమవును.

జాతకచూర్ణమునుజేర్చి, తేనెతోగాని, పటికబెల్లంచూర్ణము, వెన్నతోగా
ని పుచ్చుకొనిన, పొడిదగ్గు, కఫయుక్తమగు క్షయ నివర్తించును. (10) "జీలకర్ర, ధనియాలు," వీనిరసముతో నిచ్చిన, పైత్యచర్ది; (11) తేనెతో నిచ్చిన జర్వము, అరుచి; (12) చనుబాలతో చంటిబిడ్డలకిచ్చిన, పాలంగ్రక్కుట, విరేచనములు, జ్వరముకట్టును.

26. బాలచంద్రోదయము, తులం రు 0-12-0

(1) ఈయౌషధములో సగభాగము నల్లమందుచేర్చి నలిపి, పెసరగింజలవలె మాత్రలుచేసి చంటిబిడ్డలకిచ్చిన, విరేచనములుకట్టును. (2) చనుబాలలో అరుగదీసియిచ్చిన, పాలుగ్రక్కుట, వాంతి, జ్వరము కట్టును. (3) తేనెలోయరుగదీసి యిచ్చిన,జ్వరము, శరీరత్రిప్పు; (4) "ధనియాలు, జీలకర్ర" వీనిరసముతోనిచ్చిన, పైత్యజ్వరము, శరీరత్రిప్పు, వాంతి, అరుచి నివర్తించును.(చంటిపిల్లలకువయస్సునుబట్టిమోతాదుతగ్గించవలెను.)

27. మహావాతరాక్షసము, తులంరు 12-0-0

(1) బేడయెత్తు యీయౌషధమందు 9 మిరియములువేసి, అల్లము, చిత్రమూలము, తమలపాకులు అనువాని యేరసముతోనైనను కందులవలె మాత్రలుచేసి, దారుణమగు వాతమువలన శరీర మాంద్యతము,చల్లబడి, స్మృతిదప్పి మాటలేకున్న సమయమున పావుగంటకుకాని, తక్కునకాలమునకుగాని, రెండేసి మాత్రచొప్పున "అల్లము, వెల్లుల్లి, ములగవేరుచెక్క, తమలపాకులు" అను వీనిలోయేరసముతోనైనను యిచ్చినయెడల (యీరసములలో అరుగదీసియు యివ్వవచ్చును.) అతిశీఘ్రముగ మిక్కిలి వేడిని కలుగజేసి మాట్లాడించి, సన్నిపాతాదిదోషములను బోకడచి, ప్రాణమును రక్షించును. మరియు, సూతికావాతము, కంపవాతము, పక్షవాతము, శుష్కవాతము మొదలగు యెనుబదివాతములు,వాతజ్వరములు, సన్నిపాతజ్వరము

☞ మా 22 నంబరు వసంతకుసుమాకరమును పుచ్చుకొనిపంపిన నం 100 రు యోగ్యతాపత్రికను చూడుడు.

లు, ద్వంద్వజ్వరములను, శీఘ్రముగ నివారించేయును. (2) ఊపిరితిత్తులు, హృదయము, కార్జము అను శరీరమందలి ముఖ్యభాగములు చెడి, గొంతుకలను కఫము వృద్ధిచెంది, ప్రాణిని పోవుటకు సిద్ధముగ నున్నప్పుడు, చిత్రమూలరసములో చిన్నమిరియమంత [illegible] 5 మోతాదులిచ్చుసరికి కొంత [illegible] వేడిచేసి, అపుడు గుణబలమును [illegible]. (3) తెల్లగన్నేరు వేళ్ళరసములో చిన్నమెత్తు అరగదీసి 5 లేక 10 నిముషములకొకసారి యిచ్చినయెడల యితర ఔషధములవలన లక్ష్యము చేయని (కలరా) వాంతిభేదిజాడ్యములు [illegible]లకు తప్పక కట్టును. (4) "[illegible]రాష్ట్రము, కళింగరాష్ట్రము, లవంగములు" వీనిచూర్ణము తీసికొని, అల్లపురసముతో నూరి, కందులవలె మాత్రలు చేసి జామునకొక మాత్ర చొప్పున యిచ్చినయెడల, వాతజ్వరములు, ద్వంద్వజ్వరములు 2 దినములలో నివారణమగును. (5) తేనెలోగాని, అల్లపురసములోగాని, అరగదీసి 5 నిముషములు మొదలు ఒకజామువరకు రోగబలము ననుసరించి కాలమును నిర్ణయించి యిచ్చినపక్షమున, దారుణమగు వాతోదరరోగములను వెంటనే నివారణచేయును. శ్లేష్మప్రకోపమును రానీయక శరీరవేడిని నిలుపును. (6) చనుబాలలో [illegible]గాని, [illegible]గాని, యరుగదీసి యిచ్చినయెడల, శ్లేష్మోద్రేకము, అజీర్ణము, డొక్కలెగరవేయుట అను గుణములు గలిగెడు చంటిబిడ్డలకు "బాలపాపచిన్నెలు" అనెడు [illegible] వచ్చెడు [illegible]ములు నివర్తించును. (7) తమలపాకురసములో అరుగదీసి, గంటకొకసారి యిచ్చినయెడల, 4 మోతాదులలో [illegible] [illegible] (శరీరచల్లదనము, [illegible]) [illegible] నిలుపును. (8) [illegible] అనుపానమును [illegible] తేనెతో సేవించిన, శరీరమంత [illegible], [illegible] నివారణ [illegible]మును పొందలేను (9) దీనికి సమము [illegible], దీనికి [illegible] [illegible]మును

---

1 [illegible] 117 [illegible] 100 [illegible] 128 [illegible] 100 [illegible]

కలిపి, తేనెతో నిచ్చిన, వాతమున కీళ్ళు స్వాధీనముతప్పి, కీళ్ళయందునొప్పి, బాధకలుగుట, శ్లేష్మాధిక్యముగల (వాతసంజు) దారుణమగు శరీరఉబ్బు, తిమ్మెరవాతమును, కంపవాతమును నివారణజేసి, రక్తమునుబుట్టించి, బలమును, జఠరదీప్తిని యిచ్చును. (10) దీనికి రెట్టింపుచూర్ణమునుజేర్చి, తేనెతో పుచ్చుకొనిన; మూర్ఛ, చిరకాలమునుండి విడువకుండు జీర్ణజ్వరమును హరించును. (11) "నెల్లివరుగు, కరక్కాయ, తానికాయ" వీనిచూర్ణము రెట్టింపుజేర్చి, తేనెతోసేవించిన, మదమూర్ఛ. కాస, కామిల, మేహము నివర్తించు. (12) "పిప్పళ్ళు, తెల్లజీలకఱ్ఱ" వీనిచూర్ణము లేక "కరక్కాయ పిప్పళ్ళు" వీనిచూర్ణము లేక "జీలకర్రచూర్ణము, పంచదార" గాని రెట్టింపుజేర్చి అల్లపురసముతో నిచ్చినవెంటనే వేడినీళ్ళనిచ్చుచు, ఉదయము, సాయంకాలముయిచ్చిన, మన్యజ్వరములు, చలి, వణుకు, విశేషతాపముతో కూడుకొనియుండు "చలిజ్వరము" తప్పక నివారణమవును. (1) "నెమలియీకల బూడిద, పచ్చిగింజలలోని పప్పు, మాడ్చినజీలకర్ర" వీనిచూర్ణమును సమముగాచేర్చి తేనెతోనిచ్చిన, దోషములమీద పుట్టినవాంతి, వెంటనేకట్టును. (14) "లవంగములు, కలింగరాష్ట్రము" కొద్దికొద్దిగను, పూటకు అరచిన్నమీయౌషధమును, తేనెతో అరుగదీసి రాత్రులయందు సేవించుచు, శ్లేష్మవృద్ధికరములగు వస్తువులను విడిచి భుజించుచు మూడుమాసములు సేవించిన యెట్టికఠినకాసశ్వాసమైనను, యెంతకాలమునుండివిడువకున్నను తప్పక నివారణమవును. (16) తేనెలో అరుగదీసి పావుచిన్నము. ఆ యౌషధమును సదా రాత్రిపరుండబోవునప్పుడు పుచ్చుకొనుచుండువారికి జీవితకాలమంతయు, వైద్యావసరముండనేరదు. (ఇందు కస్తురి, సువర్ణమాక్షికాదులు చేర్పబడియున్నవి.)

! చూ. మా 117 నెంబరు వసంతకుసుమాకరం మాత్రలు, మసూరులు బద్ధలమతో పనిచేయువారు పథ్యములేకనే పూటకు రెండుమాత్రలు పుచ్చుకొనిన బుద్ధిబలముగలిగి యింద్రియవృద్ధి గలుగును

28. వాతరాక్షసము, తులం రు 4-0-0

(1) అల్లముము లేక చిత్రమూలరసముతో కందులవలె మాత్రలుచేసి, పొంగించిన ఓమమురసముతో నిచ్చిన, శరీరనొప్పులు కలిగియుండు వాతజ్వరములు; (2) "దుంపరాష్ట్రము, కలింగరాష్ట్రము, ఓమము,, వీనియొక్క పొంగించిన రసముతో నిచ్చిన శ్లేష్మవృద్ధిచేయు శీతపైత్యజ్వరములు; (3) పొంగించిన అల్లపురసముతో నిచ్చిన, పైత్యజ్వరములు; (4) "ఓమము, కటుకరోహిణి, వేపపీనెలు ,, వీనిని పొంగించినరసముతో నిచ్చిన, మలబద్ధముతో కూడుకొనియున్న కేవల వాతజ్వరములు, నివారించును. (6) ఓమము లేక అల్లపురసముతో నిచ్చిన కఠినమగువాతజ్వరములు, నూతికావాతము సర్వాంగశుష్కవాతము, కంపవాతము మొదలగు యెనుబదివాతములనుఖండించును. (6) పిప్పలిచూర్ణమునుజేర్చి తేనెతో నిచ్చిన, జీర్ణజ్వరములు నివారణ మవును. (7) " ఓమము, మిరియములు ,, వీనిచూర్ణము రెట్టింపుచేర్చి తేనెతో నిచ్చిన కడుపుఉబ్బు వెంటనేతీరును. (8) దీనికిసమము "అయస్కాంతభస్మము" నుగాని "కాంతలోహభస్మమును,, గాని జేర్చి శొంఠిచూర్ణమును కలిసి తేనెతో నిచ్చిన తిమ్మెర, కీళ్ళనొప్పులు, వాతజబ్బు, నివారణమవును. (పొట్లములకట్టిపూడ పైనవ్రాసినఅయారోగములయందు యివ్వవచ్చును.)

29. లఘువాతరాక్షసము, తులం రు 4-0-0

(1) త్రికటుకముల చూర్ణమునుసమముగజేర్చి, అల్లపురసముతో నూరి సూచూరు కందిగింజలవలె మాత్రలుచేసి. ఓమము లేక అల్లపురసముతో నిచ్చిన వాతజ్వరములు; (2) "తుంగముస్తెలు, పర్పాటకము", వీనిచూర్ణమును జేర్చి తేనెతో నిచ్చిన జ్వరములు; (3) మిరియములచూర్ణమును నాలుగవభాగము చేర్చి అల్లపురసముతో నూరి మాత్రలుచేసి యిచ్చిన, సర్వజ్వరములు, ఊరు

స్థంభవాతము, గాత్రభంగవాతము, ఆమవాతము, కంపవాతము, సుప్తవాతము హరించును(ఇది పుత్రమున తయారుచేయబడినది.)

30. మహావాతవిధ్వంశి, తులము, రు. 4-0-0

(1) వేడయెత్తు ఈఅవుషధమందు 11 మిరియములుచేర్చి, చిత్రిమూలము లేక తమలపాకులరసముతోనూరి, కందులవలె మాత్రిలుచేసి, వాతోద్రేకమువలన శరీరముచల్లబడి స్పృహలేకయున్నవారికిసహా 5 లేక 10 నిముషముల కొకసారి రెండేసిమాత్రిలచొప్పున "అల్లము, వెల్లుల్లి, తమలపాకులు" అను వీనిలోయేరసములోనైనను, 3 మోతాదులిచ్చుసరికి తగినంత వేడిచేసి సన్నిపాతాదిదోషములనుబోకడచి జీవమునునిల్పును. (ఆయారసములతో అవుషధము అరుగదీసికూడ యివ్వవచ్చును.) (2) తులసియాకురసముతో మాత్రిలుచేసి వేడినీళ్ళతోగాని, అల్లపురసముతోగాని పూటకొక మాత్రచొప్పున యిచ్చిన, శీతజ్వరములు, వాతజ్వరములు; (3) మిరియములచూర్ణమును చేర్చి అగరుశొంఠి కషాయముతో నిచ్చినగాని; (4) "అగరుశొంఠి, వెల్లుల్లి, జీలకర్రి, శొంఠి, పిప్పళ్ళు, మిరియములు" వీనిచూర్ణమునుచేర్చి చెరుకుబెల్లముతోనిచ్చినగాని, మన్యపుజ్వరములు, చలిజ్వరములు, పాళీజ్వరములు, శీఘ్రముగ నివర్తించును. (5) "కరక్కాయ, కొడిశపాల" వీనిచూర్ణమునుచేర్చి బెల్లముతోనిచ్చిన దినమునకు 3, 4, సార్లువచ్చుచు, విడుచుచుండెడు చలిజ్వరము నివారణమవును. (6) దీనికి సమము త్రికటుకిచూర్ణమును చేర్చి తేనెతో నిచ్చిన వాతమువలనబుట్టెడు నడుముజబ్బులు మొదలగు కీళ్ళయందలినొప్పులు, కీళ్ళుపట్టుతప్పుట సలుపుట, నివారించును. (7) పిప్పలిచూర్ణమునుచేర్చి తేనెతో నిచ్చిన మహాజ్వరములు, చిరకాలాశ్రితములగు జీర్ణజ్వరములు; (8) ఒకవేడయెత్తు అవుషధమందు, అరచిన్నము

☞ మా 83 నంబరు (1) నారసింహలేహ్యము, (2) లో గంధకరసాయనమును సేవించిన సవామేహమువలన కుష్టురూపముగ మారిన వ్యాధి 2-3 మండలములు సేవించినగుణమవును.

కస్తూరియు, 9 మిరియములనుచేర్చి ఉప్పిచిగుళ్ళరసముతోనూరి కందులవలె మాత్రిలుచేసి, గంటకురెండుమాత్రిలుచొప్పున యిచ్చిన, కఠినమగు సూతికావాతములు; (9) చిత్రమూలముచూర్ణము సమముగచేర్చి, చిత్రిమూలమురసముతో నూరి మాత్రిలుచేసిపూటకు రెండేసిమాత్రలుచొప్పున యిచ్చినయెడల ద్వంద్వజ్వరములు, విషమజ్వరములు, సన్నిపాతజ్వరములు, వాతజ్వరములు, ఎనుబదివిధములగు వాతములను ఖండించును. (10) రోగబలానుసారముగ కాలమును నిర్ణయించి అల్లపురసములోగాని, తేనెలోగాని, అరుగదీసియిచ్చినయెడల పైనవ్రాసిన రోగములు నివర్తించును. (11) "గసగసాలు, పొంగించిన వెలిగారము, కొడిశపాలవిత్తులు" వీనిచూర్ణమును సమముగజేర్చి, గంజాయిఆకురసముతోనూరి, కందులవలెమాత్రలుచేసి రెండేసిమాత్రలుచొప్పునయిచ్చినయెడల, అజీర్ణాది సర్వాతిసారములను, "కలరావ్యాధినికూడ నిలుపును" (పావుతులం 11 లేక 15 మోతాదులు)

31. సువర్ణలోహరసాయనము, తులం రు 8-0-0

(1) ఈయౌషధము అరచిన్నమును, "కరక్కాయ, లవంగమొగ్గలు, కలింగరాష్ట్రము" కొద్దికొద్దిగ అరుగదీసియిచ్చినయెడల, కఠినమగు కాస, శ్వాసలను, వగరపుచ్చినప్పుడు గొంతునందు పిల్లికూతవలె ధ్వని కలుగుట, గుండెలలోభారము, నొప్పికలుగుట, గొంతునందు వుండవలెనుండుట, నాలుకయందు ద్రవములేకుండుట యను దుర్గుణములుగల కఠినమగు కాస, శ్వాసలను, "సూర్యతేజస్సు తిమిర సంఘమును బోకడచు చండంబున" నివారణచేయును. (2) (a) ఈఅవుషధముపావుతులం, (b) జటామాంశి 4 చిన్నములు,(c)వెగురుపాలు 4 చిన్నములు(d)గంటుభారంగి 4 చిన్నములు, (e) యవక్షారము 2 చిన్నములు (f) దానిమ్మకాయబెరడు 4 చిన్నములు, (g) జీలకర్రిచూర్ణం 2 చిన్నములు, వీని అన్ని

*కస్తూరి మా 83 నెంబరు (1) నాగసింధూరేద్యాము, (2) లోహభస్మికసింధూరము సేవించుటవలన రసదోషములు నివర్తించును.

టిరయొత్తుకు రెట్టింపు పాతచెరుకుబెల్లము కలిపినూరి, కుంకుడుగింజలవలె మా త్రలుచేసి, రోజుకు అనగా దివారాత్రములలోగా 5 మాత్రలుచొప్పున బుగ్గనుంచుకొని ద్రవము మ్రింగుచుండినయెడల, చిరకాలాశ్రితమైన శరీరమును కృశింపజేయు కఠినమగు కాస, శ్వాసలు, ఉబ్బసము, నివారణమగుటయేగాక, జఠరదీప్తి, రక్తపుష్టిని యిచ్చి, దేహపటుత్వమును మనస్సంతోషమును గలుగజేయును. (3) "శొంఠి, పిప్పళ్ళు, తానికాయలబెరడు, మోడి" వీనిచూర్ణమును సమముగచేర్చి, తేనెతోనిచ్చిన, కఠినమగు దగ్గు, శ్లేష్మజ్వరములు నివర్తియై ఆకలికలుగును. (4) దీనికి సమం "కాంతలోహభస్మము" నుజేర్చి, వీనికిరెట్టింపు చాతుర్జాతకచూర్ణమును కలిపి తేనెతో నిచ్చినయెడల, తిమ్మెర, కీళ్ళనొప్పులుగల మేహవాతనంజు, ఉబ్బు, గుల్మమునివర్తించి, రక్తమును, ఇంద్రియమును వృద్ధిపరచి, శరీరపుష్టినిచ్చును. (5) "కరివేపాకు, శొంఠి, పిప్పలి, మిరియాలు" వీనిచూర్ణముచేర్చి, అల్లపురసముతో నిచ్చిన, చిరకాలాశ్రితమైయుండు అజీర్ణముతోకూడుకొనిన దారుణ కాసశ్వాసలు, గుల్మము నివారించును. (ఇందు హేమముకూడికచేయబడినది.)

32. నవలోహరసాయనము, తులం రు 8-0-0

(1) ఈయౌషధము అరచిన్నము, "లవంగములు, దుంపరాష్ట్రము, కరక్కాయ" వీనిని కొద్దికొద్దిగను, తేనెలో అరగదీసి యిచ్చిన, కాస, శ్వాసలు, ఉబ్బసము, రొమ్మునొప్పి, గుండెబరువు, ఆయాసము, నివారణమవును. (2) అడ్డసరపాకురసముగాని, వల్లేరుగసముతోగాని, అరుగదీసి యిచ్చినయెడల, కఫోద్రేకమునలన ఊపిరియందక మిక్కిలి బాధించుచుండు శ్వాసను, "సాంబమూర్తిసాధువులదుఃఖంబు లపహరింపజేయుచందంబున" 3 మోతాదులిచ్చుసరికి కఫమును పరిహరించి ప్రాణరక్షణజేయును. (3) "పి

☞ మా 83 నెంబరు (1) నారసింహలేహ్యము, (2) లోహభస్మసిందూరముగా. సవాయిమొదలగు పుఖవ్యాధులను బ్రహ్మాస్త్రమువలె తప్పక ఖండించును.

ప్పలీమూలము, మ్రానిపసుపు, శొంఠి, లేతముల్లంగిదుంప” వీనిచూర్ణమును రెట్టింపుజేర్చి, అల్లపురసముతో నిచ్చిన, గుల్మములు, ప్లీహోదరము నివర్తించును. కరివేపాకురసముతో అరుగదీసి యిచ్చినపక్షమున అజీర్ణమువలన కడుపుబ్బుచేసి, తేనుపులతోకూడుకొనినదారుణమగు వగరపును; అతిశీఘ్రముగ కఫమునుదించి, కడుపుబ్బును నివారణజేయును. (5) ఎర్రముళ్ళతోటకూరవేళ్ళ చూర్ణము రెట్టింపుచేర్చి తేనెతోనిచ్చిన, వాతవంజును (ఉబ్బు) మాత్రముద్వారాతీసును (6) తుంగముస్తెలు, తిప్పతీగ, కళివిందవేళ్ల చర్మం, వీనిచూర్ణం రెట్టింపుచేర్చి, నేతితోనిచ్చిన, మేహఉబ్బు, (శోఫ) పాండువు నివర్తించును. (7) దీనికిసమము, “శతపుటఖడ్గలోహభస్మము” నుకలిపి, వీనికిరెట్టింపు స్థాలీచూర్ణమునుచేర్చి అల్లపురసము, తేనెతోనిచ్చిన వాతోద్రేకమువలన కీళ్ళుస్వాధీనముతప్పి, తిమ్మిరకలిగియున్న ఉబ్బుజాడ్యము, పాండువును నివర్తిజేసి, రక్తమునుశుద్ధిపరచి, ఆకలిపుట్టించి, రక్తబలమును, శరీరదార్ఢ్యమును గలుగజేయును. (8) బేడయెత్తు ఈఅవుషధము నకుతులం దాచినిచెక్కచూర్ణంచేర్చి తమలపాకులకాడలరసముతోనూరి, ఆరనపిమ్మట తేనెతోనూరి, మాత్రలుచేసి ఇచ్చినయెడల వాతగ్రహణి వెంటనేకట్టును. (ఇందు బంగారము చేరినది)

33. పంచలోహరసాయనము, తులం రు 6_0_0

(1) ఈఅవుషధము అరచిన్నము, “కలింగరొప్పిము, కరక్కాయ” కొంచెకొంచెమును, తేనెలో అరుగదీసి యిచ్చినయెడల, కఫోద్రేకముగల కాస, శ్వాసలు, గొంతునందు వుండవలెనుండుట నివారించును. (2) తులసిఆకురసములోగాని, పల్లేరురసములోగాని అరుగదీసి, కఫమెదుర్కొని శ్వాసమందకయున్నసమయమున యిచ్చినయెడల, “వాయువుచే మేఘపం

☞ మా 83 నెంబరు (1) నారసింహలేహ్యము, (2) లోహభస్మసిందూరమున్ను సేవించినయెడల సుఖవ్యాధులు జీర్ణించుటచే నెలసరి అంటులో వచ్చెడు కడుపునొప్పి నివారణయై సంతానార్హత కలుగును.

క్తితొలంగు చందంబున" కఠిన కాసశ్వాసలు తొలంగును. (4) గంటు భారంగి, "కరకపువ్వు, త్రికటుకములు" వీనిచూర్ణమును రెట్టింపుచేర్చి, తేనెతోనిచ్చిన, కాసశ్వాస, గుల్మము నివర్తించు; (4) దీనికిసమము "శతపుటభస్మలోహభస్మము" నుజేర్చి, వీనికిరెట్టింపు స్థాళీచూర్ణమును కలిపి, తేనెతోగాని, అల్లపురసములోగాని, ఇచ్చినయెడల, కీళ్ళుపట్లుతప్పి, తిమ్మెర, నరములబారుతో కూడుకొనియుండు వాతయుక్తమగు (శోఫ) ఉబ్బుజాడ్యమును, "అగస్త్యమహాముని సముద్రమును శోషింపజేసిన చందంబున" నివారణజేయును. (5) దీనికి సమము "దాచినిచెక్క, బిల్వశొంఠి" చూర్ణమునుచేర్చి, గసగసాలయొక్క పొంగించిన రసముతోగాని, మామిడిచిగుళ్ళరసముతోగాని యిచ్చినయెడల, విడువక బాధించుచుండెడు ఆంబవిరేచనములు, రక్తవిరేచనములు కట్టును. (ఇందు సువర్ణము మిశ్రమము చేయబడినది.)

34. చతుర్లోహరసాయనము, తులం రు 3-0-0

(1) ఈఔషధము అరచిన్నము, కొంచెము కరక్కాయ తేనెతో అరుగదీసి యిచ్చినయెడల, వాతశ్లేష్మములు, శ్వాస కాసలు నివర్తించును. (2) దీనికిరెట్టింపు, "రేవల్‌చిన్ని, కరక్కాయ, కరివేపాకు, కటుకరోహిణి" వీనిచూర్ణమునుచేర్చి, అల్లపురసముతోనిచ్చిన, మూత్రవిరేచనములను, క్రమముగ జరుపు ఉబ్బుజాడ్యములను నివారణచేసి ఆకలిని గలిగించును. (3) చాతుర్జాతకచూర్ణమును రెట్టింపుచేర్చి, తేనెతోనిచ్చిన కాసశ్వాసలు, ఆమ్లవాతము, ఆమ్లపైత్యాదిరోగములు; (4) దీనికి రెట్టింపు స్థాళీచూర్ణమునుచేర్చి, తేనెతోనిచ్చిన, కఫయుక్తమగు శోఫ, (ఉబ్బు) పాండువు, కుంభకామిల నివారణమవును. (5) "త్రికటుకములు, పంచలవణములు, చిత్ర

☞ మా 83 నెంబరు (1) నారసింహలేహ్యము, (2) లోహభస్మసిందూరములవలన, సుఖవ్యాధులు జీర్ణించుటచే కలిగెడు అజీర్ణమును తొలగించి ఆకలినిబుట్టించును. నెలసరి అంటును క్రమపరచును.

మూలము, పొంగించిన వెలిగారము, నీలివేరు, యవక్షారము వీనిచూర్ణము ను రెట్టింపుచేర్చి నేతితో పుచ్చుకొనిన, శూల, గుల్మము నివారణమవును.

35. రజితలోహరసాయనము. తులం రు 4-0-0

(1) ఈయౌషధము అరచిన్నమున్ను, కొద్దిగ సన్నరాష్ట్రిమున్ను, తేనెతోగాని, లవంగములరసముతోగాని అరుగదీసి యిచ్చినయెడల, దగ్గు, వగరపు, గుండెలలోబారు, కంఠమునందువుంచవలెనుండుట, (2) "రేవల్ చిన్ని, లవంగాలు, శొంఠి" వీనిచూర్ణమును రెట్టింపుచేర్చి, తేనెతో ఉదయము, సాయంకాలము, రాత్రి పరుండబోవునప్పుడున్ను యిచ్చినయెడల, మేహానంజు, తిమ్మెర, మేహశ్వాసః (3) దీనికిసమము, "శతపుటఖడ్గలోహభస్మమును" వీనికి రెట్టింపు చాతుర్జాతకచూర్ణమునుచేర్చి, తేనెతో నిచ్చిన, మేహవాతమువలన కలిగిన శరీరము, కీళ్ళు నొప్పులు, తిమ్మెరలు, పైత్యశ్లేష్మములు, కాసశ్వాసలు, అగ్నిమాంద్యమును నివారణచేసి, రక్తమును, ఇంద్రియమును వృద్ధిపరచి శరీరదార్ఢ్యమును గలుగజేయును.

☞ దీనికి సమము "మహావాతరాక్షసము" నుగాని, "వాతరాక్షసము" నుగానిచేర్చి, స్థాలీచూర్ణమును వీనికిరెట్టింపుచేర్చి, తేనెతో సేవించిన "పక్షవాతమును" శీఘ్రముగ నివారణచేయును. (5) దీనికిసమము "అయస్కాంతభస్మము" నుచేర్చి, వీనికి చాతుర్జాతకచూర్ణమునుచేర్చి, తేనెతోపుచ్చుకొనిన, తిమ్మెరలు, నరములబారుః (6) చనుపాలతో నిచ్చిన తాపము నివారణమవును. (ఇందధికముగ రజితముచేర్చబడినది.)

36. తామ్రలోహరసాయనము, తులం రు 4-0-0

(1) తేనెలోగాని, అల్లపురసముతోగాని, తులసిఆకురసమునందుగాని అరుగదీసి ఇచ్చినయెడల, వాతశ్లేష్మములు, కాసశ్వాసలుః (2) దీనికి సమము కటుకరోహిణిచూర్ణమునుజేర్చి తేనెతోనిచ్చిన, శ్వాసము, అరో

☞ ఖం 83 నంబరు (1) నారసింహలేహ్యము, (2) లోహాభ్రకసిందూరమును సేవించినయెడల నవామేహములచే మానని బాధించు రణములు భగంధరములు మానును.

చికము; (3) "మిరియములు, దానిమ్మగింజలు, పాతచెరుకుబెల్లము" వీని ని కలియనూరినది, ఔషధమునకు రెట్టింపు వుండలోనుంచి ఇచ్చినయెడల, అయిదువిధములగు శ్వాసలు; (4) దీనికిసమము గుంటగలగరాకు చూర్ణము నుజేర్చి తేనెతోనిచ్చిన, కంఠజింహ్వాకకాసము; (5) దీనికిసమము స్థాళీచూర్ణమునుజేర్చి తేనెతోసేవించిన, కీళ్ళనొప్పులతోకూడుకొనిన ఉబ్బుజాడ్యమును నివారణమవును.

37. తామ్రరసాయనము, తులం రు 1=8=0

(1) తేనెలో అరుగదీసి ఇచ్చినగాని, చాతుర్జాతకచూర్ణమునుజేర్చి తేనెతోనిచ్చినగాని, వాతశ్లేష్మములు, దగ్గు, వగరపు నివర్తించును. (2) దీనికి రెట్టింపు స్థాళీచూర్ణమునుజేర్చి తేనెతోనిచ్చిన, కఫయుక్తమగు కీళ్లనొప్పులతో కూడుకొనిన ఉబ్బు నివారణమవును.

38. లోహరసాయనము, తులం రు 1=0=0

(1) తేనెలోఅరుగదీసి ఇచ్చినయెడల, వాతశ్లేష్మములు, దగ్గు, వగరపు; (2) స్థాళీచూర్ణమును రెట్టింపుజేర్చి, తేనెతో నిచ్చిన, కీళ్లనొప్పులుగల ఉబ్బుజాడ్యము, కాస, శ్వాసలు నివారణమవును.

39. రసరాట్టు, తులం రు 2=0=0

(1) ఈయౌషధము అరచిన్నమున్ను, దుంపరాష్ట్రిము కరక్కాయ, కొంచెము కొంచెమున్ను, తేనెతో అరుగదీసి ఇచ్చినయెడల, వాతశ్లేష్మములు, కాస, శ్వాసలు, గొంతునందు వుండవలెనుండుట, రొమ్మునందు భారముగానుండుట, నివారణమవును. (2) దీనికి రెట్టింపు మిరియములు చూర్ణమునుజేరి అరటిపండులోవుంచి పుచ్చుకొనిన దీర్ఘకాలనుండియుండు క్షయ; (3) జిల్లేడువేళ్ళరసములోగాని, అడ్డసరపాకరసములోగాని,

---

మా 83 నెంబరు నారసింహాలేహ్యము (2) లో గ్రంధికసంశూకయుక్త నెంబరు 44 49 యోగ్యతాపత్రికలను చూచునది.

అరుగదీసి శ్లేష్మమెదుర్కొని శ్వాసము విడుచుట కష్టతరముగా నున్నస మయమున యిచ్చినయెడల, వెంటనే శ్లేష్మమును ఖండించును. (4) దీనికి సమము "శతపుటఖడ్గలోహభస్మము"న్ను, రెండింటికి సమము స్థాలీచూర్ణమునుజేర్చి, అల్లపురసము, తేనెతో పుచ్చుకొనిన, కఫయుక్తమగు కాళ్ళు, చేతులు స్వాధీనముతప్పిన తిమ్మిర, నరములబారుతో కూడుకొనియుండు వాతఊబ్బును నివారణచేసి, జఠరదీప్తినిచ్చి శరీరదార్ఢ్యమును గలిగించును.

40. నారాయణకవచము, తులం రు 8=0=0

(1) ఈయౌషధమురచిన్నమున్ను, "సన్నరాష్ట్రము, కరక్కాయలవంగమొగ్గలు" కొద్దికొద్దిగను, తేనెలో అరుగదీసి ఇచ్చినయెడల, కఫము తెగిపడక, ఊపిరిపందనీయకుండుట, గొంతునందు వుండాలెనుండుట, గుటకవేయుట కష్టతరముగానుండుట గల కఠినమగు దగ్గు, పగరపును "విష్ణుచక్రము పాపులను ఖండించునట్టిగది" పరిహరించును. (2) కరివేపాకురసములో అరుగదీసి యిచ్చినయెడల, దారుణమగు అజీర్ణముమీద కడుపు ఉబ్బి, చతుర్విధవాయువులు బంధించి, శ్వాసపుందక మిక్కిలి ఆయాసమును గలుగంజేయుచున్న కాస, శ్వాసలకు 5 లేక 10 నిమిషములకొకసారి 3 మోతాదులచొప్పునయిచ్చుసరికి, "వారాంగనలయొక్క కీర్తిగంటిచూపు, పురుషుల చిత్తములనపహరించు చందంబున" కడుపు ఉబ్బుతీసి, కఫమును హరింపజేయును. (3) చనుబాలతోనూరి ఇచ్చిన, తాపయుక్తమగు కాస, శ్వాసలు; (4) చంటిబిడ్డలకు చనుబాలలో అరుగదీసి మోతాదు తగ్గించి యిచ్చిన, గొంతునందు గురక, శ్లేష్మము నివర్తించును. (5) అడ్డసరపాకు లేక తులసిఆకు లేక జల్లెడపువ్వురసములో అరుగదీసియిచ్చినయెడల, శ్లేష్మసంబంధరోగముని, శ్వాసనుంపనీయక పాణిభీతిని గలిగించుచుండు కఠిన

---

*ఫారం నూ 83 నెంబరు వాడిసింహాలేహ్యము యొక్క 50 నెంబరు యోగ్యతాపత్రికను చూడుడు.

కాస, శ్వాసలు 5 లేక 10 నిమిషములకొకసారి 3 మోతాదులిచ్చుసరికి, కఫమును "బ్రిహ్మాస్త్రమువలె" ఖండించి, జీవమునునిలుపును. (ఇందుసువర్ణము చేర్చబడినది.)

41. లఘునారాయణకవచము, తులం రు 4=0=0

(1) ఈయౌషధము అరచిన్నమున్ను, కొద్దిగ దుంపరాష్ట్రిమున్ను, తేనెలో అరుగదీసియిచ్చినయెడల, కాస, శ్వాసలు; (2) కరివేపాకురసముతో నిచ్చిన. అజీర్ణముతో కూడుకొనిన శ్వాసలు; (3) నల్లేరురసములోఅరుగదీసియిచ్చినయెడల, కఫోద్రేకముగల, దారుణకాసశ్వాసలు నివారణమవును

42. మహాలక్ష్మీ విలాసము. తులం రు 12=0=0

(1) పొంగించిన అల్లపురసముతో నిచ్చిన, అన్నివిధములగు పైత్యజ్వరములు, జీర్ణజ్వరములు; (2) పొంగించిన ఓమమురసముతో నిచ్చిన, సర్వవాత జ్వరములు; (3) "కళింగరాష్ట్రిము, దుంపరాష్ట్రిము, వేపపీనెలు" వీనిని సమముగా జేర్చిపెట్టిన కషాయముతోనిచ్చిన, ఒకసంవత్సరము మొదలు నూరు సంవత్సరములవరకు కలిగెడు అన్నివిధములగు శ్లేష్మజ్వరములు, శీతపైత్యజ్వరములు; (4) షహాజీరారసము అరతులము, కరివేపాకురసము అరతులములో ఈయౌషధము అరచిన్నముకలిపి, ఉదయం 6 గంటలకు, మధ్యాహ్నము, 12 గంటలకున్ను 40 దినములు పుచ్చుకొనినయెడల, వంశపరంపరానచ్చెడు గుండెదడ, గుండెనొప్పియైనను నివారణమవును. (5) "తవాక్షీరి, నెమలిఈకెలభస్మము, నాగకేసరములు" వీని చూర్ణమును, దీనికి సమముగకలిపి గింజలు తెగకుండా కోసిన నిమ్మపండ్లరసములోకలిపి ఇచ్చినయెడల, ద్వాదశ వర్షములనుండి శరీరమున

☞ మా నం 22 "వసంతకుసుమాకరము" ను మా No. 220 Prsecription అనుపానముతో పుచ్చుకొంటే మంట, నొప్పి, [illegible]

ఆశ్రియించియుండు చర్ది, (వాంతి) యైనను 7 దినములలో కట్టును. (6) "కస్తూరి, కుంకుమపువ్వు" దీనికి సమము కలిపినూరి, అరచిన్నము చూర్ణమును తేనెలో కలిపి, అరగంటకొకసారి యిచ్చినయెడల, కావలసిన వేడినిచేసి, వాత, పైత్య, శ్లేష్మములను క్రమస్థితికి తెస్తూ అప్పుడిచ్చిన ఆహారమును జీర్ణింపజేసి, ఇతరవికారములు పుట్టనీయక, శరీరస్థితిని బాగు పరచి, ప్రాణమును రక్షించును. (7) దీనికి సమభాగము పచ్చకర్పూరము నుజేర్చి, వీనికి రెట్టింపు "నేలగుమ్మడి, తుంగముస్తెలు, తిప్పసత్తు" వీనిచూర్ణమునుజేర్చి, తేనెతోగాని, "పటికెపంచదార అవువెన్న" తో గాని, పుచ్చుకొనిన, ప్రమేహములు, నిర్కాకలు, ఇంద్రియవేడి, వీర్య పలచన, శుక్లనష్టము, నివారణమై విశేషమగు సంభోగశక్తిని గలిగించును. రక్తమునకు, బుద్ధికి బలమునిచ్చును. శరీరపుష్టి, కాంతి, బలము, కలుగును. (8) మకరము, దీనిసేవనవలన, త్రిదోషములు, పాండువు, కామిల, జీర్ణజ్వ రము, గ్రహణి, అతిసారము మొదలగు సర్వరోగముల నివర్తిజేయును. (ఇందు సువర్ణ, రౌప్య, ముక్తికాదిభస్మములు చేర్చబడినవి.)

43. స్వర్ణభూపతి. తులం రు 8=0=0

(1) దీనికిసమము పిప్పలిచూర్ణమునుజేర్చి అల్లపురసము లేక తేనెతో నిచ్చిన సన్నిపాతక్షయము; (2) అల్లపురసములో అరగదీసి యిచ్చిన, 13 సన్నిపాతములు; (3) రెట్టింపు శొంఠిచూర్ణమునుజేర్చి తేనెతో నిచ్చిన, ఆస్థివాతము, ధనుర్వాతము, శృంఖలావాతము, అర్ధవాతము, పంగువా తము, కఫవాతము, కటివాతము; (4) రెట్టింపు త్రికటుకచూర్ణమునుజేర్చి అల్లపురసముతోగాని, దాల్చినిచెక్క రసముతోగాని యిచ్చిన, అజీర్ణము, అగ్నిమాంద్యము, (5) పంచలవణములు, త్రికటుకములు వీనిచూర్ణమును

నెం 22 వసంతకుసుమాకరమును నెం 230 Prescription ప్రకారం ఇస్తే మూత్రం బొట్లుగా కంటున్నను సొట్లు ఇచ్చుచూ, రక్తం చుక్కలుగాను నూలుదారంవలె పడుట, పొటు, మంట గలవ్యాధి నివారణమగును.

రెట్టింపుజేర్చి వేడినీళ్ళలోకలిపి యిచ్చిన సర్వశూలలు; (6) అగరుశొంఠి, పిప్పళ్ళు, కొడిశపాలవిత్తులు, బూరుగబంక వీనిచూర్ణమునుజేర్చి, బిల్వశొంఠి(ఎండినమారేడుపిందెలు) రసముతోనిచ్చిన, బలిష్టమగు అతిసారము; (7) దీనికిసమము పసపుచూర్ణమును జేర్చి "ఆవువెన్న, పంచదార" తో పుచ్చుకొనిన పరిమేహము; (8) త్రికటుకచూర్ణము, లేక చాతుర్జాతకచూర్ణముజేర్చి తేనెతోసేవించిన, కాసశ్వాసలు, 8 విధములగుజ్వరములు. (9) కుంకుమపువ్వు, చంగల్వకోష్టు, కురువేరు, పాలసుగంధి వీనిచూర్ణమును రెట్టింపుచేర్చి, తేనెతోపుచ్చుకొనిన, శిరోవాతము మొదలగు కపాలరోగములు; (10) తుంగముస్తెలు, కటుకరోహిణి, శొంఠి, వీనిచూర్ణమును సమముగ జేర్చి, తేనెతో పుచ్చుకొనిన, కామిల; (11) చాతుర్జాతకచూర్ణమును రెట్టింపుజేర్చి, తేనెతో పుచ్చుకొనిన, పాండువు; "సూర్యుడుదయించుట వలన అంధకారము నశించుభంగి" నివర్తించును. (సువర్ణమిశ్రమము)

44 కాంతవల్లభరసము. తులం రు 5=0=0

(1) దీనికిరెట్టింపు స్థాళీచూర్ణమునుజేర్చి, తేనెతోనిచ్చిన, పాండువు, (శోఫ) మేహవాతసంజు; (2) "పెన్నేరు, త్రిఫలములు" వీనిచూర్ణమును రెట్టింపుచేర్చి, నెయ్యి, తేనె, లేక మేకపాలతోనిచ్చిన ఉబ్బసము, కాస, శ్వాసలు; (3) చాతుర్జాతకచూర్ణమును రెట్టింపుచేర్చి తేనెతోనిచ్చిన, జ్వరములు, అరుచి, అగ్నిమాంద్యము. (4) "నేలగుమ్మడి, నేలతాడి, ధనియాలు," వీనిచూర్ణమును రెట్టింపుజేర్చి, పటికెపంచదారచూర్ణము, ఆవువెన్నతో పుచ్చుకొనిన, వీర్యవృద్ధి, శరీరపుష్టి, శరీరకాంతి, బలము కలుగును. (5) దీనికిసమము శతపుటఖర్పరలోహభస్మముకలిపి, స్థాళీచూర్ణముతో నిచ్చిన, వాతఉబ్బునివర్తించును. ఇదిసర్వపాండువులు, క్షయములు హరింప

☞ మా నెం 22 రు వసంతకుసుమాకరమును మా No. 253 Prescription (అనుపానము) ప్రకారం ఇస్తే మూత్రము బొట్లుబొట్లుగా పడుట మూత్రము పసుపచ్చగ బాధ గల మూత్రకృచ్ఛము నివర్తించును.

జేసి, దేహమునకారోగ్యము గలుగంజేయును. ఇదివిష్ణువుచే నిర్మింపబడిన కాంతవల్లభరస మనంబడును. (ఈయౌషధము అహోరాత్రము లొకవార ము దినములు వాలుకాయంత్రమున క్రమాగ్నులచే పచనముచేయబడి సిద్ధ పరుపబడినది.)

45. బాలసూర్యోదయము. తులం రు 4=0=0

(1) దీనికిసమము "త్రిఫలములు, పాలసుగంధి" వీనిచూర్ణమును సమముగ జేర్చి తేనెతో నిచ్చిన, మేహజ్వరములు, పురాణజ్వరములు; (2) త్రికటుకచూర్ణమునుజేర్చి, దాచినిచెక్కరసముతో నిచ్చిన, అగ్నిమాం ద్యము, అజీర్ణము; (3) దీనికిసమము శొంఠిచూర్ణమునుజేర్చి సముద్రలవణ ము, నెయ్యితోనిచ్చిన శూలరోగము; (4) "కరకపువ్వు, వస, త్రికటుక ములు" వీనిచూర్ణమును సమముగజేర్చి, తేనెతో పుచ్చుకొనిన, కాసశ్వా సలు; (5) "తామరకంద, అగరుశొంఠి, పిల్లితేగలు, పసుపు" వీనిచూర్ణ మును రెట్టింపుచేర్చి తేనెతోనిచ్చిన, కుసుమరోగములు; (6) చాతుర్జాతక చూర్ణము రెట్టింపుజేర్చి తేనె, లేక పటికెపంచదార, వెన్నతోపుచ్చుకొనిన పైత్యజ్వరములు, క్షయ, పాండువు, అరుచిని నివారణజేసి, రక్తమును వృద్ధిపరచి, బలమును గలుగజేయును. (7) జీలకర్ర, పర్పాటకము, వీని చూర్ణము రెట్టింపుచేర్చి, అల్లపురసముతోనిచ్చిన, చలి, తాపముగలజ్వరము నివారణమగును.

46. మేహాంతకరసము. తులం రు 4=0=0

(1) దీనికిరెట్టింపు స్థాళీచూర్ణమునుచేర్చి తేనెతోనిచ్చిన, శోఫ, పాండువు, నరములబారు, తిమ్మిర; (2) "త్రిఫలములు, ఏలకులు, షహ జీరా" వీనిచూర్ణమునుజేర్చి, "పటికెపంచదార, ఆవునెన్న" తో పుచ్చు

* ఈనౌ మా నెం 22 వసంతకుసుమాకరమును మా నెం 25 అనుపానముతో సేవించిన, విశేషదాహము, ఆకలి, విశేషంగా మూత్రముపోవుటగల, బలహీనమును గలిగించు బహుమూత్రము మధుమేహము నివారణగును.

కొనిన, మేహక్షయము, కాసము; (3) శొంఠి, దాచినిచెక్క, మిరియాలు, వీనిచూర్ణమునుచేర్చి, తేనెలోపుచ్చుకొనిన, అగ్నిమాంద్యము, అజీర్ణము; (4) చాతుర్జాతకచూర్ణము రెట్టింపుచేర్చి "ధనియాలు, తిప్పతీగె" వీని కషాయముతోనిచ్చిన, మేహపైత్యజ్వరములు; (5) "త్రిఫలములు, శిలా జిత్తుభస్మము" వీనిచూర్ణమును రెట్టింపుచేర్చి, తెలగపిండిఆకురసముతో నిచ్చిన, బహుమూత్రము; (6)త్రిసుగంధచూర్ణమును రెట్టింపుచేర్చి తేనెతో పుచ్చుకొనిన, మేహకాకనునివారణజేసి, ఇంద్రియబలము, శరీరపుష్టి, కాంతిని గలుగజేయును.

47. మృతసంజీవనీరసము. తులం రు 4-0-0

(1) అల్లపురసముతోగాని, చిత్రమూలరసముతోగాని నూరి, గురిగింజలవలె మాత్రలుచేసి, రోగబలానుసారముగ, అయిదు నిమిషములకొకసారి మొదలు గంటకొకసారివరకు రెండేసి మాత్రలచొప్పున, అల్లపురసానుపానముగ ఇచ్చుటవలనగాని, అల్లపురసములో అరుగదీసి ఇచ్చుటవలనగాని, దారుణమగు సన్నిపాతదోషయుక్తుడై ప్రాణాపాయము తటస్థించియున్నవాడైనను, నిస్సంశయముగజీవించును. రసముమ్రింగవీలులేనప్పుడు వట్టిమాత్రనివ్వవలెను. (సన్నిపాతముల హరింపజేయుటకు దీనికంటె శ్రేష్ఠమగు ఔషధంబెద్దియును లేదని శివునిచే వచియింపబడిన "మృతసంజీవనీ రస" మనంబడును.)

48. నవగ్రాహి. తులం రు 6-0-0

(1) అల్లపురసముతోనూరి, గురిగింజలవలెమాత్రలుచేసి, అల్లపురసము అనుపానముగచేర్చి రోగబలానుసారముగ కాలమును నిర్ణయించి, ఒక్కొక్క మాత్రచొప్పున ఇచ్చినగాని; (2) అల్లపురసములో అరుగదీసి ఇచ్చినగాని, ప్రాణాపాయస్థితియందున్న సన్నిపాతరోగియైనను, ప్రాణమును

☞ మా నెం 22 వసంతకుసుమాకరమును పుచ్చుకొని పంపించిన నెం 100 యోగ్యతా పత్రికను చూడుడు.

రక్షించును. మరియు, మహావాతము, దోషయుక్తమగు ఎనిమిది విధముల గు జ్వరములు నివర్తించు. (3) తేనెతోగాని, అల్లపురసముతోగాని అరుగ దీసియిచ్చినయెడల కఫమెదురొ్కని శ్వాసమందక, ప్రాణభీతిని గలిగించు చుండు శ్వాసను, "విష్ణుచక్రము పాపాత్ముల శిరస్సుల ఖండించువిధమున" కఫమును ఖండించి ప్రాణరక్షణజేయును. (4) చంటిపిల్లలకు తేనెలోగాని, చనుబాలలోగాని అరగదీసియిచ్చినయెడల, కఫము, వాతము నివారణమవు ను. ఈఅవుషధము విశేషవేడిని కలుగజేయును. కనుక జబ్బుస్థితి కఠినము గానున్నప్పుడే దీనినుపయోగింపవలెను. విస్తారకాల ముపయోగించితే అతి వేడిచేయును.

☞ చంటిపిల్లలకు స్వల్పమోతాదు నివ్వవలెను.

49. రసభూపతి. తులం రు 2=0=0

(1) దీనికిసముస్థాళీచూర్ణమునుచేర్చి, అల్లపురసముతోగాని, తేనె తోగాని సేవించిన, ఉబ్బుజాడ్యము, (చాతుర్జాతకచూర్ణమును) చేర్చి తేనెతోనిచ్చిన, పాండువు, శోఫ, జీర్ణజ్వరము, అగ్నిమాంద్యమునివర్తిం చును. (ఇది " అగ్నికుమారము " అని, రసభూపతి, యనియుకూడ చెప్పబడును.)

50. హేమసుందరరసము. తులం రు 2=0=0


(1) దీనికి వట్టింపు చలువమిరియముల చూర్ణమునుచేర్చి పటికపంచ దార, వెన్న లేక చందిని అత్తరుతో సేవించిన, శగ, ప్రమేహము; (2) దీనికి వట్టింపు సుగంధి చూర్ణమునుచేర్చి పటికపంచదారచూర్ణముతో నిచ్చిన, సవాయి, మేహవాతము; (3) వట్టింపుతెల్లజీలకర్ర చూర్ణమును చేర్చి పటికపంచదారపొడి, వెన్నతోనిచ్చిన, శ్లేష్మవుడుకు, కాళ్ళమంట లు, పైత్యవుడుకు, నివారణమవును.


☞ మా నెం 117 వసంతకుసుమాకరం మాత్రలు (100) రు 12-8-0 వెలగలవి చేసిన గుణములను నెం (100) యోగ్యతాపత్రికను చూడవలెను.

51. షడ్గుణము. తులం రు 2=0=0

(1) త్రిసుగంధచూర్ణము రెట్టింపుచేర్చి, పటికబెల్లము చూర్ణము, వెన్నతో పుచ్చుకొనిన, నిక్కాకవలన గలిగినరక్తక్షయమును నివర్తింపచేసి రక్తమును బుట్టించును. (2) త్రికటుకచూర్ణమును సమముగచేర్చి, అల్లపురసము లేక తేనెతో పుచ్చుకొనిన, అగ్నిమాంద్యము; (3) చాతుర్జాతకచూర్ణమును రెట్టింపుచేర్చి, తేనెతో పుచ్చుకొనిన, క్షయ, పాండువు, మేహాతిమ్మెర, నివారణమగును.

☞ (ఇది ఇంగిలీకమునుండి తీసిన పాదరసమునకు అష్టగుణములు చేసిన చిలుకరెక్కల గంధకమును ఆరుభాగములుచేర్చి పండించినదవుటచే పైనెలకు అమ్మబడుచున్నది.)





The Exhibition of the different kinds of MIXTURES [Anupanams] with their qualification Produced when mingled with Our Celebrated.

AYURVEDIC KHAJALI MEDICINES.



ఖజలీ ఔషధములు.

52 శ్రీవిష్ణుచక్రరసము తులం, రు, 24-0-0

(1) చిత్రమూలమురసముతోనూరి, సుమారు పెద్దఆవగింజంతమాత్రలు చేసి, అల్లపురసముతో రెండేసిమాత్రలుగొప్పాయిచ్చినయెడల, ఎనుబదివిధములగుకఠినవాతములు, దోషజ్వరములు నివర్తించును. దారుణమగు సన్నిపాతమువలన స్మృతితప్పి, మాటలేక, ప్రాణాపాయస్థితియందున్నవారికి అల్లపురసముతో రెండేసి మాత్రలనుగాని, అల్లము లేక తమలపాకులరసముతో రెండు ఆవగింజల ప్రమాణము అరగదీసిగాని, రోగబలమునుబట్టి కాలముననుసరించి యిచ్చినయెడల, "వారాంగనయొక్క కీర్తిగంటిచూపుపురుషుని చిత్తమునుహరించు చందంబున" రోగమును హరింపజేసి, వెంటనేమాట్లాడించి ప్రాణరక్షణ చేయును. (2) ఉప్పిచిగుళ్ళరసముతోనూరి, పెసరగింజలంతలె మాత్రలుచేసి, ప్రసవమైన స్త్రీలు సూతికావాతములచే ప్రాణాపాయస్థితిలోనున్నప్పుడు 2 గంటల కొకసారిచ్చినయెడల వెంటనే రోగమును

[illegible] 117 [illegible]

నివర్తించును. (3) ఏయౌషధమువల్లను శ్లేష్మము దిగక ఎదురొట్టుకొనియున్న సమయమున, రెండు ఆవగింజలప్రమాణమును, అల్లపురసము, నల్లేరురసము ఆకుజెముడాకురసము, యను వీనిలో యేరసముతో సేవను, అరుగదీసి యిచ్చినయెడల, "చంద్రాయుధమువలె" కఫమును ఖండించి తత్క్షణము కాసశ్వాసలను నిలుపును. మరియు, నిది జ్వరబల్లలు, ఉదరములు, శూలలు, గుల్మములు మొదలగు సర్వరోగములను ఖండించును. రోగస్థితినిబట్టి మోతాదు హెచ్చింపవచ్చును.

☞ స్మృతిదప్పి, మాటలేకయున్న నిరాశగలరోగిని, ఏకారణముచేతనైనను మాట్లాడించు అవసరము కలిగినప్పు డీయౌషధమును నాలుగు అయిదు పెసరగింజలప్రమాణమును, ప్రయోగించినయెడల, పేరు సార్థకపడునటుల వెంటనే మాట్లాడించును. (సువర్ణ, రౌప్య, మౌక్తికాదిభస్మములు, కస్తూరి, గరళము, మొదలగు అధిక విలువగల వస్తువులు, కష్టసాధ్యములగు "చేదుకట్లు" మిశ్రమముతో) యీయౌషధమును మిక్కిలి ప్రయాసమును పొంది తయారుచేయబడినది. అపాయస్థితియందున్న రోగుల ప్రాణరక్షణచేయుట కీయౌషధముకంటె శ్రేష్ఠతరమగు ఔషధం బెద్దియును లేదు.

53. సూతికాభరణము. తులం రు 14=0=0.

(1) చేవయొత్తు ఈఔషధములో 11 మిరియములంత్తు, చేవయొత్తు తెల్ల ఉప్పిపిడిగుళ్ళున్న వేసి నూరి, మిరియమంతవౌ మాత్రలుచేసి, రోగబలానుసారముగ, కాలమును నిర్ణయించి, ఒక్కొక్క మాత్రచొప్పున ఇచ్చినయెడల సూతికారోగసముదాయమెల్లను శీఘ్రముగ నివర్తించును.

☞ మా 3 నంబరు అయస్కాంతభస్మము 1 తులం రు 6-0-0. క్షయ, పాండువ్యాధి, మేహవాతము, రాజయక్ష్మ, అపస్మార, అగ్నిమాంద్యము, కాస, శ్వేతపాండువు మొదలగు రోగములు అనుపానవిశేషములచే వాడిన నివర్తించును.

(2) "ఉప్పుచిగుళ్ళకొరకనియెడల, ఉప్పిఆకురసము లేక అల్లము లేక తమలపాకులు లేక చిత్రమూలము, అను యేరసముతోనైనను మాత్రలుచేయవచ్చును." మరియు, నిదికన్నిపాతములు, ప్లీహ, గుల్మము, ఉదరము, గ్రహణి, అతిసారము, కలరా, అపస్మారము, మాంద్యజ్వరములు, సర్వవాతములు నివారించును. ($\frac{1}{8}$ తులం) బేడయెత్తు, 15 మోతాదులు ఇవ్వవలెను. రోగబలానుసారముగ మోతాదుహెచ్చించవచ్చును.(ఇది కష్టసాధ్యములగు అనేక [illegible], సువర్ణము, కస్తూరి మొదలగు విలువగల వస్తువులతో ప్రయాసమీద తయారుచేయబడియున్నది.)

54 మహాతరుణార్కము, తులం రు 10=0=0

(1) అల్లము లేక చిత్రమూలరసముతో నూరి, కందులంతె మాత్రలు చేసిగాని, అల్లపురసముతో అరుగదీసిగాని ఇచ్చినయెడల, ప్రాణాపాయస్థితియందుండు 13 సన్నిపాతములు, ఎనుబదివాతములను, దోషజ్వరము లను [illegible] నివారణచేయును. (2) దీనిని ఆయారసములలో అరుగదీసియు నివ్వవచ్చును. (సువర్ణమిశ్రితము.)

55 కాలకూటరసము, తులం రు. 4=0=0

(1) చిత్రమూలము, [illegible], జిల్లేడువేళ్లరసము, అను యేరసముతో నైననూరి, పురుగింజలంతె మాత్రలుచేసి, అల్లపురసముతో రోగబలాబలము ననుసరించి, గంట మొదలు రెండుజాములలోకసారిచొప్పున కాలమును నిర్ణయించి [illegible] ఇచ్చినగాని (2) అల్లపురసముతో అరుగదీసి ఇచ్చినగాని, అసాధ్యములగు సన్నిపాతసమూహమును "వాయువుచే మేఘపంక్తి తొలంగు చందంబున" తొలంగును. మరియు, సూతికావాతములు మాంద్యజ్వరములు, వాతములు నివారణమగును.

---

* [illegible] నూ 4 నంబరు [illegible] 1 తులం రు 4-0-0. మేహనంజు (ఉబ్బు) [illegible], [illegible], పాండువు, క్షయ, మొదలగు రోగములు నివారణజేయును.

56 సూతికాముఖము తులం, రు. 4=0=0

(1) సన్నిపాతము, సూతికావాతము, మొదలగు రోగములవలనస్మృతితప్పి, అవుషధము దిగకయున్నప్పుడీయౌషధమును బ్రహ్మరంధ్రము అనగా నడితలయందు గోరిగి, రక్తమువచ్చునటుల అతిస్వల్పకత్తినాటువేయించి నాలుగువడ్లగింజలయెత్తు అవుషధమును, వేసనూనెతోగాని, వేపవేపచెక్కరసముతోగాని, అరుగదీసి మర్దించినయెడల, సన్నిపాతాదిదోషములు వెంటనేనివారణయైజ్ఞప్తికలుగును. ☞ ఈఔషధములో పలకిన్వరూపము.

57. ఖజలీ, వాతవిధ్వంశి, తులం రు 4_0_0

(1) చిత్రమూలము లేక అల్లపురసములోనూరి, గురిగింజప్రమాణము మాత్రలుచేసి, అల్లపురసముతోనిచ్చిన, వాతములు. సన్నిపాతజ్వరములు, అపస్మారము, శీతపిత్తము, అగ్నిమాంద్యము, అజీర్ణము, సూతికావాతము: (2) ఇందు నాలుగవవంతు నల్లమందుచేర్చి గురిగింజలవలె మాత్రలుచేసి, ఒక్కొక్కమాత్ర యిచ్చినయెడల, అరక, నీళ్ళవిరేచనములు, వెంటనే కట్టును. (2) దూరము నడచుటవలనగాని, శరీరము మిక్కిలి ఆయాసపడునట్లు పనిచేయుటవలనగాని, కలుగు శరీరనొప్పులు, ఒక్కమాత్రవల్ల నివారణయై తేలికనిచ్చును. సర్వవాతములపై బాగుగ పనిచేయును.

58. ప్రతాపలంకేశ్వరము, తులం రు 1_8_0

(1) గురిగింజలవలె అల్లపురసముతోనూరి మాత్రలుచేసి, ఓమము లేక అల్లపురసముతోనిచ్చిన, జ్వరములు, వాతజ్వరములు, సూతికావాతములు, హరించును. (2) నల్లమందులోకలిపి యిచ్చిన, నీళ్ళవిరేచనములు, అజీర్ణభేదులు కట్టును. (3) నడక, శరీరాయాసమువలనకలుగు శరీరనొప్పులు

☞ మా 5 నెంబరు శతపుటిచిట్టమాంసాదిభస్మము. 1 తులం రు 2-0-0 ఎందువు, శోఫ, (ఉబ్బు) మొదలగు వ్యాధులు నివారింపబడును.

రాత్రిపరుండబోవునప్పుడు ఒకమాత్రను వేసికొనిన, నివర్తించి వుదయము నకు శరీరము తేలికనిచ్చును.

59. సన్నిపాతభైరవి, తులం రు 1_8_0

(1) గురిగింజంత మాత్రచొప్పున అల్లపురసముతోగాని, [illegible]మాత్రలు గాని, రోగము బలముగానున్నపక్షమున 10 నిమిషములకొకసారి మొదలు, గంటకొకసారిచొప్పునన్ను, సాధారణముగానున్నయెడల, గంటకొకసారి మొదలు, రెండుజాములకొకసారివరకు వేళను నిర్ణయించి యిచ్చినయెడల, సన్నిపాతదోషములు, సన్నిపాతజ్వరములు దోషజ్వరములు మొదలగు జ్వర ములు నివర్తించును. (2) తమలపాకులరసములోగాని, నీళ్ళలోగాని అరుగ దీసి కంఠ్లకు కలికంవేసినయెడల, సన్నిపాతదోషములు, విషజ్వరములు, నివారించును. (3) ఇంగు సగభాగము [illegible]ల్లమందు జేర్చి నలిపి గురిగింజంత మాత్ర యిచ్చినయెడల, తీవ్రవిరేచనములు, అజీర్ణవిరేచనములు కట్టును.

60. ఖుజలీ, వాతరాక్షసము తులం రు 1_8_0

(1) గురిగింజలనిత్తె చిత్రమూలము లేక అల్లపురసముతోనూరి, ఓమము [illegible] అల్లపురసము లోనిచ్చిన, వేడిచేసిమాత్రకొకవిరేచనమును జేయును. వాత జ్వరములు, మలబద్ధజ్వరములు, జ్వరములు నివారించును.

61. ఖుజలీ, బాలసూర్యోదయము, తులం రు 1_8_0

(1) జాజికాయచూర్ణమును సమముగ జేర్చి, ఆవు నేతితో పుచ్చుకొనిన, [illegible], [illegible] (2) "[illegible]ములు, [illegible]" వీనిచూర్ణమును [illegible] తేనెతోనిచ్చిన, కాసశ్వాసలు, పైత్యజ్వరములు; (3) సమ ముగ మేడిచెక్కచూర్ణమును [illegible], మేడికాయలరసముతో నిచ్చినగాని;

[illegible] 7 నంబరు [illegible]భస్మము. తులం రు 1-0-0 [illegible], [illegible] ములు, మహదారుణము, [illegible], [illegible] మంటలు, నివారించును.

(4) కెట్టింపు తామరయగరుల లేక మామిడిచెక్కచూర్ణమును జేర్చి, పంచదార వెన్నతో, పుచ్చుకొనినగాని, శ్వేత, రక్తకుసుమములు, ప్రమేహము; (5) కెట్టింపు శొంఠిచూర్ణమును జేర్చి, సముద్రలవణముకలిపి ఉష్ణోదకముతో నిచ్చిన సర్వశూలలు; (6) కెట్టింపు చాతుర్జాతకచూర్ణమును జేర్చి తేనెతో నిచ్చిన జీర్ణజ్వరములు, జ్వరములు, అగ్నిమాంద్యము, పాండువు నివారణమవును.

సింధూరభూషణము, తులం రు 1_8_0.

(1) జీలకర్రచూర్ణమును సమముగ జేర్చి "పంచదార, ఆవునేతి" తో నిచ్చిన, కడుపులోమంట, తలత్రిప్పట, శరీరముత్రిప్పట, పైత్యజ్వరము, పొడిదగ్గు. నిక్కాక; (2) జీలకర్రరసముతో నిచ్చిన, వాంతి; (3) ఇందు సగభాగము నల్లమందు జేర్చి గురిగింజలవలె మాత్రలుచేసిగాని; (4) ఒకచిన్నముచూర్ణమును పంచదారతోగాని, అరటిపండులోవుంచిగాని యిచ్చిన గ్రహణి, రక్తాతిసారము, జిగటవిరేచనములు నివారణమవును.

63. మేహభంజని, తులం రు 2_0_0

కెట్టింపు నాగకేసరముల చూర్ణమును జేర్చి, "పంచదార, వెన్న" తో పుచ్చుకొనిన, శ్వేత, రక్తకుసుమలు, మేహక్షయా, అరుచి నివారణమవును.

64 రాజమృగాంకరసము, తులం రు 10_0_0

(1) ఈఅవుషధము అరచిన్నము, "కరక్కాయ, పుంపరాష్ట్రి[illegible] కొంచెముకొంచెము, అరుగదీసి యిచ్చినయెడల, రాజయక్ష్మ, [illegible] మొదలగు కఠిన కాసశ్వాసలు; (2) కరివేపాకు లేక [illegible]రసముతో [illegible] డీసి యిచ్చిన, అజీర్ణయుక్తమైన శ్లేష్మమెదుగ్గాని, శ్వాసముందక, క[illegible]

☞ మా 8 నెంబరు ముత్యపుచూరు భస్మము 1 తులం రు 16 0-0 [illegible], [illegible]స్త్రీమగు వాంతి, స్వరభంగము, శూలమొదలగు రోగములను బోగొట్టును. (ముత్యపుచూరు ఇప్పుడు దొరకుట కష్టముగనున్నది. దొరకినయెడల అధరనుబట్టి ఖరీదు నిర్ణయింపబడును.)

ఉబ్బుటను వెంటనే కఫమును ఖండించి, శ్వాసను ఆపును. (3) అల్లపురస ముతో నిచ్చిన మాంద్యజ్వరములు; (4) " తుంగముస్తెలు, శొంఠి " వీని చూర్ణమును సమముగచేర్చి నేతితోనిచ్చిన, కామిల నివారణమవును. (సువర్ణమిశ్రిమము)

65 సువర్ణసూర్యావర్తి, తులం రు 10-0-0

(1) అరచిన్నము ఈఅర్ధపుగ్రాసమును, పొంగించిన జీలకర్రరసముతో అరుగ దీసిగాని; (2) దీనికి రెట్టింపు " జీలకర్ర, తాళిశపత్రిము, శెనగింజలలోనిపప్పు" వీనిచూర్ణముచేర్చి, తేనెతో కలిపి ఇచ్చినగాని, అరుచి, అగ్నిమాంద్యము (నోటనీరూరుట), కఠినముగవాంతి, తలతిరుగుట, పార్శ్వపునొప్పి. శిర స్సునందధికవేడి, గుండెదడ, దప్పిక, మనస్సువికారముగనుండుట, కడు పులోమంట మొదలగు వింశతిపైత్యములు, స్వాహేసముగలరోగమునునివర్తి జేసి మనస్సునకు, దృష్టికి, ఇంద్రియములకు, గుండెకు బలమునిచ్చును. (3) సమము గ [illegible] చూర్ణముచేర్చిగాని, " యష్టిమధుకము, నెమలిపింఛకల భస్మము, [illegible]" చూర్ణమును రెట్టింపుచేర్చిగాని, తేనెతో ఉదయము [illegible] 7 మోతాదులిచ్చినయెడల, క్షుదర్శి, గంభీర [illegible], [illegible] వెంటనేకట్టును. (4) రెట్టింపు " దాచినచె క్కె, [illegible]" చూర్ణముచేర్చి తేనెతో నిచ్చినయెడల, అన్నమార్గశోచన ము [illegible]. (5) రెట్టింపుసన్నరాష్ట్రిముచూర్ణముచేర్చి తేనెతో నిచ్చిన, [illegible] (6) [illegible] చూర్ణముతో నిచ్చిన, [illegible] 24 గంటలలో కట్టును. (7) అడ్డసరపాకరసములోనూరి ఇచ్చినయెడల, [illegible] 3 గంటలలోకట్టును. (8) [illegible] సన్నరాష్ట్రిము, దానిమ్మకాయ

---

1 [illegible] 1 తులం రు 1-0-0 [illegible]

లభేరడు” వీనిచూర్ణమును, నాలుగాసీరెట్లు; పాతచెరుకుబెల్లం 10 రెట్లు; చేర్చి, బాగుగకలియనూరి, కుంకుడుగింజలవలె మాత్రలుచేసి, పుక్కిటనుంచుకొని దినము మింగుచుండిన, రాత్రులయందు నిద్రపట్టనీయక రొమ్ముమొదలు శిరస్సువరకు చెమటను బుట్టించుచు అధికముగ బాధించుచుండునట్టి, శ్లేష్మ, పైత్య, కాసలను, ఉబ్బసమును, శీఘ్రముగ నివర్తింపజేయును. (9) సమముగ యష్టిమధుకచూర్ణమునుగాని, అక్కలకర్రచూర్ణమునుగాని చేర్చి, పర్పాటకము కషాయముతో గాని, చనుబాలతో గాని ఇచ్చిన, అధికదాహము, నాలుక పగులు, జిహ్వాశోషు, జిహ్వాదోషము, కండ్లు కాళ్ళు చేతులు మంటలు, పార్శ్వశూల నొప్పి, శిరోరోగములు, తొలగును; (10) రెండురెట్లు; తాళీశపత్రికము, జీలకర్ర, పచ్చిపెసలాలపిండి” వీనిచూర్ణమును జేర్చి, తేనెతో నిచ్చిన, రక్తపైత్యము, దుస్సహమగువాంతి, తలనాదు, పార్శ్వశూలనొప్పి నివర్తించును. (11) ధనియాలు, లవంగాలు, శొంఠి వీనిచూర్ణము రెట్టింపు జేర్చి, అరగ్వధ (అరటాన్సు) వేడినీళ్ళలో కలిపి ఇచ్చినయెడల, దాహజ్వరములు, పైత్యరోగములు, అగ్నిమాంద్యము, అజీర్ణము, శ్వాస హరించును. (12) ఏలకులు, కస్తూరిమల్లి, లవంగాలు, ఉశిరికాయ, రక్తచందనము వీనిచూర్ణమును రెట్టింపుజేర్చి, పటికపంచదారపొడితో ఇచ్చినయెడల, దాహము తగ్గును. (13) గొబ్బిగింజలు, చింతగింజలలోని పప్పు, పైన్నేరేడుకాయలు, పాలావిరి, వీనిచూర్ణం రెట్టింపుజేర్చి ఇచ్చినయెడల, శుక్లస్రావము నివర్తించి మూత్రమందలి వేడి, పలచన మొదలగు దోషములను పోగొట్టును.

☞ ఇది కస్తూరి, సువర్ణమాక్షికాదిభస్మములు చేర్చి నిర్మించబడినది.

66 లఘుసూర్యావర్తి, తులం రు 2_0_0

(1) రెట్టింపు ధనియాలు, దాచినచెక్క, జీలకర్ర చూర్ణము చేర్చి,

☞ మా నెంబరు 11 వంగభస్మము 1 తులం రు 1-0-0 ప్రమేహము, శ్వాస, కాస, శిరోరోగము, నోటిదుర్గంధము, పాండువు, అజీర్ణము, నిద్రలేమి మొదలగు దోషములను, బలము, కలిగించును.

"పంచదారవెన్నతో" పుచ్చుకొనిన, మేహపైత్యములు, నిక్కాకమీదపుట్టెడు దగ్గు, తల శరీరము తిరుగుట, పైత్యజ్వరములు; (2) జీలకర్రరసము పొంగించి దానితో నిచ్చినయెడల, వాంతి మొదలగు పైత్యరోగములు నివారణమవును.

67 మహాపైత్యాంతకరసము, తులం రు 4-0-0

(1) కొత్తిమీర సమూలకన్నులభస్మమును జేర్చి, తేనెతోకలిపి 3 గంటలకొకసారి ఇచ్చినయెడల, వాంతులు; (2) అరచిన్న మీయాపధమున్ను, ఒక లవంగము, ఒక వాయువిడంగమున్ను, తేనెతోనూరి ఇచ్చినయెడల, నీరసము మీదపుట్టెడు శ్వాసను, గుండెదడను కట్టును. (3) పొంగించిన జీలకర్రరసముతో అరుగదీసిగాని, దీనికిసమం జీలకర్రచూర్ణమునుచేర్చి "పంచదార వెన్నతోగాని, అక్కలకర్రరసముతోగాని" సూర్యోదయముకాకముందు పుచ్చుకొనినయెడల, పైత్యసంబంధమగు తలనాదు, పోటు, క్షయ, దాహము జ్వరము, శరీరత్రిప్పు, కంట్లమంటలు, కాళ్ళుచేతులు మంటలు, పైత్యదగ్గు, పార్శ్వపుతలనొప్పి మొదలగు వింశతి పైత్యములు నివారణమవును.

68 పైత్యాంతకరసము, తులం రు 2-0-0

(1) పంచదార, తేనె, వెన్న, లేక "పంచదార, పాలు" తోగాని; (2) పంచదారకలిపిన [illegible] రసముతోగాని; (3) కొత్తిమీర [illegible] చూర్ణమును [illegible] ఇచ్చిన, అన్నాది ఇరువదినాలుగు పైత్యములు, పిత్తజ్వరములు, క్షయ, దాహము, దప్పి, శోష, పార్శ్వపుతలనొప్పి నివారణమవును.

[illegible] మా 13 [illegible] ము 1 తులము రు 3-0-0. కఫము, క్షయ, శ్వాస, శోషము, [illegible], పైత్యము, మేహాదులు నివారించి; మిక్కిలి యింద్రియవృద్ధి [illegible]

69 త్రివ్యాద్యదిరసాయనము, తులం రు 5-0-0

(1) తేనెతో అరగదీసి ఇచ్చినయెడల, పైత్యజ్వరములు, చర్ది, ఆకలి (2) " జీలకర్ర, ధనియాలు " వీనిచూర్ణమును సమముగఁజేర్చి, అల్లపురసము, లేక అక్కలకర్రరసముతో నిచ్చిన, వాంతి, తలతిప్పు, ఆమ్లపైత్యాది సర్వపైత్యములు (3) త్రికటుకచూర్ణమును సమముగఁజేర్చి నేతితో నిచ్చిన, పైత్యాజీర్ణము (4) జీలకర్ర, తాళిశపత్రికం వీనిచూర్ణమును రెట్టింపుజేర్చి అల్లపురసము, తేనె, సమముగకలిపినదానితో నిచ్చిన, అరుచి, అజీర్ణము, తల, తిరుగుతిప్పుట, పైత్యవికారములు నివారణమగును.

70 పుష్పధన్వాంతరసము, తులం రు 4-0-0

(1) యష్టిమధుకచూర్ణమును సమముగఁజేర్చి, వాతతత్త్వమునకు ఆవునెయ్యితోను (2) శ్లేష్మతత్త్వమునకు తేనెతోను (3) పైత్య, మేహాదిరోగములకు పంచదారతోడనున్ను ఇచ్చినయెడల, వీర్యస్తంభముతో లింగ, ఇంద్రియముచిక్కబడి, మిక్కిలివీర్యవృద్ధికలుగును. (4) చాతుర్జాతకచూర్ణమును రెట్టింపుజేర్చి తేనెతో నిచ్చిన, కాసశ్వాసలు, అగ్నిమాంద్యము, పాండువ్యాధి హరించును.

71 మహాయోగరాజరసము, తులం రు 1-0-0

(1) [illegible]త్రిఫలములు, తాళిశపత్రికము" వీనిచూర్ణ[illegible] సమముగఁజేర్చి, తేనెతో నిచ్చినదాని, తేనెతో అరగదీసియిచ్చినగాని, [illegible]. [illegible], శ్లేష్మపైత్యములకు [illegible] "[illegible]" వీనిచూర్ణమునుజేర్చి, మేకపాలతో నిచ్చిన, [illegible] నివారణమగును.

శ్రీ రా 14 నెంబరు వైద్యాలయము 1 తులము రు 2 0-0 [illegible]

F. 8.

72. శూలగజకేసరిరసము, తులం, రు 4-0-0

(1) పంచాననరసము చూర్ణమును లేక శంఖచూర్ణమును సమముగ జేర్చి, రెండు చిన్నములచూర్ణమును, నాలుగుతులముల వేడినీళ్ళలో కలిపి యిచ్చినయెడల, అకస్మాత్తుగవచ్చెడు దారుణమగు శూలలను వెంటనే నివారించును. (2) "త్రికటుకములు, తెల్లగలిజేరు వేళ్ళు, లేక అజమోదికము" వీనిచూర్ణమునుచేర్చి తేనెతోగాని, ఇంగువతోగాని సేవించిన, దీర్ఘకాలమునుండి బాధించుచుండు సర్వశూలరోగములు నిస్సంశయముగ హరించును.

73 గ్రహణీకవాటము, తులం రు 4-0-0

(1) కురగింజంతమాత్రను, గసగసాలు, బిల్వశొంఠి, పినిలో [illegible] తోనిచ్చినను, గ్రహణి, ఆమ్లాతిసారము, (పగటివిరేచనములు) రక్తాతిసారము, దోషయుక్తమగు సర్వాతిసారములు, అంగా నీళ్ళవిరేచనములు, అనేకవిరేచనములు [illegible] నివారించును. "గ్రహణ్యతిసారాదులు నివారించుటకు దీనికంటె శ్రేష్ఠతరమగు అవుషధ మెద్దియును లేదు."

74 మహాజ్వరాంకుశము, తులం రు 1-0-0

[illegible] గింజలంత మాత్రను [illegible], అల్లపురసముతో సేవించిన, తాపజ్వరములు, ఐకాహిక, త్ర్యాహిక, చాతుర్థిక, విషమజ్వరములు, త్రిదోషజ్వరములు, చలిజ్వరములు మొదలగు జ్వరములు నిస్సంశయముగ, శీఘ్రముగ నివారించును. (దీనిమంచి [illegible] కనిపెట్టియుండిరి)

[illegible]

75 లఘుజ్వరాంకుశము, తులం రు 1-0-0

(1) జీలకర్రచూర్ణమును [illegible], [illegible], చలిజ్వ [illegible] (2) [illegible]

---

* [illegible] పాం 15 [illegible], 1 తులము రు 4-0-0. [illegible]
[illegible]

ఘనములందుకలుగు తాపము, తాపజ్వరములు కట్టును. (3) చనుబాలతోగాని, అల్లపురసములోగాని యిచ్చిన, దోసములు మీఁదఁబెట్టెడు తాపము; (4) జీలకర్రరసముతో గాని తేనెతో గాని ఇచ్చిన, వాంతి; (5) నల్లమందు జేర్చి ఇచ్చిన, గ్రహణి కట్టును.

76. భేదిజ్వరాంకుశము, తులం రు 0_12_0

గురిగింజంతమాత్ర, అల్లపురసముతో జ్వరసమయకాలమందిచ్చిన, మలబద్ధజ్వరమును, విరేచనమునుజేసి, శీఘ్రముగ నివారణజేయును.

77. అజీర్ణకంటకము, తులం రు 1_0_0

(1) త్రికటుకచూర్ణమును సమముగజేర్చి, అల్లపురసముతో సేవించిన, చిరకాలాశ్రితమైయుండు కడుపుబ్బుతో కూడుకొనియుండు అజీర్ణమును, అగ్నిమాంద్యము; (2) ఓమము, దాచినిచెక్క, శొంఠి, మిరియాలు, వేపనీళ్ళు, అనుపాని యోగసముతోనైనను, మిరియపుగింజంతమాత్ర నిచ్చిన, అయిదువిధములగు అజీర్ణములు వెంటనే నివారణమగును. భోజనానంతరము ఒక మాత్ర వేసికొనిన, ఆహారము జీర్ణమవును.

78. ఆమకుఠార రసము, తులం రు 0_12_0

రెండు గురిగింజలంతమాత్రను, బిల్వశొంఠి (మారేడుపిందెల) రసము, లేక కషాయము, లేక దాచినిచెక్కరసము, లేక గసగసాలరసముతో నిచ్చిన ఆమశూల (జిగట) అతిసారము, చిరకాలముగనుండు గ్రహణికట్టును.

79. లక్ష్మీవిలాసరసము, తులం రు 0_8_0

(1) తేనెతో అరగదీసి యిచ్చిన, రొంప, దగ్గు, శ్వాసము; (2) జీలకర్ర రసముతోనూరి యిచ్చిన, వాంతి; (3) దినముందు సమభాగముగ నల్లమందు

☞ మా 24 నంబరు రజతచంద్రోదయము, 1 తులము రు 4-0-0 పాతదగ్గు, మేహశూలలు, వాంతి, శరీరభ్రమ, శరీరశోషణము, నపుంసకత్వము, యింద్రియనష్టము, పక్షవాతము నివారించును మేహాశక్తులకు హితవుగ నుండును

తీస్ప, గురిగింజంతమాత్రలుచేసి, ఒక్కమాత్ర ఇచ్చిన, సర్పవిరేచనములు (4) దనుబాలతో అరగదీసి చంటిపిల్లలకిచ్చిన, దగ్గు, వాంతులు, జ్వరములు కట్టును.

80. ఆనందభైరవి, తులం రు 0-8-0

(1) గురిగింజంతమాత్రనిచ్చిన, జ్వరములు, నడక మొదలగు ఆయాసములవల్ల కలిగెడు శరీరనొప్పులు (2) "శొంఠి, దాల్చినిచెక్క" వీనిరసముతో నిచ్చిన, కడుపునొప్పి, అతిసారము (3) ధనియాలరసముతో నిచ్చిన, పైత్యజ్వరములు (4) దీనిలో సగముభాగము బెల్లముమందు జేర్చి నీరియముల వలె మాత్రలు చేసి యిచ్చిన, అజీర్ణవిరేచనములు, శ్లేష్మవిరేచనములు (5) నీళ్ళతో అరగదీసి కండ్లకు కలికంవేసిన, తలబరువు, నొప్పితోకూడుకొనిన వాత పైత్యజ్వరములు నివారణమవును.

81. శీతాంశురసము, తులం రు 0-8-0

(1) గురిగింజంతమాత్ర, ధనియాలు, లేక జీలకర్ర, లేక అల్లపురసముతో నిచ్చిన, వాంతి నోటియందు నీరూరుట, కడుపులోమంట, తిప్పట, పైత్యజ్వరములు, తాపజ్వరములు నివారణమవును. (2) నీళ్ళతో అరగదీసి కండ్లకు కలికంవేసిన, తలనొప్పితోకూడుకొనిన పైత్యజ్వరములు, (3) నీళ్ళతో అరగదీసి మర్దించిన, తామర, పైత్యదద్దుర్లు, (4) నాలుకపైరాసిన, జిహ్వాదోషములు నివారణమవును.

82. భేదియౌషధము, తులం రు 1-8-0

(1) సుమారుగా సగగింజంతమాత్రను. రెండుడబ్బులయెత్తు ఓమము లేక అల్లపురసముతో తెల్లవారుజామున నాలుగుగంటలకు పుచ్చుకొనిన, (రసము

గమనిక:- మా 27 నంబరు మహావాతరాక్షసము, 1 తులము రు 12-0-0. సూతికావాతము, కంపవాతము, పక్షవాతము మొదలగు సర్వవాతములు, సన్నిపాతజ్వరములు, కలరావ్యాధి, చలిజ్వరములు వగైరా నివారణమవును. పేం 29. రు అనుపానములను జూడుడు (ఇందు కస్తూరి, ఒంగారము గలదు)

సందర్భముకానియెడల, వేడినీళ్ళతో పుచ్చుకొనవచ్చును.) 4 లేక 5 విరేచనములను సులభముగజేసి, శరీరమందలి పుట్రిను బోకడచి, ఆరోగ్యము నిచ్చును. దేహశ్రేదము నీటిశ్రేదము మొదలుగాగల కారణములవలన, శరీరమునను పట్టియున్నసీరను తీసివేయును. భోజనము చేయువేళకు, కోరినన్ని, విరేచనములు కానిపక్షమున చింతపండుచారుతో భోజనముచేసినయెడల, భోజనానంతరమున, 1-2 విరేచనములవును. విరేచనములు కట్టవలెనని తలచినప్పుడు అన్నమును ముందుగ నట్టినేతితో 4-5 కబళములను భుజించి, పులుసుచేరనికూరతో, మజ్జిగమాని భుజించియెడల కట్టును. లేక నీరుల్లినపలియగొట్టి కాలిబొటనవ్రేలికి కట్టినగాని, బొడ్డునందు నల్లమందుంచినగాని, కొద్దిగనల్లమందు వేసికొనినగాని కొంచెము నేయి త్రాగినగాని కట్టును. (ఈమాత్రనమలక గొంతునందు వేసికొనమ్రింగవలెను. ఈఅవుషధముఆరిపోయినయెడల, పుచ్చుకొనేరోజున, అల్లము, లేక నిమ్మపండ్లరసముతోనూరి మాత్రలుచేసి ఇవ్వవలెను.)



కేస్సా మా 28 నెంబరు వాతరాక్షసము, 1 తులము రు 4-0-9. నం 8 రు. అనుపానముతో పుచ్చుకొనిన, తిమ్మిర, కీళ్ళ నొప్పులుగల వాతవుబ్బు, బొడ్డగము, వాతజ్వరములు, శరీర నొప్పులు నివర్తించును.

LEHYAMS.

లేహ్యములు.

THE

WELL RENOWNED

NARASIMHA LEHYAM.

AND

LOHABHRAKA SINDURAM.

We have invented these TWO MEDICINES about Forty years back even before the Establishment of our Medical Hall in 1890 and these are being purchased by people living in all parts of India, Burma, Ceylon, Strait - Settlements and other Foreign Countries. It is a Wellknown fact that we received several Testimonials and Gold Medals from those who derived much benifit on account of these medicines besides First Class Certificates received in several Exhibitions.

నారసింహలేహ్యము.

40 తులములు రు 12-0-0

(లోహాభ్రక సిందూరం 1¾ తు రు 9-0-0.)

ఈ గొప్పౌషధ రాజములరెంటిని మా వైద్యశాల స్థాపించిన, 18[illegible] సంవత్సరమునకు పూర్వమునుంచి యిప్పటికి

[illegible] 1 తులము రు 800. [illegible] 1 రు [illegible] [illegible] [illegible]

సుమారు 40 సంవత్సరముల క్రిందటనే మేముకని పెట్టి అప్పటినుండియు; బర్మా, సిలోన్, స్ట్రెయిట్సు సెటిల్ మెంట్సు. మొదలగు అన్యదేశములయందును, హిందూదేశ మంతట అన్ని భాగములయందును, విక్రయించుచుండగా, వీనిసమర్థతకు సుకీర్తిగాంచి అనేక యోగ్యతాపత్రికలు, బంగారుపతకములు, యగ్జిబిషనులలో ఫస్టుక్లాసుసర్టిఫికెట్లనుపొంది జగత్ప్రఖ్యాతి నొందియున్నవను విషయము దేశమందెరుగనివారు లేరు.

ఈలేహ్యమును, నిరుపద్రవకరములను, మిక్కిలి సారవంతములను గుళికలు, మూలికలు, భస్మములతోడను తయారుచేయబడినది. సవాయి, కొరుకు, మొదలగు నూతన సుఖవ్యాధులవలనగాని, పురాతనముగ జీర్ణించినందువలన గాని, బయలుదేరిన, కీళ్లు, నరములు, నొప్పులు, సలుపు [illegible] నలుపు, యెరుపు తెలుపు, బొబ్బలు (అంగారపుమచ్చలు లేక పొక్కులు) [illegible], [illegible] పుళ్లు, నాలుక, గొంతుక, చెవి, ముక్కు [illegible], చంకలు, తొడలు, మొదలగు రహస్యస్థలములయందలి పుండ్లు కండ్లు [illegible], కండ్లలోయిసుక [illegible] మెరుపు, ఎంపెము, [illegible] బాధించుట, మొదలు [illegible] సుఖ వ్యాధులు జీర్ణించి [illegible] [illegible] చును. [illegible]

---

1 [illegible] 35 [illegible]

మగును. సుఖవ్యాధులవలన పుట్టువ్యాధిసమూహము బయలుదేరదు అనేక విధములగు మేహవ్యాధులను బ్రహ్మాస్త్రమువలె తప్పక ఖండించును. రస దోషముల నివర్తించును. మఱియు, సుఖవ్యాధులు జీర్ణించినందున శుక్లము [illegible], మూత్రముతోకలసి పడిపోవుట, రాత్రిలో అతిశీఘ్ర రేతస్స్ఖలన మగుటను మాన్పి [illegible] వీర్యమును చిక్కపఱచి, శుక్లస్తంభనమును జేసి; రతియందు స్త్రీలకు, పురుషులకు కోర్కెలూరుటను [illegible]. రక్తమును శుద్ధి పఱచి, రక్తమును ఇంద్రియమును వృద్ధినొందించుటయేగాక, బలము, శరీర పుష్టి, కాంతిని, కలిగించును. మరియు [illegible]. అజీర్ణ మును తొలగించి, ఆకలిని పుట్టించును. (సుఖవ్యాధి[illegible] [illegible] కొన్ని ఉత్తరములో వ్రాసినారు.)

ఈ 80 గులికల డబ్బాకు 18 [illegible] [illegible] [illegible] [illegible].

N. B:—[illegible]

[illegible] [illegible].

[illegible] ([illegible]) [illegible]

[illegible]

[illegible] 200 [illegible]

[illegible]

{ 84 మహామదనకామేశ్వర లేహ్యము. 40 తులములు రు 14-0-0 }

ఇందు, ఇంద్రియాది బలములు గలిగించువానిలో మిక్కిలి సారవంతములగు మూలికాదులు, ద్రాక్షాదిపండ్లు, కుంకుమపువ్వు, పచ్చకర్పూరము మొదలగు విలువగల దినుసులు, కాంతలోహాది భస్మములతోడను, తయారుచేయబడి, విక్రయమునకు సిద్ధపరుపబడియున్నది. (ఇందు, గంజాయి మొదలగు మత్తుపరిస్యమిశ్రమము లేదు.) శగ, సవాయి, రోగములు జీర్ణించుటవలనగాని, పైత్యాధిక్యమువలనగాని, నిర్బలమై కండ్లు మంటలు, ఎరుపు, కొంచెము ఎండలో నడచినంతమాత్రమున తలనొప్పివచ్చుట, వెల్లువ్వాను జ్వరితునివలె శరీరము మిక్కిలి వేడిగానుండుట, కాళ్లులాగుచుండుట, నోటికి రుచితప్పి, ఆకలిలేకను, తినినయన్నమైన యరుగకను, ఇంద్రియము పలచనై, అతిశీఘ్ర స్ఖలనము [illegible], సంభోగేచ్ఛతగ్గి, బలహీనులైయున్నవారిని, అట్టిరోగములనుండి [illegible], భార్య స్నేహితునివలె హితము సంగును. మరియు నిది [illegible] దినప్రవర్ధమానముగ ఈ లేహ్యము [illegible], [illegible]మును పూటనలె పూరించి, సంభోగేచ్ఛను విశేషముగ [illegible]. [illegible] కృశపరచి, శీతోదోషములను బోగొట్టి, సంతానోత్పత్తి [illegible]. మూత్రముతో పొరొవ్యడిశుక్లమును అపును. రక్తవృద్ధి, [illegible], [illegible], కాంతిని, మిక్కిలి చురుకుదనమును, మనస్సునకు సంతోషమును గలిగించును. సంసారసౌఖ్యమనుభవింపగోరువారలకు [illegible].

ఈ 40 తులముల లేహ్యము [illegible] 3 [illegible], తులంనర "లోహభ్రకసిందూరము" [illegible] ఇంద్రి

[illegible] నం. 39 నంబరు [illegible] 1 [illegible] 2-0-0. [illegible] 1 [illegible] చిన్న, గొంతునందు శ్లేష్మము [illegible]

B. o,

యాది బలములు కలుగుటయే గాక, "సవాయి" మొదలగు వ్యాధులు జీర్ణిం చుటవలనను, మేహాధిక్యమువలనను కలుగు, పాదమునొప్పి, కీళ్ళనొప్పులు మొదలగు వ్యాధులను నివారణచేసి, మిక్కిలిబలమునిచ్చును. 40 తులముల ఈలేహ్యమందు 18 రూపాయిల వెలగల 3 తులముల "లోహాభ్రకసిం దూరము"ను కలిపి సేవింపవలెను, మధ్యకాలమున రోగాదులవలన కలి గిన, నపుంసకత్వముకూడ నివారణమగును.

☞ ఈలేహ్యమును, రోగములేకయే మిక్కిలి ఇంద్రియబలము, సంభోగేచ్ఛనుకోరి సేవించువారు పథ్యములేకనే సదా సేవింపవచ్చును.

(మోతాదు) ప్రాతఃఅర్ధరూపాయియెత్తుచొప్పున తూచి, ఉదయ మందును, సాయంకాలమందును సేవింపవలయును.

N. B:—ఈలేహ్యము సంపుటబ్బాలో పథ్యాపథ్యాదివివరమును తెల్పుకాగితము నుంచబడును. (కఠిన పథ్యముకాదు.)

☞ పథ్యాపథ్యకాగితమును బాగుగ చదువుకొని సేవించవలెను.

85. అశ్వగంధాదిలేహ్యము

40 తులములు రు 10-0-0

వయస్సు, ఇంద్రియాదులయందు నలయువానిలో సారవంతములగు అధిక సంఖ్యగల మహాలోకాదిగ్రహములవలనను, శతపుటకృష్ణాభ్రకాదిభస్మములతోడ ను, తయారుచేయబడినది. మూత్రరోగమునందలిమంట, పోటు, మూ త్రికడుపున్నర రములులాగుట, పసుపు, తెలుపు, సాస్నము మొదలగు బాధ లుగల స్త్రీమేహము, శుక్ర (ధాతు) రోగముయొక్క బాధలనణచును. శుక్రరోగ ము జీర్ణించుటవలనగాని, పైత్యాధిక్యమువలన గాని, శరీరమెల్లప్పుడును అతివేడిగనుండుట, చూపుతగ్గుట, తలతిరుగుట, మరియున్నమరుగకను, కం

☞ మా 40 తులముల లేహ్యము కొన్నవారికి 1 తులము రు 8-0-0. నం 1 రు అరు [illegible]

ద్దు కాళ్ళు చేతులు మంటలు, గుండెలోమంట, ఇంద్రియము నీటివలెపలచనై అతిశీఘ్రరేతస్ఖలనము సంభవించి, సంభోగమందిచ్ఛతగ్గి, నిర్బలులైయున్నవారిని, అట్టిరోగములనుండెడబాపి, ఆనందమునుగలిగించును. మరియు విశంతిపైత్యములు, పాండువు, జీర్ణజ్వరము, కఫయుక్తమగుక్షయ, కార్శ్యరోగము (రక్తమాంసములుక్షీణించుట), చిరకాలాశ్రితమగు ఉబ్బసదగ్గును నివర్తించి, ఇంద్రియబలము, రక్తవృద్ధి, శరీరపుష్టి, కాంతిని గలుగ జేయును,

☞ ఈ 40 తులములు లేహ్యమందును, తులమున్నర 9 రూపాయీలవిలువగల "లోహాభ్రకసిందూరము" కలిపి సేవించినయెడల, శగరోగము జీర్ణించుటవలన, మూత్రముతో పొయ్యెడి శుక్లమును నివర్తింపజేసి, వీర్యమందలిదోషమును బోగొట్టి, రేతస్సును చిక్కపరచి, త్వరితస్ఖలనమును సంభోగమందు కాళ్లు, నడుము లాగుటనుమాన్పి, మిక్కిలి బలవీర్యాదుల గలిగించును. స్త్రీలకు తెలుపు మేహము (తెల్లబట్టఅవ్వుట) ను మాన్పి, రక్తబలము, శరీరపుష్టి, కాంతినిగలిగించును. (మోతాదు)పూటకుఅర్ధరూపాయియెత్తుచొప్పున తూచి, ఉదయమునందును, సాయంకాలమందును పుచ్చుకొనవలెను.

N.B:—ఈలేహ్యము సంపూర్ణవ్యాధిలో పథ్యాపథ్యాది వివరములను విశదముగ తెల్పుపత్రికనుకలుపబడును. (పథ్యములనుముఖ్యముగ నేయుండును.)

86. విదారికాదిలేహ్యము, 40 తులములు రు 8-0-0

ఇందు, మిక్కిలి సారముగల, సాలామిశ్రి మొదలగు వస్తువులనేకము, మూలికాసమూహమును, కాంతలోహాదిభస్మములను, మిశ్రముచేసి, సిద్ధపరుపబడియున్నది. ప్రమేహము (శగ) శీర్ణించుటవలనగాని, అధికవేడిచేగాని, కండ్లుమంటలు, ఎరుపు, కొద్దిరూపముగ మూత్రముపోవుట, కాళ్ళులాగుట, తలనొప్పివచ్చుట, ఎల్లప్పుడు శరీరము బడలికయుండుట

☞ మా 41 నంబరు రఘునారాయణ రసము 1 తులము రు 4-0-0. నం 1 2, 3, రుల అనుపానములతో వాడిన; కాలజ్వరము, అజీర్ణకాసము, శ్వాసోదరములు, క్షయ, వ్యాధులు, నివర్తించును.

లై నుండుట, ఆకలిలేకుండుట, కొద్దికాలముగూర్చుండి పనిచేసినంతటనే నడుములాగుట, ఇంద్రియముపలచనై సంభోగశక్తితగ్గి, నిస్సత్తువగానుండుట, శల్యావశిష్టముగ ఎండిపోవుటను, నివారణజేసి, బలవీర్యాదులను క [illegible] ంకు తెల్లబట్టఅవుటను మాన్పి, శరీరపుష్టి, కాంతి నిచ్చును చనుబాలను వృద్ధిపరచును. పైత్యశూలను, క్షయను, రక్తదోషమును, తాపమును, జీర్ణజ్వరమును, నివారణజేయును,

ఈ 40 తులముల లేహ్యమందును, 9 రూపాయిలువిలువగల తులంనర "లోహభస్మసిందూరము" కలిపి సేవించినయెడల, బహుమూత్రము, చిరకాలాశ్రితమై శల్యావశిష్టునిగ శరీరమును కృశింపజేయుచు, బాధించుచుండు క్షయ, ఉబ్బసదగ్గు, నివర్తించి; శరీరపుష్టి, మిక్కిలి సంభోగదార్ఢ్యము ఇంద్రియవృద్ధి, బలము, శరీరకాంతి నిచ్చును.

N.B:—ఈలేహ్యముతో పథ్యాపథ్యాదివివరముల దెలుపుపత్రిక నంపెదము. (పథ్యముసులభమే)

87. ఫిరంగాదిలేహ్యము, 40 తులములు రు 8-0-0

ఇది అనేకసంఖ్యగల ప్రశస్తమగు మూలికామిశ్రమము, కాంతలోహాది భస్మములతోడను, తయారుచేయబడినది. సవాయి మొదలగు సుఖవ్యాధుల వలన బయలుదేరెడు వ్రణములు, కీళ్ళనొప్పులు, సవాయివాతములు, క్రిమిరోగములు, గండమాలలు, మొదలగు సర్వమేహములు నివారణమవును మరియు, "కొరుకు, సవాయి" మొదలగుసుఖవ్యాధులన్నిటిని నివారణజేయును.

ఈలేహ్యమందు, "లోహభస్మసిందూరమును" చేర్చి, 2-3 మండలములు సేవించినయెడల, నూతనమగు సాధారణకుష్ఠును బోకడచును. చిరకాలముగనుండు మేహవ్రణములను మాన్పి, మిక్కిలి ఇంద్రియబలమును గలిగించును. (మోతాదు) ప్రాతఃకాలమున సాయంకాలమున్నూ సేవింపవలయును.

N. B:—ఈలేహ్యముతో పథ్యాపథ్యముల క్రమములను దెల్పు పత్రికను పంపబడును. ! (పథ్యము కఠినముకాదు.)

---

1 [illegible] 44 [illegible] 1 తులము రు 5-0-0. మేహవాత ఉబ్బు, పాండువు, ఉబ్బసము, [illegible]. మహోవ్యాధులు, అరుచి, అగ్నిమాంద్యము నివర్తించి; వీర్యవృద్ధి, శరీరపుష్టి, [illegible], బలము, శరీరకాంతి గలుగును.

88 ప్రమేహసంహారకచూర్ణము, తులం రు 1-0-0
6 తులములు 5-0-0

(ఒకపొట్లం ($\frac{1}{16}$ తులం) ఒకఅణాయెత్తు వుండవలెను.)

(1) పొట్లములోయున్న ఔషధమంత పంచదార (చక్కెర) చేర్చి, ఆవువెన్నతో కలిపిగాని, (2) చందిని అత్తరువుతో మాత్రచేసి పంచదార (చక్కెర) లో పొర్లించిగాని, తిప్పతీగరసము, తేనె, సమభాగములుగ కలిపిన ఒకతులం రసములోకలిపిగాని, ఉదయము సాయంకాలము సేవించిన యెడల, చురుకు, మంట, సాధనముగల "శగ" ప్రమేహము నివారణమవును, ఇది 20 దినములకు తక్కువగాకుండా సేవించవలెను.

☞ మా 116-వ నెంబరు పిచకారీఔషధముతో మూత్రనాళములో పిచకారీచేస్తే శీఘ్రముగ నిశ్శేషముగ నివర్తించును. కోరితే గాజుపిచకారీ (6 అణాలు) నీళ్లుకొల్చే కొలతగ్లాసు (6 అణాలు) సప్లయిచేసెదము.

89. చాతుర్జాతకచూర్ణము, తులం రు 0-2-0
6 తులములు 0-10-0

ఇందలి యౌషధములకు ఈచూర్ణమును చాలాచోట్ల అనుపానముగ జెప్పబడియున్నందున మేమే సప్లయిచేయుట కేర్పరచితిమి.

90. స్థాలీచూర్ణము, తులం రు 0-2-0
6 తులములు 0-10-0

ఇందువ్రాసిన ఆయాయౌషధములకు అనుపానముగ జెప్పి వానికి చేర్చుటకొరకు యౌషధములు కొన్నవారు తయారుచేసికొనుట కష్టసాధ్యమని మేమే సప్లయిచేయుట కేర్పరచితిమి.

☞ చూర్ణములు సీసాలోపోసి కార్కువేసి జాగ్రతగ నిల్వయుంచితే 3 మాసములవరకు గుణమిచ్చెను.

☞ మా 45 నెంబరు వంటవాముచూర్ణరసాయనము 1 తులము రు 4-0-0 మహాజ్వరములు, జీర్ణజ్వరములు, అగ్నిమాంద్యము, అజీర్ణము, కాస, శ్వాసగుల్మ, పాండురోగ, శరీరబాధలు, తాపజ్వరము నివర్తించును.

91. జీర్ణమాత్రలు, చిన్నసీసా రు 0-8-0
6 సీసాలు 2-8-0

భోజనమయిన వెంటనే 2 లేక 3 మాత్రలు నమిలి మ్రింగినయెడల, ఎట్టిబలమగు ఆహారమును భుజించినను శీఘ్రముగ జీర్ణముచేసి, అజీర్ణమును రానీయదు. అగ్నిమాంద్యమును బోగొట్టి ఆకలిని బుట్టించును. కాలవిరేచనము జేయును. అజీర్ణమును బోగొట్టును.

92. తాంబూలమాత్రలు, చిన్నసీసా రు 0-8-0
6 సీసాలు రు 2-8-0

ఈమాత్రలు తాంబూలముతోగాని, వట్టివిగాని, పూటకు 2 లేక 3 మాత్రలువేసికొనిన, నోటికిసువాసననిచ్చి నోటిదుర్గంధమును దొలగించి, రుచిని బుట్టించును. అజీర్ణముతొలగి ఆకలిగలుగును. రక్తశుద్ధి, ఇంద్రియబలము గలుగును. సన్నిపాతకలి, అంగర్తపజ్వరములు నివర్తించును.

93. కస్తూరిమాత్రలు, 100 రు 3-0-0
200 మాత్రలుగల సీసా రు 5-0-0

(1) చనుబాలలోగాని, తేనెలోగాని, అరుగదీసిగాని, వట్టిమాత్రలుగాని యిచ్చినయెడల, పసిబిడ్డలకు వచ్చు వమనములు, జలుబులు, దగ్గు (2) కొంచెము [illegible] చేర్చి ఆగా 3 మాసములలో ఒకమాత్రయంత నల్లమందుచేర్చి కలిపియుంచి, అదంతయు 3 మాత్రలుచేసి ఒక్కొక్క మాత్రపిల్లలకు యిచ్చినయెడల, అజీర్ణవిరేచనములు, జలుబువిరేచనములు కట్టును. (3) రాత్రిపూట ఒక్కొక్కమాత్ర పిల్లలకువేయుచుండిన, జ్వరాజీర్ణాదులు, పిల్లలకు తరుచువచ్చుదోషములు, పసరము, దృష్టి, బాలపాపచిన్నెలు అను జబ్బును రానీయక ఆపును.

కోరంగి మా 47 నెంబరు మృతసంజీవనిరసము 1 తులము రు 4-0-0 దారుణమగు సన్నిపాతదోషయుక్తుడై, ప్రాణాపాయస్థితియందున్న వాడైనను జీవించును.

94. జ్వరవైరిమాత్రలు, 100 రు 3-0-0
200 మాత్రలు డబ్బి రు 5-0-0

పూటకొకమాత్రచొప్పున వేడినీళ్ళతోగాని, అల్లపురసముతోగాని, యిచ్చి నయెడల, శీతజ్వరము, చలిజ్వరము, పాళీజ్వరము, మన్యపుజ్వరములుకట్టును

కలరామాత్రలు, 100 కి రు 2-0-0

(1) రెండుమాత్రలువేసి ఒకఔన్సు (అనగా రెండుతులములనరయెత్తు) బ్రాందిగాని, మంచిసారాయిగాని యివ్వవలెను. రోగము కఠినముగావుంటే 4 సార్లవరకు అర లేక పావుగంటకొకసారి యిచ్చి గుణము కనుపించినపిమ్మట జాముకొకమాత్రచొప్పున పూర్తిగావిరేచనము కట్టుకురకు యివ్వవలెను. దాహమునకు చాయపసుపు వేసికాచిన తేలిక కషాయము యివ్వవలెను. జాడ్యము తగ్గేవరకు అరకాళ్లు, అరచేతులు, గుండెలు, పగయిరొమ్ములు (Turpentine) కర్పూరతైలమును మర్దనచేయవలెను. (బ్రాంది,సారాయి లేకపోతే పసుపు కషాయముతోగాని, వట్టిమాత్రలుగాని యివ్వవచ్చును.) (2) అజీర్ణవిరేచనములు, అరక, నీళ్ళవిరేచనములు, పొత్తికడుపుదగ్గరవచ్చెడు కడుపునొప్పి, ఒక్కొక్కమాత్ర యిచ్చినయెడల వెంటనే కట్టును.

☞ వీనిగుణము అనేకులు కనిపెట్టి యోగ్యతాపత్రికలు పంపియున్నారు

96. జయావతీమాత్రలు, 100 రు 0-8-0
400 మాత్రలు డబ్బి రు 1-8-0

(1) అల్లపురసముతో ఒకటిగాని రెండు మాత్రలుచొప్పున యిచ్చిన, వాతజ్వరములు; (2) జీలకర్ర లేక నాగకేసరముతో యిచ్చిన, పైత్యజ్వరములు; (3) పొంగించిన అక్కలకర్రకషాయముతో యిచ్చిన నాలుకపొక్కిన జ్వరము లోకలిగిన దాహము కట్టును.

97 జయంతీమాత్రలు, 100 రు 0-6-0
400 మాత్రలు డబ్బి రు 1-2-0

జయావతీమాత్రవలెనే యిచ్చిన, పైగల జ్వరాదులు నివారణమౌను.

☞ మా 49 నెంబరు గంధకాపలి 1 తులం రు 2-0-0 వుబ్బుజాడ్యము, శోష, పాండువు, రక్తస్రావము, అస్థిగతజ్వరము ... మొదలైనవానికి

98 జ్వరహారిమాత్రలు, 100 రు 0-4-0
500 మాత్రలు సీసా రు 1-0-0

(1) అల్లము లేక ఓమము రసముతో నిచ్చిన, కాలజ్వరములు; ధనియాలు లేక జీలకర్రరసముతో నిచ్చిన, శైత్యజ్వరములు; (2) చంటిపిల్లల కొకొక్కమాత్ర చొప్పున నిచ్చిన, జ్వరములు, దగ్గు, మాంద్యజ్వరములు, నివారణమవును. స్వప్రశాలగ విరేచనము పిల్లలకివి సంజీవినిలాంటివి.

పెద్దలకు పూటకు 2 లేక 3 మాత్రలు, 8 సంవత్సరములలోపు వయస్సుగల పిల్లలకు పూటకొకొక్కమాత్రయు నివ్వవలెను. (అధికంగా నివ్వకూడదు)

99. ఇచ్ఛాభేదిమాత్రలు, 100 రు 0-12-0
400 మాత్రలు డబ్బి రు 2-4-0

కోష్ఠబద్ధముగలవారును, అగ్నిమాంద్యముగలవారును రాత్రిపరుండబోవునపుడు ఒకమాత్ర నిద్రకుముందు కొంచెము నీళ్లను పుచ్చుకొనినయెడల, ఉదయమున సుఖముగా విరేచనమవును. ఆకలినిపుట్టించును, కడుపునొప్పిని మాన్పును. రోగములలో విరేచనము కావలసినయెడల నిరాకరించక విరేచనమును చేయును. మాత్రకొకవిరేచనము కొన్నిటలో కాకయుండిన 2-3 మాత్రలివ్వవచ్చును. ఈమాత్రలు సంచిలోయుంచిన పొడిని దులిపివేయకుండా పుచ్చుకొనుట మంచిది.

తైలములు.

100 అర్కాదితైలము, 4 ఔన్సులసీసా రు 1-0-0
,, ,, రు 0-9-0

(1) ఈతైలమును నొప్పులుగలచోట 10 లేక 15 నిమిషములవరకు, చాలినంత తైలమును దినమునకు 3 లేక 2 సార్లు బాగమర్దించేసి. ఆచోట

1 సీసా మా 50 [illegible] 1 [illegible] రు 2-0-0 ప్రమేహము (78) [illegible] (అనుపానయుక్తము [illegible]

ష్టానలుగుడ్డనుగాని, కంబళీ గుడ్డగాని, లేక మంచి దూదినిగాని, చుట్టియుం చుచుండినయెడల, యెనుబది వాతములవలన కలిగిన కీళ్లనొప్పులు, సలుపులు అవయవములుస్వాధీనముతప్పుట, నడములనొప్పి, బాయవు, నివారణజేయును (2) శూలనొప్పి, దెబ్బనొప్పి, కరిపోటు, వీనిబాధగలచోట మర్దించి సహించుటకు తగినంత వేడినీళ్లలో గుడ్డముంచి, కాచినయెడల నివర్తించును వాతనొప్పులకు లోపలకు అవుషధమును సేవింపుచు, దీనిని మర్దనచేయుచుం డిన, జాడ్యము అతిశీఘ్రిముగ నివారణమవును.

101. అమృతామలకి తైలము, 4 ఔన్సులసీసా రు 1=0=0
,, 2 ,, 0=9=0

(1) ప్రతిదినమును బాగుగ తలకు మర్దనజేయుచు, 4 దినములకొకసారి తలయంటుకొనుచుండిన, వెంట్రుకలు పెరుగును. పార్శ్వపునొప్పి, తల నొప్పి, శిరోవస్తియందలినొప్పి, శిరస్సునందలి యధిక వేడి, తలదురద, చుండు, కన్నులయందలినొప్పి, నేత్రరోగములు, తలదిరుగుట, తలవణకు నివర్తించును. (2) మేహసంబంధమగు తిమ్మిర, నరవుంబారు, కాళ్లు చేతులు మంటలు గలచోట దినమునకు 2-3 సార్లు మర్దించుచుండిన నివారణ మవును. చెవిలో దినమునకు 2-3 సార్లు బోయుచుండిన చెవిలో [illegible] (అనగా ధ్వని) నివారణమవును.

102. భృంగరాజతైలము, 4ఔన్సులసీసా రు 1=0=0
,, 2 ,, రు 0=9=0

ఈ తైలమును వెంట్రుకలకు మర్దనచేసి తలయంట్రుకొనిన యెడల, అకాల మున నెరిసినవెంట్రుకలను, రాగివన్నెగల వెంట్రుకలను, నలుపుచేసి, మెరుగు నుకలిగించును. వెంట్రుకలు బొరిలుగా వూడిపోయినచోటను, జబ్బునా[illegible] బట్టతలగా వెంట్రుకలు రాలిపోయినను దీనిని మర్దించిన యెడల, వెంట్రుకలు మొలచును. తలదురద, చుండు, శిరస్సునందలి అధిక వేడి నివారించును. (ప్రతిదినమును, తప్పక 40 దినము లుపయోగించవలెను. వారమునకొక సారి తలయంటుకొనవలెను.)

103. గంధకాదితైలము ½ ఔన్సుసీసా రు 0=4=0
,, 6 సీసాలు రు 1=4=0

ఒక్కొక్కసారి 5 చుక్కలుచొప్పున దినమునకు 3 సార్లు చెవిలోబోసి దూది నుంచుచుండిన, దీర్ఘకాలమునుండియున్న కర్ణనాడీరోగము, చెవిలో నుండి చీముకారుట, చెవియందలి దుర్గంధము, చెవిపోటు, దురదనివర్తించును.

104. నాగరాదితైలము ½ ఔన్సుసీసా రు 0=3=0
,, 6 సీసాలు రు 0=15=0

దినమునకు 3 సార్లు, దఫాకు 7 చుక్కలుచొప్పున చెవిలోబోసిదూదినుంచుచుండిన, చెవిలోపోటు, దురద, చీముకారుట నివారణమవును.

105. తామరమందు గాజుడబ్బి రు 0=6=0
,, సగండబ్బీ రు 0-4-0

దినమునకు 2-3 సార్లు పైపొట్టునుగోకి, కొంచెము తైలమును మర్దించిన యెడల, తామర శీఘ్రముగ నివారణమవును.

106. హెడేక్ బాం (తలనొప్పితైలము) బుడ్డి రు 0-14-0
,, సగంబుడ్డి రు 0-8-0

ఈతైలమునునొప్పిగలచోట బాగుగనున్నచేసి వెచ్చజేసినఇసుకతోగాని, సహించుటకు దగినవేడినీళ్ళలో బట్టముంచిదానితోగాని, నొప్పిగలచోట 5 లేక 10 నిమిషములవరకు, కాపడంపెట్టి ఫ్లానలుగుడ్డతోగాని, కంబళిగుడ్డతోగాని, మంచిదూదితోగాని కప్పియుంచినయెడల, చిరకాలాశ్రితమగు కఠినమగుపార్శ్వపుతలనొప్పి; నుదుటను, పార్శ్వములయందును, కనురెప్పలపైభాగమందును, వేలితో కొంచము తైలమును మర్దించినయెడల, అధికపైత్యమువలనగాని, ఎండతగులుటవలనగాని, నిద్రమానుటవలనగాని, అధికవేడివలనగాని, కలుగు కంఠస్లేష్మంటతోకూడుకొనిన తలనొప్పి 10 నిమిషములలో శాంతిం

116 నెం. పిచకారీ ఔషధము ఉపయోగించు విధము.

2వల్లగింజలయెత్తు సరిగాతూచిఒక ఔన్సు నీళ్ళలోకలిపి, దఫాకు 2-3 పిచకారీలనీళ్ళతో దినమునకు 3 సార్లు, మూత్రనాళమందు పిచకారీచేయవలయును (వీలుచిక్కనివారు, రెండుసార్లుఅయినను, తప్పకజరుపుకొనవలయును) ఈనీటిని ఒకటి రెండు నిమిషములు నాళమందుంచి విడిచిపెట్టుచుండవలయును. నాళమందువిశేషమంటగల సమయమందు మాత్రము, పన్నీరులేక నీళ్ళలో చెప్పినమోతాదులో సగముచూర్ణమునుకలిపిక ఉపయోగించవలెను. నాలుగుదినములకు సరిపడునన్ని నీటియందు, ఒకసారికలిపి యుంచుకొనవచ్చును. పేటినిపన్నీరులోకలిపి ఉపయోగించుట మిక్కిలిశ్రేష్టము. ఈనీళ్లతో సవాయి పుండ్లు కడుగుచు, పైచూర్ణమునుగాని, పలాస్త్రినిగాని, వేయుచుండిన, అతిశీఘ్రముగ మానును.

☞ ఔన్సు అనగా రెండుతులములన్నరయెత్తు నీరుండవలెను.

1. నీటినికొలుచు ఔన్సుకొలగ్లాసు (ఒకటి 8 అణాలు.)
2. పురుషులుఉపయోగించు గాజుపిచకారీలు. (ఒకటి 8 అణాలు)
3. స్త్రీలకుపయోగించు గాజుపిచకారీలు (ఒకటి 8 అణాలు.)

చెప్పిన ఔషధములతో పంపుమని కోరితే అప్పటి బజారుసరఫరాకారంగా ఔషధములతోనే పంపెదము.

మనహిందువులలో అనేకులు "సెగ" జాడ్యమును పిచకారీచేయుటకు సందేహించెదరు. అదిసరికాదు. "సెగ" రోగము, లింగాగ్రము మొదలు మూత్రకోశమువరకునుగల నాళమందెక్కడగాని, కలిగెడు పుండునుండి బయలువెడలెడి స్రావమైయున్నది. "ఇదిపుండుఅయినను, యితరకురుపులమాన్పనటులపలాస్త్రులు మొదలగునవివేసి, మాన్పుటకు బహిరంగమగు స్థలముకాక,

ఇరుకగు నాళిమందున్నది. సాధారణముగా మనకుకలుగు గజ్జికురుపులకు, సబ్బుతో శుభ్రముగతోమి కడిగి, అందుపైఁ మందురాసిన నెంతశీఘ్రముగమానునో, పక్కుగట్టియున్న పుండుపైనగాని, చీముతో నుండు కురుపులపైనగాని, మందుపట్టించిన, మానుటకెంతదీర్ఘ కాలముపట్టునో యెల్లరకును, దెలిసినవిషయమేగాని, ఈపిచకారీచేయుమందులు, పుండ్లను శుభ్రపరచి, మాన్పుటకుదగినశక్తిగలవై యుండును. కనుక, "శగ" రోగముయొక్క నూతన, ప్రాచీనములను బట్టియు, రోగబలాబలముల ననుసరించియు, ఈకేటలాగునందున్న "అశ్వగంధాదిలేహ్యము" మొదలగు లేహ్యములను, లేక "వసంతకుసుమాకరము" మొదలగుఔషధములను, లోపలకు పుచ్చుకొనుచు, ఈపిచకారిమందుతో పిచకారీ చేయుచుండినయెడల, తప్పక శీఘ్రకాలములో, నిశ్శేషముగ కుదురుటకు లేశమును సందియములేదు. పిచకారీచేయక, లోపలకు పుచ్చుకొను అవుషధములవలన సాధారణముగా పుండు, పక్కుగట్టి, స్రావము నిలిచి పోవుటవలన కుదిరినదని భ్రమించి అవుషధమును మానివేయుట ఏదయినను వికటించుపదార్థమును భుజించుటవలన, నాళిమందలి పుండునుండి చీముస్రవించుట మొదలగు బాధలు యథావిధిమున కనుపించుట సాధారణముగా అనేకులకు కలదు. పిచకారీచేయుచు, అవుషధమును సేవించినమీదట కుదిరిన "శగ"రోగమెన్నడును తిరుగ కనుపించనేరదు. కావున క్రమముగ పిచకారీచేయుచు, అవుషధము సేవించుటవలన విశేషమేలుకలదని, యిందువలన మాయౌషధములు సేవించువారెల్లరకును విశదీకరించుచున్నాడను. ఇట్లు

[illegible]
[illegible] 1922 సం॥ [illegible]

సర్వజనశ్రేయోభిలాషి,
పొన్నమండ లక్ష్మణస్వామి
ప్రొప్రయిటర్, ఆయుర్వేదవైద్యశాల,
కోరంగి, గోదావరిజిల్లా, చెన్నపురిరాజధాని.



THE

UNSOLICITED TESTIMONIALS

OF

Our Celebrated Own Preparation

NARASIMHA LEHYAM,

and

Lohabhraka Sindooram.

చిరకాలముక్రిందట, మావలన స్వయముగా కనిపెట్టబడి తయారుచేసి

విక్రయించుచుండగా [illegible] సుకీర్తిగాంచి

జగత్ప్రసిద్ధినొంది,

ఇక్కాలమున మిక్కిలి యక్కరగలిగియు [illegible]

గుణముల గ్రహించి సంతోషముతో పంపిన

నారసింహలేహ్యము

లోహాభ్రకసిందూరము

యొక్క

యోగ్యతాపత్రికలు.

(1) మీ "నారసింహలేహ్యము" [illegible], "లోహాభ్రకసిందూరము" కలిపి 40 [illegible] లేహ్యము [illegible] రోజులు పుచ్చుకొనగా రక్తవృద్ధికలిగి, దేహము [illegible].

C. 11.

27-3-1895, రుద్రవరపు హనుమంతరావు పంతులుగారు, డిస్ట్రిక్టు మునసబు, మార్కాపురం, కర్నూలుజిల్లా. (ఇప్పుడు పెన్షన్ తీసుకొన్నారు.)

(2) మెసర్సు పి. లక్ష్మణస్వామి అండుకో, గోదావరిజిల్లా, కోరంగివారి యొక్క "నారసింహలేహ్యము" నేనుబలహీనమునిమిత్తము ఉపయోగపరచినాను. ఇది మిక్కిలి తృప్తికరముగ పనిచేసినది. 24-8-1893, ఆర్. గురుమూర్తిగారు, సబ్ ఓవర్ శీయరు, డి. పి. డబ్లియు, బక్కింగుహామ్ కెనాల్ డివిజన్, మైపాడు, నెల్లూరుజిల్లా.

(3) తాము లోగడపంపించిన, "నారసింహలేహ్యము" "లోహభస్మసిందూరము" కలిపి సేవించగా, చాలారోజులనుంచియున్న, "నడుము నొప్పి" నిమ్మళించినది. దేహమునకు చాలాబలము కలుగజేసినది. ఈదౌషధము వాడగా చాలావ్యాధుల కనుకూలించునని, ఇక్కడవైద్యులు చెప్పిరి. ఇది బహుశ్రద్ధతో తయారుకాబడిన ఔషధమనుటకును, ఇది చాలాపనిచేయుననుటకును, సందేహములేదు. 17-11-95, సి. రాఘవాచార్యులువారు, లోకల్ ఫండు ఓవర్సీర్, నూజవీడు, కృష్ణాజిల్లా.

(4) నా స్నేహితుడైన, వై. రామయ్యపంతులుగారిపేర మీరు పంపించిన, "నారసింహలేహ్యము"ను, నేను పుచ్చుకొనగా, నాకు చాలా గుణమిచ్చినది. కావున, దానివిషయమై, మీరుచేసినపత్రికటనంతయు, అక్షరాల యదార్థమని నేను చెప్పగలను. మీ యౌషధముల విషయమై యిక్కడ డిస్ట్రిక్టు మునసబుగారు చాలాయెక్కువగా స్తుతించుచున్నారు. 20-9-1896, యర్రమిల్లి సన్యాసయ్యగారు, ప్లీడరు, డిస్ట్రిక్టు మునసబుకోర్టు, రాజాం, విశాఖపట్టణం జిల్లా.

(5) తమరు పంపించిన అపురూపం "నారసింహలేహ్యము"ను సేవించిన మొదలుకొనియును సౌఖ్యముగా నున్నది. నా వ్యాధికూడ బాగయినది. 27-3-1893, షేక్ నాగా [illegible] సాహెబు గారు, సిపాయి, 23-వ నెంబరు పటాలం 1-వ [illegible], బరంపురం.

(6) తమరు నాకు పంపించిన "లోహభస్మసిందూరము" కలిపిన

"నారసింహలేహ్యము" బహుమంచిపనిచేసినది. ఇటువంటి లేహ్యము యిది వరకు నేను యెప్పుడును పుచ్చుకొనియుండలేదు. ఇప్పుడు నామిత్రస్నేహితులు నేను చెప్పినమాటలనుబట్టి కోరినారు. కనుక నూటయిరువది తులములు సదరు లేహ్యమున్ను, "లోహభస్మకసిందూరము"ను, వి. పి. ద్వారాపంపించవలెను. 25-10-1893, జయన శీతారామస్వామిగారు, టీక్ వుడ్ మర్చంటు, (మకాం) ధవిళేశ్వరం, (కాపురస్థలం) దుమ్ముగూడెం, గోదావరిజిల్లా.

(7) మీ తావునుండి తెప్పించిన, "నారసింహలేహ్యము" లో, "లోహభ్రికసిందూరము" చేర్చి నేను సేవింపగా, కల్పముమైన పనిచేసినది. అన్నివిధముల గుణములనిచ్చినది. 30-1-1894, కే.వీరాస్వామి, షిప్పింగ్ క్లర్కు, బుల్లోక్ బ్రదర్సు అండుకో, రైసుమిల్, రంగూనులోచేరిన, పజుండాంగు బర్మారాజ్యము.

(8) తమరు పంపించిన, "నారసింహలేహ్యము" పుచ్చుకొన్నది మొదలుకొని అన్నము హితవుగానున్నది. ఇంద్రియస్థంభము కట్టినది. స్వప్నస్ఖలనము గురించి ఈలేహ్యము చాలాగుణముచేసినది. 1-12-1892 [illegible], [illegible]డ్డిగారు, సామర్లకోట, గోదావరిజిల్లా.

(9) తమ ఆఫీసునుంచి తెప్పించుకొన్న "నారసింహలేహ్యము" [illegible] తులములు పుచ్చుకొనుసరికే, నాయందు శుక్లనష్టము నివారించి బహుమేలుచేసినది. 19-3-1897, పి.సత్తెయ్య, పోస్టాఫీసు తెలుగురైటరు, రంగూనులో చేరినకిమిన్‌డయిక్, బర్మారాజ్యము.

(10) మీరునానిమిత్తముపంపించిన, "నారసింహలేహ్యము" చాలాగుణముచేసి శరీరములో బహుస్వస్థతగావున్నది. చాలా సంతోషిస్తూయున్నాను. 22-12-96 ముత్యాల, నరసింహస్వాముగారు, లక్ష్మీనరసుపేట, గంజాంజిల్లా.

(11) తాడి.రామస్వామిగారి యౌషధములను నేను 6 సంవత్సరములనుంచి యెరుగుదును. వారు తయారుచేసిన "నారసింహలేహ్యము" న్ను, "శతపుటకృష్ణాభ్రకభస్మము" న్ను, వాడుకచేస్తిని. [illegible] వాంతిసిరో అంతకన్న అధికమైన గుణముచేసినవి. ఆరోగ్యముగురించి, ఇంత

మంచిమంచాలు తెలిసి, నిశ్చయముగ చెప్పగలను. 27-9-1897, రుద్రాక్షపట్ల వరాహనృసింహంగారు, విశాఖపట్టణము జిల్లా.

(12) నాకు మూడు సంవత్సరములనుంచి, ఎన్ని అవుషధములు పుచ్చుకొనినను నివారణకాక, ఇట్టిబాధయని చెప్పతరముకాని "నడుముసలుపు బాధ" మీరుపంపించిన 40 తులముల "నారసింహలేహ్యము" ను, తులంనర "లోహాభ్రకసిందూరము" న్ను, 40 దినములు సేవించునరికి నశ్శేషముగ నివారణచేసి, నన్ను బాధనుండెడబాపినందుకు, చాలాసంతోషిస్తూయున్నాను. 29-8-1897, వెలివెల, రామయ్యగారు, అబుకారీముక్త్యార్, అమలాపురం, గోదావరిజిల్లా.

(13) మీయాస్పత్రినుండి నేను 1892-వ, సంవత్సరములో తెప్పించిన "నారసింహలేహ్యము" ఒక రోగికియ్యగా "అనుపానమంజరి" యనుమీ ఆఫీసు కేటలాగులో వ్రాసిన విధముగ సుఖవ్యాధులను తప్పక నివారణచేసినది. అది మొదలు, చాలాసంతోషముతో ఈలేహ్యముయొక్క గుణము తెలిపి చాలామందిని మీశాపునుండి తెప్పించునటుల ప్రోత్సాహము చేసితిని. తెప్పించి సేవించినప్రతివారికిన్ని అనుకూలముగా పనిచేసినది. మరియు, అదివరకు నాలుగు సంవత్సరములనుండి శరీరముమీద ముందుగ దద్దుర్లుబయలుదేరి, పిమ్మట అదద్దుర్లు పుండ్లుఅయి, సుఖవ్యాధి కనుపించుచు, మిక్కిలి బాధించుచు పియోపాధ్ధియు వల్లను కుదరక శ్రమపడుచున్న స్త్రీకి, సదరు మీ "నారసింహలేహ్యము" (80) తులములున్ను (80) దినములు యివ్వగా సదరు వ్యాధి నిశ్శేషముగ కుదిరినది. కాన, ఈలేహ్యములు సుఖవ్యాధులను ఖండించుటకును, బలవీర్యములను గలిగించుటకును, సంజీవినంటిదని చెప్పుటకు సందేహములేదు. మీరు ఇటువంటి దివ్యతరమగు అవుషధములు తయారుచేయించి విక్రయించుట దేశమునకు నిండు లాభకారిగానున్నది. మీయౌషధములు విషయములో నేను చాలా ప్రకటనజేయుచున్నాను. 1-11-1894, కొప్పుల, వెంకటపతి, బుల్లోక్ ప్రజదర్న అంపుతో, రైసు

మిల్లో కూలీల సప్లయర్, గుత్తుల, నాగయ్యవద్దరైటరు, రంగూనులోచేరిన పజుండాంగు, బర్మారాజ్యం.

(14) ఆ 1896-వ సంవత్సరము జూలై నెలలో మీరు పంపించిన "నారసింహలేహ్యము" వల్ల నాకు నెమ్మదిగానున్నది. గనుక ఇప్పుడు ఒకశేరు బంగీద్వారా పంపించవలెను. 31-12-1897, పెంటాల, పిచ్చయ్యగారు, జవ్వారుపేట, బందరు, కృష్ణాజిల్లా.

(15) మీహాస్పిటాల్ నుండి తెప్పించిన "నారసింహలేహ్యము" నాకు చాలా గుణమిచ్చినది. మీఔషధముల ప్రశస్తమునుగురించి ఇచ్చట నేను చాలా ప్రకటన చేయుచున్నాను. 4-1-1898, జి.యోగానందంనాయుడు గారు, పెరియుపింగు, స్ట్రెయిట్సు సెటిల్మెంట్సు.

(16) తమవద్దనుంచి తెప్పించిన "నారసింహలేహ్యము" చాలాగుణము నిచ్చినది. ఈలేహ్యమునకు చాలిన ఔషధము వేరేది యుండదనే చెప్పవచ్చును. 1-12-98, గిడా గిరటయ్యగారు, కన్నాపురం, యర్నగూడెం తాలూకా, గోదావరి డిస్ట్రిక్టు.

(17) మీవైద్యశాలనుండి (200) తులముల "నారసింహలేహ్యము" 7½ తులముల "లోహభస్మకసిందూరము"న్ను, తెప్పించియుంటిని. ఈగ్రామంలో నాస్నేహితునిభార్య మేహవ్యాధివల్ల ముక్కుచుట్టు పుండుఅయియున్న, కనుబొమ్మలపైన గడ్డలుకలిగి, బొర్రెలుపడినను, మోకాళ్ళయందు విశేషపోట్లున్ను కలిగి మిగుల బాధపడుచూ అనేకమంది వైద్యులవల్ల అనేక ఔషధములు పుచ్చుకొని, ఏమియు నివారణగాక విడిచియుండగా; నాసహాపైన మీవైద్యశాలనుండి తెప్పించిన "నారసింహలేహ్యము"న్ను, "లోహభస్మకసిందూరము"న్ను, ఒకమండలమురోజులు ఆమె సేవించినదానికి సదరు రోగము నిశ్శేషముగ నివారణమై సుఖముగనున్నది.

మరియొక స్నేహితునికి, వీర్యము బలహీనమగుటచే 20 దినములు సదరు లేహ్యము సేవించగా బలముకలిగినది. 11-1-1899.

☞(రెండవవుత్తరము) నేను తమవైద్యశాలనుండి తెప్పించబడిన,2 బుడ్లు "హెడేక్ బాం" అనుతైలమును, నాకుయుండిన మేహసంబంధమగుకీళ్ళనొప్పులకు ఉపయోగించుచుంటిని. ఆతయిలము మంచిపనిచేసినది. కీళ్ళనొప్పులు చాలానెమ్మదించినవి. మేహజాడ్యమునకు దీనికంటెతొర్వరలోగుణము చూపు అవుషధము యుండదని నేనుయిదివరకుకనిపెట్టి యుండలేదు.

(165) ఇప్పుడు 15 దినములక్రిందట 17 సంవత్సరములు వయస్సుగల ఒకశూద్రస్త్రీకి 2 నెలలుఅయి కరపాదములు మంచుగడ్డవలె చల్లబడి, అంగాంగ శరీరములు ఉబ్బుకొనుచు వెక్కిలి బాధపడుచున్నదేగాక ప్రా

ణో న్మఖురాలైయుండగా తమ సూతికాభరణము 4 మాత్రలు, ఒకడోన్సు 1 నెంబరు బ్రాందితోకలిపి ఇచ్చి, కరపాదములకు కర్పూరతైలము (Turpentine) మర్దన చేయించగా అరగంటలోపల పైచెప్పిన వ్యాధియంతయు, నివారణమై సురక్షితముగా యున్నది. గనుక తమ మందులను గురించి నేను పొగడశక్తిలేదని త్రికరణశుద్ధిగ నిప్పపైనిలచి ప్రమాణముగా చెప్పగలను. 19-2-1908, పి. శేషాచలం మొదలియారుగారు, డిస్ట్రిక్టు మునసబుకోర్టు అమీన్, హోసుపేట, బళ్ళారి డి॥

(166) ఇదివరలో మీరు పంపించిన చిడుముమందువలన బాధనివారణమై చాలాసంతోషించితిని. 8-3-1908, మోహన పండాగారు, రూరలు స్కూల్ మాష్టరు, పాడలి, హిరమండలంపోస్టు, పర్లాకిమిడితాలూకా, గం॥డి॥

(167) తాము 3188, 26-10-1907 అండ్ 3637. 6-12-1907 ఉత్తరములతో పంపించిన "పూర్ణచంద్రోదయము" వాడుకచేసినాము. చాలా గుణము నిచ్చినది. మీఅవుషధములు బహు శ్రేష్టతరమైనవని రూఢిగా వ్రాయుచున్నాము. 18-3-1908, వారణాశి వెంకటాద్రిమయ్యబ్రదర్సు వెదురుపాక, రామచంద్రపురం తాలూకా, గోదావరి డి॥

(168) ఇదివరలో మీవద్దతెప్పించిన జ్వరాంకుశము, వాతరాక్షసము, లక్ష్మీవిలాసరసము, వాలవిధ్వంసి, ఖజ్జూరీ భాలసూర్యోదయము, సిందూర భూషణము, ఈయౌషధములు వాడిచూచినాను. వాటిగుణము చాలాశ్రేష్టతరముగా మంచిపనిచేసినవి. చాలాసంతోషముతో యింకా ముందువిశేషమైన ఔషధములు తెప్పించుటకు ప్రయత్నించేయుచున్నాను. 20-3-08, వీరరాఘవాచార్యులుగారు, నేటివ్ డాక్టరు, చిన్నచిగుళ్ళరేవుపోస్టు, తాడిమర్రి, అనంతపురం డి॥

(169) మీరుదయతో పంపించిన కృష్ణాభ్రకసిందూరము ఆరుమాసములనుంచి నిలకడగాయున్న తలనొప్పి, తలనొప్పి వగైరా వ్యాధులు యీ పత్తు వాడంగానే జులులోనే అమితగుణమిచ్చి పూర్తిగా నివారణమైనవి. ఈసం

గతి మీకు తెలుపుటకు నిండా సంతోషించుచున్నాను 1-4-1908, బి.కె. రంగాచార్యులుగారు, సబ్‌పోస్టుమాస్టరు, వినుకొండ, కృష్ణా డి॥

(170) మీరుపంపిన "వృశ్చికవిషనివారణి" యను ఔషధము పరీక్షించి చూచినాము. నిండా మేలయినది. లోకోపకారమునకు ఇది నిండాఅద్భుత ఔషధము. నేను అనేక కంపెనీలలో తెప్పించిచూచినాను. ఇంత మేలైనవి కనుపించలేదు. 5.5-1908, వెంకటాద్రిమయ్యగారు, స్కూల్‌మాస్టరు, బీచగానపల్లి, బాగేపల్లితాలూకా, కోలారు డి॥

(171) ఇదివరకు మీరు పంపించిన త్రిపాదచంద్రోదయము, శ్రీవిష్ణు చక్రరసము, మీరు వ్రాసినప్రకారం అక్షరాలా పనికనుపరచినవి. మీయౌషధములయొక్క గుణమును కొనియాడుటకు సహస్రముఖము లుండవలెను. ఈయౌషధములు తయారుచేసిన మహారాజశ్రీ తాడి రామస్వామిగారు కలియుగ ధన్వంతురిలుగా ఎంచవలయును. గాని మనుష్యమాత్రులని తలచవీలులేదు. తిరిగి నేను కోరినమందులు తక్షణం వి. పి. గాపంపించవలెను. 5-5-1908, పైడి పట్టాభిరామయ్యగారు, కనిస్టేటుహోస్టు, శ్రీకాకుళం దరి, ఫకీరుపేట, గంజాం డి॥

(172) మీరు పంపించిన "వృశ్చికవిషనివారణి" యను ఔషధము నాస్నేహితులు వాడుకచేసినారు. చాలా మేలుగాయున్నది. 17-6-1908, శ్యా. నారాయణప్పగారు, కరియప్పల్లి, చింతామణితాలూకా, కోలారుడి॥

(173) ఇదివరలో మీతావునుండి తెప్పించినఔషధములు బాగా పనిచేసినందునఇక్కడ మాకువ్యాకరక్తవచ్చినది. కాబట్టి సంతోషముతో తిరిగి ఇందువ్రాసిన ఔషధములుకోరినాను వి. పి. గా పంపవలెను. 11-6-1909, పువ్వాడ మునిస్వామిగారు, ఇంటుమిల్లి, బందరుతాలూకా, గుంటూరు డి॥

(174) మీవైద్యశాలనుంచి తెప్పించిన శతపుటఖడ్గలోహభస్మము, రజితలోహరసాయనము, నారసింహాలేహ్యము, లక్ష్మీవిలాసరసము, శీతాంశురసము, ఆనందభైరవి, సన్నిగా ఉపయోగించి చూడగా, మీఅనుపానముం[illegible]

లో వ్రాసినప్రకారం పనిచేసినవి. మరియు ఒక స్త్రీకి 3 సంవత్సరములనుంచి కీళ్ళనొప్పులు, తిమ్మెరలు, మొదలగు అనేకజబ్బులతో కూడుకొనియున్న ఉబ్బుఖాయిలా, ఇటీవల అనేకమంచి నేటీవ్ వైద్యులకు అలవికానటువంటి అతిభయంకరమైన ఉబ్బు, మీ శతపుటఖడ్గలోహభస్మము, రజితలోహరసాయనమున్నూ, స్థాళీచూర్ణం అనుపానముతో నివ్వగా, సదరు రోగములను రామబాణములవలె, ఖండించినందుకు మీఅవుషధములు చాలామంచివని వ్రాయుటకు ఎంతో ఆనందమును పొందుచున్నాను. 20-6-1908 తిరపతి శీతారామయ్యగారు, స్కూలుమేస్టరు, పెనుగొండ, కృష్ణా డి॥

(175) మీవైద్యశాలనుండి తెప్పించిన అవుషధములు మాకు చాలా ఉపయోగమునకు వచ్చుచున్నవి. ప్రస్తుతం వంద కస్తూరిమాత్రలు వి. పి. గా పంపవలెను. 25-6-1908, మాదిరాజు వెంకటరామారావుగారు, పరిటాల, కంచికర్లపోస్టు, నందిగామతాలూకా, కృష్ణా డి॥

(176) మీ 105 నెంబరు "తామరమందు"వలన, "వజ్రాయుధముచే గిరులు నశించినభంగి" శరీరమంతయు వ్యాపించిన తామరంతయు ఒక్కసారి వుపయోగించగానే మాయమైపోయినది. ఆహా! ఈ మీహాస్పిటాల్ యొక్క తామరమందుకుగల శక్తిని లెక్కించుటకు మిక్కిలి ముక్కుపమీరిన చక్కని ముక్కంటీ కునకైనను శక్యమాయని, మాకు, మాస్నేహితులకు దోచినది. 18-7-09, నందిభట్ల రామశేషయ్యగారు, సోలిపేట, నకరికల్ పోస్టు, దక్కన్

(177) మీరు పంపించిన అయస్కాంతభస్మము, ఖడ్గలోహభస్మము, గిట్టభస్మము, చాలా గుణములు కనిపించినవి. చాలా సంతోషముతో తెలుపడమైనది. 13-8-1908, పుల్లేకుర్తి సూరయ్యగారు, గొల్లపల్లి, కృష్ణా డి॥

(178) తమపేర ఇదివరలో వ్రాసితెప్పించిన అవుషధములు చాలా పనిచేసినందున మేము సంతోషపూర్వకముగా తిరిగి యీఆర్డరు ఇవ్వవమైనది. 2-9-1908, వేదుల కిష్ణయ్య అండ్ సన్సు, ల్యాండుహోల్డర్సు అండు

నేటివ్ డాక్టర్సు, గవిరిదేవిపేట, భద్రాచలంతాలూకా, గోదావరి డి॥

(179) మీ ఆఫీసునుంచి ఇదివరలో నేను తెప్పించిన "వసంతకుసుమాకరము" చాలాపనిచేసినది. మీరు కష్టపడి తయారు చేసినందుకు దేవుడు మీకు మేలుచేయును, మీఅవుషధములపై నమ్మకకలిగి తిరిగి యీఆర్డరు ఇవ్వడమైనది. 20-9-1908, అరవ నారాయణస్వామినాయుడుగారు, కవలి, నగరంతాలూకా, గోదావరి డి॥

(180) మీతావునుండి తెప్పించిన "తామరమందు" మీరుచెప్పినప్రకారం చాలాపనిచేసినది. మరిన్ని అర్కాదితైలము కీళ్ళనొప్పులకు అతి సులభముగా రెండురోజులలో గుణమిచ్చినది. దానినిబట్టి మేము అంతా చాలా సంతోషించి సదరు తైలమును వుపయోగించినవారు మీకు చాలచాల వందనములు సమర్పించుచున్నారు. ఇందునుగురించి నాకున్న కీర్తిప్రతిష్టలుగలిగినవి. అందుకు నేనును మీమందునుగురించి చాలాచాలా కొనియాడుచున్నాను. 26-9-08, జి. బాలశౌరిరెడ్డిగారు, యేలిమెంటరీ స్కూలుమాస్టరు, రెంటచింతల, పలనాడుతాలూకా, గుంటూరు డి॥

(181) మీఆఫీసులో రు 1-12-0 లు యెత్తుగల వసంతకుసుమాకరము తెప్పించుకొని మీరు పంపించిన అనుపానమంజరిలో 25 నెంబరు అనుపానం ప్రకారం పుచ్చుకొంటున్నాను. బహునాళ్ళనుంచి నన్ను ఆశ్రయించియున్న అతిమూత్రవ్యాధి నెలరోజులనుంచి అతిమూత్రబాధలేక నిమ్మళంగా వున్నది. ఇంకా సదరు అవుషధము పుచ్చుకోవలసియున్నయెడల వెంటనే పంపగలరు. 5-9-1908, గొడవర్తి రామానుజాచార్యులుగారు, మెళ్ళూరు, రామచంద్రపురం తాలూకా, గోదావరి డి॥

(182) తమవద్దనుంచి 2 డబ్బీలు చిడుముమందు తెప్పించి వుపయోగపరచగా, మిక్కిలి మంచిపనిచేసినందున, మీకు తెలియజేయుటకు మిక్కిలి సంతోషముతో తిరిగి యీఆర్డరు ఇవ్వబడ్డది. 5-10-1908, యమ్. ఎ. రామచంద్రరావుగారు, హెడ్ క్లర్కు, ఇరిగేషనుడిపార్టుమెంటు అనోలాచాండా డి.

(183) ఒక ఆడపిల్ల విషయమై తమరు పంపించిన మహావాతరాక్షసమువల్ల యెడమపార్శ్వము మంటయున్ను, యెడమహస్తము వెనుకపలాగడమున్ను, ఒణుకుయున్ను, నివారణయైనది. స్మృతితప్పి పడిపోవడములేదు. ఇంకా కొన్నాళ్ళు అవుషధము ఇవ్వడపు తలంపుయున్నది. గనుకతిరిగి కొంతఅవుషధం పంపవలెను. 20-10-1908, గుడిపూడి పూర్ణయ్యగారు, నేటీవ్ డాక్టరు, యీమని, గుంటూరు డి॥

(184) మీరు 493 నెంబరు పార్సలుద్వారాపంపించిన అమృతామలకతైలము ఉపయోగపరచినాము. అందువల్ల చాలాగుణముకలిగినది. 12-7-09 గంథం పున్నయ్యగారు, పుసులూరు, బాపట్లపోస్టు, గుంటూరు డి॥

(185) ఇదివరలో మీరుపంపిన అభ్రకసిందూరము, మాండుభస్మము, ఖడ్గలోహభస్మము, ఇవి చక్కగా పనిచేసినవి. చాలా సంతోషించినాను. మీఅవుషధములు శ్రేష్టములుఅని నమ్మినాను. 9-8-1908, బొగ్గవరపుసుబ్బయ్యగారు, పామూరు, కనిగిరితాలూకా, నెల్లూరు డి॥

(186) తమ మందులు యదార్థమైన గుణముచేయుచున్నవి. తమరు దయచేసి వేగముగా నేను కోరినమందులు వి. పి. గా పంపవలెను. 3-8-08, తెలికిచర్ల సూర్యప్రకాశశాస్త్రిగారు, దారాకోట, గంజాం డి॥

(187) తాము పంపించిన భృంగరాజతైలమువల్ల నిండా గుణముగా యున్నది. సంతోషముతో తెలిపినాను. 6-8-1908, వెంకటస్వామిగారు, సారాయి అంగడి, గట్టురేగడపల్లి, కోరమండల్ పోస్టు, బౌరింగపేట తాలూకా, కోలారు డి॥

(188) గోదావరిమండలంబున కోరంగి అనుగ్రామంలో పొన్నమండలక్ష్మణస్వామిగారివలన శాస్త్రోక్తముగా తయారుచేయబడిన ఔషధములు నేనురెండుసంవత్సరములనుంచి అనేక మందికి వాడుచూవుంటిని. తాంబూల మాత్రలు కొన్ని లక్ష్మణస్వామిగారి వలన తూకుపంపబడిఆగదణాపూర్వకముగా అందుకొని కొంతకాలము వుపయోగించి చూచినారము. తా

బాలానంతరమున నోరు పరిమళించగాను, దంపతుల కత్యానందము గలుగ జేయుచున్నను, ఉండుటయేగాక చక్కని జీర్ణశక్తిగలిగించి, దేహములకు బలపరచి మంచి వీర్యవృద్ధికి కారణముగా, కనిపించుచున్నవి. గనుక యిల్లు వారు సదాయేపథ్యమున్ను లేక ఉపయోగించదగినవిగా వున్నవి. వీరివలన తయారుచేయబడిన కృష్ణాభ్రకభస్మము ఒకనికి వుపయోగించగా, నిక్కాక, కడుపులోమంట, కాళ్ళులాగుట, పొడిదగ్గు, శరీరవేడి ఆశ్చర్యముగా నివర్తించినది. లోహాభ్రకసింధూరము వాడివుంటిని. అందువల్ల 6 మాసములనుంచి బాధపడు ఉబ్బసము, గుండెదడ, నివర్తించినది. నాగసింధూరము నలభైరోజులు వాడగా,నిక్కాకతగ్గి,ఇంద్రియబలము, శరీరబలము ఇచ్చినది. వంగభస్మము నలుబదిరోజులు వాడగా ప్రమేహమునుపోగడచి, శరీరపుష్టిగలిగించినది. వైకాంతభస్మము సంవత్సరమునుంచిగల రక్తపైత్యమును హరిన్చినది. పగడభస్మము పొడిదగ్గును నిస్సందేహముగా పోగొట్టినది. పూర్ణచంద్రోదయమువల్ల ఇంద్రియనష్టమును పోకడచి, రక్తపుష్టి, శరీరకాంతి ఇచ్చినది. తమ లోహరసాయనము శ్లేష్మదగ్గుకు యిరువైరోజులు వాడగా ఆశ్చర్యముగా కుదిరినది. తమ రసరాట్టు అనే ఔషధమును ఒకరోగికి శ్లేష్మము యెదురుకొని వూపిరిఆడని సమయములో మూడు మోతాదులు యిచ్చేవరకు, శ్లేష్మము దింపి, స్వస్థతకలుగజేసినది. శూలగజకేశరీరసమువల్ల,మిక్కిలి వేదనతో కూడిన కఠినశూలలను వెంటనేఆశ్చర్యముగా కట్టించినది. లక్ష్మీవిలాసరసము పిల్లలకు వాంతులు, జ్వరములు, దగ్గులు, విరోచనములు విషయములో, సంజీవినియనదగును. తమవల్ల తయారుకాబడిన లేహ్యములు ఇంకా చిల్లర ఔషధములు వాడితిని, బాగా పనిచేసినవి. తమయొక్క ఆయుర్వేదవుషధములయొక్క ఘనతను, బంగారుపతకముల బహుమానమొందుట ఆశ్చర్యములోనిదికాదు. ఇంకా అనేక పతకములు మీకు దొరుకగలవని నేను దృఢముగా చెప్పగలను. మీరు వైద్యమునందు ఎక్కువగా వృద్ధికిరాగలరని తలచుచున్నాను. గ్రామాంగములలో తమఅవుషధములు వాడుక చేయుటకు నమ్మికతో వ్రాయు

త్రించుచున్నాను. 30-10-1908, వి. వెంకటాద్రియయ్యగారు, సదానంద సుఖప్రదాయినీ వైద్యశాల, నేటీవ్ డాక్టరు, లక్కవరం యర్నగూడెం తాలూకా కృష్ణా డిస్ట్రిక్టు.

(189) మీ కంపెనీనుంచి మేము తెప్పించిన కలరామాత్రలు ఇక్కడ అనేకమందికి ఇచ్చినాము, వీటివల్ల నీళ్ళవిరేచనములు, కలరావిరేచనములు తప్పక కట్టినందున ఇచ్చట జనులున్ను, మేమున్ను చాలాసంతోషించుచున్నాము. ఈ శీఘ్రాస్త్రరుగా సదరు విరేచనములకు పనిచేయుమాత్రలు మేము ఇదివరకు చూడలేదు. గాన విశదపర్చినాము. 12-11-1908, అత్యం సుబ్బయ్యగారు, మెటల్ మర్చంటు, పాలకొల్లు, కృష్ణ డి॥

(190) తమవద్దనుంచి కొన్ని అవుషధములు తెప్పించితిని. అవి చాలాపనిచేసినవి. వాటితోపాటు కండ్లకలకమందు రెండుసీసాలు తెప్పించితిని దాని వుపయోగము ఇంతయని చెప్పనేలుకాదు. మీ అనుపానమంజరిలో చెప్పినప్రకారము గుణము ఇచ్చినవి. 15-11-1908, కొత్తపల్లి వెంకటసుబ్బయ్యగారు, అనంతవరము, గుంటూరు డి॥

(191 తమరుపంపించిన త్రిపాదచంద్రోదయము, మా అమ్మాయికి మంచిగుణమిచ్చినది. దగ్గు నిశ్శేషముగా పోయినది. మరిన్ని యీఅవుషధము 1-2 సార్లు స్నేహితులకు కూడా ఇచ్చినాను. వారికిగూడా దగ్గు నివారించినది. తమకు నాయందుగల దయకు వేనోళ్ళ శ్లాఘించినను తృప్తిపుండదు. 19-11-1908, కప్పగంతు రామయ్యగారు, స్కూలుమాస్టరు, లింగముపర్తి, గోదావరి డిస్ట్రిక్టు

(192) మీ కంపెనీలో ఇదివరకు నేను 6 కేశవర్ధనితైలం సీసాలు తెప్పించుకొని నేను, నాస్నేహితులు, వాడుక చేసియున్నాము. అందువల్ల సరియైన లాభము పొందియున్నాము. మాస్నేహితులు మీకంపెనీలో మందులనే కోరియున్నారు. 24-11-1908, పెనమకూరు, వుయ్యూరుపోస్టు, బెజవాడ తాలూకా, కృష్ణా డి॥

(193) తమ ఆయుర్వేదవైద్యశాలనుంచి రజితలోహరసాయనము, కాంతవల్లభరసము, లోహాభ్రకసిందూరము, వసంతకుసుమాకరము, మేహాంతకరసము, నారసింహలేహ్యము, అర్కాదితైలము, వాతరాక్షసము, సిందూరభూషణము, బాలచంద్రోదయము మొదలగు ఇంకా కొన్ని ఔషధములు వి. పి. గా తెప్పించి వ్యాధిగ్రస్తులకు ఇప్పించినాను. మీ అనుపానమంజరిలో ఉదహరించిన ప్రకారం వ్యాధులన్నియు నివర్తించినందుకు చాలాసంతోషించుచు, మీవద్దయుండు అన్ని ఔషధములు ఈతీరుననే గుణమిచ్చుననిన్నీ మీవలె లోకోపకారార్థముగా శ్రద్ధవహించి పరిశ్రమలకోర్చువారు మరియొకరు కానరారనిన్నీ, ప్రతివారు మీఔషధములనే తెప్పించి సుఖించుటకు ప్రోత్సాహపరుచుచూ ముఖ్యముగా నమ్మినవాడను. 31,12-1908, పుదుచ్చేరి పిచ్చయ్యనాయుడుగారు, నేటివ్ డాక్టరు, వినుకొండ, గుంటూరు డి॥

(194) నాకు ఇరువై సంవత్సరములనుంచి వైద్యమందు పరిచయము కలదు. అనేకవందల వైద్యశాలలయొక్క మందుల వాడితిని, గాని అన్నింటికంటె మీమందులు అర్జంటుగా మీరు వ్రాసినమాదిరిగా గుణమిచ్చుటంజేసి ఆయుర్వేదమును సార్థకము చేయుచున్నవి. బ్రతకదని నిరాశచేసుకొన్నమా తల్లిగారి మేహవాతసజ్జు, మూడురోజులలో నివారణచేసిన సిద్ధౌషధము మీ "కాంతవల్లభరస" మే. గతసంవత్సరములో మీపూర్ణచంద్రోదయము స్వయముగా. సేవించినంతలో నాశరీరముకు కలిగిన ఆరోగ్యమును యెల్లరును యెరుగుదురు. ఒక్కొక్కమందుగూర్చి ఇట్లు వ్రాయదొడగిన గ్రంథవిస్తరభీతి యగునని విరమించితిని. మరియు ఇతరవైద్యశాలలనుండి మందులు తెప్పించుకొనుచుండిన నామిత్రులందరకును, మీవైద్యశాలకు వ్రాసుకొని సుఖమును బొందవలయునని సలహాలనిచ్చుచున్నాను. ఒక్కొక్క గ్రామమందు చిత్రవిచిత్రములగు పేర్లతో బయలుదేరెడి నూతనవైద్యశాలలవలన, యేది మంచిదో యేదిచెడ్డదో తెలిసికొనుట సామాన్యులకు గోచరముగనున్నది.

26-1-1908, కొత్తపల్లి నరసింహముగారు, ఆయుర్వేదవైద్యగ్రంథడిపో, పాలమూరు, కృష్ణా డిస్ట్రిక్టు.

(195) మీ ఔషధశాస్త్రమునకు యీక్రింద యోగ్యతాపత్రిక వ్రాసితిని

ఉ॥ మన్న న మీవసంతకుసుమాకరమాత్రలుసేవజేసి నా
పన్న యజీర్ణముష్ణమును కుచ్చితధీతి తొలంగగర్గ సం
పన్నతకాంతి ధైర్యగుణబాహుబలంబును వీర్యవృద్ధియుఁ
చెన్న లరంగ జీవజుని చిత్తము బుద్ధియు సద్వికాసముఁ॥

27-1-1909, తు. రాంసింగుగారు, తిరుమలతిరుపతి, నార్తార్కాడు డి॥

(196) నాకు మీరు పంపిన వసంతకుసుమాకరము చేసిన మేలు చూచి ఇది కోరదమైనది. 29-1-1909, జి. లక్ష్మీనారాయణగారు, బ్రహ్మేంద్ర మఠం, హనుమాన్ ఘట్టం, బెనారసు సిటీ, (కాశీ).

(197) మీరు315నెంబరు 29-1-1909 వుత్తరంతో పంపించిన ఔషధములుచేరినవి. ఇచటి సంస్కృతపాఠశాలలలో వేదంచదువుచున్న ఒకబ్రాహ్మణచిన్నవానికి శ్లో॥ జింహాంగబంధ శోషోపిజ్వర తృష్ణాపరిభ్రమమ్, మూకబాధిర్యతాపంచ జింహాంగ వాతలక్షణమ్॥ అను లక్షణములతో జింహాంగవాతము కనుపించగా, మీరు పంపించిన మహావాతవిధ్వంసి, మహావాతరాక్షసము, సూతికాభరణమున్ను,చిత్రమూలరసముతో అరుగదీసి Hypodemmic Syringe తో రక్తనాళములద్వారా ఎక్కించగా ఒకఅరగంటకు శరీరము వేడియెక్కి మరియొక అరగంటకు దవడలువిడినవి. అప్పుడు మరియొక మోతాదు నోటిద్వారా ఇచ్చిన అరగంటకు, బధిరత్వము (చెవులు వినపడక పోవుట) వదలినది, పిమ్మట 4 గంటలకు నొకమోతాదు నిర్ణయించి మూడుమోతాదులిచ్చుసరికి, బాగుగ తెలివిగలిగి మాట్లాడినాడు. చూచినవారందరు ఆశ్చర్యమునుపొందగా, నేను ఈయౌషధములు మీవనిన్ని, ఇదంతా మీఔషధప్రభావమనిన్ని, యచటునున్న చిన్న పెద్దలతో మనవిచేసినాను.

ఈసంగతి చాలా సంతోషముతో మీకు రిపోర్టుచేయుచున్నాను. కావున మీ అనుపానమంజరిలో దీనిని ముద్రింపజేయుడు. 15-2-1909, దాశరాజు వరహానరసింగరావుగారు, ఆయుర్వేదడాక్టరు, విజయనగరము సిటీ, విశాఖపట్నం డిస్ట్రిక్టు.

(198) మీరు పంపించిన "చిడుముమందు" నాకు చాలాగుణమునిచ్చినది. నిండా సౌఖ్యముగనున్నది. 21-1-1909, ముని, వెంకటపిళ్ళెగారు, కరేదార్, గణుజూరు, హూసూరుతాలూకా, సేలం డి॥

(199) మీరు పంపించిన రజితభస్మము, వంగభస్మము, శతపుతకృష్ణాభ్రకభస్మము, శిలాజిత్తుభస్మము, నాగభస్మము, ఇవి సేవించుటవలన, చాలాకాలమునుండియున్న అజీర్ణము, కొంతమట్టుకు బాగైనది గనుక తిరుగ దిగువవ్రాసినవి పంపించవలెను. 2-7-1909, శ్రీరాజా త్యాడపూసపాటి పాచిపెంట జమీందారుగారు, బత్తుల వరహాలుగారి మేడలో, విశాఖపట్నం.

(200) ఇదివరకు మీ వైద్యశాలనుండి తెప్పించిన ఔషధములు మిక్కిలి ఉపయోగకరములుగా చూపట్టినవి. అనేకులు వారిజబ్బులు నివారణకావడము రీత్యా తమను వేయినోళ్ళ పొగడుచున్నారు. ఈసంగతి మిమ్మును స్తుతించుటకు వ్రాయబడినదికాదు. అనుభవముమీద వ్రాయబడినదైయున్నది 16-7-1909, కందుకూరు సుబ్బయ్యశెట్టిగారు, యాళ్ళూరుపోస్టు, యెర్రగుంట్ల, శిరువెళ్ళతాలూకా, కర్నూలు డి॥

(201) మీరు పంపించిన "చిడుముమందు" గుణము కనుపరచినది. 5-7-1909, కనిమెళ్ళ రామమూర్తిగారు, మార్కొండపాడు పోస్టు, నిడదవోలు, కృష్ణా డి॥

(204) మీరు ఇదివరకు రెండుసంవత్సరములనుండి పంపుచున్న నారసింహలేహ్యము, లోహాభ్రకసిందూరము, మహావాతవిధ్వంసి, మహాజ్వరాంకుశము, నారాయణ రసాయనము, రజతలోహరసాయనము, ఆయారోగముల యందు ఉపయోగించగా చాలాగుణము కనబడినది. మీ ఔషధములన్ని

నేటివు అవుషధములకంటె శ్రేష్టతరములని నొక్కి చెప్పగలను. 22-12-1906, గరిమెళ్ళ నరసింగంసూరిగారు, షాహుకార్, వరంగల్, నైజాంరాజ్యము,

ఆ 1910_11_12_13_14 సం॥ వచ్చిన, యోగ్యతాపత్రికలు.

(203) నేను సుమారు 4 మాసములకిందట మీవద్దనుండి తెప్పించిన నారాయణకవచము వగయిరా ఔషధములు చాలా మంచిగుణములిచ్చినవని వ్రాయుట కెంతయు సంతసించుచున్నాడను. నేను నాస్నేహితులకందరికి మీఅవుషధములను వెల్లడిచేయుచున్నాను. మీఅవుషధములు ఇంకా వృద్ధిలోకిరావలెనని సదా భగవంతుని ప్రార్థించుచున్నాడను. 6-12-1910, బంధకవి సూర్యనారాయణరావుగారు, పవరుపేట, యేలూరు,కృష్ణ డి॥

(204) కస్తూరిమాత్రిలు, హెడేక్ బాం, విరోచనమాత్రిలు, మొదలగు అవుషధములయొక్క గుణములు,నేను వర్ణించుటకు తరముకాదు. మీ కేట్లాగులో వ్రాసియున్నప్రకారంగా తప్పకుండా వాటిగుణములు కనుపించుచున్నవి. కనుక, ఇందుమూలముగా తమకు తెలియపరుచుకొన్నాను. చంటిబిడ్డలకు కస్తూరిమాత్రిలవలె పనిచేసే వేరేమాత్రిలు ఇకలేవని నేను తలుస్తాను తమకుమాపిల్లలపాలిట సంజీవియైయున్నట్టు నేనుతలచుచున్నాను.10-1-11. డి. మాధవరావుగారు, నేటివ్ డాక్టరు, 73 నెంబరు, పోస్టాఫీసురోడ్డు, డలై, రంగూన్, బర్మారాజ్యము.

(205) లోగడ మీఆఫీసునుండి తెప్పించుకొన్న యీవత్తుఔసధములు చాలాకీర్తి తెచ్చినవని మీకుఅనేకవందనములతో విన్నవించుచున్నాను. 25-2-1911, యన్. లక్ష్మీనారాయణగారు, హెడ్ మాస్టరు, బోర్డుప్రయిమరీస్కూలు, మడకశిర, అనంతపురం డి॥

(206) మీఅవుషధములు చాలాశ్రమపడి తయారుచేసినవి. మంచి గుణములిచ్చినవి. చాలా ప్రశస్తమైనవి. సువర్ణసూర్యావర్తి, మేహదారిణాములకు సంజీవినివంటిది. నాభార్యకున్నూ, నామామగారు శ్రీ॥కా॥ వెంకటా

ద్రిగారికిన్ని చాలా పనిచేసినది. 25-2-11, బుర్రా పున్నయ్యగారు, విలే జిమునసబు, పుట్లచెరువు, గుడివాడపోస్టు, కృష్ణా డి॥

(207) మీరుపంపిన "కాంతవల్లభరసం" వగైరా ఔషధములున్నూ అనుపానమంజరిన్ని అందినవి. దానిప్రకారం మందులు ఉపయోగించినాను. చాలా గుణమిచ్చినవి.నింపాదిగానున్నది. మీఔషధములవిషయమై విన్నసంగతులు నేటికి నిజమని నాకుపూర్తిగా తెలిసినది. చాలా సంతోషించినాను. మీఅవుషధములవిషయమై బాగా పనిచేయుచున్నవని నాస్నేహితులందరినుకూడా మిక్కిలి నమ్మకముతో నున్నారు. 1-6-11, ఇవటూరి అయ్యన్నగారు, డిస్ట్రిక్టు మునసబుకోర్టు ప్లీడరు, అమలాపురం, గోదావరి డి॥

(208) నాయొక్క 26-12-1909 గల లెటరుప్రకారం 31-12-09 తేది, తమఆఫీసులెటరు 3336 నెంబరు, బంగీ 1208 నెంబరుద్వారా తాము పంపిన 88, 44, 116 నెంబర్లుగల తమఔషధములవల్ల, నాస్నేహితునికి కలిగిన అద్భుతమయిన మేలునుగూర్చి చాలా సంతసించుచున్నాడను. తమయొక్క ఔషధాలయము చాలా అభివృద్ధిచెందవలయునని కృపాసముద్రుడైన భగవంతునిగూర్చి ప్రార్థించుచున్నాడను. ఇట్టి అవుషధములవల్ల జనోపకారము చేయుతమకు అనేక వందనములు చేయుచున్నాను. 27-6-1911, క. సూర్యనారాయణరావుగారు, ల్యాండులార్డు, కాటిపేరి, పుంగనూరు, చిత్తూరు డి॥

(209) తమవద్దనుంచి సుమారు రెండువందలరూపాయలకు తక్కువగాకుండా ఔషధములు తెప్పించుకొని ఇక్కడ వాడుకొంటూవున్నాను. 25 నెంబరు త్రిపాదచంద్రోదయము నాకూతురు కామిలకు, అనుపానప్రకారము ఇచ్చినాను. నిండా శీఘ్రంగా గుణముచేసినందుకు చాలా సంతోషించెదను. 96 నెంబరు కస్తూరిమాత్రిలు నిండా శ్లాఘ్యతరంగావున్నవి. 98 నెంబరు జ్వరహరిమాత్రిలు ఖరీదు స్వల్పముగానున్నను, దానియొక్కగుణం చెప్పతరముగాకనున్నది. 168 నెంబరు కంఠ్లకలకఔషధమున్ను చాలా పనిచేస్తున్నది.

114, 115 నెంబర్లు ఔషధములయొక్క గుణములు చెప్పతగముకాదు. మిమ్ము ను రెండవ ధన్వంతరి అని తలుస్తాను. తాము నిండా దీర్ఘాయుస్సుగావుండి మాబోటివాండ్లకు సహాయంచేస్తూవుండగలందులకు శ్రీపార్థసారధిస్వామిని సదా ప్రార్థించుచున్నాను. 5-8-1911, కోమండూరు, యాళమపల్లి వడ్డిస్వామి రామానుజాచార్యులుగారు, బట్టలవర్తకులు, 43 శింగరావారివీధి, తిరువల్లిక్కేణి, చెన్నపట్నము.

(210) మీరుపంపించిన వాతరాక్షసము, సూతికాభరణము, నవగ్రాహి, పూర్ణచంద్రోదయము, వసంతకుసుమాకరము, సువర్ణసూర్యావర్తి, నారసింహలేహ్యము, లోహభస్మకసిందూరము, లక్ష్మీవిలాసరసము, షడ్గుణము, అభ్రకము, కాంతవల్లభరసము, మృతసంజీవనీరసము, ఈఔషధములన్నియు మీ అనుపానమంజరిప్రకారం నడిపించుచున్నాను. చాలా మంచిగుణములు చేస్తూయున్నవి. 7-8-1911, తమిరి గంగయ్యగారు, గూటాల, గోదావరి డి॥

(211) మీకంపెనీ ఔషధములు అనేకరకములు ఇదివరకు తెప్పించినాము. అనుపానమంజరిలో చెప్పినప్రకారము వాడినాము. గుణము చాలా కనుపించినవి. 18-8-1911, పిండి రామయ్యగారు, పొన్నమండ, రాజోలు తాలూకా, గోదావరి డి॥

(212) మాబంధువులలో నొకరికి సుఖసంబంధమగు నొప్పులకు మీ హీడేక్ భాం ఉపయోగించగా అద్భుతమయిన పనిచేసినది. 14-9-1913, యస్. వెంకట్రాజుగారు, ఓవరుశీర్, డి. పి. డబ్లియు. కంకిపాడు, కృష్ణా డి॥

(213) ఇదివరలో మీవద్దనుండి తెప్పించిన వసంతకుసుమాకరము, లోహభస్మకసిందూరము, ప్రమేహసంహారకచూర్ణము. కొంతమందికి వుపయోగించగా చాలా గుణమునిచ్చినది. 16-11-1911, చి. బయ్యారెడ్డిగారు, రౌతలమండ, చిత్తూరు డి॥

(214) నేము 10-12 సంవత్సరములనుండి మీ వైద్యశాలనుంచి మీ కేటలాగులో చెప్పబడే అనేకమయిన మాత్రిలు, భస్మములు, సిందూరములు,

మేము తెప్పించేదికాకుండా ఇతరులచే ఆర్డర్లు ఇప్పించుచున్నాము- మేము తెప్పించినమందులు యావత్తున్నూ వాడుచున్నాము. అనేకరోగులకు బాగు అయినది. 11-11-1911, మసూది, పెదతిమ్మయ్యగారు, నేటీవ్ డాక్టరు, అదోని, బళ్ళారి డి॥

(215) ఇదివరలో మీరుపంపించిన అవుషధములుచాలాగుణముఇచ్చి శరీరము స్వస్థతయినది. ఇక్కడ చాలాజనులు అవుషధములు కావలెననికోరు చున్నారు. ఈదేశంలో తమపేరు చాలాపప్రికాశించివున్నది. 6-12-1911, శేమరుగొమ్ముల వెంకటనరసయ్యగారు, తిరుమలగిరి, నల్గొండజిల్లా, హైదరాబాదు, (దక్కన్)

(216) మీవల్ల యదాశాస్త్రీయముగా తయారుచేయబడిన సువర్ణసూర్యావర్తి, సన్నిపాతభైరవి, లక్ష్మీవిలాసరసము, సూతికాభరణము, శీతాంశు రసము, షడ్గుణము, అను నీఅవుషధములు ఆయాబాధ్యములకు మీ అనుపాన మంజరిలో చెప్పిన అనుపానములప్రికారము వాడగా అనేకవిధములగురోగ ములు శ్రీఆంజనేయస్వామివారు శ్రీరాములవారికి ఇవ్వవలసిన సంజీవిమాస్తరుగా అద్భుతములైన గుణములిచ్చినవి. ఇంతఅద్భుతముగా గుణములిచ్చి నవని వ్రాయుటకు గంథవిస్తరభీతిచే వ్రాయలేదు. మీవైద్యశాలను నేను పది సంవత్సరములనుంచి ఎరుగుదును. మీవైద్యశాల దినదినాభివృద్ధినొందు టకు భగవంతునిప్రార్థించుచున్నవాడను. మిమ్ములను, మీవైద్యశాలను సర్వేశ్వరుడురక్షించుగాక! 12-12-1911, బురాపున్నయ్యగారు, విలేజిమునసబు, పుట్లచెరువు, గుడివాడతాలూకా, కృష్ణా డి॥

(217) మీచే తయారుచేయబడిన అమృతామలకతైలము 1 బుడ్డి ఉపయోగించితిని. చాలా మంచిగుణమిచ్చినది. అందువిషయమై వందనములు చేయుచున్నాను. 6-1-1912, కె. యె. వెంకటరెడ్డిగారు, 9 నెంబరు, బొగ్గులబజారు, బెంగుళూర్ (బరాకు)

(218) నాకంఠజబ్బువిషయమై ఇక్కడను, కలకత్తాలోను చాలా

ఔషధములనూ కాటుకలను, ఉపయోగించితిని. కాని, గుణముకనబడలేదు. మీ అమృతామలకతయిలము 1బుడ్డి ఉపయోగించితిని, మంచి గుణమిచ్చెను. 27-1-1912, రామరత్న చౌదరి, 43 నెంబరు, భోగ్గులబజారు, రంగూన్.

(219) మీరు పంపించిన మహావాతవిధ్వంసి మీరుచెప్పినగుణముల న్నియు నిచ్చినది. మీ ఆయుర్వేద వైద్యశాల ఇంకా వృద్ధికాగలందులకు ప్రార్థించుచున్నాము. జ్వరహరిమాత్రలు పనిచేసినవి. 10-3-1912, ముద్దన వీరాస్వామిగారు, కుతుకులూరు, గోదావరి డి॥

(220) మావంశపరపరా వైద్యముచేయుట మాపుట్టినిల్లయియున్నది. మాపూర్వీకులందరు రాజవైద్యులు, అట్టివైద్యవంశములలోనివాడను, రమారమి 16 సంవత్సరములు వైద్యమునందు అనుభవముగలవాడనైన నేను, నాప్రియ మిత్రబృందమునకు తెలియజేయు నమ్మకమగు ముఖ్యమైనవి, యేమనగా! అనేక వైద్యశాలల ఔషధములు అవసరమైనప్పుడు వాడుకచేసితిని. గానితమ కంపెనీ ఔషధములను తెప్పించివాడుక చేయుటలో ప్రతిఔషధమును మీఅనుపానమంజరి ప్రకారము అనుపానములతో వాడునపుడు ఇక కుదరదను అసాధ్యవ్యాధులు కుదిరి, నాటిద్వారా మంచిపేరు వడసితిని. గావున, ప్రతి ఇంట, నామిత్రులందరును మీకంపెనీ ఔషధములనే తెప్పించి, వాడుదురని నాపూర్ణనమ్మకముతో సలహానిచ్చియున్నాను. అందుకు దృష్టాంతముగా మీకు మేముపంపు ఆర్డరులే రుజువైయున్నవి. వసంతకుసుమాకరము, వంట బాలసూర్యోదయము, మహాజ్వరాంకుశము, లోహభస్మకసిందూరము, ప్రమేహసంహారకచూర్ణము మొదలగు ఔషధములు రోగులయెడల చేసినపనులకు గాను ఎదుటివారచ్చెరువొందిరి గనుక, ఇట్టివైద్యశాలకు మా మిత్రులెల్లరు తోడ్పడి ఆయుర్వేదౌషధముల మహనీయత ఎంతగొప్పదియో, దానిలాభములు ఎల్లరకు గనపడునట్లు తమకేఆర్డర్లనంపుచూ ఇట్టినమ్మకముతో తయారుచేయుచున్న వైద్యశాలను వృద్ధిపరుప వేడుచున్నాను. 12-3-1912 ఏరన్, ఆర్థర్ గారు, బి. ఏ., నేటివ్ డాక్టరు, గుత్తి, అనంతపురం డి॥

(221) తమరు 3161 నెంబరు లెటరుతో పంపించిన సువర్ణసూర్యావర్తి, తమ అనుపానమంజరి ప్రకారము నాభార్యకు ఉపయోగపరచగా తమ ఔషధములకు దైవబలముకూడ తోడ్పడి 6 సంవత్సరములనుంచి గర్భకోశమును ఆశ్రయించి, పుచ్చుకొన్న ఆహారమాత్రమునువమనముచేస్తు,తుదకు ఏఔషధమును పనిచేయనివ్వక,రక్త మాంసములను క్షీణింపజేసి,క్రమముగ శ్వాస, తలపోటు, అన్నద్వేషము, మలబద్ధము, ఈమొదలైన దుర్గుణములను కలుగజేసిన, మాధవనిదానమున చెప్పబడిన పైత్యమిశ్రమమైన ఉదావర్తమనే రోగమును,సూర్యుడు మంచును, తపస్సు పాపమును, రాములు రావణుని, ఇందుడు బురదను, ధనము దారిద్ర్యమును, జ్ఞానము సంసారమును, బోగొట్టునటుల ఆయౌషధము ఈరోగమును బోగొట్టెను. 15-3-1912, గొడా, శీతారామశాస్త్రిగారు. పళంత్రి, గంజాం డి॥

(222) నేను ఇదివరలో ఒకపర్యాయము మీవద్దనుండి సర్వవ్రణనివారణచూర్ణము తెప్పించినాను. దానివల్ల మాకు చాలాగుణము కనుపించినది. దానివంటిమందు పుండుమానుటకు వేరొకటిలేదని మాఅభిప్రాయము. 10-4-1912, చేబోలు గణపతిరావుగారు, పవరుపేట, యేలూరు, కృష్ణ డి॥

(223) ఇదివరలో మీవద్ద తెప్పించుకొన్న కస్తూరిమాత్రలు నా కుమారుని రుగ్మతకు చాలాపనిచేసినవి. 22-8-1912, మాదిరాజు రామకామేశ్వరావుగారు, వకీలు, పరిటేల, కంచకచెర్ల పోస్టు, కృష్ణ డి॥

(224) ఇదివరలో మీరుపంపిన అర్కాదితయిలము మానాయనగారికి చాలా ఉపయోగించినది. ఇప్పుడు కొంచెము నడుచుచున్నారు, ఇంకా అదే వుపయోగపరుస్తామని చాలా వుత్సాహంగావున్నది మీమందులు విషయమై నాస్నేహితులందరికి ఉత్సాహపరుచుచున్నాను. 2-10-1912, పి. పి. నరసింహరావుగారు, క్లర్కు, సబురజిస్ట్రారు ఆఫీసు, నందిగామ, కృష్ణ డి॥

(225) వీరివద్దనుండే రెండవవుత్తరం. 9-11-1912, మీవద్దనుండి తెప్పించుకొన్న అర్కాదితైలమువల్ల మానాయనగారికి చాలాపనిచేసినది. ఇది

నరలో తనంతట లేవలేనిస్థితిలో ఉండేవారు. ఈమందు తోముడం మొదలు పెట్టినతర్వాత వారంతటవారులేస్తు,కొంచెము తిరుగుతూవున్నారు.

(226) మీరుపంపించిన చిదుముమందు డబ్బీనివాడుకచేయగా మంచిగుణమిచ్చినది. ఈఅవుషధముయొక్క గుణమునుయెంతమాత్రము లెక్కింపనలవికాదు. 10-12-1912, ముక్క శివరామయోగిగారు, మురపాక, విశాఖపట్నం డిస్ట్రిక్టు.

(227) తాముపంపించిన నోటిపూతఅవుషధము ప్రవేశమైనది. సదరు అవుషధసాధనముచే నోటిపూత మాయమైది,వ్యమైన సంతోషమును, ఆరోగ్యమును ఇచ్చినందుకుగాను చాలాసంతోషించినాడను. 17-12-1912, మాగంటి అప్పలనరసయ్యనాయుడుగారు, రైసుమర్చంటు, భీమునిపట్నం, విశాఖపట్నం డిస్ట్రిక్టు.

(228) మీ వసంతకుసుమాకరము మాత్రలు దగ్గుకు చాలా మంచిపని చేసినవి. నాకు దగ్గుకుదిరినది. 21-11-1911, జడ్, శీతారామయ్యగారు, రిజస్ట్రారు, ఛత్రపురం, గంజాం డి॥

(229) మీయొక్క అవుషధములమహిమను పొగడుటకు నాకు సాధ్యముకాకున్నది. నాకిదివరకు రెండు సంవత్సరములక్రిందట గలిగిన నిస్సారం, నిస్సత్తువ, నరముల బలహీనత, గుండెలయందు దడ, పైత్యవాతము, ఆయాసము, మలబద్ధము, నిద్రాక, ప్రమేహ, శుక్లస్రావము, ఈమొదలుగాగల, జాడ్యముల కనేకమైన అవుషధంబుల సేవించితి. నాకొరకై కొట్టుకై ద్యుల నేకులు శ్రమపడిరి. ఇతరకంపెనీలనుంచి అనేక అవుషధంబుల దెప్పించి సేవించితిని. ధనవ్రయమయ్యెగాని జాడ్యములు కుదురుటకు బదులు హెచ్చసాగెను. దేహలంపట కుదరని జిజ్ఞాస వహించితి. నేనదృష్టవంతుడనగుటంజేసి తమ క్యాటలాగు కనుపడెను. అందు లిఖించియుండు వసంతకుసుమాకరము, హేమసుందరరసము, ప్రమేహసంహారకచూర్ణము, 116 నెంబరు అవుషధం తెప్పించుకొని సేవించితిని. మహాఘోరంబైన నావ్యాధులు తమ

యొక్క వజ్రాయుధంబనియెడి మందులవల్ల ఖండింపంబడియె. శరీరమందు మంచి రక్తవృద్ధిగలిగి, ఆకలిహెచ్చి, జీర్ణశక్తిగలిగి, చాలాఆరోగ్యముగానున్నది. నాకుండు ఉత్సాహము తమకువిన్నవింప సాధ్యముకాకున్నది. తనుకంపెనీనుండి తెప్పించి సేవించియున్న ఔషధరాజంబుల కొనియాడుటకు సహస్రముఖములు గల ఆదిశేషునకైనా సాధ్యముకాదని నాయొక్కమది స్పష్టీకరించుచున్నది. 19-11-1911, పెండ్యాల కనకయ్యశాస్త్రిగారు, పొన్నూరు, గుంటూరు డి॥

(230) ఇదివరలో నేను తమవద్ద అనేక ఔషధములు అనేక మారులు తెప్పించియున్నాను. అన్నియు బహు శ్లాఘనీయములే. 14-1-1913, నూరప్పగారు, సోమభట్లువారి చెరువువీధి, హోసూరు, సేలం డి॥

(231) మీవద్దనుండి ఇదివరకు 1 తులం శతపుటకృష్ణాభ్రకభస్మమును 1 తులం కాంతలోహభస్మమును తెప్పించి వాడియున్నాడను. మీఅనుపానమంజరిలోగల యనుపానములప్రకారము నడిపింపగా, ఇంచుకేని వ్యత్యస్తము లేకయే తదుక్త గుణముల నిచ్చినందున, కెంతో సంతసించి ఇట్లు వినుతించుచున్నాడను.

తే॥గీ॥ భువిభిషగ్వరు లెందరేబ్రబలినారు, యిద్విగంబునగంటి మెరయుచటనై
నపోన్నమండకులాంబుధి పూర్ణచంద్రు, డహహా లక్ష్మణస్వామికీర్తిసంబుధుని॥
గీ॥ నూరుపుటములనొప్పుమీయభ్రకంబు, ఘననిదాఘ దారుణరోగనష్టాభ్ర
కంబె, హరునకైన రమామనోహరునకైన నెన్నదరమె, తద్గుణములగన్నగాక॥

1-3-1913, శ్రీమద్భద్రాచలం తిరుమలకుమార వెంకటరామానుజకవిగారు, పిచ్చికలపాడు అగ్రహారం, చల్లపల్లిపోస్టు, కృష్ణా డి॥

(232) తాము ఇదివరకు పంపించిన వసంతకుసుమాకరమువల్లను చాలాగుణముకలిగినది. 26-3-13, కలకాండ, వెంకటసూరయ్యారావుగారు, రేపల్లె, కృష్ణా డిస్ట్రిక్టు.

(233) మీరు పంపిన ఔషధములు వాడుటవలన చాలా గుణముగా

నున్నది. మాస్నేహితులు ఇప్పుడు చాలాసుఖముగానున్నారు. మీరుఇతర జనాభివృద్ధికై యీఅవుషధశాల యేర్పరచినందువలన, వారలయభివృద్ధి యెటులగలుగుచున్నదో,అటులనే,యీవైద్యశాలాభివృద్ధియుజరుగుగాక! యని భగవంతుని కొనియాడుచున్నారము. 19-4-1913, శ్రీమదద్దంకి తిరుమల సముద్దండ, కోలాహల, లక్ష్మీనృసింహకుమార, తిరుమల తాతదేశికాచార్యు లయ్యవార్లంగారు, తక్కెళ్ళపాడు అగ్రహారం, అద్దంకిపోస్టు, కృష్ణా డి॥

(234) తాము 1-6-1913 తేదిని పంపిన లోహరసాయనము, ఆనంద భైరవి, శీతాంశురసము చేరినవి. అవుషధములు చేరిన రోజుమొదలు ఇంతవర కు వాడుచున్నాను. ఇదివరలో తమఅవుషధసేవకుముందు, ఇంగ్లీషు అవుష ధములు పెక్కులు వాడితినిగాని, యెంతమాత్రము గుణముకలుగలేదు. తమ అవుషధములు వాడినతరువాత శరీరము ఉబ్బుతగ్గి, శ్వాసబాగా విడుస్తూయు న్నది. స్వల్పకాలములో రోగికి,మాకు, మీఅవుషధము ఇంతమేలు నిచ్చినం దుకు నేను మిమ్ముకలను మిగుల అభినందించుచున్నాను. వెయ్యేల? పతనమై పోయిన మన ఆయుర్వేదమును మిగుల శ్రియప్రయాసలకోర్చి అవుషధములు చేసినందులకున్నూ, తదనుగుణ్యముగా వెంటవెంటనే అవుషధములు గుణము నిచ్చుచున్నందుకున్నూ, తమను పలుమారు స్తోత్రము చేయుచున్నాము. 18-6-13, డి. వి. శేషాచార్యులుగారు, పెదపాలెం,దుగ్గిరాలపోస్టు, గుం॥ డి॥

(235) తమరు లోగడ పంపించిన రజితరసాయనమున్ను, అర్ధ్రక మున్ను, మాపిల్లదగ్గుకు చాలా గుణమిచ్చినది. 24-7-1913, అమిరేపు రామరాజుగారు, మేడపాక, యెలమంచిలితాలూకా, విశాఖపట్నం డి॥

(236) మీ కస్తూరిమాత్రిలవలన నాకుమారులకున్నూ, నా ఒకరిద్దరు బంధువుల పిల్లలకును, మామూలుజబ్బులకు తాత్కాలికమును బహుప్రయోజన కారియైనవి. ఈకస్తూరిమాత్రిలకే బాలసంజీవియని నామమిడిన సమంజస మని తలంచెదను. ఇవియేకాదు, మీ అవుషధములన్నియు శాస్త్రీయములని

యు నమ్మదగినవనియు చెప్పుట అతిశయోక్తి కాదు. భరతఖండమునందు ఆయుర్వేదము నశింపలేదనియు అభివృద్ధిప్రయత్నములు జరుగుచున్నవను, భవిష్య దభివృద్ధిసూచనలు, మీబోట్ల ఆయుర్వేదనిలయములనియే చెప్పవలయును. 30-8-1913, మాదిరాజు రామకోటేశ్వరరావుగారు, వకీలు, హనుమకొండ, నైజామురాజ్యము.

(237) తాము ఇదివరలో పంపిన తులం కాంతవల్లభరసము, చాలా పనిచేసినది. 6-9-13, మైలవరపు నరసింహారావుగారు, పోలవరం, గోదావరి డి॥

(238) ఇదివరలో తమఆఫీసునుంచి పంపించిన కాంతలోహాదిభస్మములు విశేషగుణమిచ్చినవి. ఇప్పుడు దిగువవ్రాసినవి పంపించవలెను. 2-9-13, కాలనాథభట్ల జగన్నాథశాస్త్రిగారు, సరేంద్రపురం, రాజానగరం పోస్టు, గోదావరిడిస్ట్రిక్టు.

(239) ఇదివరలో మీరుపంపించిన కస్తూరిమాత్రలు ఇచ్ఛాభేదిమాత్రలు చాలాపనిచేసినవి. 11-9-13, గుబ్బల వెంకయ్య, డల్లా, రంగూను, బర్మా.

(240) లోగడ మీరు పంపించిన తామరమందు, జ్వరము మాత్రలు, యాంకోంలో నాస్నేహితులకు పంపించిన చిడుముమందు, తామరమందు ఉపయోగించగా చాలాగుణమిచ్చినవి. 13-9-1913, కర్రి, కిష్టమ్మగారు, జేడియా, బర్మా.

(241) నావుత్తరం ప్రకారము తమరు లోగడ కాళూరుజోగారావుగారిపేర పంపించిన "కాంతలోహభస్మము" చాలా గుణమునిచ్చినది. ఈ ఔషధముయొక్క సు గు ణ ము లు చాలా కొనియాడతగియున్నవి. 5-11-13 నెల్లూరు, వీరాచార్యులుగారు, అమ్మపాలెం; విస్సన్నపేటపోస్టు, కృష్ణా డి॥

(242) మీ వసంతకుసుమాకరము సేవించుటవలన నాశరీరమునకు రక్తవృద్ధికలిగి మునుపటికన్న సులువుగానున్నది. విరేచనబద్ధము పోయినది. మూత్రము తగ్గినది. దాహము తగ్గినది. జీర్ణశక్తి బాగుగనున్నది. 11-10-13

తాడేపల్లి కామశయ్యగారు, కొల్లూరు, కృష్ణ డి॥

(243) మీరు ఇదివరకు పంపిన "శూలగజకేసరి" చాలా పనిచేసినదని సర్టిఫైచేయుచున్నాను. 15-10-1913, పొలపర్తి పద్మనాభంగారు, వీరవల్లి మొఖాసా, వుయ్యూరుపోస్టు, కృష్ణ డి॥

(244) మీ 26-10-1913 తేది వుత్తరంప్రకారము ఆవుషధము నా భార్యకు ఇచ్చితిని. చాలా గుణమిచ్చినది. అనేకమంది వైద్యులు చూచిరిగాని జబ్బు కుదర్చలేకపోయిరి. 16-10-1913, సి.అప్పలస్వామిగారు, సముస్థానం ఓవర్‌శీయరు, అనకాపల్లి, విశాఖపట్నం డి॥

(245) ఇదివరలో తమ కంపెనీనుండి నేను తెప్పించిన 114 నెంబరు సర్వప్రాణినివారణచూర్ణము ఎటువంటి కురుపులమీదనైననూ చాలా యెక్కువగా పనిచేసినది. 18-11-1913, చేబోలు గణపతిరావుగారు, పనరుపేట, యేలూరు, కృష్ణ డి॥

(246) మీరు 30-10-1913తేదిని పంపించిన ప్రమేహసంహారకచూర్ణము నాలుగుతులములున్నూ నాస్నేహితులకు ఇద్దరకు ఇవ్వగా, ఎనిమిదిమాసములనుంచియున్న "శగ" ప్రమేహము నివారణయైనది. 2-12-1913, దావు కృష్ణయ్యగారు, పోలవరం, బందరుతాలూకా, కృష్ణ డి॥

(247) ఉమరు లోగడ మాతమ్మునిభార్యకు నగరపుతో కూడుకొన్న జబ్బుకు పంపిన మహావాతరాక్షసమున్నూ, నారాయణకవచమున్నూ గుణమిచ్చినవి. తమనద్దనుంచి యీమందేకాక యింకా యితరమందులుకూడా తెప్పించి వాడియుంటిని. అవికూడా యేయే గుణములకు వ్రాసియున్నారో ఆయాగుణముల నిచ్చినవి. తమ మందులు శాస్త్రోక్తముగా చేయబడినవని చెప్పుటకు ఏమి సందేహములేదు. 7-12-1913 దా. సూర్యనారాయణగారు, రామపురం, సెంట్రల్ ప్రావిన్సెస్.

(248) ఇదివరలో మీవద్దనుంచి మహావాతరాక్షసము మొదలైన కొన్ని అవుషధములు తెప్పించియున్నాము. బాగాగుణమిచ్చినవి. 13-12-1913

వేము, అమ్మన్నశాస్త్రిలుగారు, రెడ్డిపోలవరం, గోదావరి డి॥

(249) తమరు నాభార్యకు వసంతకుసుమాకరము, హేమసుందరరస ము, ప్రమేహసంహారకచూర్ణము ఇప్పించినారు. సదరు జబ్బు నెమ్మదిగా నున్నది. ఆమె యిప్పుడు 9 మాసము గర్భిణితో యున్నది. 17-12-1913, సి. అప్పలస్వామిగారు, సమస్థానం ఓవర్సీయరు, అనకాపల్లి, విశాఖ పట్నం డి॥

(250) తమవద్ద జ్వరహారిమాత్రలు జవాబు ప్రశస్తమైనవిగా జబ్బు కుర్చి నిమ్మళించినందున విస్తరించవలెను. 4-1-1914, పి. దాశరధ రావుగారు, జయంతిగ్రామం, నందిగామపోస్టు, కృష్ణ డి॥

(251) మీరు పంపించిన వృశ్చికబాధనివారణి అద్భుతముగా పనిచేసి నది. 6-1-1914, టి. అచ్యుతరామయ్యగారు, బెజవాడ, కృష్ణ డి॥

(252) 26-9-1912 తేదిని 2766 నెంబరున మీరువ్రాయించిన వుత్త రం ప్రకారం వసంతకుసుమాకరము, శతపుటకృష్ణాభ్రకము అను అవుషధము లవల్ల అప్పటికి వుండుకున్నరుగ్మత నివారణమై, సుఖస్థితిని పొందినాను. మీ రు అనేకమందికి మిక్కిలి కష్టమగు వ్యాధులను నివారింపజేసినారని ప్రపంచ మంతయు వినబడుచున్నది. 11-1-1914, బోనం తమ్మయ్యగారు, లూటికు ర్రు, రాజోలుతాలూకా, గోదావరి డి॥

(253) నాస్నేహితులు ప్రోత్సాహముచే మీవద్దవసంతకుసుమాకరం తెప్పించితిమి. ఇచ్చట మాకందరకు చాలా ఆరోగ్యమును గలిగించినది. మీ వైద్యశాలయందున్న ఔషధములు, దుర్గుణములు హరించి, శరీరమునకు మంచి ఆరోగ్యమును కలుగజేసినవి. 24-1-1914, వనిమోజు సర్వేశలింగంగారు పాలకొల్లు, భీమునంతాలూకా, కృష్ణా డి॥

(254) మీరు నాపేరను పంపించిన జ్వరహారిమాత్రలు నేనున్నూ, నాస్నేహితులున్నూ సేవించితిమి. ఇదివరలో అనేక కంపెనీల మందులను తె ప్పించితిమిగాని ఇట్టిమోస్తరు గుణము కనుపర్చినవిగావు. 4-2-1914,

నంది నారాయణస్వామిగారు, దుమ్ముగూడెం. గోదావరి డి॥

(255) మీకంపెనీనుండి తెప్పించిన చామరసము చాలాగుణమిచ్చి నది. ఈమందుయొక్క ఫలితము మాస్నేహితులు చూచి మరల తెప్పించ మని కోరుచున్నారు. 24-2-1914, కోరాడ రాజన్నగారు, దుమ్ముగూడెం, గోదావరి డిస్ట్రిక్టు.

(256) గతసంవత్సరం మీవద్దనుండి అనేక ఔషధములు తెప్పించి వాడినాను. అవియన్నియు చాలామంచిపనిచేసినవి. 24.2-1914, టి. ఎం. వజహోలుగారు బి. ఎ. సబురిజస్ట్రారు సోంపేట, గంజాం డి॥

(257) ఇదివరలో మీరునాపేరపంపించిన కలరామాత్రలు, హెడేక్ బాం వీటియొక్క గుణములు అత్యద్భుతములు. వర్ణించివ్రాయుటకు సాతర ముకాదు. 6-3-1914, డి. యమ్. రావుగారు, డలాయి, రంగూన్, బర్మా.

(258) ఇదివరకుమీరుపంపించిన లోహభస్మకములు మంచిపనిచేసినవి. 13-3-14, రామూరి, శ్రీనివాసరావుగారు, చిల్కూంపాడు, పెంటపాడుపోస్టు. కృష్ణ డిస్ట్రిక్టు.

(259 మీరు పంపించిన అగ్నికుం యింకా తక్కిన ఔషధములు, తైలములువల్ల మాకు గుణము ఇచ్చినది. 7-4-1914, పట్టికల్లె సుబ్రహ్మణ్య మయ్యగారు,పాళ్యంపోస్టు, నంద్యాలతాలూకా.

(260) మీకేటలాగు ప్రకారం నేను తెప్పించిన ఔషధములు బా గాపనిచేసినవి. నాకు చాలాసంతోషముగా నున్నది 9-4-1914, చుంచర్ల వెంకటసుబ్బయ్యగారు, కడకట్ల, తాడేపల్లిగూడెంపోస్టు.

(261) ఇదివరలో తాము పంపించిన కలరామాత్రలయొక్క ప్రసిద్ధి చెప్పుటకు నాకు తరముకాదు. అటువంటి గుణము కలిగియున్నవి. ఇదివరలో 3 సంవత్సరములనుంచివాడుచున్నాను. గుణము అత్యద్భుతము. 11-4-1914, డి. యమ్. రాజుగారు, డలాయి, బర్మా.

(262) తమరుపంపించిన మహావాతరాక్షసం, నూతికాభరణం, శ్లేష్మ

గుణముకు యెక్కువపనిచేసి కీర్తిని తెచ్చినవి. అందుకు ఔషధములు చాలా నమ్మకంకలిగినవని కీర్తించెదము. 22-4-1914, కూనపూరు నరసింహంగారు, కొత్తపల్లె, నాగసముద్రంపోస్టు, ధర్మవరంతాలూకా, అనంతపురం డి॥

(263) తాము పంపించిన ప్రమేహాంతకచూర్ణము, హేమసుందరరసము, వాడుచున్నాను. చాలాగుణము కనుపించినది. 29-4-1914, బొంతల కోడూరు, బోర్డు ఎలిమెంటరీస్కూలు, హెడ్మాస్టరుగారు, చీపురుపల్లితాలూకా, విశాఖపట్నం డి॥

(264) వెనుక మీరు పంపించిన ఔషధములు చాలా గుణమిచ్చినవి. చాలాసంతోషించినాను. 25-4-1914, సి. సోమసుందరశర్మగారు, ఎక్జిమేటరు, డి. పి. డబ్ల్యు, సాదరు, నాగపూరు, సెంట్రల్ ప్రావిన్సెస్.

(265) 17-10-1913, తేదీని మీరు పంపించిన అజీర్ణకంటకము, సన్నిపాతభైరవి, మాకోడలుకు వాడగా చాలాకాలమునుండియున్న అజీర్ణము నివారణమైనది. గనుక మీ ఔషధములన్నియు శాస్త్రసమ్మతములైనవని వక్కాణించి చెప్పగలను. 27-5-1914, కూచిభొట్ల వెంకటసుబ్బయ్యగారు, రిజిష్టరుస్కూలుమాస్టరు, పట్లవెరువు, కృష్ణ డి॥

(266) ఇదివరలో మీరు పంపించిన పూర్ణచంద్రోదయము, లక్ష్మీవిలాసరసము, తామ్రరసము, మంచిపనిచేసినవి. అందులో లక్ష్మీవిలాసరసం మూత్రంచిరి దగ్గున మీరువ్రాసిన అనుపానములప్రకారము ఉపయోగిస్తే, దగ్గు తగ్గినది. తామ్రరసము మంచిపనిచేసినది. 30-5-1914, వా[illegible] సూర్యనారాయణగారు, సోమాపురం, నిడగాంపోస్టు, గంజాం డి॥

(267) మీవద్దనుండి తెప్పించిన కలరామాత్రలు చాలాపనిచేసినవి. ప్రజలు చాలాసంతోషమును పొందుచున్నారు. 6-7-1914, నకిరికట్టి జగన్నాథంగారు, మర్చంటు, విస్సాకోడేరు, భీమవరంతాలూకా, కృష్ణ డి॥

(268) లోగడ మీరుపంపించిన కలరామాత్రలు చాలాపనిచేసినవి. మా గ్రామములో కలరాప్రవేశమైనది. గనుక మీవద్దనున్న ప్రశస్తమైన మా

త్రిలు 50 టపాద్వారా పంపించవలెను. 7-7-1914, చిక్కాల, వెంకటకృష్ణయ్యగారు, మూముడూరు, తణుకుతాలూకా, కృష్ణ డిస్ట్రిక్టు.

(269) మీవద్దనుండి తెప్పించిన భృంగరాజతైలమును, నాభావమరదిని బాధించుచున్న తలనొప్పి, తలయందువేడి, తలపోటు యీవగైరా శిరోరోగముపైకి ప్రయోగించగా, "చీకటినిపారదోలిన చంద్రునివలె" పైబాధలుపోగొట్టెను మీభృంగరాజతైలమును స్తోత్రము చేయుచున్నాను. 8-7-1914, ఆదిరాజు అన్నాజీరావుగారు, ల్యాండుసెస్సు గుమస్తా, కోరాపుట్టి, జయపురంసంస్థానం, విశాఖపట్నం డి॥

(270) మీపూర్ణచంద్రోదయమున్ను, లోహాభ్రకసిందూరమున్ను నాభార్యకు మంచిగుణమునిచ్చినవి. మీఅవుషధముల సుగుణములను నాస్నేహితులకు, పరిచయులకున్ను తెలుపుచున్నాను. 17-7-1914, వి. యజ్ఞ. క్రిష్టమాచార్యులుగారు, 45 కిష్ణప్పనాయకిచెరువువీధి, చెన్నపట్నం.

(271) పూర్వము నాపేరను పంపించిన చిడుముమందు మంచిపనిచేసినందున సంతసించుచున్నాను. 22-7-1914, పి. రాఘవయ్యగారు, అమర్తలూరు, గుంటూరు డి॥

(272) మీ "మహాలక్ష్మీవిలాసరసము" మంచిపనిచేసినది. 22-7-14, బులుసు వెంకటేశ్వర్లుగారు, ఇన్నీసుపేట, రాజమండ్రి, గోదావరి డి॥

(273) ఇదివరలో మీరు వి. పి. ద్వారా పంపించిన వసంతకుసుమాకరం, పూర్ణచంద్రోదయము, వాడినాను. బాగాపనిచేస్తూవున్నవి. కాబట్టి మీతావునవున్న అన్ని అవుషధములు ఇటీతీరే పనిచేయునని తలచెదను. 4-7-14, రాచముడుగుల రంగయ్యశెట్టిగారు, వర్తకులు, గుత్తి, అనంతపురం డి,

(274) ఇదివరలో మేము తెప్పించిన చిట్లమాండూరభస్మము, ఇచ్ఛాభేదిమాత్రిలు వగైరాలు చాలా పనిచేసినవి. సంతోషమైనది- 25-7-1914॥ నూర్ బాష్ మహమ్మద్ జల్ ఫబారీలుసాహెబుగారు, పోతవరం, యర్రగూడెంతాలూకా, కృష్ణా డి

(275) మీమాత్రలు కలరా తగిలినవారందరకు నుపయోగించగా, ఆరోగ్యమును పొందుచున్నవారై సంతోషించుచున్నారు. 29-7-1914, ముదిశెట్టి వెంకటేశ్వర్లుగారు, విస్సాకోడేరు, కృష్ణా డి॥

(276) తమ కస్తూరిమాత్రలు పిల్లల అజీర్ణవ్యాధులకు మిక్కిలి ఉపకారిగనున్నవి. నేను 12 సంవత్సరములనుంచి వాడుచున్నాను. తమరు వ్రాసిన రించినవిధముగా చక్కనిగుణమునిచ్చినవి. మీరు లోకమునకు చేసే ఉపకారమునకు నేను అనేకవందనము లర్పించుచున్నాను. 1-8-1914, తుర్లపాటి సుందరశివరావుగారు, దేశపాండ్యా అండు సీనియర్ ప్రొప్రయిటరు, అనవిరావులపాడు, నందిగామపోస్టు, కృష్ణా డి॥

(277) నాకుగూర్చిన రెండు సంవత్సరములనుండియున్న గజ్జికురుపులకు తమ చిదుముమందు 5 దినములు వాడగా గుణమిచ్చినది. 31-7-1914, ముదకాల శేషయ్యగారు, గోరింతోట, ఉండిపోస్టు, భీమవరం తాలూకా.

(278) మీప్రసిద్ధి కెందిన మహాలక్ష్మీవిలాసరసమున్ను, బాలసూర్యోదయమున్ను, నాబంధువులకు ఉపయోగించగా మంచిపనిచేసినవి. 3-8-1914 కొల్లూరి సుబ్బారావుగారు, గంగలకుర్రు, అమలాపురం తాలూకా, గో॥డి॥

(279) తమరు 24 జూలై తేదీని పంపించిన కలరామాత్రలు యిచ్చుట అయినగునకే వాడినాను. తమరువ్రాసినప్రకారం అమోఘముగా గుణమిచ్చినది. చాలా ఆనందమును పొందినాను. 6-8-1914. తనపర్తి బాపయ్యగారు, వర్తకులు, ఘూళీపూడి, పొన్నూరుపోస్టు, గుంటూరు డి॥

(280) ఇదివరలో మీఅవుసధములు నేను కొన్ని తెప్పించి నాస్వంతముగా, స్నేహితులకున్నూ వాడినాను. అందులో మహాజ్వరాంకుశము అద్భుతమైన పనిచేసినది. రెండుమోతాదులతోనే రెమిట్టెంట్జ్వరమున్ను ఖండించుచున్నది. తక్కిన మందులున్నూ బాగాపనిచేయుచున్నవి. 6-8-1914, కె. సుబ్బారావుగారు, పోస్టు సబుఇన్స్పెక్టరు, బొల్లపల్లి, వినుకొండతాలూకా గుంటూరు డి॥

(281) ఇదివరలో తమరుపంపించిన మహాజ్వరాంకుశమున్నూ, పున్న కర్పూరపుకాటుకయున్నూ, అమృతతారరసమున్నూ, లక్ష్మీవిలాసరసమున్నూ సిందూరభూషణమున్నూ, జ్వరహారిమాత్రిలున్నూ, ఇచ్ఛాభేదిమాత్రిలున్నూ. చిడుముమందున్నూ, చాలానమ్మికగా గుణమునిచ్చినవి. వాటిగుణములు ఇం తింతయని వివరించి వ్రాయజాలను. మీఅవుషధములు చాలానమ్మికగానున్న వి. 17-8-1914, వేములకొండ సూర్యనారాయణరావు పంతులుగారు, దిబ్బల పాలెం, తగరంపూడి, శీతానగరంపోస్టు, అనకాపల్లితాలూకా, విశాఖ పట్నం డి॥

(282) మీరు పంపించినటువంటి అజీర్ణకంటకము, భేదిజ్వరాంకుశ ము, ఇచ్ఛాభేదిమాత్రిలు, కాంతలోహము, లక్ష్మీవిలాసరసము,వీటిని మీఅ నుపానమంజరిలో చెప్పినప్రకారము నడిపించినాను. చాలా మంచిగుణముల నిచ్చినవి. 17-8-14, తమిరి సన్యాశిగారు, చిడిపి, తాళ్ళపూడిపోస్టు, కృష్ణ డి॥

(283) ఇదివరలో మీఆయుర్వేద వైద్యశాలలో తెప్పించి పుచ్చుకొని న క్రివ్యాదిరసాయనమనే అవుషధము చాలాగుణమిచ్చినది. 30-8-1914, వేలూరి లక్ష్మీనరశింహంగారు, కొమరగిరిపట్నం, బెండమూర్లంకపోస్టు, గో॥డి॥

(284) మీ భేదిఔషధము చాలాపనిచేసినది గనుక చాలాసంతోషిం చితిని. 30-9-1914, తిమ్మరాజు తిమ్మయ్యగారు, అమృతలూరు, తెనాలి తాలూకా, కృష్ణ డి॥

(285) మీకంపెనీ ఔషధములు చాలాపనిచేసినవి. కలరామాత్రిలు చాలాపనిచేసినవి. 30-9-1914, కోన వెంకటరత్నంగారు, పొన్నమండ, గోదావరి డి॥

(286) మీజ్వరహారిమాత్రిలు ఇదివరకు 4 మాసములనుండి జ్వరముచే బాధపడుచున్న నాచిన్నకుమార్తెకు 3 పూటలు ఇవ్వగా, సదరుజ్వరముతగ్గి

నది. నిజముగా యీమాత్రలు జ్వరముగానున్న చంటిబిడ్డలకున్నూ, పెద్దవాళ్ళకున్నూ నిండామేలుచేయును. సందేహములేదు. 8-10-1914, సి. హెచ్. అప్పలస్వామిగారు, ఖరగ్‌పూరు, మిడ్నాపూరుజిల్లా, బెంగాల్.

(287) తమవద్దనుండి తెప్పించిన శతపుటఖడ్గలోహభస్మము(2) రజితలోహరసాయనము (3) మేహాంతకరసము (4) హేమసుందరరసము (5) ప్రమేహసంహారకచూర్ణము(6)అజీర్ణకంటకము. మీఅనుపానమంజరిలో చెప్పినప్రకారముకంటె పదిరెట్లధికముగ గుణముకనుపించుచున్నదని వ్రాయుటకు సంతసించుచున్నాను. 17-10-1914, అద్దెపల్లి సత్యనారాయణగారు, మండవిల్లి, లింగాలపోస్టు,కృష్ణ డి॥

(288) కృష్ణకుంతలతైలము బాగా పనిచేసినది. నెరసినవెంట్రుకలు నల్లపడుచున్నవి. రాలిపోవుటలేదు- 16-10-1914, చేబోలునూకయ్యగారు, చెల్లూరు, రామచంద్రపురం తాలూకా, గోదావరి డి॥

(289) మీరు పంపించిన వసంతకుసుమాకరంవల్ల నీరుడికట్టి,అన్నము యిష్టపడుతూయున్నది. 23-10-1914, తోట వరహాలునాయుడుగారు, కొత్తూరు, గంజాం డి॥

(290) వారంరోజులక్రిందట మీకేట్లాగులో కనుపర్చియుండు 74-78 నెంబర్ల అవుషధములు పుచ్చుకొనియుంటిని. వ్రాయనలవికాని గుణములను ఇచ్చి క్షేమమును గలుగజేసినవి.16-11-1914, పాకలపాటి విజయనారాయణరాజుగారు, మకాం, కాకినాడ, గోదావరి డి॥

(291) వెనుక మీవద్దను నారసింహలేహ్యము పుచ్చుకొన్నాను. నాకు చాలాగుణమిచ్చినది. 27,11-1914, నగుబత్తుల రెడ్డి, అంబాజిపేట, గోదావరి డిస్ట్రిక్టు.

(292) మీకంపెనీనుంచి నేను ఇదివరకు తెప్పించి వాడిన అవుషధములు, రజితలోహరసాయనం, శతపుటఖడ్గలోహభస్మం చాలారోగులకు, మేహనజ్జు, మేహనీరసములకు వాడినాను. చాలాపనిచేసినవి. రోగులుసంతోషించినారు. నాకు వైద్యయశస్సు వచ్చినందుకు ఆనందించినాను. కాశీశభస్మము

ను గురించి దానివిశేషము వ్రాయుటకు వ్రాతవిశేషమవునని క్లుప్తముగవ్రా యుచున్నాను. మీవద్ద తులంభస్మం తెప్పించినాను.అజీర్ణము, అతిసారము, వమనము, ఆమశూల మొదలైనరోగములు 30 కేసులు కుదిర్చినాను. గనుక మీచే తయారుచేయబడిన అవుషధములు రోగులకు సంజీవతుల్యమని నమ్ము చున్నాను. 15-11-1914, అచ్చిరాజు నరసింహం పంతులుగారు, పెరుగ్గూడెం, రాజవైద్యులు, కైకలూరు తాలూకా.

(293) మీరు 174 నెంబరు బంగీద్వారాపంపించిన 6 నెంబరు లో హాభ్రకసిందూరము నాస్వంతమునకు మీరు అనుపానమంజరిలో వ్రాసినప్ర కారం లవంగములచూర్ణము, తేనె,అనుపానముతో తీసుకొన్నాను. చాలాగు ణమునిచ్చినందున మీకీర్తిని కొనియాడుచున్నాను. 24-11-1914,కరణం వెం కటరమణప్పగారు, తబ్బూలపోస్టు, పెద్దపప్పూరు, తాడిపత్రితాలూకా,అనం తపురం డి॥

(294) నాకు సుమారు 5 సంవత్సరములనుండి బహు ప్రియప్రయా సలనొంది,అనేక తెలుగు, ఇంగ్లీషు,అవుషధములను పుచ్చుకొన్ననూ గుణము కాక,మూత్రవిసర్జనచేసినప్పుడు మంట, పోటు, వగైరాబాధ భగవంతునికే తెలియవలెను. అట్టిఘోరబాధను మీ "వసంతకుసుమాకరము" పావుతులం పుచ్చుకొనుసరికే ఈబాధలన్నియుపోయి,ఆరోగ్యము గలిగించినది. ఈ యౌ షధగుణమును వర్ణించుటకు,మీకు సన్మానముచేయుటకున్నూ శక్తుడనుగాను. మీవంశము ఏకోత్తర శతాభివృద్ధినొందుటకు సర్వేశ్వరుని సదా స్తోత్రము చేయుచున్నాను.

ఉ॥ సరసత మీవసంతకుసుమాకర అవుషధరాజ సేవచే
గురుతర మూత్రఘాతబహు భీకరరోగవిషాద ఖేదముల్
బహుతరవజ్రపాతమున భూధరముల్ నశియించుపోలికన్
సంతతసర్వరుజ్యముల భీతిదొలంగ నశించె ఖేదముల్॥

ది 26-1-1914, దొంతాభక్తుల నారాయణమూర్తిగారు, కొమరగిరిప

ట్నం, అమలాపురం తాలూకా, గోదావరి డి॥

(295) తమరుదయతో నాజబ్బుకు తగినమందులను పంపినందుకు తమకనేక వందనములు. అవి సేవించుటవలన నేను ఇప్పుడు సంపూర్ణముగా స్వస్థుడనైతిని. గాన తమనామము ఎల్లప్పుడు స్మరించుచుందును. 27-11-1914, బి. సిరాజీగారు, మార్వాడివర్తకులు, బళ్ళారి, బళ్ళారి డి॥

ఆ 1915-1916 సంవత్సరముల

యొక్క

ఔషధముల యోగ్యతాపత్రికలు.

(296) మీరు కాకినాడ బ్రాంచి ఆఫీసునుంచి పంపించిన రసరాట్టు సిందూరభూషణములలో, రసరాట్టు వాడినాము. చాలాపనిచేసినది. గనుక తిరిగి 2 తులములురసరాట్టు వి. పి. గా పంపవలెను. 12-1-1915, సబిశెట్టి జగన్నాథంగారు, విస్సాకోడేరు, కృష్ణ డి॥

(297) ఇదివరలో మీకంపెనీనుంచి మహాలక్ష్మీవిలాసం మొదలైన మందులు నేను తెప్పించి వాడినాను. అవి మీరు చెప్పినగుణములకంటె హెచ్చుగుణములు ఇవ్వడం జరిగినది. ఈమధ్య మాభావగారికి పంపించిన వసంతకుసుమాకరంవల్ల అతిమూత్రంబాధతగ్గి బాగైనది. గాన ఇప్పుడువ్రాసిన జబ్బుకు తగినఔషధం ఆలోచించి పంపవలెను. 15-2-1915, ఆదిరాజు అన్నాజీరావు పంతులుగారు, తాణాఆఫీను 2 క్లార్కు, కోరాపుట్టి, విశాఖపట్నం డిస్ట్రిక్టు.

(298) మీవద్దనుంచి ఇదివరలో కస్తూరిమాత్రలు తెప్పించి వాడినాము. అవి బాగుగపనిచేసినవి. 21-3-1915, డి. వీరయ్యనాయుడుగారు, ప్రె

ఫ్యాక్టరీరేంజరు, శెట్టు, నెల్లూరు డి॥

(299) మీరుపంపించిన "చిడుముమందు" 6 బుడ్లున్ను, చాలామందికి చిడుములకున్ను, కురుపులకున్ను ఇచ్చినాను. అందరకున్ను ప్వక గుణమిచ్చినవి. చాలాసంతోషించినారు. ఇప్పుడు నాపేర ఈదిగువవ్రాసిన ఔషధములు వి. పి. గా పంపవలెను. 1-5-1915, దేవ వీరాస్వామిగారు, పాలమూరు, కృష్ణా డి॥

(300) ఇదివరలో తమవద్దనుంచి షడ్గుణము వగైరా అవుషధములు తెప్పించి వాడుకచేసియున్నాను. చాలాపనిచేసినవి. తమ అవుషధములు చాలానమ్మకంగావుంటవి అనిన్ని, మీరు చాలా యక్సుపీరియన్సుగలవారనిన్ని, నా నమ్మకము. 3-5-1915, భాగవతుల వెంకటలక్ష్మీనృశింహంగారు, గుడిమెళ్ళంక, రాజోలుపోస్టు, గోదావరి డి॥

(301) మీరు ఇదివరలో పంపించిన అర్కాదితైలమున్ను, తామరమందున్ను మిక్కిలి పనిచేసినవి. తిరిగి రెండుడబ్బీలు తామరమందు తెప్పించమని నాస్నేహితులు కోరుచున్నారు గాన వెంటనేపంపించవలెను, 7-5-15, ముద్దన వీరాస్వామిగారు, కుతుకులూరు, రామచంద్రపురంతాలూకా, గో॥డి॥

(302) సుమారు మూడుసంవత్సరములకిందట నాభార్యకు వివసంతకుసుమాకరము, హేమసుందరరసము, ప్రమేహసంహారకచూర్ణము తెప్పించిఇవ్వగా చాలాకాలమునుండి ఆశ్రయించుకున్న "కుసుమవ్యాధి" నివారణయై, అమెకు "పుత్రసంతానముకలిగినది.", పిల్లవానివిషయమై ఈదిగువవ్రాసిన గుణములకు తగిన ఔషధం పంపించవలెను. 16-5-1915, సి. అప్పలస్వామిగారు, సమస్థానం ఓవరుశీయరు, చీపురుపల్లి, బి. యన్. రైల్వే, విశాఖపట్టణము డిస్ట్రిక్టు.

(303) తమరు ఇదివరలో పంపించిన రెండు ఔషధములు, తమరుచెప్పిన పనిచేసినవి. శ్రీహరి కటాక్షమువల్ల ఆయుర్వేద వైద్యశాలయున్నూ, తమరున్నూ క్షేమంగావృద్ధికాగలందులకు శ్రీయదుపతినిప్రార్థిస్తూయున్నాను.

17-6-1915, చింతలకిగ్రింది గురుమూర్తిగారు, ధవిళేశ్వరం, గోదావరి డి॥

(304) మీవద్దనుంచి తెప్పించిన ఎరుపుపరిమెళతలమూనె, నోటిపూత మందు,వాడిచూచినాము బాగుగ పనిచేసినందున సంతోషముతో తెలుపుకొన్నాను. 5-6-1915, దాం, సూర్యనారాయణగారు, సోమరాజాపురం, నివగాంపోస్టు, గంజాం డి॥

(305) మీషాపులోనుంచి తెప్పించిన నోటిపూతమందు ఇక్కడ చాలామందికి వాడినాను. మిక్కిలి పనిచేసినది. 5-6-1915, తిరుపతిఅప్పలస్వామిగారు, సోమరాజాపురం, నివగాంపోస్టు, గంజాం డి॥

(306) మీవద్దనుంచి 4-5 పర్యాయములు కొన్నిమందులు తెప్పించి వాడుకచేసితిని. అన్నియు మంచిగుణమిచ్చినవి. మీ నెం 101 రు, 10-1-15 లో వివరించిన మీఆఫీసు నెం 50 రు బంగీద్వారాపంపించిన మందులుకూడ నిండాగుణమిచ్చినవి. 13-7-1915,సి- హెచ్. అప్పలస్వామిగారు,క్లర్కు సి. యమ్. ఇంజనీయర్సు ఆఫీసు,బి. యన్. రైల్వే, కరగపూర్, మెడీనాపూర్ డిస్ట్రిక్టు.

(307) నా కుమారుడుకు అతితీవ్రముగ వచ్చిన జ్వరం మీవద్దనుంచి యేషయ్యాగారు తెప్పించిన ఔషధంవల్లను నివారణఅయినది. మీరు యేషయ్యాగారిని కాతాదారునిగా చేర్చుకొన్నందుకు మా క్రిష్టియన్సు అంతా సంతోషములో మీకు సలాములు చేయుచున్నాము. 23-6-1915, శీకరమెల్లి బొజ్జెమ్మ, కొల్లువానిగూడెం, ఉండి, భీమవరం తాలూకా,

(308) మీరు నాపేరట పంపించిన కస్తూరిమాత్రిలు, జ్వరహారిమాత్రిలు, ఇచ్ఛాభేదిమాత్రిలు,నాస్నేహితునికి కలిగిన వాతజ్వరముకు వాడగా 3 దినములకు బహుశుభ్రముగా బాగైనది. 26-6-1915, గంటా తామాను, పెన్నాడగ్రామం, భీమవరం తాలూకా.

(309) మీరు నాపేర పంపించిన కస్తూరిమాత్రిలు తమ అనుపానమంజరిలోయున్నప్రికారం రెండుమోస్తర్లుగా నాకుమార్తెకు శీతజ్వరము, అరక

విరేచనములు వగైరాజబ్బుకు వుపయోగించగా బహుచక్కగా పనిచేసినవి. 26-9-1915, కొల్లు పెదనతానియేలు, పడవలవానిగూడెం, భీమవరం తా॥

(310) మీరు ఇదివరలో నాపేర పంపించిన కలరామాత్రిలు, జ్వరవైరిమాత్రిలు, కస్తూరిమాత్రిలు, ఇచ్ఛాభేదిమాత్రిలు, నాకుటుంబములో పిల్లలు, పెద్దలు అందరు ఒక్కసారిగా శీతజ్వరము, వాతజ్వరములవల్ల స్థిమితంలేకుండా వున్నసమయంలో, సదరు మందులు ప్రయోగించగా నాలుగురోజులలో జబ్బులు నివారణమైయి, నాకు మనస్సుకు స్థిమితం గలిగించినది. 29-6-15, సేతల నర్సిములు, ఉండి, గోరింతోట, భీమవరం తాలూకా.

(311) నాభార్యకు శీతజ్వరమువల్ల జబ్బుచేసినంతలో మీవద్దనుంచి తెప్పించిన కస్తూరిమాత్రిలు చాలాతృప్తికరముగ పనిచేసినవి. 8-7-1915, యేడిది దావీదు, పంచాయితీపెద్ద, ఉండి, గోరింతోట, భీమవరం తా॥

(312) నాకు కలిగిన వాతజ్వరము, కాళ్ళుచేతులులాగుటయును, కడుపులోనొప్పియున్ను, మీవద్దనుంచి యం. యేశయ్యగారు తెప్పించిన ఔషధంవల్ల 3 దినములలో బాగుఅయినందుకు మీకు నిండా సలాములుచేయుచున్నాము. 16-7-1915, బిరుదుగడ్డ సుబ్బయ్య, పెదైర్యము, భీమవరం తా॥

(313) మీరు పంపించిన కస్తూరిమాత్రిలువల్ల నాకుమార్తెకు జ్వరము, అరకవిరేచనములకు చాలాగుణం ఇచ్చినవి. 19-7-15, కొట్టా కన్నయ్య, గోరింతోట, ఉండి, భీమవరం తాలూకా.

(314) మీవద్దనుంచి తెప్పించిన కస్తూరిమాత్రిలు వగైరా చాలాపనిచేసినవి. 21-7-1915, కొల్లు చిననతానియేలు, గోరింతోట, భీమవరం తా॥

(315) నాకుమార్తెకి మీవద్దనుంచి తెప్పించిన ఔషధములువల్ల జబ్బు నిశ్శేషముగా కుదిరినది. మీకు అనేక సలాములు. 20-7-1915, మునకాల యేశయ్య, గోరింతోట, భీమవరం తాలూకా.

(316) మీతావునుంచి తెప్పించిన అవుషధంవల్ల నాకుమారుడు దైవసహాయుడు అనే పిల్లవాడికి బాగా గుణమిచ్చినది. 22-7-1915, కొల్లు

అమ్మన్న, గోరింతోట, ఉండి, భీమవరం తాలూకా.

(317) నేను మీకు పాత కాతాదారుడను. మీవద్దనుంచి ఇదివరకు కలరామాత్రిలు తెప్పించి ధర్మార్థముగా పలువురకు అజీర్ణ, అరకవిరేచనములకు, వాంతిభేదులకు వుపయోగించినాను. ప్రతిమనుష్యునికి 2 మాత్రిలుతో అద్భుతమయిన గుణమిచ్చినవి. సదరు కలరామాత్రిల స్టాకు నేటితో నావద్ద అయిపోయినది. గాన తిరుగుటపాలో నూరుమాత్రిలు వి. పి. గా పంపించ కోరుచున్నాను. 26-7-1915, తెన్నేటి అచ్యుతరామయ్యగారు, అరండల్ పేట, బెజవాడ, కృష్ణా డి॥

(318) తమరు పంపించిన వసంతకుసుమాకరం చాలామంచి సుగుణముగా పనిచేసినది. ఆవుషధముయొక్క గుణమున్నూ, అనుభవమున్నూ, చెప్పనలవికాదని వక్కాణించగలను. గనుక జరూరుగా ఇకనొక అరతులం వసంతకుసుమాకరము వి. పి. గా పంపగోరుచున్నాను. 27-7-1915, యార్లగడ్డ వెంకటసుబ్బయ్యగారు, కోలవెన్ను, బెజవాడతాలూకా, కృష్ణా డి॥

(319) మీవద్ద ఇదివరలో తెప్పించిన అవుషధములు బాగాపనిచేసినవి గాన, ఇప్పుడు వ్రాసినమందులు తక్షణం పంపకోరినాను. 5-9-1915, వేము రామయ్యగారు, ప్లీడరు, పోలవరం, గోదావరి డి॥

(220) తమరు పంపించిన జ్వరహారిమాత్రిలు, చిన్నబిడ్డలకు చాలా గుణమిచ్చినది. చాలాసంతోషమైనది. చిన్నపిల్లలకు ఒక్కొక్క మాత్రిచొప్పున ఇచ్చినయెడల అమృతతుల్యముగా 3 మాత్రిలకే జ్వరము నిమ్మళించి స్వేచ్ఛగా ఆడుకొంటున్నారు. గనుక జ్వరహారికి తగినపేరుగల మాత్రిలై యున్నవి. 1-9-1915, చందన పాపయ్యగారు, మండపేట, రామచంద్రపురం తాలూకా, గోదావరి డి॥

(321) తమరు ఇదివరలో పంపించిన నెం 53 రు సూతికాభరణము, నెం.35 రు రజితలోహరసాయనము మేలైనపనిచేసినవి. ఇందువ్రాసిన ఔషధములు వెంటనే పంపించవలయును 16-9-1915, డి గురన్నగారు, స్టోర్

కీపరు పిచ్చివాళ్ళ ఆసుపటల్, వాల్ తేరు, విశాఖపట్నం డి॥

(322) మీఅవుషధముల మహిమను నేను స్వయంగా కనిపెట్టి యీ దిగువవ్రాసినప్రకారం ఆంధ్రపత్రిక ఆఫీసువారికి తెలియజేసినాను. ఏమన: లోకప్రఖ్యాతివడసినట్టియు, ప్రపంచమునంతకు వీరిఔషధములపేరు ఉచ్చరించినంతమాత్రాన గుణముగలుగజేయునట్టియు, వీటిమహిమవలన అనేక బంగారుపతకములపొందినట్టియు, వేలకువేలు యోగ్యతాపత్రములను పొందినట్టియు దివ్యౌషధములు 124 రకములు యోగములనుకనిపెట్టినట్టి, పొన్నమండ లక్ష్మణస్వామిగారి ఫోటోను ఇందుతో పంపుచున్నాను. దయచేసి నళసంవత్సరాదిసంచికలో ప్రచురించగలందులకు కోరుచున్నాను. అనివ్రాసి తమఫొటోను పంపుచున్నాను. 24-11-1915, అద్దేపల్లి సత్యనారాయణగారు, మండపల్లి, లింగాలపోస్టు, కృష్ణా డి॥

(323) తమరు పంపిన లక్ష్మీవిలాసరసము అందినది. చాలా మంచి పనిచేసినది. ఇదివరకు మీవద్ద ఈఅవుషధమున్ను, పైత్యాంతకరసము, వైక్రాంతభస్మము, వంట బాలనూర్యోదయము మొదలైన ఔషధములు తెప్పించియుంటిని వాటియొక్క గుణములు మీకేటలాగులోచెప్పిన ప్రకారం పనిచేసినవి. 24-9-15, పి. పేరిశాస్త్రిగారు, క్లర్కు, రిజస్ట్రారు ఆఫీసు, ఛత్రపురం, గంజాం డి॥

(324) ఇదివరలో తాముపంపించిన కస్తూరిమాత్రలున్ను, భృంగరాజతైలమున్ను చాలా ఉపకారమును కలిగించినవి కొంతమంది నాస్నేహితులకు కూడా వుపయోగమైనవి. గాన చాలా ఆశ్చర్యమునుపొందివుండిరి. 30-10-1915, మాగాపు లక్ష్మణమూర్తిగారు, చీడికాడ, మాడుగులపోస్టు, వీరవల్లితాలూకా, విశాఖపట్నం డి॥

(325) తమవద్ద ఇదివరకు తెప్పించిన మహావాతరాక్షసం, కాలకూటరసం, షడ్గుణం, జ్వరహారిమాత్రలు, కలరామాత్రలు, ఇచ్ఛాభేదిమాత్రలు,

నాయొక్క కూలీలవిషయమై వాడినందుకుగాను చాలావుపకారము చేసినందు న సదరు ఇప్పుడు పంపించిన బంగీ వి. పి. సొమ్ము చెల్లించిపుచ్చుకొంటి ని. 29-12-1615, గుబ్బని వెంకయ్యగారు, మేస్త్రీ, నెం 1 వ గొడాం, డల్లా, రంగూన్.

(326) మీవైద్యశాలనుండి 25-7-1914 తేదీని తెప్పించిన నారసిం హాలేహ్యము 20 తులములున్ను, దానికితగిన లోహభస్మకసిందూరం త్రితులము న్ను, వాడుకచేసి నాయొక్కశరీరంలోనున్నటువంటి జబ్బులన్నిటిని పోగొ ట్టుకొంటిని. తిరిగి 19-11-1915 తేదీని చిడుముమందు 6 వడ్డీలు మాయిం టినిమిత్తమై తెప్పించి ఉపయోగించగా 4-5 దినములలో గానే.శరీరమందం తట నుండుకొన్న బాధనివర్తించి మావాండ్రు చాలాఖులాసాగానున్నారు ఇతరవైద్యశాలలనుండి అనేకమైన అవుషధములు తెప్పించి సేవజేసితిమిగాని, మీఔషధములవలె ఏదియు గుణమివ్వలేదు. నాశరీరమునకును, నాస్నేహితు ల శరీరమునకును మీయొక్క పేరుపడిన మందులు చాలామట్టుగపనిచేసినవి. కనుక చెప్పుటకు మాకు మహాఆనందముగావున్నది. 3-1-1916,బి. జగన్నా థంపట్నాయక్ గారు, డిస్పాచింగుక్లర్కు, ఎస్టేటు ఇంజనీయరింగుఆఫీ సు, పర్లాకిమిడి, గంజాం డి।

(327) మీరు పంపించిన పూర్ణచంద్రోదయమున్ను, వాతవిధ్వంశి యున్ను, తామ్రభస్మమున్ను చాలా మంచిగుణము ఇచ్చినవి.ఆయుర్వేద మును ఇంతగా నమ్మికలోనికి తీసుకువచ్చినందుకు చాలా ఆనందమును పొం దుచున్నాము. 11-1-1916, పాటచర్ల శీతారామమూర్తిగారు, కరణం పులపర్తి. యెలమంచిలి, విశాఖపట్నండి।

(328) తమరు పంపించిన కలరామాత్రిలు, గుణం అతిఅద్భుతం, చె ప్పుటకు వీలుకాని గుణం అయివున్నది. కడుపునొప్పి,నెత్తురు, జిగటవిరేచ నములకు పెట్టిన ఇబ్బఅయివున్నది. హెడేక్ బాం కూడ చాలాగుణం ఇచ్చి నది. 3 సంవత్సరములనుండి వాడుకలోయున్నది.బాలచంద్రోదయం పిల్లలు

కునిండా యొక్కపగుణము ఇచ్చుచున్నది. కస్తూరిమాత్రలు గుణముకూడా బాగా చేయుచున్నది. ఇందువిషయమై శ్రీపరమేశ్వరునికి అనేకవేలు వందనములు చేయుచున్నాము. మీ మెడికల్‌హాలు అభివృద్ధిలోనుండుగాక. 2-2-1916, డి. యమ్. రావుగారు, 73 విండార్,వల్లా, రంగూన్,బర్మారాజ్యము.

(329) తాము లోగడపంపిన హేమసుందరరసము, ప్రమేహాసంహారకచూర్ణం బాగాపనిచేసినవి. అందువల్ల చాలా సంతోషమాయెను. 26-1-16, కె. లక్ష్మీనరసింహసోమయాజిగారు, వెలగోడి,నందియాలతాలూకా, కర్నూలు డిస్ట్రిక్టు

(330) మీరు 4-2-1916 తేదీని జేను బుచ్చయ్యాపేర పంపించిన మహాలక్ష్మీవిలాసరసము,అర్కాదితైలము చేరినతరువాత ఒకరోగికి కాళ్ళుపోట్లు విగైరా జబ్బులకు మహాలక్ష్మీవిలాసము లోపలకు ఇచ్చుచూ,అర్కాదితైలము కాళ్ళకుమర్దనచేయించినాను. చాలాకాలమునుంచి పీడించుచున్న రోగము నివారణయైనది. 11-3-1916, కర్రి సూరారెడ్డిగారు, ఆరవిల్లి, అత్తిలిపోస్టు, తణుకుతాలూకా

(331) ఇదివరకు మీరుపంపించిన భస్మములు చాలాప్రయోజనములైనవి. ఇప్పుడు తెలియజేసిన జబ్బుకు తగిన ఔషధము పంపగోరెదను. 13-4-1916, ఎంతరాల నరశింగరావుగారు, పోస్టుమాస్టరు, వుమ్మరకోట, విశాఖపట్నం డి॥

(332) మీయొక్క ఔషధములు జ్వరవైరి, బాలసూర్యోదయము ఇవి మాకు చాలాగుణము ఇచ్చినవి. ఇప్పుడు వ్రాసినజబ్బుకు తగిన ఔషధము వెంటనే వి. పి. గా పంపించకోరినాను. 22-3- 1916 , నివర్తి కిష్టప్పగారు చాబాల, వజకరూరుపోస్టు, గుత్తితాలూకా.

(333) ఇదివరకు తమరు నాకుపంపిన పైత్యాంతకరసము బాగాపనిచేసి పేరును సార్థకములోనికి తెచ్చినది వై. ఎ. శర్మగారు, యండగండి,

కెంటపాడుపోస్టు, కృష్ణ డి।

(334) ఘనతజెందిన దయామయా, తాము 27-11-1915 తేదీని, నెం 4942 లెటరులో వుదహరించి పంపిన హెడేక్ బాం, చిడుముమందు. అర్కాదితైలము ఈ 3 మందులున్ను, బాధపీడితులగు నాస్నేహితులకు ఉపయోగించగా వెంటనే బాధతగ్గి సౌఖ్యముగావుండి తమకు వందనములతో స్తుతించినాను. మనదేశములో ఇట్టిమందులు లేవనియు తమకంపెనీమందులు ఇతరకంపెనీలవలె అబద్ధపుమందులు కావనియు, మంచిశ్రేష్ఠములైనవి అని సంతోషించినాను. 11-5-1916, వి. శ్రీనివాసాచార్యులుగారు, సరిగీ, అనంతపురం డిస్ట్రిక్టు.

(335) మీరు నాపేర ఇదివరలో పంపించిన ఇచ్ఛాభేదిమాత్రిలు బాగుగపనిచేసినవి. దయచేసి ఇప్పుడు 50 మాత్రలుపంపించకోరినాను, 13-5-16, కుక్కాముల అప్పలస్వామిగారు, షరాబువ్యాపారము, రాజమండ్రి.

(336) మీరు నాపేరపంపించిన రజితలోహరసాయనము, భృంగరాజతైలము ఇవిచాలాపనిచేసినవి. తమఘనమునుగూర్చి ప్రార్థించుచున్నాను. 25-5-1916, కాండూరి వెంకటరంగాచార్యులుగారు, కనుమూరు, వుయ్యూరుపోస్టు, గుడివాడతాలూకా.

(337) మీరు పంపించిన ఆనందభైరవి నాస్నేహితులకు 10-15 రోజులనుంచియున్న అజీర్ణవిరేచనములు, నీళ్ళవిరేచనములు కట్టుటయేగాక, మీ అనుపానమంజరి ప్రకారము అనుపానముతో ఇవ్వగా పైత్యజ్వరములు కూడా తగ్గినవి. మరిన్ని భృంగరాజతైలము తలకువాడుక చేయగా ఇదివరకు నెలరోజులునుంచియున్న దురద, చుండు, శిరస్సువేడి వగయిరాలు తగ్గినవి. కాబట్టి తమయొక్క ప్రఖ్యాతి చెన్న తరముకాదు. నాస్నేహితులుద్వారా తమకు చాలాఆర్డర్లు ఇప్పించతలచినాను. 31-5-1916, షేకు మదీనాసాహెబుగారు, రైసుమిల్‌లో హెడ్‌గుమస్తా, నెం 15 రు, డల్లా, రంగూన్.

(338) నేను సుమారు ఒక సంవత్సరమునుంచి మీనద్దను వ్యాపారి

నగయిరా అనేకమందులు తెప్పించి, అనేకమందికి ఇస్తూ, నాస్వంతముకు కూడవాడుకొంటూవున్నాను. చాలామంచిగుణములు ఇచ్చినవని వ్రాయుటకు సంతసించుచున్నాను. నేను నాస్నేహితులకందరికి ఔషధములు వెల్లడిచేస్తూవున్నాను. మీఅవుషధములు ఇంకా వృద్ధిలోనికి రాగలందులకు సదాభగవంతునిప్రార్థించుచున్నాను. 7-7-196, గంగిశెట్టిపుల్లయ్యాగారు, చంద్రారైసుమిల్ మేనేజరు, ఆముదాలవలస, గంజాం డి॥

(339) ఇదివరకు మీవద్దనుంచి 2-3 సంవత్సరములునుంచి ఔషధములు తెప్పించుచుంటిని. చాలా యెక్కువపనిచేయుచున్నవి. ఇదివరకు అనేక అవుషధములు అనేక చోట్లనుంచి రప్పించిసానుగాని, మీఅవుషధములతో సమానంగా పనిచేసేఅవుషధములులేవని, నమ్మకముచేత ఇతరులకు వ్రాయుట భొత్తిగా మానివేసినాను. నేను ఇప్పుడు కోరినజబ్బులవిషయమై ఆలోచించి వెంటనే జవాబు ఇప్పించవలెను. 10-7-1916, సి. సోమసుందరంశర్మగారు ఎస్టిమేటరు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్సు ఆఫీసు, వర్కుషాప్సు, నాగపూరు, సెంట్రల్ ప్రావిన్సెస్

(340) మీయొక్క హెడేక్‌బాం నిండా ప్రయోజనకారి అయివున్నది. నాస్నేహితులకు కూడా చాలావుపయోగించినది. కలరామాత్రలు కూడా జిగట, అరక, నీళ్ళవిరేచనములుకున్ను, పొత్తికడుపువద్ద నొప్పికిన్ని ప్రాణసంజీవి అయివున్నవి. మీ మెడికల్‌హాలు దినదినాభివృద్ధిపొందుటకు సర్వేశ్వరుని వేడుచున్నారము.10-7-1916, డి. యం. రావుగారు, 73 నెంబరు, మిండాన్‌రోడ్డు, డల్లా, రంగూన్.

(341) ఇదివరలో మాతల్లిగారికి అపరిమితమైన వాతశూలనొప్పివుండగా, మీకంపెనీ సువర్ణసూర్యావర్తియున్ను, శూలగజకేసరీరసమున్ను తెప్పించి వాడగా, నొప్పి పూర్తిగా నివారణయై దేహసౌఖ్యమును కలిగినందుకు మీఖ్యాతినిగురించి ఇండియా యావత్తు వినపడులాగున వేయినోళ్ళపొగడుచుంటిమి. ఇదిగాక ఇంకా ఇతరఔషధములు చాలా వాడితిమి. ఆయాగుణములకు మంచిపనిచేసివున్నందున ఇప్పుడు తిరిగి నాసోదరుని నిమిత్తము ఔ

పథముకు వ్రాయవలసినది. 24.7-1916, పెమ్మరాజు సత్యనారాయణగారు, సందిగూడెం, గోపాలపురంపోస్టు, యర్నగూడెంతాలూకా, కృష్ణాడి।

(342) తమ మహావాతరాక్షసం వాడిచూచితిని. దీని మహిమగొనియాడతరముగాకున్నది. మంచిపనిచేసినది. తిరుగా అరతులం మహావాతరాక్షసం, అరతులం సువర్ణసూర్యావర్తి, అరతులం మృతసంజీవనీరసం, అరతులం సన్నిపాతభైరవి, తులం శీతాంశురసం, 100 ఇచ్ఛాభేదిమాత్రలు ఇవి వెంటనే పంపకోరెదను. ఇంకా కొన్నిటికి వెనుకనుంచివ్రాస్తాను 16-8-1916, నేతి ఆంజనేయులుగారు, కమీషన్ యేజంటు, మారీసుపేట, తెనాలి.

(343) మీరుపంపిన శూలగజకేసరిరసము, చాలాగుణము చేసినది. చాలా ఆనందముగాయున్నది. మీరుపంపిన అనుపానమంజరిలో చెప్పియున్న అనుపానములప్రకారమే వాడినాను. మీవి చెప్పినగుణము నిచ్చేమందులగనుక ఇప్పుడు నేను కోరినవి వెంటనే పంపించవలెను. 7-8-1916, దాకోజు వీరేశలింగంగారు. కాలేరు, రామచంద్రపురం తాలూకా

(344) ఇదివరలో మీరుపంపించిన ఔషధములు చాలాగుణమిచ్చినవి గనుక దయతో అంగీకరించి నన్ను కాతాదారునిగాచేర్చినట్టు జవాబు ఇప్పించవలెను. 22-8-1916, భూతపురి సంబెరిమార్కయ్య పంతులుగారు, జమీగొర్వపల్లి, పామర్రుపోస్టు, గుడివాడతాలూకా, కృష్ణ డి॥

(345) నేను ఇదివరలో అనగా 4-5 సంవత్సరములనుంచి తమ ఔషధములను, నారసింహలేహ్యము, వసంతకుసుమాకరము, పూర్ణచంద్రోదయము, రజితచంద్రోదయము మొదలగువాటిని ఇతరులకు ఇప్పించినన్ను, స్వయంగానున్నూ, వుపయోగించి చూచితిని. సర్వవిధములచేతను తృప్తిని ఇచ్చుచున్నవి. 10-9-1916, పెట్ట బ్రహ్మయ్యగారు, మేనేజరు, హెచ్. ఇ. స్కూల్, తెకిలిచర్ల. పోతవరంపోష్టు, యర్నగూడెంతాలూకా.

(346) ఇదివరకు మీవద్దనుంచి తెప్పించిన రాజమృగాంకరసం, నగర్వ మొదలగు జబ్బులపైని చాలాపనిచేసినది. ప్రస్తుతం వి. పి. గా అరతులం

రాజమృగాంకరసము వెంటనే పంపించవలెను. 14-9-1916, డి. జగన్నాథరావు పంతులుగారు, రిటైర్డు హేడ్మాష్టరు, అండర్ వకీలు, రోశ్శవాక, విజయనగరము, విశాఖపట్నం డి॥

(347) తమకొంపెనీ ఆయుర్వేదవైద్యశాల శ్రీవిశ్వేశ్వరుని కరుణాకటాక్షమువలన లోకప్రసిద్ధిగన్నదిపొంది యున్నట్లు నమ్మియున్నాము. ఇక మీరు మిక్కిలి ప్రసిద్ధిజెంది, పరోపకారమును వృద్ధిపరచి మీకు సర్వేశ్వరుడు మేలుచేయునుగాక యని మాసొసైటీవారందరముసర్వేశ్వరుని ప్రార్థించుచున్నాము. ఇదివరకుమీవద్ద మేము సుమారు 40రూపాయిలు విలువగల నానారకముల అవుషధములు తెప్పించి వాడుకచేసియున్నాము. మేము ఇదివరలో ఇతరకంపెనీలనుంచి అనేక అవుషధములు తెప్పించి చూచినాముగాని, మీఅవుషధములతో సమానమయిన అవుషధములు లేవని నొక్కిచెప్పగలము. 30-9-1916, గోపినాధ పండాగారు, జ్ఞానాభివర్ధనీ సొసైటీ శెక్రటరీ, ముక్తాపురం అగ్రహారం, పర్లాకిమిడి తాలూకా, గంజాం డి॥


(348) ఇదివరకు మా మేనమామ చిరువోలు వెంకటసుబ్బారావుపంతులుగారు, మీవద్ద చాలామందులు తెప్పించియున్నారు. అవి చాలామంచి పనిచేసినవి. ప్రాణాపాయస్థితియందువున్నవారికి మీమందులు ప్రయోగించిన పునర్జీవునిగాచేయు మహిమకలిగియున్నది. ఈసంగతి మీకు వ్రాయుటకు మిగుల ఆనందమగుచున్నది. 15-10-1916, క. నరసింహారావుగారు, పోస్టుమాస్టరు, పోలవరం, యెలమంచిలి సమీపం, గోదావరి డి॥

(349) మాతల్లిగారికి ఇదివరలో వాతసంబంధమైన శూలనొప్పికి, మీకంపెనీనుంచి సూర్యావర్తియున్ను, శూలగజకేసరీరసమున్ను తెప్పించి వాడియున్నాము. అవుషధములు మంచిపనిచేసినవి. నొప్పి పూర్ణముగా బాగుఅయి, చాలాసౌఖ్యముగావున్నది. మరిన్ని, నాసోదరునికి శుక్లనష్టమువల్ల బాధపడుతూ శుష్కించి వుండుటవల్ల మీకంపెనీనుంచి పూర్ణచంద్రోదయమున్ను, లోహభస్మకసిందూరమున్ను తెప్పించి ప్రస్తుతం వాడుచుంటిమి. ఇం

కా అవుషధము పూర్తికాలేదు. మునుపటికంటె వ్యాధి కొంతమట్టుకు నివారణగా నేవున్నది.అవుషధసేవ పూర్తి అయ్యేసరికి పూర్ణముగా నివారణఅవుతుందని నమ్మకంకలిగినది. 14-10-1916, పుష్మరాజు సత్యనారాయణమూర్తిగారు, నడిగూడెం, కొవ్వూరుపోస్టు, యర్నగూడెం తాలూకా.

(350) నేను సుమారు 8-9 సంవత్సరములునుంచి తమ అవుషధములం తెప్పించి వాడుకచేస్తూవున్నాను. ఇంకా అనేకచోట్లనుంచి తెప్పించికూడవున్నాను. అయితే తమ అవుషధములవలె, ఏకంపెనీ అవుషధములుకూడా పనిచేసియుండలేదు తమకేటలాగు దాఖలా రమారమి ముప్పాతికపాలు ఔషధములయందు నాకు తెప్పించిన వాడుకగలిగి నాస్వానుభవములో వాడిచూచినాను. ఆయాజాడ్యములపైన చెప్పినట్లు పనిచేసినవి. ప్రాణాపాయస్థితి తటస్తించినవారి ననేకుల ప్రాణరక్షణచేసినవి. తూర్పు యర్రిబల్లెగ్రామ పెద్దకాపుపోకురు, కొండారెడ్డియొక్క "క్షయరోగము" తమ అవుషధములద్వారా నిర్మూలించి మంచిస్థితికి వచ్చినందుకుగాను, యీచుట్టుపట్లగ్రామాదులలోనివారంతా, తమ అవుషధములయందు, నిండా ప్రేమగలిగియున్నారు. వేనోళ్ళకొనియాడిననూ తనవి తీరదు. ఇట్లు విన్నవించు 27-10-1915, ఎం. యస్. నరశింహంగారు, కరణం అండ్ నేటీవ్ డాక్టరు, ఇసాకడెమల, కలిగిరి పోస్టు, నెల్లూరు డి॥

(351) మీదేశవిఖ్యాతమైన మీవసంతకుసుమాకరము పావున్నర శేయింబవళ్ళు తాంబూలముతో సేవించు కడుదుస్సాధ్యమై, యతిదారుణమై, సహింపరానిదై, మిగుల కష్టతరమా మేహము, గుండెదడ, రోగమ్ములపూర్తిగానిర్మూలింపజేసి మిక్కిలి సౌఖ్యమ్ముగా నొనర్చినది. జగద్విఖ్యాతమైనట్టి తమ అవుషధరాజమగు, వసంతకుసుమాకరము సతతము వర్ధిల్ల భగవంతుని ప్రార్థించెదను. 4-11-1916, ఏనుగు తిమ్మకవిగారు, తాళ్ళరేవు, గో॥ డి॥



ఈ 1917, 1918, 1919–వ సంవత్సరములయొక్క ఔషధముల యోగ్యతాపత్రికలు.

(352) మీరుపంపించిన ఔషధములు చాలాపనిచేసినవి. ఇంత అంతఅని వర్ణించుటకు వశముకాదు. మీఔషధములు సభాస్థానములలోకివెళ్ళినా, కోవంగి ఔషధములు అంటే చాలమర్యాదచేయుచున్నారు. ఈదిగువవ్రాసిన ఔషధములు ఆలస్యముచేయక వెంటనే పంపించవేడుచున్నాను. **7-1-17**, మాచర్ల సీతారామయ్యగారు, కొండపాడు, గుడివాడతాలూకా, కృష్ణా డి॥

(353) నేను ఇదివరలో తమకంపెనీనుంచి ఒకపర్యాయము $\frac{1}{4}$ తులమును, మరియొకపర్యాయము $\frac{1}{2}$ తులం పూర్ణచంద్రోదయమును మాపినతండ్రి నేటివ్ డాక్టరు కందుకూరి సూర్యనారాయణగారి ద్వారా తెప్పించియుంటిని. అది పుచ్చుకొనుటవల్ల నాకుభ్రమించుచున్న వ్యాధి నివారణమైనది. ఇప్పుడు ఇంకొక అరతులం పూర్ణచంద్రోదయము వి. పి. గా పంపించకోరినాను. **16-1-17**, కందుకూరి వెంకటాద్రిశాస్త్రిగారు, చింతెనపాడు, చిలకలూరుపేట, నర్సారావుపేట తాలూకా, గుంటూరు డి॥

(354) మీకంపెనీనుండి తెప్పించిన అరతులంషడ్గుణం, చాతుర్జాతకచూర్ణంతో కలిపి పుచ్చుకొనగా చాలగుణము ఇచ్చినది. ఈకార్డుచూచినతక్షణంబు ఇంకొకతులంషడ్గుణం, వి.పి. గా పంపించకోరినాను. **21-1-17**, మాగంటి వెంకటసుబ్బయ్యగారు, క్లర్కు, సాల్వేషను ఆర్మి, గుంటూరు.

(355) అయ్యా! ఇదివరలో తమరు పంపించిన 4 ఔన్సుల భృంగరాజతైలము నాకు ఇదివరలో నెరసిన వెండ్రుకలన్నియు ఈతైలం కొద్దిరోజులు వాడేసరికియథాప్రకారం నల్లబడి బహుకాంతిగానే వున్నదిగాన ఈతైలముహిమ నాస్నేహితులందరకు సంతోషముతో తెలిపెదను. **16-2-17**, అర్ధల ఆ

ప్పారావుగారు, పార్వతీపురం, విశాఖపట్నం డి॥

(356) మీ కేటలాగు దాఖలా ఔషధములలో నాగభస్మము, వంగభస్మము, ఎరుపుపరిమితలనూనె, దపదపాలును తెప్పించి, వాడి చూడగా మంచిగుణం ఇచ్చినది చాలాతృప్తికరమైన పనిచేసినందుకు మీ వైద్యశాలలోనుండు ఔషధములన్నియు కడు శ్రేష్టతరములగునవని చాలసంతసించినాను. 16-2-17, గూడూరి హరిదాసు వెంకటశేషయ్యగారు, కర్నూలు.

(357) అయ్యా! నేను ఇదివరకు మీ తావునుండి సుమారు 20 రూపాయలు ఖరీదుగల మందులు తెప్పించినాను. అందులో కొన్ని మాత్రము వాడుకలోనుండగా అపారమైన గుణమిచ్చినవి. మిగత ఔషధములుకూడా ఉపయోగించి మరియొక యోగ్యతాపత్రిక పంపెదను. 16,3-17, గోవిందరాజు వెంకటనరసింహారావుగారు, కోడూరు, దివితాలూకా, కృష్ణా డి॥

(358) అయ్యా! మీరు దివరలో దపదపాలు పంపించిన మహాజ్వరాంకుశము, శీతాంశురసం వగయిరాలు చాలపనిచేసినవి. కాన దయయుంచి ఈ దిగువ వివరించిన ఔషధములు వెంటనే పంపించకోరినాను. 3-4-1917, వేములకొండ సూర్యనారాయణగారు, దిబ్బలపాలెం, తగరంపూడి, శీతానగరం, విశాఖపట్నం డి॥

(359) ఇదివరలో మీ తావునుంచి నేను తెప్పించిన రజితలోహరసాయనము యొక్క గుణమునుచూచి, నాస్నేహితుల కందరికో మీ కార్యస్థానమునుగురించి ప్రచురించియున్నాను. 11-4-1917, ఇనగూరి కోటిలింగంగారు కొత్తపల్లి అగ్రహారం, తణుకుతాలూకా, కృష్ణా డి॥

(360) మీరు లోగడ పంపుతూయున్న ఔషధములు 3 సంవత్సరములనుండి వాడుకచేయుచున్నాను. చాలగుణములు ఇస్తున్నవి. ఈ దిగువవ్రాసిన ఔషధములు తక్షణము పంపించకోరినాను. 17-4-17, జి. రామమూర్తిగారు, అసిస్టెంటు స్టేషనుమాస్టరు, బి. యన్. రైల్వే, వైరి.

(361) అయ్యా! మీరు క్రిందటి నెల 28 తారీఖున పంపిన ఒకతులం

లోహభస్మసిందూరం పుచ్చుకొంటిని. బాగుగ పనిచేసినది. తిరిగి ఒకతులం లోహభస్మసిందూరం ఆలస్యముచేయక తక్షణం పంపించకోరినాను. 3-5-17, పాలడుగు సీతారామచౌదరిగారు, ముదునూరు, కృష్ణా డి॥

(362) నేను రంగూనులో వుండేటప్పుడు 9-11-17 తేదీని ఋతుశూల అవుషధము పంపించివుంటిరి. అందుపైని నాభార్యకు ఋతుశూల శాంతించిన పిమ్మట ఇద్దరు బిడ్డలు కూడ కలిగిరి. 4-5-17, రాచపూళ్ళ సూర్యనారాయణ గారు, మెయిన్‌రోడ్డు, విశాఖపట్నం.

(363) మీరు పంపించిన శతపుటభస్మలోహభస్మము, వంగభస్మము, చాలగుణం ఇచ్చినవి. తమకంపెనీ అవుషధములు ప్రకటించబడినందు చాలప్రఖ్యాతిగానున్నవి. కనుక తమకంపెనీ అవుషధములు మిక్కిలి గుణముచేయుచున్నవని నేను ఢొక్కి చెప్పగలను. దయచేసి అరతులం నాగభస్మసిందూరం పంపించకోరినాను. 20-5-17, గూడూరి పెద్దస్వామిగారు, కర్నూలుకోట, రామలింగుపేట, కర్నూలు డి॥

(364) ఇదివరలో తమవద్దనుంచి తెప్పించిన రజితరసాయనం ప్రాణాపాయస్థితియందున్న రోగికి మీ అనుపానమంజరిలో చెప్పియున్న ప్రకారం వాడితిని పూర్తిగానివృత్తించి, నాకు చాలఖ్యాతినికలిగించినది. 15-6-17, మాల్యవంతం నరసింహాచార్యులుగారు, పెద్దవడ్లపూడి, మంగళగిరిపోష్టు, గుంటూరు డి॥

(365) మీకంపెనీనుంచి తెప్పించిన కస్తూరిమాత్రలు మాపిల్లవానికి ఇవ్వగా చాలమంచిపనిచేసినందున చాలసంతోషించినాను. మీకంపెనీలో పరిశుద్ధమగు మందులున్నందుకు భగవంతుని అనేకవిధముల ప్రార్థించుచున్నాను. 15-6-17, యమ్. పాపారావుగారు, అసిస్టెంటు స్టేషనుమాస్టరు, నేకురాని, బి. యన్. రైల్వే, దంతాన్ పోస్టు, విజాపూరు డి॥

(366) అయ్యా! మీరు లోగడ నాకు పంపించినఅవుషధములు చాలమంచిపనిచేసినవి. చాలఆరోగ్యము నిచ్చినవి. ఇప్పుడు 74 నెంబరు మహాజ్వరాంకుశం ఒకతులం అర్జంటుగా పంపించకోరినాను. 28-9-17, నిజాం

పట్నం వెంకటరత్నంగారు, కర్లపాలెం, బాపట్లపోస్టు, గుంటూరు డి॥

(367) మీరు మాకు ఇదివరకు 3 దఫాలు పంపించిన అమృతాములకు తైలం చాలగుణం కలిగించునని మేమంతా చాలసంతోషించినాము. 19-6-17, బొండా సూర్యనారాయణగారు, జగ్గంపేట, గోదావరి డి॥

(368) అయ్యా! ఇదివరలో తమరు పంపించిన కంట్లోలకము అమృతఫము 6 సీసాలవల్ల చాలమందికి గుణమిచ్చినది. ఈవుత్తరం అందిన వెంటనే మరి 6 సీసాలు పంపించవలెను. 20-6-17, ఆజ్జాబత్తి నరసింహంగారు, బ్రాంచి పోస్టుమాష్టరు, అనంతపురం, తెనాలితాలూకా, గుంటూరు డి॥

(369) అయ్యా! చలిజ్వరహారిమాత్రలు చాలమందికి సౌఖ్యమునిచ్చినవి. ఇప్పుడు నాకు తామరమందు ఒకడబ్బి తక్షణం పంపించకోరినాను. 25-6-17, పి. రాఘవయ్యగారు, మోపాడుపోస్టు, కందుకూరు, నెల్లూరు డి॥

(370) అయ్యా! మీకంపెనీనుంచి వెనిదివరలో తెప్పించిన హేమసుందరరసము, శిలాజిత్తుభస్మము, షడ్గుణము వగయిరా అవుషధములు మీరు వ్రాసిన గుణముకంటె రెట్టింపు పనిచేసినవి. మీకంపెనీ చాలనమ్మకమైనదని నేను పూర్తిగా నమ్మినాను. గనుక తిరిగి ఈవుత్తరం అందిన తక్షణం అరతులం షడ్గుణం పంపించకోరినాను. 15-7-17 వెలిచర్ల నరసింహంగారు, కర్ణం, యాదవోలు, ఎర్నగూడెంతాలూకా, కృష్ణా డి॥

(371) తమరు పంపించిన శ్రీవిష్ణుచక్రరసం చాలపనిచేసినది. మాయందనుగ్రహించి తిరిగి శ్రీవిష్ణుచక్రరసం 1 తులం, సువర్ణమాలాద్య ½ తులం పంపించకోరినాను. 26-8-17, వంటేరు బాలకోటయ్యగారు, అచ్చమ్మపేట, సత్తెనపల్లిపోస్టు, గుంటూరు డి॥

(372) అయ్యా! మీరు 4 మాసముల క్రిందట పంపిన పూర్ణచంద్రోదయం, వసంతకుసుమాకరభస్మం, మేహాంతకరసమున్నూ మా రోగులకి ఇచ్చియున్నాను. చాలమంచిగుణమును ఇచ్చినవి. ఇక్కడ గొప్పవైద్యులుకూడ అసాధ్యమైన వ్యాధియని చెప్పినవాళ్లకిక్కి పైనవ్రాసిన అవుషధములను

2 పుస్తకములు సేవించగా శరీరమంతయు చాలఆరోగ్యముగావున్నదని వ్రాయుట కెంతయు సంతసించుచున్నాను. మీ యౌషధములన్నియు సంజీవినివంటివని దృఢముగా చెప్పగలను. 4-9-17, క. శ్రీరామయ్యగారు, వెలుగోడు, కర్నూలు డి॥

(373). తమరు ఇదివరలో పంపించిన బాలచంద్రోదయము వగైరా అవుషధములు బాగాపనిచేసినవని వ్రాయుటకు సంతసించుచున్నాను. భగవంతుడు తమఅవుషధశాలను ప్రజలను కాపాడుచున్నట్లు తలంచెదను. గాని ప్రస్తుతం 44 నెంబరు, కాంచనభస్మం, ఒకతులం మాత్రము పంపించకోరినాను. 5-9-17, శిష్టా వెంకటసుబ్రహ్మణ్యశర్మగారు, నేటివ్ డాక్టరు, గుటాల, గోదావరి డి॥

(374) ఇదివరలో మీరు పంపించిన శంఖభస్మం, లగదప్రవాళభస్మం, కాసీసభస్మం, రజితరసాయనం, [illegible] మంచిగుణప్రదముగా యున్నవి. గనుక మీ ఔషధములనుంచి నాకు చాలకీర్తిప్రదముగాయున్నది. గనుక మీవైద్యశాల, ప్రజలకు కల్పవృక్షమనుటకు సందేహములేదు. 10-9-17, మాల్యవంతం నరసింహాచార్యులుగారు, పెదనల్లప్రాడి, మంగళగిరి పోస్టు, గుంటూరు డి॥

(375) ఇదివరలో తమకంపెనీనుంచి నేను తెప్పించిన మీ కేటలాగు నెం 2, 6, 10, 12, 13, 20, 30, 50, 68, 72, 74, 77, 80, 82, 83, 87, 88, 98, 101, 103, 106, 107, 110 ల్లుగల ఈఅవుషధములు ఇతరులకు చాలమందికి వాడినాను. మీ అనుపానమంజరిలో చెప్పిన ప్రకారం పని చేసినవి. గనుక సంతోషపూర్వకముగా ఈఆరోగ్యతాపత్రికను పంపితిని. 19.9-17, కరణం వెంకటరమణప్పగారు, పైడిపలపాడు, మజరాకొట్టాలపల్లె పోస్టు, పామిడి, అనంతపురం డి॥

(376) అయ్యా! నేను ఇదివరలో నాకుపంపించిన శతపుటఖుద్దలోహభస్మం, నాగభస్మం, వాడియున్నాను. సదరు భస్మములు నాకు చాలమేలు

ఇచ్చినవి. బలహీనమును, రోగమును రానుబాణముననె ఖండించినందుకు మీఔషధములు చాలమంచివి అని వ్రాయుటకు ఎంతో ఆనందమును పొందుచున్నాను. 12-9-17, కూచిమూర్తి పెద్దస్వామిగారు, రామళింగుబళ్లారిమ్మాలు కోటపోస్టు, కర్నూలు డి॥

(377) ఇదివరకు తమరు దయచేసి పంపిన ఔషధములు నాకున్నూ, నాస్నేహితులకున్నూ గుణమిచ్చినవి. 24-9-17, మాసాప్రగం ఉక్కాత్రోజులు పట్నాయకులుగారు, హెడ్ క్లర్కు, రాణా ఆఫీసు, కోటపాడు, జయపురం సంస్థానం, విశాఖపట్నం డి॥

(378) తమ ఆఫీసునుంచి తెప్పించిన అయస్కాంతభస్మం సుమైదా ఔషధములు మాబంధువులకు వ్యాధి నిశ్శేషమగుటవల్లను, తమ మందులు అమృతకముగలవని దృఢముగా చెప్పుచున్నాను. ఇంకా నాయొక్క గొప్పవ్యక్తిగల స్నేహితులకు మీమందులనుగురించి ప్రకటించుచున్నాను. 15-10-17, లంకా వెంకటసుబ్బయ్యగారు, పెనుగొంచిప్రోలు, కృష్ణా డిస్ట్రిక్టు.

(379) తమ ఔషధమును నలభైదినములు సేవించినాను. పథ్యం తమ ఆర్డరు ప్రకారం చేసినాను. నాకు దేహారోగ్యము చక్కగయున్నది. 28-11-17, ఎస్. నారాయణప్పగారు, హెడ్మాస్టరు, బోర్డు హిందూస్కూలు, కలగోడు, రాయదుర్గంతాలూకా, బళ్లారి డి॥

(380) అయ్యా! నేను ఇదివరలో తమవద్దనుంచి 2, 3 పర్యాయములు ఔషధములు తెప్పించి సేవించినాను. ఇచ్చట నాస్నేహితులు కొంతమందికి తెప్పించి ఇచ్చియున్నాను. అందువల్ల మీయౌషధములు శాస్త్రోక్తముగ చక్కగ తయారైనవని వాటిగుణమునుబట్టి నాకు నమ్మకకలిగినది. 24-11-1917, బాలకవి శివరామయ్యగారు, పెనుచిత్రపోస్టు, సర్వేపల్లి, నెల్లూరు డిస్ట్రిక్టు.

(381) ఇదివరలో మీవద్దనుండి తెప్పించిన వాతవిధ్వంసి, ఆనందభైరవి వగయిరా ఔషధములు బాగుగా పనిచేసినందుకు చాలాసంతోషించుము

చున్నాను. 1-1-1918, చింతపెంట కామరాజుగారు, కల్వచర్ల, రాజానగరంపోస్టు, రాజమండ్రితాలూకా, గోదావరి డి॥

(382) అయ్యా! మీయొక్క చిడుముమందును 2 పూటలు రాసినాను. వెంటనే నాకుయుండిన చిడుము అంతయు పూర్తిగా పోయినందున నేను మీయొక్క వైద్యశాలపై నమ్మకముకలిగి నాబంధువులకు ఇంకా అనేకులకు మీఅడ్రసును యిచ్చినాను. మీమందులు నిండా మేలుచేయుచున్నవని నేను మనస్పూర్తిగా ఈయారోగ్యతాపత్రికను పంపుతున్నాను. 3-1-18 ఎస్. షణ్ముఖం మొదలియారుగారు, అమ్మవారికుప్పం. షోలింగర్‌పోస్టు, చిత్తూరు డి॥

(383) మీఅవుషధశాలలోయుండు అవుషధములు యిదివరలో సువర్ణమార్యానర్తిన్ని, కలరామాత్రిలున్ను, కస్తూరిమాత్రిలున్ను, జ్వరహరి, జ్వరవైరిమాత్రిలున్ను, వృశ్చికవిషనివారిణియీమొదలగు అవుషధములను తెప్పించి వాడియుంటిని. గుణములు బాగుగా యిచ్చినందున కేవలము మీరే భగవంతులని మామనస్సుకు దృష్టమైయున్నది. 23-1-18, పసుమర్తి బ్రహ్మయ్యగారు, మాష్టరు, నడుపూరు అగ్రహారము, మొవ్వపోష్టు, కృష్ణా డి॥

(384) మీరు 16-12-17 తేదీని పంపించిన 2651 నెంబరుగల పోష్టుపార్సిల్ ద్వారా మాకుచేసిన శతపుటచిల్లమాండూరం, త్రిపాదచంద్రోదయము, మహావాతవిధ్వంశి, ప్రతాపలంకేశ్వరము, ఇచ్ఛాభేదిమాత్రిలు, లోహరసాయనము యీఅవుషధములు అందు వివరించిన రోగములకు ఉపయోగించగా చాలగుణము కల్గినది గనుక విశదపర్చినాను. 20-2-18, పైడి లక్ష్మీనరసయ్యనాయుడుగారు, మిరాసీదారు, కవిటి, శ్రీకాకుళంపోస్టు, గం॥డి॥

(385) అయ్యా! తమకంపెనీ అవుషధములు బహుశీఘ్రమైనవిన్ని గుణములయందు "మంచు సూర్యకిరణములచే ఏప్రకారము కరిగిపోవునో" ఆమోస్తరుగా తమ అవుషధములు రోగములను తొలగించి, మంచిగుణములు ఇచ్చుచున్నవి. మీఅవుషధములను నేను ఏమని పొగడగలను? 16-2-18, అ

ల్లువాడ ఆదినారాయణగారు, నేటివ్ డాక్టరు, మేరంగి, కురుపాం పోస్టు, విశాఖపట్నం డి॥

(386) నేను 1½ సంవత్సరములనుండి మీ ఔషధాలు వాడుచున్నాను. మీ ఔషధములు అనగా శతపుటాభ్రకభస్మము, శరప్రంభఘ్నలోహభస్మము, రస భూపతి, సన్నిపాతభైరవి, ప్రతాపలంకేశ్వరము, ఇంకా కొన్నిరకములు ఔషధములు తెప్పించి కొందరికి ఇవ్వగా చాలగుణమిచ్చినవి. 1-3-1?, తోటపల్లె వోబులేశయ్యగారు, నగరేశ్వరదేవాలయం. మానవి పోస్టు, రాయచూరు డిస్ట్రిక్టు, నైజాం.

(387) తమరు పంపించిన ½ తులం నూరుజ్వరాల నా భార్యకు వాడగా జబ్బునివారణమై ప్రాణరక్షణచేసినందున తమరు మీ వైద్యశాల ఆచంద్రార్కము ఉండగలందులకు భగవంతుని ప్రార్థించుచున్నాను. 14-3-18, నారాయణభట్ గారు, పూజారి, శ్రీరామచంద్రమందిరం, వేపర్తియాగ, గద్వాల్ జిల్లా

(388) అయ్యా! ఇదివరలో మీయొద్దనుండి నారసింహలేహ్యము 40 తులములు తెప్పించి దేహాసక్తులకు జబ్బుకు పుచ్చుకొనగా బాగా గుణమిచ్చి నిదానముగాను ఉన్నది. 5-3-19, శ్రీమత్ కొమ్మంపూరి శ్రీనివాసాచారిగారు, పాలకొండ, విశాఖపట్నం డి॥

(389) అయ్యా! తమ నెం 3769 రు 24-7-19 తేదీగల ఉత్తరమున్నూ, నెం 1547 రుగల బంగీయున్నూ చేరినవి. తమ ఔషధముల గుణము అద్భుతము. తమ నెం 44, 90, 98 గలిగిన మూడుమందులు బాగుగా పని చేసినవి. తమకీర్తి నుతిచేయుటకు వేయినోళ్ళుచాలవు. 5-?-1919, ఎ. వి. రమణమూర్తిగారు, అసిస్టెంటు స్టేషన్ మాస్టరు, రామచంద్రతోలాపోస్టు, బడాక్ హావ్‌డా.

(390) మీరు లోగడ మాకు పంపించిన 10 తులములు అశ్వగంధాది లేహ్యమును నా చి॥ మా కుమారుడు బంగారయ్యకు ...

లగుణంకనబడినది. కాన ఇప్పుడు తిరుగ 10 తులములేహ్యమున్ను, అందుకు సరిపడ్డ లోహభస్మకసిందూరమున్ను పంపించకోరెదను. ఇదివరకుమీకంపెనీనుండితెప్పించిన అవుషధములు బాగాగుణములు ఇచ్చుచున్నవి. 7—8—19 కొల్లా సత్యనారాయణగారు, కోనాడ, విజయనగరందరి. విశాఖపట్నం డి॥

(391) మీరు నానిమిత్తమై పంపిననారసింహలేహ్యము, లోహభ్రకసిందూరము యీరెంటిని కలిపి సేవించినాను. బాధ సాపుగా పోయినది. ఇంకా 10 రోజులకుసరిపడే లేహ్యము, లోహాభ్రకసిందూరము పంపించవలెను. 8—8—19, నాదెండ్ల నృసింహయ్యగారు, కూచిపూడి, తెనాలితాలూకా, గుంటూరు డి॥

(392) అయ్యా! మీవద్దనుంచి సుమారు 80 రూపాయిల ఖరీదుగల అవుషధములు తెప్పించినాను. వాటిగుణములు కొందరు రోగులకు ఇవ్వగా చాలబాగుగ గుణమిచ్చి, నాకు చాలకీర్తినితెచ్చినవి. నేనుచాలమేలునుపొందినాను. 8—8—19, జి. వెంకటస్వామిగారు, పెనుగొండతాలూకా, గుట్టూరుపోష్టు, అనంతపురం డి॥

(393) మీరు ప్రమేహసంహారకచూర్ణమున్ను, పిచకారీఅవుషధమున్నుపంపినారు. పైఅవుషధములవల్లను 2, 3 నెలలనుండి బాధపడుచున్నటువంటి శగనివారణమైనది. చాలసంతోషించినాను. 12—8—19, బత్తిన అంజనేయులుగారు, మల్లవోలు, బందరు, కృష్ణా డి॥

(394) ఇదివరకుమీరు మాకుపంపిన లక్ష్మీవిలాసరసం, ఆనందభైరవి, జ్వరహరిమాత్రిలు, అజీర్ణకంటకం, కృష్ణాభ్రకము, శీతాంశురసము ఇవిఅన్నియు చాలా ఎక్కువగా పనిచేసినవి. మాకు చాల సంతోషముగానున్నది. 15—8—19, పేరూరు గున్నయ్యగారు, తెనాలి, గుంటూరు డి॥

(395) మీఉత్తరం నెం 784 రు 11—2—19 లేది, నెం 387 రు

22—1—19 తేది మీఆఫీసుబంగీ నెం 349 అండ్ 166 బంగీలద్వారాసం పించిన నారసింహలేహ్యమున్ను, లోహాగ్నికసిందూరమున్ను, వాతరాక్షస మున్ను సేవించగాచాలగుణమిచ్చినవి.10—8—19, బి. దండపాణీగారు, సీనియర్ క్లర్కు, లోకల్ ఫండు ఆఫీసు,కరగ్ పూర్, బెంగాల్.

(396)

సీ॥ కోరంగిపురివాస సూరబనామోది పొన్నమండ్వెంగడపేరులక్ష్మ
ణాఖ్యునిమందులు నన్ని దెప్పించితి వొకదానికొక్కటి యోడలేదు
ఆయురనిగవైద్యమనిరందులకు దానిసార్థకనామంబు సాక్షియయ్యె
తెన్గుదేశంబున దేవామృతంబన నన్నిరుజంబులు తిన్నబఱుచు
ననిరూఢిగా నేను ననిలో శపథంబు చేయుటయందున సందియంబు

గీ॥ లేదు లేదని పలుమారు నాదుబుద్ధి
గలిగియీయోగ్యతాపత్రికడుముదంబు
తోడబ్రకటింపుమనుచును తెనుగువైద్య
వల్లవాహ్వంశజుం డాదినారాయణుండు॥

అనే నేను తెలుగువైద్యమునుజేసి అనేక అవుషధములునాబుద్ధిపూర్వకముగ నేను రోగులకిచ్చిన గుణంఇవ్వక నిరాశజెందిన, తమమందులు తమరురచిం చిన అనుపానమంజరిలోవున్న ప్రకారంఎక్కించగా సూర్యరశ్మికి మంచుక రగినచందంబున జబ్బులు తొలంగెను. 2—5—18, అల్లవాడ ఆదినారా యణగారు, నేటివ్ డాక్టరు, మేరంగి, కురుపాంపోస్టు, విశాఖపట్నం డి॥

(397) మీవద్ద లోగడ 1917 సం॥రం అక్టోబరు మొదలు ఫిబ్రివరి నెల ఆఖరువరకునాకు కాయిలావల్ల కొన్నిఅవుషధములుతెప్పించి వాడియుం డి వానిగుణములకు మిక్కిలి సంతోషించు అవి శాస్త్రిసమ్మతమైనవనియు జెప్పినంతపని చేయగలవనియు ఇందుమూలముగ తెలియపర్చుటకు ఎంత యు సంతోషించుచున్నాను. 24—5—18,చిరువోలు నరసింహం.గారు, గొవ్వాడ. కృష్ణా డి॥

(398) అయ్యా! మాకు అనేక అవుషధములు పంపించినారు, వాటిని

ల్ల మాకు చాలగుణమిచ్చినందున చాలసంతోషించినాము. 27—5—18, బొడ్డూరి రాజలింగంగారు, ఖర్గపూర్. బెంగాల్.

(399) నాభార్యకు ఇదివరలో తాముపంపిన అవుషధములవలనసంపూర్ణగుణముకలిగి మిమ్ములను కొనియాడుచున్నది. 29—5—18, ఎ. కిష్ణప్పగారు, పండిత్, యమ్. ఎస్. స్కూలు. అనంతపురం.

(400) అయ్యా! మీఅవుషధములయొక్క గుణమునకు సంతోషించుచున్నాను. సదరుగుణము ఇట్లు మీఅవుషధములయందు కనపడుచుండవలెనని దైవమునుప్రార్థించుచున్నాము. మేము ఎందునిమిత్తంతెప్పించుచున్నామో ఆ జబ్బులుమీయౌషధములవలన నివారణమగుచున్నవి. 30—5—18, తాత సుబ్బారాయుడుగారు, ట్రియినాఫీసరు, గుడివాడఅగ్రహారం, బొబ్బిలిరైల్వే, విశాఖపట్నం డి॥

(401) 13-4-18 తేదీని తాము పంపిన 4 అవుషధములును వచ్చిచేరెను. గుణములుచూడగా మహాశ్రేష్టతరముగానున్నవి. తాము మొదటపంపిన నారాయణకవచమున్ను, సూతికాభరణమును పంచలోహరసాయనమున్ను ఆయారోగములకు తగినఅనుపానములతో ఇవ్వగా ఆయారోగములను బాగాఖండించి వ్యాధిని గుణపరచెను. మాకు బహుసంతోషమాయెను. 28—5—18 వైద్యం అన్నయ్యశెట్టిగారు, కావేరిపట్నం, శేలం డి॥

(402) తమకంపెనీనుండి ఇదివరలో నేనుతెప్పించుకొన్న అర్కాదితైలం, హెడెక్‌బాం, చికుముమందు, నాగరాదితైలం వగయిరాలు వాతనొప్పులు, తలనొప్పి, గజ్జి, చెవిపోటు మొదలుగాగల వ్యాధులన్నింటిని నిశ్శేషముగా నివర్తిచేసినదని తెలుపుట కెంతయో సంతోషింపుచున్నాము. 11—6—18, వేదాంతి శ్రీనివాసాచార్యగారు, హిందూపురం, పరిగి పోష్టు, అనంతపురము డిస్ట్రిక్టు.

(403) మీఅవుషధములు కొన్నిరోగుల కిచ్చినాను. దానివల్ల రోగములు కుదిరినవి. అందువలన మీయౌషధములను గురించి ప్రోత్సాహపరచి

ప్రకటించుచున్నాను. మాస్నేహితులుకూడ కొనియాడుచున్నారు.5-7-18 వైద్యం అన్నయ్యశెట్టిగారు, కావేరిపట్నం, శేలం డి॥

(404) నేను ఇదివరలో మీఆయుర్వేదకంపెనీనుంచి తెప్పించిన అవుషధముల్లు బొంబాయి, మెడ్రాసు, కలకత్తా మొదలైన కంపెనీలనుంచి తెప్పించినవాటికంటె మీఅవుషధములు మిగులసంతోషముగను, సాకుతృప్తికరముగను, మాస్నేహితులానందించులాగునను పనిచేసినవి. గనుక మీయౌషధశాలఅవుషధములు బహునమ్మకముగలవని మీకీర్తిఇచ్చట వ్యాపింపజేయుచున్నాను. 17—8—18, ఏస్. తిరుపతిరాయుడు నాయుడుగారు, స్కూలుమాస్టరు, కమలాపురం, గురజపోస్టు, కృష్ణా డి॥

(405) మీదగ్గిరనుండి తెప్పించిన అవుషధములు మంచిగుణములు ఇచ్చినందువలనఅట్టియాశచేత మిమ్ములనే భగవంతునిగానమ్మి తిరిగి ఈఆర్డరు పంపించుకొన్నాను. 14—8—18, పసుమర్తి బ్రహ్మయ్యగారు, హిందూ ఎలిమెంటరీస్కూలుటీచరు, నడుపూర్ అగ్రహారం, బందరుతాలూకా, కృ॥డి॥

(406) ఇదివరకుతమవద్దనుండి తెప్పించిన నారసింహలేహ్యము, లోహాభ్రకసిందూరము, కస్తూరిమాత్రలు, జ్వరహారిమాత్రలు, బాలచంద్రోదయము, చిడుముమందు ఇచ్చుట వాడుకచేయగా ఆశ్చర్యకరమైన గుణమిచ్చినవి సంతోషపూర్వకముగా ఈఆరోగ్యతాపత్రిక నంపితిని. 20—8—18, జి. ఎ. నరసింహారావుగారు, క్లర్కు, యస్టాబ్లిషుమెంటు ప్రాక్టిషనర్, సి. యం ఇ. ఆఫీసు, కర్గపూర్.

(407) అయ్యా! మీరు ఇదివరలో పంపిన అర్కాదితైలమును, అమృతామలకతైలమున్ను చాలమేలుచేసినవి. కాబట్టి అమృతామలకతైలం ఒక సీసా, అర్కాదితైలం ఒకసీసా పంపించకోరినాను, 29—8—18, శె. యతిరాజులనాయకర్ గారు, కొల్లిమిట్ట, పుచుకూరుపోస్టు, నెల్లూరు డి॥

(408) మీకంపెనీనుంచిఇదివరకు అనేక అవుషధములు తెప్పించినాము. మీరు అనుపానమంజరిలోవ్రాసినప్రకారం గుణములను ఇచ్చుచున్నవి. గాన ఇప్పుడు వ్రాసిన అవుషధములు వెంటనే పంపకోరినాను. 28—9—18,

తీగల శ్రీరాములుగారు, దుమ్ముగూడెం, గోదావరి డి॥

(409) అయ్యా! తమరు 17-9-18 తేదిని పంపించిన 2034 నెంబరు బంగీద్వారా పంపించిన అవుషధముల గుణములు తమయొక్క 1916 సం॥న ప్రచురించిన కేటలాగులో చెప్పిన ప్రకారం సందేహంలేకుండా ఆశ్చర్యద్భుతముగనున్నవి. తమరుశాస్త్రోక్తప్రకారము అవుషధములు తయారుచేయుచున్నందున నేను చిన్నతనమునుంచి నేటివ్ అవుషధములు చేయుచూ అందుకు శ్రమ నలవిగానదని యెరిగి అట్టిశ్రమలనొంది ఈ ఇతరదేశములో అవుషధములుచేయనోపక తమదివ్యగుణమైన అవుషధములే కేటలాగులో వివరించు అనుపానాదులతో వాడుకచేయుచున్నందున నేటివరకుతమఅవుషధములలో ఏయొక్కకొరతనొందలేదు. మరియు, తమరు చెప్పుగుణములు తప్పకనిచ్చుచున్నవి అని రూఢిగానొక్కివక్కాణించగలను. 18—11—18, మహమ్మదు ఖాసింసాహెబుగారు, నేటివ్ డాక్టరు, న్యూకాఫీషాపు, కోర్టురోడ్డు, హెంజడా, లోవర్ బర్మా

(410) తమయొక్క వైద్యశాలయందు తయారుచేయబడిన అవుషధములలో నెం 16.19, 74, 79, 80, 81, 82, 65, 98, 101, 15, 16, 110, 111, 112, 114, 115, ఈ 17 రకముల మందులు తెప్పించుకొని తమవైద్యశాల అనుపానమంజరియొక్క అనుపానాదులనుబట్టి ఇవ్వగాఅనేకులకు చాలగుణం కనుపించినది. ఈదేశము అరవదేశము గనుక అనేకులు మామూలకముగా తమ ఆఫీసుమందులు కోరుచున్నారు. తమ వైద్యశాలాభివృద్ధికొరకు శ్రీసర్వేశ్వరునిప్రార్థించుచున్నాను. 18—11—18, వాసుదేవయ్యగారు, నడుమట్టు, పూతంగరపోష్టు, శేలం డి॥

(411) అయ్యా! ఇదివరలోతాముపంపిన వసంతకుసుమాకరం, వాతరాక్షసం, సూతికాభరణం, పూర్ణచంద్రోదయం మొదలగు అవుషధములు రోగులకు చాలక్షేమకలుగజేసినవి. 15—11—18, కట్టా రామయ్యగారు, మండురపాడు, చుండుపల్లెపోష్టు, కడప డి॥

(412) అయ్యా! ఇదివరలోమీరుపంపిన లోహభస్మసింధూరం ఆనే

అవుషధం మాబంధువులకు వుపయోగించినాను. చాలనింపాదిగావుండి మీకీర్తిని మిక్కిలి కొనియాడుచున్నారము. మరియొకతులం లోహాభ్రకసిందూరం పంపించవలెను. 5—12—18, పెన్మెచ్చ జగ్గరాజుగారు, యండగండి, పెంటపాడుపోస్టు, కృష్ణా జి॥

(413) గతజూలైనెలలో నేనుఛత్రపురంలోనుండగా మీకంపెనీనుండి తెప్పించిన లోహాభ్రకసిందూరం, కృష్ణాభ్రకభస్మం వగైరా అవుషధములు చాలగుణమిచ్చినవి. 16—12—18, గండూరు సూర్యప్రకాశంగారు, గవర్నమెంటురివిన్యూఇనస్పెక్టరు, చీకటిఎస్టేటు, ఇచ్ఛాపురంపోస్టు, గం॥జి॥

(414) మీకంపెనీ అవుషధములవంటి అవుషధములు ఈప్రపంచము మీదవున్నవని నేనునమ్మజాలను. మీయౌషధములు మీఅనుపానమంజరిలో చెప్పినప్రకారం సేవించినయెడల ఆయారోగములుతప్పక నివారణమగుచున్నవి. ఇక్కడ అనేకమంది అవుషధములు తయారుచేయించి మీకంటెతక్కువధరలకు ఇచ్చినప్పటికి నాదృష్టి మీఅవుషధములమీదనేగాని ఇతర అవుషధములమీద వుండదుగనుక ఈదిగువ అవుషధములను వెంటనేపంపించ కోరినాను. 14—12—18, పిండి రామయ్యగారు, చింతలపల్లి, రాజోలు తాలూకా, గోదావరి జి॥

(415) మీవద్ద నేనుతెప్పించిన ఆనందభైరవి మాస్నేహితులకు, మా బంధువులకు బాగా మంచిగుణమిచ్చినది. 13—1—19, బి. యస్. అండ్ కో, వడ్లమూడి, గుంటూరు జి॥

(416) మీరు ఇదివరకు పంపిన జ్వరహరిమాత్రలు బాగుగా పనిచేసినందుకు మీకు చాలవందనములు చేయుచున్నాను. చిదుముమందుకూడచాలమట్టుకుపనిచేసినది. 21—1—19, డి. ఆర్. సత్యానందముగారు, రక్షణసైన్యము, యలమర్రుగ్రామము.

(417) మీరుమాతల్లిగారికి ఇచ్చిన క్రవ్యాదిరసాయనం, సువర్ణసూర్యావర్తి, హెడెక్ బాం చాలమేలుచేసినవి. తమఅవుషధములవంటి అవుషధములు ఎక్కడను ఉండవని వక్కాణించి నేనుచెప్పగలను. తమరుఅనేకవంద

నములు. 23—1—19, సరిపల్లి సూర్యనారాయణగారు, పెదగాడి, కాణాక్ష ర్యా, పెదగాడి, విశాఖపట్నం డి॥

(418) మీవైద్యశాలనుండి వచ్చినమందులు చాలగుణమిచ్చినవి. చూచి చాలసంతోషించినాను. 21-2-19, ముష్టి సేతురామయ్యగారు, బోర్డు ఎలిమెంటరీ స్కూలు హెడ్మాష్టరు, విశ్వనాథపల్లి పోష్టు, తునితాలూకా, కృష్ణా డిస్ట్రిక్టు.

(419) నాపేరను మీరుపంపించిన జీర్ణమాత్రలున్ను, చిటుముమందున్ను చాల బాగాపనిచేసినవి. చాలమంది సంతోషించినారు. 25—2—1919, కొండ సుబ్బారెడ్డిగారు, విడవలూరు, నెల్లూరు డి॥

(420) మీరుయీమధ్య గుడ్ల వెంకటశ్రీరాములుగారు, సా॥ లక్ష్మణనగరమునకు పంపించిన మందులు చాలమంచిపని చేయుటవలన మీకువ్రాయగకోరితిని. 27—2—19, జయన సీతారామస్వామిగారు, C/o గుడ్ల వెంకటశ్రీరాములుగారు, భద్రాచలంతాలూకా, దుమ్ముగూడెం, దుమ్ముగూడెంపోష్టు.

(421) అయ్యా! ఇదివరకుమీరుపంపినఔషధములలో భేదిమందుమాత్రము వాడియుంటిని. చాలమంచిఫలితము కనుపించినందున చాలసంతోషించినాను. మీఔషధములన్నియు ఇటులనే మంచిఫలితము ఇచ్చునని పూర్ణముగా నమ్ముచున్నాను. 28—2—19, పి. ఎరీషాగారు, డ్రిల్లుమాష్టరు, ఎ. ఇ. ఎల్. హైస్కూలు, పెద్దాపురం, గోదావరి డి॥

(422) తమరు దయచేసి నాపైవిలాసమునకు 400 ఇచ్ఛాభేదిమాత్రలు పంపవలయును. దీనినుండి రోగులకు ఇచ్చుగుణములను వర్ణింపశక్యములేదు. దయచేసి వి. పి. గా పోష్టులో పంపకోరెదను. 2—3—19, గోవిందభాట్ జోషీగారు, ఉలీజా హోడ్ గల్లీ, బళ్లారి డి॥

(423) మీరు నాకుపంపియుండిన సువర్ణసూర్యాస్త్రి, శతపుటకృష్ణాభ్రకభస్మమును ½ తులము మీరుచెప్పిన అనుపానాదులతో సేవించితిని. నాకుండిన అగ్నిమాంద్యము కాళ్ళుచేతులుతీయుట, శరీరవేడి, గుండెదడ, అక్షితా

రోగములు కొంతలగునవన్నియు నివర్తించినవి. మిక్కిలిమనోల్లాసముగా పని చేసినవి. 15—3—19, లక్ష్మీకాంతాచార్యగారు, మదిగేరు, గోరిబిదనూరు పోష్టు, మైసూరు డి॥

(424) ఇదివరకు మీరుపంపించిన షడ్గుణం మాకు చాలప్రశస్తముగా పనిచేసినందున మీక్షేమం ఆచంద్రార్కముగా వర్ధిల్లునట్లుగా భగవంతుని ప్రార్థించుచున్నాము. కాబట్టి దయచేసి మరలఒకతులం షడ్గుణం పంపించ కోరెదను. 16—3—19, ఆనందరావు కోటయ్యగారు, వలివేరు, కూచిపూడి, తెనాలితాలూకా, కృష్ణా డి॥

(425) అయ్యా! మీకంపెనీనుండి సుమారు 1915సం॥రంనుంచి ఇప్పటివరకు అనేక అవుషధములు తెప్పించియున్నాను. ఈఅవుషధములన్నియు మీకోటలాగు ప్రతీకారము మంచిపనిచేసినవి. ఇందువిషయమైచాలసంతోషించడమైనవి. మీఅవుషధములవలన చాలకీర్తిపొందడమైనది. 11—3—19, షేకుఖాసా సాహెబుగారు, నేటివ్ డాక్టరు, కిమిందాం, రంగూన్.

(426) ఇదివరలో మీయొద్దనుంచి తెప్పించిన అజీర్ణకంటకమను అవుషధము చాలమంచిపనిచేసినది. దానిపేరుకు తగినట్లు గుణమునిచ్చి కీర్తి చెందిన అవుషధము. దానినెంతయు కొనియాడదగినదైయున్నది. ఇట్టిజనోపయోగౌషధములను తయారుచేసి లోకోపకారమును చేయుచున్న మిమ్ములను దైవము చిరంజీవియగునట్లు చేయగలందులకు ప్రార్థించుచున్నాను. ఇప్పుడు నాకుయీదిగువ అడ్రెస్సుకు ఒకతులం అజీర్ణకంటకం పంపించకోరెదను. 17—3—19, నండూరి వీరభద్రయ్యగారు, ఆరుగొలను, తేలప్రోలు పోష్టు, కృష్ణా డి॥

(427) లోగడ తమచే నొసంగబడుదివ్యౌషధములను నుపయోగించి నానావ్యాధులచే అహర్నిశానందభరితుడనైతిని. పూర్వకాలమందు ధన్వంతరి మొదలగు ఘనవైద్యులుండెడివారని పెద్దలవలన వినుటయేగాని కనియెరుంగము. అట్టిమహాత్ములే యీరూపమున అవతరించినట్లు నమ్ముచున్నాడను.

స్పెషల్ నోటీసు.

శతమూలికాదిలేహ్యము.

40 తులములు రు 8-8-0

మా కాతాదార్లు మొదలగువారనేకులు, శతమూలికాదిలేహ్యము తయారుచేసి పంపుమని తరుచు వ్రాయుచు, తొందరలిచ్చుచున్నందున ప్రశస్తమగు యోగమును ఆయుర్వేదమున కనుగొని ఇప్పుడు తయారుచేసి విక్రయమునకు సిద్ధపరచియున్నాము. అనేక ఆర్డర్లు వచ్చుచున్నవి.

ఇది సుప్రశస్తమగు నూరు (100) మూలికలచే, విధ్యుక్తముగ మేము సిద్ధపరచిన భస్మములతోడను, ఆయుర్వేదోక్తముగ మాచేతయారుచేయబడినున్నది. "సవాయి" మొదలగు సుఖవ్యాధులు జీర్ణించినవి గాని, నసియించుకకలిగినవి గాని, రహస్యస్థలములలో పుండ్లు, మత్స్యాలు మొదలగు మేహజనిత వ్యాధులు, శుక్లము పలుచనై నష్టమవుట, త్వరితస్ఖలనము, సంభోగమందు నిస్సత్తువ, కాళ్లు చేతులులాగుట, నరముల దుర్బలత్వము మున్నగు నివారించును. సుఖవ్యాధులు జీర్ణించిన స్త్రీలకు గలిగెడు నెలసరి అంటులో వచ్చెడు కడుపునొప్పి, నెలసరి అంటు క్రమముకాలమునకు గాకపోవుటను నివర్తించి సంతానోత్పత్తిని గలిగించును. విరేచనబద్ధము వదిలి ఆకలిగలుగును. విశేషముగ పుష్టి, రక్తబలము, శరీరపుష్టి, కాంతి గలుగును.

ఈ 40 తులముల లేహ్యములో, మాచే కనిపెట్టి తయారుచేసి సిద్ధముగ మాయొద్దనుండు, లోహ... సిందూరము 1¼ తులంబు రు (9-0-0) విలువగలది కలిపినేవిస్తే, సుఖవ్యాధులు జీర్ణించినవి చేతను, మొదలు ఇంద్రియములను దీసివేయుటచేతను, ... లోపించిన ఇంద్రియములను, నష్టములను నివర్తించి, సంభోగశక్తిని గలిగించును.

1 మార్చి 1922 సంవత్సరం. } వైద్యనిధి లక్ష్మణస్వామి ... ఆయుర్వేద వైద్యశాల,

ఈ లేహ్యము కొరకు ఆర్డర్లు పంపునప్పుడు ... వ్రాసిన మాలక్షి ... మాయొద్ద దొరకును.

ANUPANA MANJARI.

ఈ గ్రంథమును ఆ 1868.వ సంవత్సరం, 25-వ ఆక్టు 20-వ శెక్షను 9-వ రూలుప్రకారం, ఆ 1893 సం॥ డిశంబర్ నెల 23-వ తేదీని చెన్నపురి బుక్కు రిజష్ట్రారు వారి ఆఫీసులో కాపీరైట్ రిజష్టరు చేయబడినది. కనుక యీపుస్తకమందలి అనుపానములనుగాని, యేదయిన అనుపానమునుగాని, నిబంధనలనుగాని, యిందలి యితర సంగతులనుగాని, యితరులెవ్వరును తెలుగుభాషయందుగాని, యితరభాషలకు తర్జుమాచేసిగాని ముద్రింపించరాదని యిందువలన తెలిసికొనవలయును. ఇట్లు,

మార్చినెల, 1922. పొన్నమండ లక్ష్మణస్వామి.

THE AYURVEDIC MEDICAL HALL.

ఆయుర్వేద వైద్యశాల.

ఇందు ప్రతిరోజున, ఉదయం **7** గంటలు మొదలు **10** గంటలవరకును, మధ్యాహ్నము **2** గంటలు మొదలు **5** గంటలవరకు ఔషధము లివ్వబడును.

Medicines will be supplied every day From 7 to 10 A. M, and 2 to 5 P. M.

శ్రీకోరంగి ఆయుర్వేదీయ ముద్రాక్షరశాల, జగన్నాథపురం, కాకినాడ.

	మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	TPLA102B143
పుస్తకం పేరు	[illegible] 8
తారీఖు	25/10/24
ముందు అట్ట	yes
వెనుక అట్ట	yes
మొత్తం పేజీలు	239
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	HB
లేని పేజీలు	5 to 8, 97-100
తయారు చేసినది	thasin
పేజీలు విడదీసినది	nandini
స్కాన్ చేసినది	Haseema
పరీక్ష చేసినది	ROHITH
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
స్కాన్ చెయ్యనివి	
తప్పులు	no
పరిస్థితి	good